శ్రీ బి. రత్నసభాపతి :— వెంకటస్వామిగారు కోఆపరేటివ్ కాలనీగురించి స్టేట్‌మెంట్ ఇప్పించి యిస్తానని మంత్రిగారు అన్నారు. మన సమావేశం పూర్తికావస్తున్నది. ఎప్పుడు ఇస్తారు?

శ్రీ సి రాజనరసింహా :—28 లోపల పెట్టిస్తాను

మిస్టర్ స్పీకర్ :—28 ఆదివారం 27 న పెట్టించండి.

శ్రీ అహమ్మద్ హుస్సేన్ :—రీ ఎసెస్‌మెంటు విషయం ఒక గంట చర్చ ఇస్తామని అన్నారు ఎప్పుడు ఫిక్స్ చేసారు?

శ్రీ బి. హెచ్. నరసింహారెడ్డి :—హైవేస్ పనివారికి సంబంధించి రాఘవరెడ్డి గారు లేవతీస్తే మంత్రిగారు చేస్తామన్నారట. ఇంతకుముందు మంత్రిగారు ఇచ్చిన వాగ్దానం అమలుచేయనందువల్లనే సమ్మె అనివార్యమైనది. మంత్రిగారు స్వయంగా చేసిన వాగ్దానాలు అమలు చేయకపోవడంవల్ల వచ్చిన సమస్య యిది.

శ్రీ జె. వి. నరసింగరావు :—నిన్నకూడా సంప్రదింపులు జరిగాయి. ఒక అర్ధగంటలో మాట్లాడి మీరుకూడా ఐస్తే ఒక నిర్ణయానికి వస్తాం.

శ్రీ మహమ్మద్ రజాబాలి :—సమ్మె ప్రారంభమైనది. రెండుమూడు లక్షల సమస్య. నాలుగైదువేలమందికి ఇవ్వవలసిన విషయం. ఫైనాన్షియల్ విషయం కనుకి మేము చేయలేమని డిపార్టుమెంటు అంటోంది. జాప్యం జరిగినందువల్లనే ఇటువంటి సమస్య వచ్చింది.

శ్రీ జె వి నరసింగరావు :—మీ సహకారంతో పరిష్కారం చేయాలనే అనుకుంటున్నాను ఈదినమే నిర్ణయం తీసుకుంటాము

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—కొన్నముందుగా చేస్తే బాగా ఉంటుంది అనే అభిప్రాయంతో కాలెక్షెన్షన్ నోటసు యిచ్చాము దీనిగురించి రెండు గంటలలో తేలిస్తే స్టయిక్ మానుకుంటే బాగుంటుంది. సిట్యుయేషన్ వర్సన్ కాకుండా ఉంటుంది.

POINT OF INFORMATION

re: SITUATION IN TELANGANA

Mr Speaker :—Under Rule 209, Sri Bhadri Vishal Pitti has given notice of the following resolution The translation of it is : "Whereas through the resolution moved by Sri J Vengal Rao, Home Minister and passed by the Andhra Pradesh Regional Committee at its meeting on 22-7-1969, a committee had been appointed on the present situation in Telangana, the recommendations of which had been accepted by the Andhra Pradesh Regional Committee on 21-8-69, and as per clause (4) of the said resolution all those detained in connection with the Telangana agitation under the Preventive Detention Act or any other law should be released immediately in order to

create a cordial atmosphere, and a friendly atmosphere conducive for the discussion of the problems at a Round Table Conference, should whereby created. Notwithstanding the fact that there is such a provision in the resolution the Government have failed to take immediate steps in this regard"

So, failure to implement the resolution passed is the question

Sri K. Brahmananda Reddy :—How does it com Sir? It does not come under rule 209.

Mr Speaker :—His point is .

श्री बदरी विशाल पित्ती —अध्यक्ष महोदय यह जो नियम २०६ है उस हेतु मैंने एक मोशन दिया है। उस के लिए मुझे अवसर दीजिए।

(శ్రీ) కె. వెంగళరావు.—కమిటీ వేయాలని మాత్రమే నేను మూవ్ చేసినాను. కమిటీ వేసే రిజల్యూషను పాసు చేసినది. ఈ ఒక్క పోర్షనే కాదు, మిగతా పోర్షన్సు కూడా ఉన్నాయి. నాన్ వయోలెంటుగా విద్యార్థులు మూవ్ మెంటు ఉండకూడదని, పి. డి. యాక్టులో నిర్బంధించిన వారిని రిలీజు చేయాలని యింకా చాలా ఉన్నాయి, అవన్నీ విడిచిపెట్టి ఏ పోర్షను వారికి అనుకూలంగా ఉందో అదే చెప్పారు.

श्री बद्री विशाल पित्ती —सही है मै जो अनुकूल है वही कहूगा हम आप की वकालत थोडे ही करेगे।

(శ్రీ) కె లక్ష్మణబాపూజీ (భోనగిరి):—మంత్రిగారు చెబుతూ నాన్ వయోలెంటుగా ఉండకూడదని అన్నారు.

(శ్రీ) కె. వెంగళరావు:—నా అభిప్రాయం అది కాదు వయోలెంటుగా ఉండకూడదని నా అభిప్రాయం.

श्री बद्री विशाल पित्ती .—नियम २०६ के तहत एसेमब्ली से राज्यपाल कोशसदे भेजा जा सकता है। उस मे यह है कि .

"Communications from the Assembly to the Governor ' Communications from the Assembly to the Governor shall be made by formal address after motion made and carried in the Assembly and forwarded to the Governor by the Speaker "

स नियम के तहत आता है। रीजनल कमेटी ने एक तीरमानम पास किया था। इस से पहले धारा ३११ के तहत रीजनल कमेटी बनी थी। इस मे यह है कि :

SPECIAL PROVISION WITH RESPECT TO THE STATE OF ANDHRA PRADESH, PUNJAB, MAHARASHTRA AND GUJARAT:

Notwithstanding any thingin this Constitution, the President may, by order made with respect to the State of Andhra Pradesh . . provide for the constitution and functions of regional committees of the Legislative Assembly of the State, for the modifications to be made in the rules of business of the Government and in the rules of procedure of the Legislativ Assembly of the State and for any special responsibility of the Gover-nor in order to secure the proper functioning of the regional come mittees.

रीजनल कमेटी ने तीरमानम् २१ अगस्त को तीरमानम पास किया था जिस में और चीजों के साथ यह चीज भी थी कि पी डी एक्ट या किसी और कानून के तहत 'जो लोग गिरफ्तार किय गय हैं उन को तुरत छोडा जाए।

"In trying to help in the creation of a congenial atmosphere the State Government should release immediately all those who are detained under the P. D. Act or under any other Law in connection with the Telangana agitation so as to create a congenial atmosphere for talks over the issues at a Round Table Conference."

रीजनल कमेटी बनाने के बारे मे प्रसीडनशल आरडर जब है धारा ३७१ क्लाज ७ मे यह है कि

"The Regional Committee shall have power to consider and pass resolutions recommending to the State Government any legislative or executive action affecting the Telangana region with respect to any scheduled matter, so however, that the executive action relates to general questions of policy and the legislative or executive action does not involve any financial commitment other than expenditure of a routine and incidental character."

क्लाज १० मे यह साफ लिखा है कि

"The Governor shall have special responsibility for securing the proper functioning of the Regional Committee in a acordance with the provisions of this Order."

यखजो राज्यपाल की विशष जिम्मेदारी है उस को पूरा करन मे वह विफल हुअ है। मैं न जो पढकर सुनाया हैं उस से यह जाहेर होता हैं कि तेलंगाना औच आध्र के नताओ के दरमियान जो समझूता हुआ था कि

"The advice tenderd by the Regional Committee shall normally be accepted by the Government and the State Legislature. In case of difference of opinion, reference will be made to the Governor whose decision shall be final and binding."

सवाल यह है कि जो रीजनल कमेटी की सिफारिश थी क्या उस के अनुसार सरकार ने गवरनर को हवाला दिया। अगर दिया तो गवरनर ने क्या कारवाअी की। यह बुन्यादी प्रश्न है। इस के अलावा सविधान मे यह है कि

"There shall be a Council of Ministers with the Chief Minister at the head to aid and advise the Governor in the exercise of his functions, except in so far as he is by or under this Constitution required to exercise his functions or any of them in his discretion:

इस के अतरगत राष्ट्रपति ने आरडर निकाला। उस पर गवरनर ने अमल नहीं किया। इस लिए मेरा तीरमाम् है कि गवरनर ने अपनी जिम्मेदारी को जो सविधान के तहत उन पर आयद होती है ठीक तौर पर अमल नहीं किया है। इस लिए इस प्रस्ताव को इस सदन के द्वारा उन के पास भजना चाहिए।

Sri C. V K Rao .—Mr Speaker, Sir. I would like to know under what Rules and provisions this aspect of the subject can crop up here. What is more, about the detenues, the Government has

released them and all our colleagues are here What transpired in the Regional Committee has not been brought to the notice of this House at all. What was the resolution and what is the opinion of this House on that resolution has not been said, As such there can be no relevancy at all. All our colleagues are here today with us Whether that resolution is proper or, whether that resolution can come over and above the head of this House is to be considered. If a discussion is to be permitted under certain rules I would request you to permit a discussion on that. Instead under rule 209 relating to communications from the Assembly to the Governor, whether a member can raise that thing, I do not know. All is well that ends well. My hon. friend who is unfortunate and with all power of the Government was behind the bars has come here to us now. Things are peaceful. It is not proper that the whole thing be raked up at this stage.

श्री बदरी विशाल पित्ती.—सवाल छूट जाने का नही है। सवाल यह है कि सविधान के अनुसार काम हुआ है या नही। और रूल २०६ के तहत अधिकार है कि इस तरह का तीरमानम् रखे।

Sri K. Brahmananda Reddy :—I am really surprised, Sir. What is rule 209 about? It deals with 'communications from the Assembly to the Governor. What has that to do here? With regard to detenues also, I do not know how rule 209 can ever by any stretch of imagination be brought into this Secondly, acceptance of the Resolution of the Regional Committee, or otherwise and then subsequently scheduled matters mentioned in the Presidential Order. It does not pertain to all. But the Government had considered the resolution and whether the resolution is in order or not, Government thought it fit to release the friends who are under detention. Therefore, the question of Rule 209 does not arise Secondly the resolution of the Regional Committee also is not with regard to scheduled matters, where if the Government does not agree it will have to go to the Governor

श्री बदरी विशाल पित्ती इमाजिनेशन होता है उस को स्ट्रेच किया जाता है। लेकिन इमाजिनशन हुआ नही तो मै क्या करू। २०९ मे यह है कि

" .. shall be made by formal address, after motion made and carried in the Assembly...."

तो एक सदस्य को मोशन मुव करने का अधिकार है। इस लिए मै ने मोशन दिया है। यह २०९ के तहत बजा है और बाजाबता है। इस पर किसी एतेराज की गुजाइश नहीं है। प्रेसिडेशनल आरडर का क्लाज ७ और १० मै ने पढ कर सुना है। क्लाज ५ पढकर सुनाया अगर मुख्य मंत्री न समझें तो मै क्या करू।

Sri K. Brahmananda Reddy :—Please see the words: ' Pertaining to scheduled matters"

श्री बदरी विशाल पित्ती· धारा ७ साफ है। गवरनर को इस का अधिकार है। उनको विशेष जिम्मेदारी है। उस के सबन्ध में यह पेचीदा मामला आ गया है जब सविधान

की धारा १७७ की बात आई थी तो एडवकेट जनरल को बुलाया गया था उन की राय ली गई थी।

Sri K. Brahmananda Reddy:—It is not for the Regional Committee to say: 'You do this or do that'. The Regional Committee in its own wisdom does some thing. If it pertains to scheduld matters we have got an obligation. But if they do not pertain to scheduled matters, but if the Government considered to do what is best . .

Mr Speaker:—Let us try to understand the issue clearly Rule 209 deals with the mode of sending communications from the Assembly to the Governor i e a motion passed by the House if it is to be communicated to the Governor, it has to be communicatad to the Governor by the Speaker, if the motion is passed You intend giving notice of a motion. That motion, if it is passed, then it is my duty to communicate it to the Governor. What is the provision under which you are first giving this Motion?

श्री बदरी विशाल पित्ती २०९ के तहत..... ... .

Mr. Speaker.—Rule 209 is not relevant. Rule 209 lays down the p ocedure to be followed in the matter of communicating a resolution or motion to the Governor after it is passed by the House. What is the provision under which you are giving the motion itself? Another thing you are mistakingis, under Rule 230 you have given no ice of motion saying that the situation or some thing like that in Telangana be taken into consideration. Rule 230 is under Chapter XXIII, which deals whith General Rules of Procedure to be tollowed in the matter of conduct of business in the House. Rule 230 says as to how a Motion should be disposed of, whether it should be put to vote or not. So far as Motions are concerned, the Chapter is entirely different. That is Chapter XV. That deals with the mode of giving motions, etc. Then, after the motions are given, this Chapter deals with the disposal of the motion, the procedure to be followed in the matter of disposal of motions You are co mitting a mistake Whether I am right or not, you once again go through the rules and see whether my interpretation is correct or not.

श्री बदरी विशाल पित्ती —संविधान की धारा १७७ की ओर ध्यान आकर्षित करना चाहता हू। उस मे यह है कि

"Every Minister and the Advocate-General for a State shall have the right to speak in, and otherwise to take part in the proceedings of the Legislative Assembly of the State or, in the case of a State having a Legislative Council, both Houses, and to speak in, and otherwise to take part in the proceedings of, any committee of the Legislature of which he may be named a member, but shall not, by virtue of this article, be entitled to vote."

इस संबन्ध मे भी चूकि आपका नजरिया साफ नही है। इस लिए मेरा सुझाव है कि यह पेचीदा मामला और संविधान का मामला होने के कारण आप एडवकेट जनरल को यहां बुलाएं और इस बारे में उन की राय लें।

Mr. Speaker :—About these matters, I do not think it is necessary. You once again consult other friends in respect of this matter or in regard to the interpretation of the rules and satisfy yourself What I think is, it is not such a matter in which we ought to summon the Advocate General. I do not think it is necessary. If I am convinced that it is such a complicated matter which requires interpretation from the Advocate General, I do not hesitate to send for him. The rule is very clear by itself Rule 230 is the Rule you have given notice under.

श्री बदरी विशाल पित्ती . मैं ने २०९ के तहत इस को दिया है ।

Mr. Speaker :—It does not apply—Rule 230. Similarly Rule 209 also. Rule 230 says:

"A motion that the policy or situation or statement or any other matter be taken into consideration shall not be put to vote of the Assembly "

Any motion like that that the policy or situation or statement or any other matter be taken into consideration shall not be put to vote of the Assembly

"..but the Assembly shall proceed to discuss such matters immediately after the mover has concluded his speech and no further question shall be put at the conclusion of the debate at the appointed hour unless a member moves a substantive motion in appropriate terms to be approved by the Speaker and the vote of the Assembly shall be taken on such motion."

श्री बदरी विशाल पित्ती : मैं ने यह मोशन किया है ....

Mr. Speaker :—So, that deals with the disposal of motions. Similarly, Rule 209 also. It prescribes the procedure to be followed in the matter of communicating the resolutions or motions passed by House to the Governor

This motion, you have given under what rule ?

श्री बदरी विशाल पित्ती २०९ के तहत. .....

Mr. Speaker :—That is not the Rule. 209 deals with communications between the Governor and the Assembly.

श्री बदरी विशाल पित्ती । यह एक मोशन के द्वारा ही हो सकता है ....

Mr. Speaker :—I hope I will be able to convince .

श्री बदरी विशाल पित्ती . गवरनर साहब की जिम्मेदारी है। प्रेसीडेनशल आरडर की धारन ७ और १० मैं ने पढ कर सुनाया।

Mr. Speaker :—I will close the matter now. I will consider the whole thing and decide about it.

Sri B. Ratnasabhapathi :—If I have correctly understood Mr. Badrivishal Pitti, he says that it should be sent to the Governor. What is the relationship between the Regional Committee and the Assembly....

Mr. Speaker –That is entirely a different matter. The question now is whether a motion can be admitted under Rule 209. Rule 209 deals with only the procedure to be followed in matters of communicating motions passed in the Assembly to the Governor. There is a separate Chapter dealing with Motions Chapter XV deals with Motions Under any of the provisions of that Chapter, a member can give notice of a motion.

శ్రీ బి. లచ్చన్న : వారు చెప్పింది నేను అర్థంచేసుకున్నంతవరకు రీజినల్ కమిటి తీర్మానంమట్లు కూడా ప్రభుత్వం అవలంభించవలసిన ధర్మాలకు సంబంధించి ఏ సూత్రాలు అయితే మన అసెంబ్లి రూల్సులో వున్నాయో అవి రీజినల్ కమిటి తీర్మానాలకు వర్తిస్తాయా లేదా అనేది ఎవరు ఆలోచించాలి

మిస్టర్ స్పీకర్ :—రీజినల్ కమిటి ఒక తీర్మానంచేసింది, అది గవర్నమెంటుకు పోయింది దానిని గవర్నమెంటు అమలు జరుగ లేదనుకోండి Then what follows?

శ్రీ బి. లచ్చన్న :—ఇంప్లిమెంటేషన్‌కాదు. వారు చెప్పిన పాయింటులో ఒక్రుంపల్లి నాకు ఆర్థమయింది. రీజినల్ కమిటి యూనానిమస్ తీర్మానం యథాతథంగా గవర్నరు గారికి పంపించే బాధ్యత ముఖ్యమంత్రిగారి మీద వుంది.

శ్రీ బద్రివిశాల్ పిట్టి :— రీజినల్ కమిటి ఒక తీర్మానం చేసింది, ఆ తీర్మానంపై ఏమీ చర్య తీసుకోలేదు.

इसलिए २०७ के अनुसार रिजनल कमेटी के फैसलों पर बराबर अमल होरहा है या नहीं यह देखने की जिम्मेदारी सरकार और गवर्नर की है।

శ్రీ సి. వి. కె. రావు :—రీజినల్ కమిటి తీర్మానంయొక్క ఇంప్లికేషన్స్ ఏమిటి అనేది ఒకటి, రీజినల్ కమిటి తీర్మానాన్ని గవర్నమెంటు ఏంచేయాలనేది ఇంకొకటి. రెంటిపై పరస్పర వైరుధ్యభావం వుంటే గవర్నరు పోవాలా, ఎవరు తీసుకువెళ్ళాలి, గవర్నమెంటు తీసుకువెళ్లాలా లేక రీజినల్ కమిటి చైర్‌మన్ తీసుకు వెళ్ళాలా అనేది కాని రీజినల్ కమిటి ఫలానా తీర్మానం చేసింది, ఆ తీర్మాన సారాంశం కొంత అమలుజరిగింది, అమలు జరిగినతరువాత గవర్నరుకు పంపించాలా అనేది చర్చించాలి అనేది ఏమిటో నాకు అర్థంకాపడంలేదు. ఇది ఏ రూల్‌క్రింద వస్తుందో, దీనికి అవకాశం వున్నదో లేదో నాకు అర్థంకావడంలేదు రీజినల్‌కమిటి తీర్మానం ఎట్లా చేస్తున్నది? ఎందుకు చేస్తున్నది దాని పర్యవసానం ఏమిటి, ఏమైనా తగాదా వస్తే ఏమిచేయాలనేవి తమరు కొంత టైమ్ ఇచ్చి చర్చిస్తే బాగుంటుంది.

Sri P Narasinga Rao (Huzurabad) :—The Regional Committee is a part and parcel of this August House. All the rules of procedure which are followed in this House are also followed in the Regional Committee. According to that procedure a resolution was adopted unanimously. But the Government failed to implement the spirit and letter of the resolution Therefore, this House has got every right to raise a discussion or to move a motion about the non-implementation of that resolution.

Mr. Speaker :—That is not the question now. Supposing a resolution passed by the Regional Committee is not carried out or not implemented by the Government. For failure on the part of the Government to implement the resolution passed by the Regional Committee you want to give a notice of motion. Who is questioning your right ?

Sri P. Narasinga Rao :-That is what hon. Sri Badrivishal Pitti has done.

Mr Speaker:—But not under Rule 209. It only says that the resolutions passed by the House should be communicated to the Governor.

Sri P. Narasinga Rao :—He has moved a resolution in the form of a Motion. You first allow a discussion If the Motion is carried, it can be sent to the Governor.

Mr. Speaker :—Under Chapter 15, a member can give notice of a Motion. Under that Chapter you give notice of a motion for failure of the government to implement the resolution passed by the Regional Committee.

శ్రీ సి. హెచ్ రాజేశ్వరరావు (సిరిసిల్ల :—బద్రివిశాల్ పిట్టిగారు లేవదీసిన విషయం గురించి రీజినల్ కమిటి ఒక సబ్-కమిటిని ఏర్పాటుచేసింది. ఆ సబ్-కమిటి ఈ సమస్యలన్నీ పరిశీలించి తీర్మానించింది. సబ్-కమిటి ఆమోదించిన తీర్మానం రీజినల్ కమిటిలో ప్రవేశపెట్టబడింది. దానిలో ఆఖరి భాగంలో డిటిన్యూలను విడుదల చేయాలని వుంది రీజినల్ కమిటి దానిని చర్చించిన తరువాత ఆ తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ఇప్పుడు ఏ స్థాయిలో ఉందంటే ఆ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపించబడింది. ప్రభుత్వం దానిని పరిశీలించి ఆ తీర్మానాన్ని అంగీకరిందాలా లేక తీర్మానంతో భేధాభిప్రాయం వున్నట్లయితే మన రీజినల్ కమిటి రూల్స్ ప్రకారం భేధాభిప్రాయం ఉందని తెలుపుతూ గవర్నరుగారికి రిఫర్ చేయాలి. గవర్నరు గారికి రిఫర్ చేసినతరువాత ఏమిజరిగిందనేది వేరు విషయం. మిత్రులు చెప్పిన విషయం ఏమిటంటే గవర్నరుగారు తమ విద్యుక్తధర్మం నిర్వహించలేదు కనుక ఈ శాసనసభ ఈ విషయాన్ని గవర్నరుగారికి తెలపాలి. రీజినల్ కమిటి ఆమోదించిన తీర్మానం ప్రభుత్వం ఒప్పుకోని విషయం గవర్నరుగారు అర్థంచేసుకొని దానిపైన వారు తీసుకోవలసిన చర్యలో విఫలులయ్యారు కాబట్టి అటువంటి గవర్నరుగారి చర్యపై ఒక రకమైన అభిప్రాయాన్ని రాష్ట్ర శాసనసభ వెలిబుచ్చుతూ తీర్మానంద్వారా గవర్నరు గారికి పంపాలనేది విషయం. అది ఏ స్టేజిలో వున్నది, ఆ తీర్మానంలో వున్న విషయాలూ, అంశాలు అటువుంచి షెక్నికల్‌గా చూస్తే రీజినల్ కమిటి అంగీకరించి ప్రభుత్వానికి పంపింది. తరువాత రెండుమూడుసార్లు ప్రభుత్వాన్ని అడిగాము, అడుగుతున్నాము. నిన్నకూడా మంత్రిగారిని అడిగాము. ప్రభుత్వం దానిని అంగీకరిస్తున్నదా లేదా తెలుపమని కోరాము. ప్రభుత్వం తెలుపబోతున్నది. ఈ దశలో ఇంకా ప్రభుత్వం దగ్గరే వుండగా, ఇంకా గవర్నరుగారికి రిఫర్ చేయవలసిన పరిస్థితీ రాలేదు ఈ దశలో గవర్నరుగారు ఏమీచేయలేదు అనే ప్రసక్తి రాదు. అటువంటి పరిస్థితి వచ్చినప్పుడు ఈ శాసనసభకు అటువంటి అధికారం వున్నదా లేదా అనేది అప్పుడు ఉదయిస్తుంది కాని ఇంకా ఆ స్టేజ్‌కు రాకముందే, ఇంకా క్రింద స్టేజ్‌లో వుండగానే మనం దానిగురించి ఆలోచిస్తున్నామని మనవిచేస్తున్నాను.

CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE.

re . Need for evicting encroachers in Vijayawada Town.

Dr. T. V. S Chalpathi Rao (Vijayawada-East) :—Mr Speaker, Sir. In the first place in today's business paper, it typed like this· "Dr. T V.S. Chalapathi Rao to call the attention of the Minister for Revenue to the need for evicting encroachers in Vijayawada Town." I never said about any such eviction What I wanted to call the attention was for the need for granting pattas to encroachers in Vijayawada town

Mr. Speaker :—It will be got corrected.

Dr T. V S· Chalapathi Rao .—I call the attention of the hon. Minister for Revenue to G.O.Ms. 712 Revenue dated 6th August 1966 wherein staff was sanctioned for disposal of applications of encroachers in Vijayawada on revenue land and regret to inform him that not a single encroacher was granted patta though 3 years have elapsed. I hope atleast they will complete the work in the coming three months. అధ్యక్షా, ఇది చాలా విషాదకరమైన చరిత్ర, రెవెన్యూ బోరంబోకులను ఆక్రమించుకున్నవారు కడుబీదవారు. ఈ ఉద్యమం 1966 లో ప్రారంభం అయింది, అప్పుడు 5-8-66 న అప్పటి మంత్రిగారు రిప్లై ఆన్సర్ ఇచ్చారు. 36,634 మంది ఎన్‌క్రోచర్స్ రెవెన్యూ లాండ్స్ మీద వున్నారని వారికి పట్టాలు ఇవ్వవలసిందిగా 6, ఆగస్టులో ఈ విధంగా ఆదేశించడం జరిగింది. "Sanction is accorded for employment of the following staff in the office of the Collector, Krishna district, for disposal of applications of encroachers in Vijayawada town for a period of 3 months from the date of appointment" ఆడేట్ ఆఫ్ ఎప్పాయింట్‌మెంట్ అయి మూడు నెలలు అయింది. ఒక రికి కూడా పట్టాలు కాలేదు. నవంబరులో నేనొక కాల్ ఎటెన్షన్ నోటీసు ఇస్తే అప్పుడు రెవెన్యూ మినిష్టరుగా వున్న వి బి. రాజుగారు బోర్డు మెంబరు విజయవాడ వెళ్లారు, వారు వెళ్లి మునిసిపల్ సిబ్బందితో, కలెక్టరుతో సంప్రదించి శీఘ్ర కాలంలో పట్టాలు ఇస్తారని నవంబరు 68 లో చెప్పారు. 68 నవంబరు అయి 69 నవంబరు రాబోతున్నది గాంధిశతజయంతి సందర్భంగా అయినా అభాగ్యులైన కొంత మందికి అయినా పట్టాలు ఇస్తారని ఆశిస్తే అది నిరాశ అయింది. ఇకనైన జాగు చేయక రెండవ తేదీకి అయినా పట్టాలు ఇప్పించే ఏర్పాటు చేయాలని, రెవెన్యూ మంత్రిగారే దయచేసి విజయవాడ వచ్చి ఈ శుభ కార్యక్రమాన్ని జరపాలని ప్రార్థిస్తున్నాను.

నవంబరు నెలలో నేను ఇంకొక కాల్ ఎటెన్షను నోటీసు ఇచ్చాను. అప్పటి రెవిన్యు మంత్రిగారు వి బి. రాజుగారు ఏమన్నారంటే రెవిన్యుబోర్డు మెంబరుగారు విజయవాడ పట్టణానికి వెళ్ళి అక్కడున్న మునిసిపల్ సిబ్బందితోనూ కలక్టరుతోను సంప్రతించి శీఘ్రంగా పట్టాలిస్తారని 68 నవంబరులో చెప్పారు. 68 నవంబరు అయింది, 69 నవంబరు వస్తోంది. యీ గాంధి శతజయంతి సందర్భంలో అక్టోబరు రెండవ తేదీకి అభాగ్యులయిన బీదవారికి కొద్దిమందికయినా పట్టాలిస్తారనే ఆశ నిరాశ అయింది. అందువలన మంత్రిగారికి దృష్టికితెస్తూ ఇకనైనా జాగు చేయకుండా కొంతమందికైనా పట్టాలు రెండవ తేదీకి ఇప్పించే కార్యక్రమం చేసి రెవిన్యుమంత్రి

గారే విజయవాడ వచ్చినప్పుడు వచ్చి యీ శుభకార్యం జరిపించాలని ప్రార్థిస్తున్నాను. గత రెవిన్యూ మంత్రిగా ఉన్న వి. బి. రాజుగారు డిశంబరులో వారి చాంబరులో సమావేశం చేశారు. దానికి మునిసిపల్ మంత్రిగారు వచ్చారు రెవిన్యూ శాఖామంత్రిగారు టౌను ప్లానింగు డైరక్టరుగారు, మునిసిపల్ డైరక్టరుగారు అందరూ వచ్చారు. రెవిన్యూ బోర్డు మెంబరుగారు అక్కడకువెళ్ళి వెంటనే పరిష్కారం చేయాలని 68 సెప్టెంబరులో చెప్పారు ఇప్పుడు 69 నవంబరు వస్తున్నది ఇంతవరకు ఏమీ జరగలేదు. దానికి కారణం ఏమంటున్నారంటే టౌను ప్లానింగు డైరక్టరుకు, మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ డైరక్టరుకు మధ్య కొన్ని అభిప్రాయ భేదాలు వచ్చాయని మునిసిపల్ చట్టమే మార్చాలని చెపుతున్నారు. ఆ అభిప్రాయం సరయినది కాదు. 46 సంవత్సరముల నుంచి అక్కడ ఉండి వారు డి ఫారం డబ్బు కట్టారు. గజం పది రూపాయల పడిన పొమ్మన్న ప్రభుత్వానికి ఇదివరకే అందింది అందువలన యీ నామినల్ రేటు ఒక రూపాయి తీసుకుని టౌను ప్లానింగు డైరక్టరుకు మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషను డైరక్టరుకు మధ్యవున్న అభిప్రాయ భేదాలు తొలగించి అక్కడుండే రోడ్స్ అన్నీ వాటిపేరు స్లమ్స్ అంటారు. అక్కడ 40-30 అడుగుల రోడ్డు అక్కరలేదు 15 అడుగుల రోడ్డు ఉంటే చాలు ఫైర్ ఇంజనులు బట్లు వెళ్ళడానికి ఉంటే చాలు 40 అడుగుల రోడ్డు పెట్టాలని ప్రొవిజోలు చేసినందువలన అడ్జస్టు ను ఉన్నించువలసి టౌను ప్లానింగు డైరక్టరుకు మునిసిపల్‌వారికి సచ్చచెప్పి అక్టోబరు రెండవ తేదీకి 15 అడుగుల ఇంటర్నల్ రోడ్సు ఏర్పాటుచేసి అభాగ్యులకు పట్టాలుకూడ. ఇప్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—అధ్యక్ష, ఇది చాల సంవత్సరాలుగా ఉన్న సమస్య. ప్రజాపీకానికి సంబంధించింది. భూమిమీద అభ్యంతరం ఉండి ఆక్రమణ జరిపేవారికి అంతస్థులతో నిమిత్తం లేకుండా ఎవరుచేసినా ఆక్షేపణే యీ భూమిమీద ఆక్కడ అక్కడ నివాసం ఏర్పరచుకున్న మనుష్యులకు పట్టాలు ఇచ్చి కొంత అప్పు ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికికుంది. కాని ప్రభుత్వంలో మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషనువారికి రెవిన్యూ అడ్మినిస్ట్రేషనువారికి కొన్ని అభిప్రాయభేదాలున్నాయి. ఇవి ఉచితముగా ఇవ్వడమా, నామమాత్రం ధర తీసుకుని ఇవ్వడమా, మార్కెటు రేటు ధర వసూలు చేసి ఇవ్వడమా, ఆ డబ్బు ఏమి చేయడం అనేది ఉన్నవి. ఇదికాక టౌనుప్లానింగు డైరక్టరుగారు ఎక్కడయినా ఇళ్ళు కట్టుకునేటప్పుడు రోడ్లకు మనుష్యులు తిరగడానికి బాగా ఏర్పాటు చేసుకుని ఇవ్వవలెనని ఉంది సభ్యులు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. పట్టాలు త్వరగా ఇవ్వవలసిన అగత్యం ఉంది కాని అక్టోబరు రెండవ తేదీకి ఒక పరిష్కారం చేయాలంటే సాధ్యం అయేపనికాదు నేను మళ్ళీ ఇక్కడ స్టేటులెవెలులో ఉన్న కలక్టరును జిల్లా అధికారులను సాధ్యమయినంత త్వరలో ఇప్పించాలని కోరుతాను

శ్రీ టి. వి. యస్. చలపతిరావు :—చిన్న క్లారిఫికేషనంది. రెవెన్యూ బోర్డు మెంబరుగారిని విజయవాడ పంపించి వారికున్న అధికారాన్ని అక్కడున్న జిల్లా కలక్టరుగారికి దత్తం చేశారని విన్నాను. ఆ ఇన్‌ఫర్మేషను కరక్టేనా ? ఆది కనుక

కాకపోతే గవర్నమెంటు లెవెల్లులో ఉన్న అధికారాలు జిల్లా కలక్టరుకు డిలిగేటు చేసి వారినయినా పరిష్కరించాలని ఉత్తర్వులిస్తారా ?

శ్రీ పి తిమ్మారెడ్డి :— కలక్టరుకు పద్దు మునిసిపాలిటీ కిమ్మని కోరినారు. ఎవరికిస్తే ఏమి జరుగుతుంది. ఏ రకంగా చేస్తే త్వరగా పట్టాలు ఇవ్వడానికి వీలవుతుందో ఆ ప్రకారం చేయమని కోరుతాను.

re LEVYING OF PENALTIES DURING 1378 FALSI ON THE RYOTS UNDER K. C CANAL IN ALLAGADDA, KOILKUNTLA AND NANDYAL TALUKS.

శ్రీ జి తిమ్మారెడ్డి :—అధ్యక్ష, కె. సి. కెనాల్ క్రింద లోకలైజేషను చేసి 20 సంవత్సరాలు అయింది అప్పుడు అవకతవకలు జరిగాయని కొన్ని పెయిలెలాండ్సు ఆ లోకలైజేషనులో చేర్చడం తగు భూములు ఆ లోకలైజేషనులో చేర్చకుండా పోవడం ప్రతి సంవత్సరం రైతులు పరిపైరు పెట్టడం పెనాలిటీలు వేయడం జరుగుతోంది. 6-7 సంవత్సరాల నుంచి మేము డి-లోకలైజేషను చేయడంగాని దీనికి సంబంధించిన ఉద్యోగులను ఒకచోట చేర్చి కె. సి. కెనాలు ప్రాంతంలో మీటింగ్సు పెట్టించి మెట్ట భూములు తీసేసి సీరు ఇవ్వవలసిన భూమికి సదుపాయాలు కలుగచేసి తద్వారా ఎవరైనా అక్రమంగా సీరు పెట్టుకుంటే పెనాలిటీలు విధించి సక్రమంగా పారించే విధానం చేయాలని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను. కాని ఆపని చేయడంలేదు. ప్రతి సంవత్సరం పెనాలిటీలు వేస్తున్నారు. ప్రభుత్వ ప్రతినిధులు వచ్చి చెబితే పెనాలిటీలకు స్టే ఇవ్వడం జరుగుతోంది. ఆ పెనాలిటీలు 5-6 సంవత్సరాలనుంచి ఉన్నవి. అవన్నీ కొన్ని కోట్లు అవుతాయి ఆ పెనాలిటీలు రద్దుచేసి వచ్చే పంటకైనా దానికి సంబంధించిన మంత్రులు ఉద్యోగులు కూర్చుని సరయిన పద్ధతిలో పరిష్కరించాలని కోరుతూ పోయిన సంవత్సరం కరువుకు గురయిన వీరియా అక్కడ కష్టపడి పండించుకుంటే వారిపైన పెనాలిటీలు వేయడం అక్రమంగా ఉంది కాబట్టి ఇదివరలో ఉన్న పెనాలిటీలు అన్ని రద్దుచేసి త్వరలో డి- లోకలైజేషను చేయాలని తద్వారా ఎవరైనా అక్రమ సాగుచేస్తే వారిపైన పెనాలిటీలు వేస్తే మేము అభ్యంతరం చెప్పమని మంత్రిగారికి విన్నవించుకుంటున్నాను.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) —అధ్యక్ష. యీ పెనాలిటీలు గురించి తిమ్మారెడ్డిగారు చెప్పారు. ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో ఈశ్వరరెడ్డిగారు ఒక పాయింటు రైజు చేశారు ఈ లోకలైజేషను సరిగా చేయడంలేదు అందువలన యీ పెనాలిటీస్ విధిస్తున్నారు అని. మంత్రిగారు సమాధానం చెబుతూ సమగ్రంగా పరిశీలించి ప్రిఫేబ్లవలన కొన్ని పంటలు జరుగుతున్నాయి. అక్కడనే కాదు అన్నిచోట్ల అన్నారు. ఐ. డి. క్రింద కొన్ని లాండ్సు పెట్టారు. అక్కడ డైరక్ట్ క్రాప్స్ పాడైపోతున్నాయి. అలాంటప్పుడు ఆ రైతుకు క్రాప్

ప్రొవిజన్ లేదు. కనీసం ఆ పీరు పారిందని అభిప్రాయంతో పెనాలిటీలు విధిస్తూ ఆ పెనాలిటీస్ గ్రోమోర్ ఫుడ్ కాంపైన్ అని పెడతాం — అలాంటప్పుడు వారు పట్టా చేశారని అభిప్రాయంతో యీ సిసేఫేజ్‌వల్ల పంటచేసినాకూడ మీరు పెనాలిటీస్ విధించి రైతుకు అన్యాయం చేస్తున్నారు కాబట్టి యీ పెనాలిటీస్ మాఫీచేస్తూ ముందు లోకలైజేషను సరిగాచేసి యీ ఐ. డి. నెలలోకూడ యీ సిసేఫేజ్‌వల్ల పంటచేను చేసుకుంటే ఆ మినహాయించేది ఆదర్శంగా పెట్టుకుని యీ పెనాలిటీస్ రద్దు చేయాలని కోరుతున్నాను

శ్రీ జి వెంకటరెడ్డి:—అధ్యక్ష, ఈ కె. సి. కెనాల్ క్రింద ఆయకట్టుకు సుగర్‌కేన్ ఏరియా అని ఐ. డి అని సింగిల్ వెట్ అని నాలుగు విధాలుగా క్లాసిఫై చేశారు. అయితే ఒక కాలువక్రింద డబుల్ వెట్ ఏరియా క్రింది భాగంగా ఉంటుంది. పై భాగంలో సింగిల్ వెట్‌గాని ఐ. డి. గాని ఉంటుంది. అటువంటప్పుడు క్రింది భాగానికి రెండు పంటలకు నీరు వస్తుంది. అక్కడ పరితప్ప వేరే పండే అవకాశంలేదు. ఈ లోకలైజేషనులో కొంత ప్రాంతం వదలిపెట్టడం కొంత ప్రాంతం చేర్చడం ఒక పొలము ఐ. డి గానో సింగిల్ వెట్‌గానో డబుల్ వెట్‌గానో ఉంటుంది. దానిప్రక్కభూమే ఈ లోకలైజేషనులో చేర్చలేదు మరికొన్నిచోట్ల మాకునీరు వద్దు అని చెప్పిన గ్రామాలను యీ ఏరియానుంచి తొలగించలేదుకనుక యీ విషయాలగురించి మినిస్టర్సుకు చాలాసార్లు రిప్రజెంటు చేశాము. కనుక లోకలైజేషను చేయించి యీ పెనాలిటిస్ స్ట్రిక్టుగాఫాలో అవాలి. ఈ రాయలసీమ ప్రాంతంలో కరువులు వస్తున్నాయి అక్కడ రైతులు కష్టాలలో ఉన్నారు కనుక దయచేసి యీ పెనాలిటీస్ రద్దుచేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. వి. కె రావు:—గోదావరి రెండు జిల్లాలలో అధికపంట పండించి చాలా డబ్బు ఖర్చుపెట్టి ఆహారాన్ని ప్రజలకు సమకూర్చినటువంటి పరిస్థితులలో ఈనాడు ప్రభుత్వము పెనాల్టీ విధించిందంటే, సుమారు 13 మంది ఎం. ఎల్. ఏలు సంతకము పెట్టి మంత్రిగారికి మెమొరాండం యిచ్చారు. మంత్రిగారుకూడా దానిని సానుభూతితో పరిశీలించారని ఆశిస్తున్నాము ఎందుకంటే ఇప్పుడు ఆయనకు ప్రత్యేకమైనటువంటి అవకాశముకూడా వచ్చింది. రైతుబాంధవుడేమో రెవిన్యూ లైనులోకి వెళ్ళిపోయాడు. అక్కడ యిటువంటి అక్రమాలు ప్రజలనుంచి గుంజి డబ్బు లాగే పరిస్థితులు అరికట్టడానికి రైతు బాంధవులకు చాలా గొప్ప సదవకాశము వచ్చిందని నేను హృదయపూర్వకముగా విశ్వసిస్తున్నాను. కనుక ఈ అవకాశం మా ఉభయగోదావరి జిల్లాల మెమొరండంద్వారా ఆయనకు ఏర్పడింది. అంతేకాదు, ఈయన గోదావరి జిల్లాకు ఈమధ్యనే వియ్యంకుడుకూడా అయిపోయాడు. ఈ పరిస్థితులలో ప్రభుత్వము యొక్క ప్రత్యేకమైనటువంటి ఆధిపత్యంలో ఉన్నటువంటి మంత్రిగారు సంపూర్ణముగా ఈ మెమొరాండమతో ఆంగీకరించి అక్కడ ఉన్నటువంటి వందలకొలది రైతులపైన విధించినటువంటి ఈ పెనాల్టీ రద్దు చేస్తారని నేను విశ్వసిస్తున్నాను. అందుకు

అనుగుణముగా సమాధానము ఇవ్వకపోతే మాత్రము పేచీ వస్తుంది. హింసపాదులు పెట్టడానికి కూడా పేచీ వస్తుందని భావిస్తున్నాను. అదేమీ రాకుండానే అనుకూలంగా వెంటనే ఈ పెనాల్టీస్ రద్దుచేస్తారని మేము, ఉభయగోదావరి జిల్లాలలో ఉన్నటువంటి వారము ఆశిస్తున్నాము.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అధ్యక్ష, కె. సి. కెనాల్ ఆయకట్టుదారులకు సంబంధించి (శ్రీ) తిమ్మారెడ్డిగారు, వెంకటరెడ్డిగారు, తరువాత ఉభయగోదావరి ఆయకట్టుదార్ల పక్షాన సి. వి. కె. రావుగారు, ఈ ఆయకట్టుదార్లందరికి సంబంధించి జరిగే బాధలగురించి వెంకటేశంగారు చెప్పినటువంటి విషయాలతో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను. కాని ఒక మాటమట్టుకే నాకు అబ్జెక్షన్, సి వి. కె. రావుగారు చెప్పింది, ఈ రెవిన్యూ డిపార్టుమెంట్ అక్రమాలు అన్నారు. అక్రమాలు కాదు .....

(శ్రీ) సి. వి. కె. రావు :—మీరు గతసారి అన్నారు ఈ రెవిన్యూ డిపార్టుమెంటుకు వచ్చినతరువాత ఎన్ని అక్రమాలు జరిగినామో స్వయముగా చూస్తున్నాను. నేను అగ్రికల్చర్ డిపార్టుమెంటులో నాకు తెలియని కాదు అని.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అవి అక్రమాలు కాదు. ఉండే రూల్సుబట్టి, ఉండే చట్టాన్నిబట్టి, దానికి భిన్నంగా ఉన్నప్పుడు ప్రభుత్వము అబ్జెక్షన్ తీసుకోక తప్పదు. అభ్యంతరాలు చెప్పక తప్పదు. ఇప్పుడు మీరు మనవిచేసినట్లు కొన్ని చిక్కులున్నాయి. పెద్ద చిక్కులు ఉన్నాయి. ఈ నీళ్ళు మోములుదిగి కొంత భూమిని పాడుచేయడం జరుగుతున్నది అసలు లోకలైజేషను చేసినప్పుడు, ఆరోజులలో ఎప్పుడో, బహుశా వందసంవత్సరాలు, 60 సంవత్సరాలు అయిఉంటుందేమో, పరిస్థితులు ఊహకు అందక కొన్ని పొరబాట్లు జరిగిఉండవచ్చు. ఇవన్నీ సర్దుచేయడానికి ప్రయత్నము చేస్తున్నాము. రెండవది. కె సి. కెనాల్ అయకట్టుదార్లకు ఉభయగోదావరి ఆయకట్టుదార్లకు, శాసన సభ్యులకు, ఆందరికి మనవి చేసేది ఈ పెనాల్టీస్ అన్నీకూడా నిలుపుదల చేసినాము. నిలుపుదలచేసి బోర్డుఆఫ్ రెవిన్యూ ఫస్టు మెంబరును జిల్లాకు పంపుతున్నాము. ఈ శాసనసభ పూర్తి అయినతరువాత ఆయన పర్యటన ప్రారంభం చేస్తారు. దయచేసి శాసనసభ్యులు, జిల్లాలో ఉండే ప్రజాప్రతినిధులు, సమితి అధ్యక్షులు, పరిషత్తు అధ్యక్షులు అందరుకూడా ఈ కార్యక్రమంలో పాల్గొని ఇది ఒక సర్వేమాదిరి నాకు సహాయపడే దానికి వీర్పాటు చేస్తారని కోరుతున్నాను సాధారణంగా ఎవరికైనాసరే పెనాల్టీ అనే మాట తన ఆత్మగౌరవానికి భంగకరంగా ఉంటుంది. తాను కష్టపడి పండించినదానికి పెనాల్టీనా అని చెప్పడం జరుగుతూ ఉంటుంది. కాని దాంట్లో నేను ఒకటి మనవి చేస్తున్నాను. ఈ లోపాలను సవరించేటట్లుగా ఉంటే, నీటి పంపకము సక్రమముగా ఉండేటట్లుగా ఉంటే, ఒక్కొక్క సమయంలో జరుగుతూ ఉంటుంది— నీటికితగినట్లుగా భూమిని సాగుచేయకుండా హెచ్చుగా చేసేటట్లయితే ఈ భూమి ఎండిపోవలవస్తుంది ఒక్కొక్క సమయములో నీళ్ళకు తగినంతగాభూమిని సాగుచేయకుండా తక్కువగా చేస్తే నీళ్ళు వృధాగా పోగొట్టుకోవడం జరుగుతుంది.

re : Delay in payment of pensions to retired staff of the office of the District Health Officers.

ఇది ఒక టెక్నికల్ విషయమని కూడా మనవిచేస్తున్నాను. రెండవది సెకండ్ క్రాప్‌కు సంబంధించి. ప్రతిచోట యిదివరకు మాగాణిపైరు పండించాలని ధ్యాస ఎక్కువగా ఉండేది. ఆ విధానములోకూడా కొంత మనిషి మార్పులు తీసుకు రావాలి. ఈ విషయాలన్నింటిగురించి ప్రభుత్వము శ్రద్ధ తీసుకొంటుంది మీ సహకారము కావాలని మనవిచేస్తూ ఇప్పుడు విధించినటువంటి పెనాల్టీ ఇవన్నీ పరిశీలన చేసేవరకు, వసూళ్ళు నిలుపుదల చేశామని మనవిచేస్తున్నాను మొదటివారమునుంచో రెండవ వారమునుంచో బోర్డు మెంబరువచ్చి అందరితో సంప్రదించి వివరాలు సేకరిస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. బుచ్చిరాయుడు :— మళ్లీ రెవిన్యూబోర్డు మెంబరు అంటే వాళ్ళు సహజంగా వసూళ్ళుకోసం చూడడం జరుగుతుందిగాని రైతులకు ఉపయోగకరంగా చేసే మెంటాలిటీ ఉండదేమో అనే భయము ఉన్నది. మనకంతా ప్రాక్టికల్‌గా తెలుసు వారు ఏ విధంగా ఉంటారనేది. Therefore you can do it directly without anybody.

శ్రీ పి. తిమ్మారెడ్డి :—మీరుకూడా వారితో సహకరించి, వారితో బయలుదేరి ఈ వివరాలన్నీ సేకరించి, సహకరించవలెనని మనవి చేస్తున్నాను. Till that report is finalised, till it is satisfactorily gone through, these penalties will not be proceeded .

re:—Delay in payment of pensions to retired staff of the Office of the District Health officers.

Sri P Venkateshan (Dharmavaram) :— In G O. 1899, dated 17–7–60 orders have been issued provincialising the establishments on the office of the District Health Offices in the Andhra egion Again in G O. Ms. No. 1299, Health, dated 19–6–65, orders have been issued to opt to the Government service or to remain in Zilla Parishad. Accordingly the following people have opted to Govt services · 5 U. D clerks of Krishna, Cuddapah, Visakhapatnam, East Godavari and Nalgonda, 81 L. D. clerks of various districts 2 typists of Krishna and Guntur District, 6 clerical attenders of various districts, 60 peons of various districts and 7 persons of low grade watchers like the Punka Pullers etc Out of this there are 8 L. D. clerks in Anantapur district. Some people have retired from service but they are not given any pension. Inspite of Zill Parishads promise to contribute their proportionate pension, the Government is not at all considering to issue orders for pension. If they had remained under Zilla Parishad under G. O. 89, Panchayat Raj, dated 17–2–66, they could have drawn pension. But since two years so many have applied for pension but still it is under consideration. The applications are being tossed between the Health Department and the Finace Department· So, nothing has been finalised. Similarly the Ex-District Board service who are in Highways Department hade been given pension but unfortunately the employees under the Public Health Department are not given the pension So, the Government has to take a serious view of this and orders may be passed to issue pension for these employees.

Sri Mohd Ibrahim Ali Ansari :- Sir, consequent on the abolition of the District Boards and constitution of the Zilla Parishads and Panchayat Samithis, the establishment of the Offices of the former district Health Offices is provincialised in 1960. Prior to that date they were eligible for the benefits of the Contributory Provident Fund scheme only but the provincialisation of the services they would have been continued in the District Board services and they would have been eligible for pensionary benefits from 1-4-61. To become eligible to draw pension by one who put in 10 years in Government and should be a permanent member. In case of those employees whose services have been provincialised in 1960 having completed their prescribed period of 10 years in Government list, they are not eligible for pension but eligible for gratuity etc It has been examined and orders have since been issued making them eligible for pension as per normal rules.

Sri P. Venkatesan :—The similar case in Highways are drawing pension whereas the employees in the Health Department are not being given pension. If they had continued in Zilla Parishad they could have drawn pension from 1962. So, this is an anomaly. It has to be examined and they should be given orders for drawing pension.

Sri Mohd. Ibrahim Ali Ansari :—Just two days back orders have been already issued to count their services to give them pension.

Sri P. Venkatesan:—Since 1962 what are the orders ?

Sri Mohd. Ibrahim Ali Ansari : -The services in the Zilla Parishad or the District Board to be counted for pension and pension given to them.

(Mr. Deputy Speaker in the Chair)

(శ్రీ డి. వెంకటేశం :—అధ్యక్ష, పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్, ఇవాళ 23 వ తేదీ ఆంధ్రజ్యోతిలో తనను రాజీనామా చేయవలసిందిగా కోరకుండా కేంద్రం కావాలంటే ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు చేసుకొనవచ్చునని కూడ ముఖ్య మంత్రి వాదిస్తున్నారని ఒక వార్త పడింది. దానిని గురించి ముఖ్యమంత్రిగారు ఏమి చెబుతారు?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఆ వార్త ఆంధ్రజ్యోతిలో పడింది అన్నారు. ఆంధ్రజ్యోతిలో ఏమి పడుతుందో, అది బ్రహ్మకే తెలియాలి.

(శ్రీ జి. లచ్చన్న :—ఆది నిజమా, అబద్ధమా అని కొంతమందికి సందేహం ఉంది అడుగుతున్నారు.

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మీకు ఏ మాత్రం సందేహం అవసరం లేదు. అటువంటి మాట చెప్పేటటువంటి ప్రసక్తియే లేదు.

Sri P. Narasinga Rao:—Two days back while answering to the question of medical admissions last year, the Hon'ble Minister has

promised to lay a detailed note on the Table of the House. When that note will be laid?

Mr. Deputy Speaker :—Was there any assurance of that type?

Sri Mohd. Ibrahim Ali Ansari .—Yes Sir. I have asked the permission of the Hon'ble Speaker to lay the note on the Table of the House. I have not heard anything from him.

Sri P. Narsinga Rao ;—When it will be laid and when the permission will be given and what is the stage?

Mr. Deputy Speaker :—Before we close to-day I will find out and tell you.

శ్రీ సి. వి. కె. రావు :—అధ్యక్ష, వెంకటరమణపురం కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ విషయంలో పేపర్స్ యీ హవుస్ ముందు పెడతామన్నారు. దానిపై అరగంట చర్చకు అవకాశం ఇస్తే విషయం ఒక వారం రోజులలో ఆలోచిస్తామన్నారు. ఆ సొసైటీ విషయంలో చాలా గోల్‌మాల్ జరిగింది. అది వారం రోజులలో యీ హవుసుముందు పెడతామన్నారు. ఇప్పటికి రెండు వారాలుపైగా దాటిపోయింది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఆ కాగితాలు మంత్రిగారు 27 వ తేదీ టేబుల్ మీద పెడతాము అన్నారు.

శ్రీ సి. వి. కె. రావు :—పెట్టిన తర్వాత—దానికి అరగంట చర్చకు అవకాశం ఇస్తామన్నారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—మీరు వ్రాసి పంపండి. పొజిషన్ ఏమిటో కనుక్కొంటాను.

శ్రీ పి గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—రివర్ ట్రిబ్యునల్స్‌కు సెంట్రల్ గవర్నమెంటుకు ఏదైతే కేసు సబ్మిట్ చేసినారో దానిని యీ హవుసుముందర పెట్ట వలసిందిగా కోరి ఉన్నాను. వారు దానిని ఎంక్వయిరీ చేసిన తర్వాత యీ హవుసు ముందర చెబుతామని ముఖ్యమంత్రిగారు మూడు రోజులక్రితం ఒక హామీ ఇచ్చారు.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—అది కొంత వల్యూనప్ తింగ్. లైబ్రరీలో ఐదారు కాపీలు పెడతాము. చూసుకోవచ్చును.

MOTION UNDER RULE 95 OF THE ASSEMBLY RULES

re : Serious situation in Telangana area.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్ష, తెలంగాణా ప్రజల శ్రేయస్సుదృష్ట్యా, ఆంధ్ర ప్రజల శ్రేయస్సుదృష్ట్యా ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఇవ్వటము, దానికి ఒప్పుకోవటం మంచిది అని నేను విశ్వసిస్తున్నాను. అంతేకాకుండా అది తప్పదు అని మనవిచేస్తున్నాను. విద్యార్థులు కళాశాలలకు, పాఠశాలలకు వెళ్ళాలనే వార్త ఇవాళ పేపర్స్‌లో మనం చూశాము. ఆ విషయంలో ప్రప్రథమంగా విద్యార్థులను నేను అభినందిస్తున్నాను. వారు చేసిన త్యాగాలు, వారు చూపించిన పోరాటము,

దృఢనిశ్చయము—ఇది వాస్తవంగా చరిత్రలో విస్మరించరానటువంటిది. ఇది చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించతగిన విషయము.

శ్రీ సి. వి. కె. రావు :—ప్రిన్సిపాల్ స్పీకర్ బాగానే ప్రారంభించారు. ఆయనను కాంప్లిమెంట్ చేస్తున్నాను విద్యార్థులు స్కూల్సుకు వెళ్లటం విషయంలో హర్షిస్తున్నారు క్రోకడయిల్ టియర్సు కారుస్తున్నారు.

శ్రీ జి. లచ్చన్న :—ఒక వాక్యం చెప్పారో లేదో అభినందనలు ఎందుకు? అఖరు వాక్యం విన్నతర్వాత అభినందిద్దురుగాని.

శ్రీ సి. వి. కె రావు :—క్రోకడయిల్ టియర్స్ బాగానే కార్చారు. అందు చేత ఆయనను నేను అభినందిస్తున్నాను

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్ష. నేను ప్రారంభం చేయకముందే, మాట్లాడడం మొదలు పెట్టగానే సి. వి. కె రావుగారు మొసలి కన్నీరు నేను కార్చినాను అని మనవి చేశారు. 12 సంవత్సరాలు మొసలి కన్నీరు బాధ భరించలేకనే ఈనాడు రాష్ట్రంలో ఈ పరిస్థితులు ఉన్నవని మనవి చేస్తున్నాను. అయ్యా, ఇక మీరు మొసలి కన్నీరు కార్చవలసిన అవసరము లేదు. మేము భరించే స్థితిలో లేము. మీ మొసలి కన్నీరుకు మరొకసారి నేను అభినందిస్తున్నాను, ధన్యవాదాలు తెలిపిస్తున్నాను. ఇకనైనా ఋణవిముక్తులను చేయించండి 9 మాసాలుగా జరిగినటువంటి చరిత్ర, 9 మాసాలుగా జరిగినటువంటి పోరాటం మీకు తెలుసు. ఈ పోరాటంలో వాళ్లు ఎంతో ఆత్మ నిగ్రహాన్ని చూపించారు. దీనికి కారణం ఏమిటి? దీనిని వివిధంగా మనం పరిష్కరించుకోవాలి. అనే మౌలికమైన ఆలోచనలోకి పోకుండా దీనిని ఈ విధంగా విడిచిపెడితే చాల తీవ్ర స్వరూపం వస్తుంది. చాల భయంకరమైన స్వరూపంలో పరిణామాలు వస్తాయి. పరిణామాలు మనం ఆలోచించిన విధంగా కాకుండా చాల భయానకంగా ఉంటవని మరొకసారి మనవి చేస్తున్నాను ఈనాడు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక ప్రతిపత్తిని గురించి మాట్లాడినప్పుడు, యిదేదో కేవలం మన ఆలోచనతో మాటాడినటువంటి మాట కాదు. ఉద్యమ స్వరూపంలో వచ్చిన మాట కాదు. ఒకసారి వివరాలలోకి పోతే అనలు తెలంగాణ రాష్ట్రం కావాలి. ఆంధ్రప్రదేశ్ వద్దు. ఆంధ్రప్రాంతంలో తెలంగాణ ప్రాంతం విలినీకరణ జరగకూడదు అనే దృఢ నిశ్చయం ఆవేదన. ఆందోళన ఆ నాడు ప్రజలలో ఉన్నప్పుడు ప్రజా ఉద్యమాన్ని అణచి తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో విలినీకరణ చేసిన అంశం మీకు తెలుసు. తెలంగాణ రాష్ట్ర దృష్ట్యా, తెలంగాణ ప్రజల శ్రేయస్సు దృష్ట్యా, ప్రత్యేక తెలంగాణ అత్యవసరం, తప్పనిసరి అనే విషయంలో కొన్ని ప్రముఖమైన అభిప్రాయాలు నేను మీ దృష్టికి తీసుకువస్తాను 1954, జూన్ 8 వ తేదీన తెలంగాణ కాంగ్రెసు వారు ఒక సమావేశంలో నిర్ణయించిన రిజల్యూషన్ మీ దృష్టికి తీసుకువస్తున్నాను

Congress men from the Telugu speaking area (Telangana) met on June 7 and 8, 1954 and unanimously passed a resolution demanding the formation of Telangana State. The following is an abstract from the resolution. This was subsequently adopted by the Hyderabad P. C. C.

"In the opinion of this meeting, the peramount consideration before the States Reorganisation Commission should be those of National Security, Defence, Administrative advantages, financial considerations and Economic progress of each State as well as nation as a whole, while Language no doubt forms an important factor. In view of the above this Committee is of the opinion that the Pradesh Congress executive shouldr ecommended for the formation of TWO Telugu speaking states in the Indian Union." ఆదే విధంగా అనాడు పి. సి. సి. యూనానిమస్‌గా రిజల్యూషన్ చేసిన భుటం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతేకాకుండా ఎస్. ఆర్. సి. రిపోర్టులో ప్రప్రథమంగా వారు ఈ విషయాన్ని చాల వివరంగా పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని ;: ముఖుల అభిప్రాయాలు తెలుసుకొని, విభిన్న రంగాలలో ఉన్న ఎక్స్‌పర్ట్స్ అభిప్రాయాలు తెలుసుకొని వచ్చిన కన్‌క్లూజన్ కూడ తమ దృష్టికి తీసుకువస్తున్నాను.

"We have come to the conclusion that it will be in the interests of Andhra as well as Telangana if, for the present, the Telangana area is constituted into a separate State, which may be known as the Hyderabad State with provision for its unification with Andhra after General Election (1962). If by two thirds majority the Legislators of Hyderabad State express themselves in favour of such unification" రి ఆర్గనైజేషన్ ఆఫ్ స్టేట్స్ చేయాలి అనే విషయంలో పరిశీలించడానికి మౌలికంగా సమస్యలు ఆలోచించడానికి వివరాలను పరిశీలించడానికి చేసినటువంటి ఆ కమిటి యొక్క అభిప్రాయం యిది. అనాడు యిక్కడ ప్రజల యొక్క భయాలను, ప్రజల యొక్క ఆందోళనను, ప్రజల యొక్క సందేహాలను కూడ చాల వివరంగా ఆ కమిటిలో చెప్పడం జరిగింది.

At para 378 of the S. R C. Report it was stated : "One of the principal causes of the opposition to the merger is the apprehension felt by the educationally backward people of Telangana that they may be swamped and exploited by the more advanced people of the coastal area ..if they join Andhra they will be unequally placed in relation to the people of Andhra and in this partnership the major partner will derive all the advantages immediately, while Telangana itself may be converted into a c lony by the enterprising coastal Andhras." కోస్టల్ ప్రాంతపు ఆంధ్రులకు యిది ఒక కాలనీగా అవుతుందనేది యివ్వాళ చెప్పినటువంటి మాట కాదు. స్పెసిఫిక్‌గా ఈ విధమైన పరిస్థితులు వస్తాయని ఆ నాడు ఏదైతే మేధావులు ఆలోచించి దానియొక్క పరిణామాలు ఏవిధంగా రాబోతాయని చూపించినారో అటువంటి పరిణామాలే ఈనాడు అవి నగ్న సత్యాలుగా మన కళ్లముందు కనిపిస్తున్నవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ తరువాత ఈ ఎక్స్‌ప్లాయిటేషన్ చాల రోజులకు ప్రారంభం అయినది కాదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ వెంటనే ఆంధ్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించినదని యిప్పుడు నేను చెప్పడం కాదు. అప్పుడు ఉన్నటువంటి పెద్దలు దీనిని గురించి గోవింద వల్లభపంత్, హోమ్ మినిష్టరు, దృష్టికి తీసుకువచ్చిన అంశాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

Seventeen months after the formation of the Andhra Pradesh the Telangana Mahasabha which could dare point out the omissions

of the then rulers of Andhra Pradesh, stated in a memorandum submitted to the then Union Home Minister Mr. Govind Vallabh Pant—

"These seventeen months experience of the Andhra Pradesh Administration has proved inimical to the interests of Telangana region. Government have failed to create any healthy atmosphere or good traditions for emotional integration of the two regions which is more essential and a pre-requisite for political consummation The fears entertained by many people of this region, at the time of the formation of Andhra Pradesh came to be true.

It is in this context that we approach you, honoured Sir, to probe into the affairs of the Andhra Pradesh Government in relation to Telangana region, and help to set matters right in the larger interests of our Mother Land." అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడ్డ రెండున్నర సంవత్సరాల తరువాత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూగారికి కూడ ఒక మెమొరాండం సమర్పించుకోవడం జరిగింది.

There is only one course left to the Government of India to find out the results of States Reorganisation by appointing a High Power Committee to go into all the injustices the grievances committee was a farce and only an eye wash and majority of cases sent up are buried fathoms deep. The pitiful wails of Telangana people and service personnel do not reach the ears of powers that be, because of the din created by our leaders for their coveted positions in the party and the Government. కేవలం ఈనాడువచ్చినటువంటి విషయంకాదు. ఆనాడు జరుగుతున్నటువంటి అన్యాయాలను ఎప్పటికప్పుడు కేంద్రప్రభుత్వానికి, ప్రముఖులకు, నాయకులకు తెలుపుతున్నటువంటిది కేవలం రాజకీయంగానేకాదు. సర్వీసెస్ ఆర్గనైజేషను ద్వారాగాని,ఉపాధ్యాయులుగాని ఎప్పటికప్పుడు ఈ ఆందోళన ప్రజలలో తీవ్రంగా అంటు కొన్నటువంటి విషయం తమకు తెలుసు అంతేకాకుండా రీజినల్ కమిటి మొదటిటరమ్‌లో గాని, రెండవ టరమ్‌లోగాని మూడవ టరమ్‌లోగాని ఎప్పటికప్పుడు వివరంగా జరుగు తున్నటువంటి అన్యాయాలు, సర్‌ప్లసెస్‌గురించిగాని, సర్వీసెస్ గురించిగాని డెవలప్ మెంట్ పర్స్ గురించిగాని డిస్‌పారిటీస్ గురించిగాని, ఎడ్యుకేషన్ పర్సంటేజెస్ గురించిగాని ప్రభుత్వదృష్టికి వారి రిపోర్టులద్వారా తెచ్చినటువంటిదికూడా తమకు తెలుసు. ఈ రిపోర్టులన్నీ కేవలం పెటిషన్స్‌గా, మహాప్రభో మీరు మొరాలకించండి అన్న విధంగానే అవి చూచి ప్రక్కకు వేయబడ్డాయి. వాటిని గురించి సీరియస్‌గా ఆలోచించి ఈ సమస్యలు ఏ విధంగా పరిష్కరించాలని ఒకనాడుకూడ ఆలోచించలేదని అంటే వాస్తవానికి దూరం కాదు. అయితే యీ విధంగా పన్నెండు సంవత్సరాలనుంచీ జరిగిన యీ సంఘటనలకు బాధ్యులు ఎవరు? కేవలం కొంతమంది—ఒక్క ముఖ్య మంత్రేనా? లేక యీ బ్రహ్మానందరెడ్డిగారేనా, అంటే నేను వ్యక్తిగతమైన దృష్టిలోకి పోదలుచుకోలేదు. దానిలో బ్రహ్మానందరెడ్డిగారు, కారణం కావచ్చు, సంజీవరెడ్డిగారు కారణం కావచ్చు, అప్పటినుంచి యిప్పటివరకూ వున్న తెలంగాణా మంత్రులు, నాయకులూ కారణం కావచ్చు. వాస్తవానికి, ఈ కారణాలు తగాదాలలో, యీ

కారణాల జంజాటాలలోపడి యీనాడు యీ సమస్యను పరిష్కరించడం ఆపడం సరియైనది కాదని మనవి చేస్తున్నాను. ఇన్ని తీవ్రమైన అన్యాయాలు జరిగినవని, ఏవిధంగా కూడా యీ అన్యాయాలను పరిష్కరించే పరిస్థితి దాటిపోయిందనే పరిస్థితిలో యీనాడు యింత తీవ్రంగా యీ ఉద్యమ స్వరూపం వున్నప్పుడు యీనాడు యీ చర్చలను మనం జరుపుకుంటున్నాం. అయితే యీ సంఘటనలు, యీ పరిస్థితి ముందుగానే ఊహించినవా, ఇవి కేవలం అనుకోనివిధంగా వచ్చాయా, అంటే — యివి కేవలం అప్పటికప్పుడు, తాత్కాలికమై ఉద్రేకంతో, తాత్కాలికమైన ఆవేశంతో వచ్చినవా, కేవలం రాజకీయ నాయకుల పరిస్థితివలన, మరొక పరిస్థితివలన వచ్చినవా, అంటే అది వాస్తవం కాదు. ఒక్కసారి మీరు గుర్తుచేసుకోవాలి. నవంబరులో యిక్కడ మనం చర్చించుకునేటప్పుడు, ప్రతిపక్ష నాయకులు లచ్చన్నగారు చెలవిచ్చారు. యీనాడు మన ముందు వున్న విషయాలు, కేవలం యివి తాత్కాలికంగా వచ్చినవి కావు, ప్రజల హృదయాలనుండి వచ్చినవి; వాటికి సరియైన పరిష్కారం, సరియైన న్యాయం యిప్పుడు చేకూర్చకపోతే యిది చాలా తీవ్రమైన స్వరూపంలోకి వెడుతుంచనే విషయం గుర్తుంచుకోవాలి; అధ్యక్ష, ఆనాడు యీ విషయాలన్నింటినీ మీద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తే వారు చేసినది ఏమిటి, వారు ఆనాడు కనీసం వీటి పరిష్కారానికి ఆలోచించారా, అని అడుగుతున్నాను. ఏదో శాసనసభలో, నాలుగు మాసాలకాలం వెళ్లబుచ్చేద్దామనే ఉద్దేశంతో — యిదంతా నాకు వదిలెయ్యండి అనే వారి అలవాటుప్రకారం చతురతతో, హాస్యోక్తితో చెప్పేశారేగాని, కనీసం వాటి పరిష్కారానికికూడా వారు ఆలోచించలేదు ఆ తరువాత, జనవరికి ఈ ప్రజాఉద్యమం ఎంత తీవ్రస్వరూపంలోకి వచ్చిందో తమకు తెలుసు, ముఖ్యమంత్రిగారికి తెలుసు, ప్రజలందరికీ తెలుసు దాని తీవ్రతను మనమంతా చూశాము. ఆ పరిస్థితిలో 19 నాడు ముఖ్యమంత్రిగారు పెట్టిన అఖిలపక్ష నాయకుల సమావేశం అందరికీ తెలుసు. అది ఎంత హాస్యాస్పదముగా తయారయినదోకూడ మనకు తెలుసు. అయితే ముఖ్యమంత్రిగారు అనవచ్చు-నేను సర్ప్లసెస్ విషయం, సర్వీసెస్ విషయం గురించి చెప్పానుగదా, కాని పైన వున్నవారు ఆ విధంగా చెప్పారు, దానికి నేనేమి చేయాలి, అని వారు అనవచ్చు. ఇది యిద్దరు తగాదా పడినప్పుడు పెద్దమనిషి చెప్పే మాట మాదిరిగా వుంటుందితప్ప ముఖ్యమంత్రి చెప్పే మాటగా లేదని మనవిచేస్తున్నాను. ఒక ముఖ్యమంత్రి నేను నేను ఈ విషయాలను చూస్తాను, నేను బాధ్యత వేసుకుంటాను. యీ సమస్యలన్నిటినీ నేను పరిష్కారం చేస్తాను అని అభయం యిచ్చినప్పుడు — ప్రతిపక్షంలో వున్నవారుగాని, యితర సభ్యులుగాని విశ్వసిస్తున్నారా; మీరు ఎందుకు విశ్వసించారు, అనడం హాస్యాస్పదం. ఇవాళ కోర్టు కొట్టివేసినప్పుడు ముఖ్యమంత్రిగారు తానుగా దానికి బాధ్యత వహించవలసి వుంటుందిగాని, మరెవరూ బాధ్యత వహించడానికి సిద్ధం కారు, సిద్ధం కావడం న్యాయంకూడా కాదని మనవి చేస్తున్నాను. ఈ పరిస్థితిలో 9 మాసాల చరిత్ర తమకు తెలుసు. ఈనాడు ఈ ఉద్యమం పేరిట తొమ్మిది మాసాలుగా జరుగుతున్న పరిస్థితులన్నీ ఒక్కసారి గమనించండి. ఇది కేవలం పిల్లకాయల ఉద్యమంగా, నలుగురికి సంబంధించిన ఉద్యమంగా ఆలోచిస్తే మాత్రల తప్పు. కాని, ఈనాడు దేశంలో వున్న సమస్యలన్నింటినీ చూస్తున్నాం, రాష్ట్రాలలో వస్తున్న సమస్యలను, వాటి పరిష్కారాలనుకూడా చూస్తున్నాం. అంతేకాక

ప్రజాస్వామ్యంలో యితరదేశాలలో వస్తున్న సమస్యలనుకూడ చూస్తున్నాం. వీటిని చూస్తున్నప్పుడు, గాడిద చేలో పడినట్లు ప్రవర్తించే యీ ప్రభుత్వాల పద్ధతులను చూసినప్పుడు ప్రజాస్వామ్యం మౌలికంగా ఎటుపోతున్నదనే అనుమానం కలుగుతూ వుంటుంది ఈనాడు యీ ప్రజాఉద్యమాన్ని అణచడానికి అవకాశం వుందా, లేదా అనే విషయం పరీక్షించండి. తొమ్మిది మాసాలుగా ఎన్నెన్ని విధాలుగా ఉద్యమం పెరిగిందో, ఎన్నెన్ని విధాల ఉద్యమంయొక్క తీవ్రత ప్రజల దృష్టికి వచ్చిందో, ప్రజలు ఏ విధంగా ఆ తీవ్రతను వ్యక్తం చేశారో మీరు ఒక్కసారి జ్ఞాపకం చేసుకోవాలి. తొమ్మిది మాసాలక్రిందట ప్రారంభమైన యీ ఉద్యమం, యిది అన్ని రంగాలలో వున్న ప్రజలకూ ప్రాకింది. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా యీ ఉద్యమంలో చాలా క్రమశిక్షణతో 15 సార్లు బంద్ జరిపారు. 15 రోజులు బంద్ అంటే కేవలం ఒక్కసారి కాదు, రెండవ మే సందర్భంగా వరంగల్లులో పదిరోజులు వరుసగా బంద్ జరిపారు. అది గుర్తుంచుకోవాలి. సికిందరాబాద్‌లో ఆదే విధంగా వారం రోజులు కంటిన్యుయస్‌గా బంద్ జరిగిన అంశంకూడా గుర్తుంచుకోవాలి ఈ విషయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రేడ్ యూనియన్ వర్కర్స్, అన్ని రంగాలలోని ప్రజలు లక్షలాది ఎన్ని పద్ధతులద్వారా వీలయితే అన్ని పద్ధతులద్వారా తమ అభిప్రాయాన్ని— ప్రత్యేక తెలంగాణా కావాలని—వ్యక్తం చేసిన సంగతి మీకు తెలుసు. అయితే యీ సందర్భంలో విద్యార్థులనుగాని, యీ ఉద్యమంలో సత్యాగ్రహులుగా పాల్గొన్నవారిని ఎన్ని వందలమందిని, ఎన్ని వేలమందిని జైల్సులో పెట్టారో తమకు తెలుసు. దాదాపు ఒక లక్షమందినీ యీనాడు ఈ సత్యాగ్రహం పేరిటగాని, 144 సెక్షనుక్రిందగాని జైల్స్‌లో పెట్టారు. ఇది ఈనాటి చరిత్రలో ఎక్కడా కనీ వినీ ఎరుగని హాస్యాస్పదమైన, దుర్మార్గమైన, నికృష్టమైన పరిస్థితి అని మనవిచేస్తున్నాను ఈ ఉద్యమంలో ప్రభుత్వం అవలంభించిన పద్ధతులనుకూడా ఒక్కసారి గమనించండి. ప్రభుత్వం కొన్ని రికార్డును సృష్టించింది యీ ఉద్యమంలో. అధ్యక్ష, 9 నెలలుగా యీ ప్రాంతంలో 144వ సెక్షన్ అమల్లో ఉన్నది ప్రతి శనివారం రేడియోలో ప్రకటన జరుగుతుంది యీ సెక్షన్ అమలు పొడిగింపబడుతున్నట్లుగా. ఎక్కడయినా తొమ్మిది మాసాలు 144వ సెక్షన్ అమల్లో ఉందా? అదేవిధంగా పి డి. ఆక్టు క్రింద 252 మందిని అరెస్టు చేశారు, మొట్టమొదటనే యీ ఆక్టు వచ్చినప్పుడే, 1950 లోనే ప్రతిపక్షనాయకులు—It is lawless law అని చెప్పడం జరిగింది. ఇప్పుడు —It is dancing under the monstrous head of headless head. యీ అరెస్టులన్నీ చూడండి బద్రివిశాల్‌పిట్టిగారిని సెక్షన్ 307 క్రింద—'ఎటెంప్ట్ టు మర్‌డర్' క్రింద అరెస్టు చేయడం జరిగింది. కానన సభ్యులు నరసింగరావుగారిని సెక్షన్ 307 'attempt to murder' క్రిందనే అరెస్టు చేయడం జరిగింది. ఈ విషయంలో, పోలీసు కమిషనర్‌కి గానుక చట్టంపై రూల్సుపై ఏమైనా కొద్దోగొప్పో గౌరవం, మర్యాద ఉంటే యీనాడు యీ మూడు వందల మందిని మర్డర్ చేసినందుకు యీ చీఫ్ మినిస్టర్‌ను, యీ కాబినెట్ మినిస్టర్సును 307 సెక్షన్ క్రింద అరెస్టుచేసి కేసులు పెట్టవలసిన ఘట్టమిది. ఇవన్నీ విస్మరించి, హాస్యాస్పదంగా తప్పుడు కేసులు పెట్టడం మనమంతా గమనించాము. మరొక

ఘట్టం- 40 సార్లు పోలీసు ఫైరింగు జరిగింది. ఈ ఒకేఒక ఉద్యమాన్ని అణచడానికి 40 సార్లు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ప్రభుత్వమే ఆ రికార్డునుకూడా సృష్టించింది. అధ్యక్ష, పదివేలమంది స్త్రీలు యీ ఉద్యమంలో వచ్చిన అంశం మీరు చూశారు. ఈనాడు ఒక ప్రజాస్వామ్య ఉద్యమంలో యింతమంది మూకుమ్మడిగా, ఒక ఆవేశంతో, ఒక వాస్తవం కొరకు, ఒక కాజ్‌కొరకు యింతమంది స్త్రీలు ముందుకువచ్చి పోరాడిన ఘటన చరిత్రలో ఎప్పుడూ ఉండలేదంటే అది వాస్తవానికి దూరంకాదు. అధ్యక్ష, యీ ప్రభుత్వం ఏవిధంగా ప్రవర్తించినదో మరొక్కటికూడా చూడండి--పి.డి. ఆక్టులో గెజిటెడ్ ఆఫీసర్‌ను కూడా అరెస్టు చేసిన సంఘటన యిక్కడ మనం చూశాము. ప్రప్రథమంగా ఆ సంఘటన యిక్కడ జరిగింది. ఎన్ జి ఓస్‌ను పి.డి. ఆక్టు క్రింద అరెస్టుచేశారు. అధ్యక్ష, యీ సందర్భంలో ఒక విషయం చెబుతాను. పి డి. ఆక్టు క్రింద ఒక ప్రభుత్వోద్యోగిని అరెస్టు చేసినప్పుడు 24 గంటలలోపల ఆ ఉద్యోగిని సస్పెండ్ చేయాలి. సస్పెన్షన్ ఆర్డర్స్ యివ్వాలి. కాని, రెండు రోజులు జైలులోపెట్టి, జైలునుంచి వచ్చినతరువాత రిపోస్టింగు ఆర్డర్సు యివ్వరు. డాక్టర్ గోపాల్, అసిస్టెంట్ సర్జన్, ఎన్ జి.ఓస్ సెక్రెటరీ ఆర్. బి మూలి యిదేపరిస్థితిలో పెట్టబడ్డారు. వారిని సస్పెన్షన్‌లో పెట్టకపోవడంవలన, ఆ ప్రొవిజన్‌క్రింద వారికి సబ్‌సిస్టెన్స్ ఎలవెన్స్‌కూడా దొరకడంలేదు. మరొక ప్రక్కన జీతం రానడంలేదు. రిపోస్టింగు చేయడంలేదు. ప్రభుత్వం రూల్సుకు వ్యతిరేకంగా యీ విధంగా కొనసాగిస్తూ ఉండడంవలన, సబ్‌సిస్టెన్స్ ఎలవెన్స్‌గాని, జీతంగాని ఏవిధంగా రాబట్టుకోవాలో అర్థంకావడం లేదు. ప్రభుత్వ ప్రధాన ఆంగమైన ఎన్.జి ఓస్ గురించిగాని, గెజిటెడ్ ఆఫీసర్సు గురించిగాని వారి అభిప్రాయాలు ముఖ్యమంత్రిగారు ఆప్పుడప్పుడు తమ ప్రకటనలలో సెలవిచ్చిన దానినిబట్టే తెలుస్తుంది. ప్రభుత్వానికి పోలీసు ఆఫీసర్సుపైన కూడా విశ్వాసంలేదని చేసిన ప్రకటనలుకూడా మీ గుర్తుకు తెస్తున్నాను. ఇప్పుడున్న పోలీసు ఆఫీసరులమీద విశ్వాసంలేదు, ఉద్యోగస్థులమీద విశ్వాసంలేదు, గెజిటెడ్ ఆఫీసర్సుమీద విశ్వాసంలేదు, టీచర్సుమీద విశ్వాసంలేదు, క్రేడ్ యూనియన్ వర్కర్సుమీద విశ్వాసంలేదు, ప్రొఫెసర్సుమీద విశ్వాసంలేదు. ఈ విధంగా యిక్కడ అన్నిరకాల ప్రజలమీద, అన్ని రంగాలలో ఉన్న ప్రజలమీద విశ్వాసం లేకుండా మరి ఏవిధంగా యీ ప్రభుత్వం కొనసాగుతుందో తమరే సెలవివ్వాలి. ఈ పరిస్థితులలో ముఖ్యంగా మరొక విషయం మీదృష్టికి తెస్తున్నాను. ఈ 9 మాసాలుగా యీ ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులద్వారాగాని, అధికారుల ద్వారాగాని జరిపిన దారుణ కాండలు మనవిచేయాలంటే నాకు ఎక్కువ సమయం యివ్వరని నాకు తెలుసు. పాఠశాలలు కూడా జైళ్ళుగా మార్చబడినాయి. ఇటువంటి పరిస్థితి ఇంతవఱకు నిజాంకాలంలో అయినా ఎప్పుడైనా చూచారా? ఇంత తీవ్రమైన పరిస్థితులు ఉంటే ఒక ప్రక్క ఏదోవిధంగా మాటలు చెప్పి ఒప్పించశానికి నచ్చచెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు. వారు చెప్పేమాటలలో 56లో ఏవిధంగా వున్నావు, నిజాం ప్రభుత్వకాలంలో ఏవిధంగా ఉన్నావు, ఇప్పుడు ఏవిధంగా ఉన్నావు అని తారతమ్యాలు చూపించి నచ్చచెప్పి, ఒప్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఏ దేశచరిత్రలో అయినా అభివృద్ధి చెందుతున్న పరిస్థితులలో జరుగుతున్న అభివృద్ధిని రెండు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధిని పోల్చిచూడాలికాని నిజాంకాలంలో

ఏవిధంగా ఉన్నారు, యిప్పుడు ఏవిధంగా అభివృద్ధి వచ్చింది అని చూడడం హాస్యాస్పదం. చిన్నగా చూడడం, అవివేకమైనమాట అని మనవిచేస్తున్నాను ఈనాడు కొంతమంది, కొన్ని పార్టీలు ఇది నిజాం అనుయాయులైన ఫ్యూడల్ వ్యవస్థచే సృష్టించబడిన ఆర్గనైజేషను అంటున్నారు. వర్గరాహిత్యంలో విశ్వాసంవున్న పార్టీలుకాని, స్వామ్యవాద విధానాలమీద విశ్వాసంవున్న పార్టీలుకాని, పైరవీ విధానంలో వున్న పార్టీలనుగాని నేను ఒక్కమాట అడుగుతున్నాను 9 మాసాలతరువాత, 300 మంది తుపాకీగుళ్ళకు బలిఅయిపోయినతరువాత, వందల వేల సంఖ్యలో కాన్పు చేతులు విరిగిన తరువాత, లక్షలాదిజనం జైళ్ళకు వెళ్ళినతరువాత కూడా యీమాట అనగలుగుతున్నారంటే నిజంగా వారి పార్టీలమీదగాని, ప్రజాస్వామ్యంపైనగాని ప్రజలమీదగాని వారికి విశ్వాసంవున్నదా? ఈనాడు యీ పరిస్థితులు మార్పించడానికి, తప్పుదారి పట్టించడానికి, యీ సమస్యను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నము చేస్తున్నారు. ముఖ్యమంత్రిగాని, ఎవరైనాగాని పూర్తిగా యీ సమస్య ప్రత్యేక తెలంగాణా కాక, ఏ విధంగాకూడ పరిష్కారం కాని ఘటనలో ఇంకా ఏవైనా కమిటీల అవసరం వున్నదని చెప్పడం మోసం చేయడమే అవుతుందని మరొకసారి మనవిచేస్తున్నాను. వాంఛూ కమిటి రిపోర్టులో పార్లమెంటులో కూడ యీ చట్టాన్ని నిలబెట్టగల ప్రతిపత్తి లేదని నిర్దుష్టంగా చెప్పినతరువాత, ఇక యిది అయ్యే పని కాదని మనవిచేస్తున్నాను. సర్వీసు ఆర్గనైజేషనులు, లక్ష జనాభా గల ఉపాధ్యాయులు, ఎన్ జి. ఓలు నిర్దుష్టంగా మనవిచేశారు. "The Telengana N. G. Os. Union, State Teachers' Union, representing one lakh employees have lost confidence in the Government of Andhra Pradesh and have openly declared that justice will be done to them only in a separate Telengana State." అందువల్ల ప్రజలలో, ప్రజా హృదయాలలో వున్న యీ సమస్యను మరేవిధంగా కూడా పరిష్కారం చేయలేరు. ప్రభుత్వం విద్యార్థులు పాఠశాలలకు పోయారు. యీ సమస్య పోయింది అనుకుంటే దీని ప్రత్యామ్నాయ ప్రోగ్రాం చాలా డిస్ట్రక్టివ్ ప్రోగ్రాంగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఇది కేవలం ఒకరు తీసుకువస్తే వచ్చేది కాదు యీనాడు విద్యార్థులలో వున్న ఉద్రేకాన్ని, ప్రజలలోవున్న ఉద్రేకాన్ని సరిగా అర్థం చేసుకొని వాస్తవమైన పరిష్కారం యివ్వలేకపోతే దీని ప్రత్యామ్నాయ పరిణామాలు చాలా తీవ్రంగా వుంటాయి. తీవ్రంగా వుండడమే కాదు. ఏదు జరుగుతుందో కూడా ఆలోచించలేని భయానక పరిస్థితులలో యీ రాష్ట్రం వుంటుందని ఖచ్చితంగా, నిర్దుష్టంగా, నిక్కచ్చిగా చెబుతున్నాను ఇప్పటికే జరిగిన ఆలస్యాన్ని ఆలోచించి సరైన పరిష్కారం వెంటనే చేయాలి. స్పెసిఫిక్‌గా యీ శాసనసభ అయ్యేలోగానే ప్రతిపక్షాలు రూలు డిక్లేర్ చేసి ప్రత్యేక తెలంగాణాగాని, నర్ప్లసెస్‌గాని వుంటే మాట్లాడుకోడానికి వేదిక ఏర్పాటు చేయకపోతే మాత్రం యీనాటి ప్రజాప్రవాహంలో కేవలం తెలంగాణా ప్రాంతంలో ఇప్పటివరకు జరిగిన, అన్యాయాలు, నష్టాలే కాకుండా, ఆంధ్రప్రాంతంలో కూడా తీరని నష్టానికి గురవుతుందని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి యీ విషయంలో వెంటనే తప్పకుండా నిర్దిష్టమైన ఆలోచనను కేంద్ర ప్రభుత్వానికి తెచ్చేవిధంగా దీనిని గురించి అందరూ ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ. భాస్కరరావు :—అధ్యక్షా, ఈనాడు యీ సభ ముందుకు వచ్చిన తెలంగాణా ప్రాంతములోని తీవ్రమైన పరిస్థితిని గురించి చర్చించగోరుచున్నారు ఆనేది చర్చకు ఒక ప్రాతిపదిక మాత్రమే.

శ్రీ జి. లచ్చన్న :—పాయింట్ ఆఫ్ ఇన్‌ఫరమేషన్, సర్. దీనికి ఏమైనా సవరణలు వచ్చి వుంటే తమరు ప్రకటించడం మంచిది

శ్రీ ఎ. భాస్కరరావు :—ఇది చర్చకు ఒక ప్రాతిపదిక. ఇందులో తీర్మాన స్వభావం వుందని అనుకోడానికి ఆస్కారమేమీ కనుపించడం లేదు అయినప్పటికీ కొంతకాలంగా మన రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులను యథాతథంగా, నగ్నంగా ఆలోచించి ఒక పరిష్కార మార్గానికి యీ సభనుంచి ఏమైనా ఒక మార్గం ఏర్పడు తుందేమోనని ఆశించి పెట్టిన తీర్మానానికి ప్రాతిపదికగా నాకు ఇది కనుపిస్తోంది. ఏమైనా. యీ విషయాన్ని చర్చించే ముందు కొన్ని చారిత్రక విషయాలు మన ముందుకు రావలసిన అవసరం వుంది భారతదేశం స్వరాజ్యం కోరుతున్న సందర్భంలోనే స్వరాజ్య సమర సన్నాహంలోనే భారతదేశమంతా భాషా రాష్ట్రాల ఏర్పాటు కావాలని ఒక ప్రతిపాదన రావడం, వివిధ రాష్ట్రాలలో భాషా రాష్ట్రాల ఏర్పాటుకు మహోన్నతమైన, శాంతియుతమైన ఉద్యమాలు జరగడం మన కెదుట వున్న సత్యాలు. ఈ సత్యాల కారణంగానే, భాషా రాష్ట్రాల ఉద్యమానికి ప్రాతి పదికగా వున్న కాంగ్రెసు మొట్టమొదటగా దేశంలో స్వరాజ్యం రాకపూర్వమే, భాషా రాష్ట్రాల ప్రాతిపదికపైన కాంగ్రెసు సంఘాలు ఏర్పాటు చేసిందన్న విషయం మనం దృష్టిలో ఉంచుకోవలసిన అవసరం వుంది. తరువాత ఆ ఉద్యమాన్ని క్రమక్రమంగా పెంపు చేసుకుంటూ భారతదేశంలో స్వరాజ్యానికి కావలసిన హంగులన్నీ ఏర్పాటు చేసుకొని, కావలసిన ఉద్యమాలు ఏర్పాటు చేసుకొని, అవసరమైన త్యాగాన్ని, శక్తిని ప్రదర్శించి భారతదేశానికి స్వరాజ్యం సంపాదించుకున్నాము. స్వరాజ్యం సంపాదించు కున్న తదుపరి ఆ ప్రాతిపదికపైన ముఖ్యంగా మదరాసు సంయుక్త రాష్ట్రంలోవున్న ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకోడానికి మరొక మహత్తరమైన త్యాగం చేయవలసి వచ్చింది. ఆ త్యాగ ఫలితంగా మనకు 11 జిల్లాలతో మొట్టమొదట ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అక్కడక్కడ చెదిరివున్న ఆంధ్రులంతా ఒకే ఒకచోట వుంటే తప్ప సమగ్ర ఆంధ్రజాతి పురోభివృద్ధికి తోడ్పడదని సమగ్రత లేవడానికిగాను 56 లో ఆంధ్రప్రదేశ్ అనే పేరుతో అప్పుడున్న తెలంగాణాలోని తెలుగు భాష మాట్లాడే జిల్లాలన్నింటిని కలిపి ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేయడం అయింది. ఆంధ్రప్రదేశ్ అనే నామకరణం సమగ్రతను సూచించడానికి ఏర్పడినటువంటిది. ఈ చరిత్రను మన ముందు ఉంచుకుంటే భాషారాష్ట్రాలు ఎందుకు ఏర్పడాలనే వాదన, దానిపై కొన్ని కమిటీలు ఏర్పడి కొంతకాలం విచారణ జరిపినప్పటికి జె.వి.పి. రిపోర్టు నుంచి ఫజలాలీ కమిషను రిపోర్టు వరకు విషయాలు సమగ్రంగా చర్చించి పర్యవ సానంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పడినందువల్ల ఈ వివాదం ఇంతటితో అంతమైనట్లు మనం భావించవలసి ఉంది. ఏదైనా ఏర్పడేవరకు దాని భాగోగులు కాని మంచిచెడ్డలు కాని వేరే వివరణలు కాని ఉంటాయి భాషారాష్ట్రాల ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ కాని మరొక రాష్ట్రంకాని ఏర్పాటుచేసుకోడంలో చిక్కులు ఏమైనా ఉంటే వాటిని పరిశీ

లించిన అనంతరమే ఆంధ్రప్రదేశ్ ఏర్పడింది. ఆ విధంగా ఏర్పడినప్పుడు ఇక్కడ ఉండే వారికి అదనంగా సౌకర్యాలు కల్పించవలసిన అవసరం ఉంది అని అనుకోడం వల్ల పెద్ద మనుష్యుల ఒప్పందం అంటూ జరిగింది. దానిలో వివరించి ఉన్నట్లు ఆచరణలో విఫలులమైనాము అనుకొన్నందువల్ల మరల 12 సంవత్సరాల తరువాత ఈ చర్చ వచ్చింది ఈ సందర్భంలో ఒకటి మనవిచేయాలి. ఒక రాష్ట్రం స్వయం పోషకంగా ఉండాలన్నా రాష్ట్రంలోని ప్రజల ఔన్నత్యం క్రమక్రమంగా అభివృద్ధి చెందాలన్నా, ఏ లక్షణాలుండాలో ఆలోచించి ఆ లక్షణాలు ఆంధ్రప్రదేశ్‌కు ఉన్నవా లేవా అనేది ఆలోచించవలసి ఉంటుంది. ఆ విధంగా ఆలోచించినప్పుడు ఈనాడున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక సమగ్రమైన కోస్తా ప్రాంతం ఉన్నది. ఎన్నో నదులు కలిగిన చక్కని సౌష్ఠవం కలిగిన భూభాగం ఉంది. అందులో ఇదివరకే 100 సంవత్సరాల క్రితం కాటన్ దొరగారు నిర్మాణం చేసిన గోదావరి ఆనకట్ట, కృష్ణానది ఆనకట్టల క్రింద కొంత డెల్టాప్రాంతం అభివృద్ధి చెందినది ఉంది ఆర్థిక వనరుల లోటువల్ల కాని ఆశ్రద్ధవల్ల కాని అవసరం కనపడకపోవడంవల్ల కాని మిగతా ప్రాంతంలో నీటి వనరులను అభివృద్ధిచేయడానికి కొంత ఔదాసీన్యం వహించడంవల్ల ప్రస్తుత పరిస్థితులు క్రమంగా అభివృద్ధిచెందాయని చెప్పడంలో సందేహం లేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఉన్న ఉన్ని నదులపైన ఎదో ఒక రకమైన పద్ధతిలో సౌకర్యాలు కల్పించాలనే ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నం పూర్తిగా జరిగిందని చెప్పలేకపోయినా కొంత జరిగింది. ఒక ప్రాజెక్టు కట్టాలంటే ఎంతో దీర్ఘమైన వ్యవహారాలు, ఆర్థిక సంబంధమైన విషయాలుంటాయి కాబట్టి ఆ కొరత తీర్చడానికి ఆర్థికబలం లేనందువల్ల ఆలస్యమైన మాట వాస్తవమే ఆంధ్ర ప్రాంతమేమి తెలంగాణ ప్రాంతమేమి—రెండూ సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే నీటి వసతులు కలిగించడానికి నాగార్జునసాగర్ ఒట్టి ఆధారంగా దొరికింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద సుమారు 9 లక్షల ఎకరాల భూమి తెలంగాణా ఏరియాలోను మిగతాది ఆంధ్ర ఏరియాలోను సాగు అవుతుందని లెక్కలు చెబుతున్నాయి. ఆ ప్రకారమే 2.1 బేసిస్‌మీద ఖర్చు జరిగినట్లు తెలుసుకుంటున్నాము. ఇంత పెద్ద ప్రాజెక్టు సకాలంలో పూర్తికానందువల్ల దీని ప్రయోజనం ముందుగానే ప్రజలకు రాక పోవడం జరిగింది. ఇంకొంతకాలం జరిగిఉంటే సంతోషంగా ఉండేది ఇక పైన లేదంటున్నారు కనుక నేను మనవి చేయదలచుకున్నవి రెండే విషయాలున్నాయి. ఈ ఆందోళన జరిగిన తరువాత మిగులు నిధులు విషయంలో కాని వాస అర్హతల చట్టం విషయంలో కాని ముల్కీ రూల్స్ ఎక్స్‌టెన్షను విషయంలో కాని ఆంధ్ర సభ్యులెవ్వరూ ఎప్పుడూ ఆక్షేపణ చెప్పలేదు అందరూ అంగీకరించారు ఆచరణలో ఏదైనా విఫలమైతే దానిని శాసనసభ, ప్రభుత్వ యంత్రాంగం చూడవలసి ఉంది. ప్రజలలో ఉండే విభేదాలవల్ల ఇది జరిగింది కాదు. జరిగిన లోటుపాట్లు తీర్చుకోడానికి ప్రయత్నం జరిగాలే తప్ప ఆ కారణంగా రాష్ట్రం విభజనచేయాలనే మాట సమంజసం కాదు ఈ వివాదంవల్ల నష్టపడిన వారు దీనిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రీ సమగ్రతను కాపాడుకుంటూ ఆంధ్రజాతి అభివృద్ధికి సర్వతోముఖంగా తోడ్పడడం ప్రధానమైన విషయం. గడచిన కొద్దికాలంగా జరిగిన వివాదాలు మరచిపోయి రాష్ట్ర సర్వతో

ముఖాభివృద్ధికి రాష్ట్ర సమగ్రత ఏకైక మార్గంగా భావించాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ:— అధ్యక్ష, ఆంధ్రదేశం ఏ విధంగా ఒక రాష్ట్రంగా మారిందనే చరిత్ర గౌరవ సభ్యులందరికీ తెలుసునని విశ్వసిస్తాను. అదే విధంగా తెలుగుభాష మాట్లాడే వారందరు కలిసిఉంటే మేలని ఒకేభాష మాట్లాడేవారు ఒక రాష్ట్రంగా ఉండాలనే కుతూహలం తెలుగు మాట్లాడేవారికి ఉంటుందనే విషయం మరచిపోరాదు. నేను గర్వంతో చెప్పుకుంటున్నాను. ఆ విధమైన కుతూహలం కలిగిన వారిలో నేనూ ఒకణ్ణి. ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కావాలనే ప్రయత్నంలో ఎన్ని ఇబ్బందులను అప్పుడు ఎదుర్కొవలసి వచ్చిందో ఇప్పుడున్న ఆంధ్ర శాసనసభ్యులలో చాలామందికి తెలియకపోవచ్చును కాక. అప్పుడు తెలంగాణా ప్రజాభిప్రాయం విశాలాంధ్రకు భిన్నంగా ఉండేది. ఐనా తెలంగాణాలో ప్రజారంగంలో పనిచేస్తూ తెలుగు మాట్లాడేవారు ఏకమై ఉండాలని అనుకునే వారు ఏ కొందరైతే ఉన్నారో వారిలో నేనూ ఒకణ్ణి. ఏ విధమైన చిక్కులు ఎదుర్కొన్నామో ఏ విధమైన లారీదెబ్బలకు రాళ్లదెబ్బలకు గురిఐనామో ఆంధ్రప్రదేశ్ జరగాలనే కోరికతో—ఆ వివరాలలోనికి నేను పోను. ప్రధానమైన సంశయాలున్నప్పటికి ఆ సంశయాలు నిరాధారాలని నిండా నమ్మిన వారిలో నేనూ ఒకణ్ణి. ఐతే ఆ సంశయాలు తీర్చుచేయడానికి అఖిలభారత స్థాయిలోని పెద్దలు నాయకులు ఆంధ్ర తెలంగాణా నాయకుల మధ్య ఒడంబడిక చేసి సంయుక్త తెలుగుదేశాన్ని నిర్మాణం చేసారు. ఆ సందేహాలు అప్పుడు నిరాధారములని నేను అనుకొంటిని కాని 13 సంవత్సరాల అనుభవంవల్ల ఆ సందేహాలు నిజమని రుజువు ఐనది. మనం ఈ వేదికపైనుండి యదార్థ విషయాలు ఆర్థంచేసుకుని ఏమైనా నిర్మాణ మార్గంద్వారా సమస్య పరిష్కారానికి తోడ్పడతామా లేక ఆ నిర్మాణమార్గం కలిసి ఉండేది కావచ్చు. విడిపోయేది కావచ్చును కాని ఉద్రేకాలతో ఒకరిపై ఒకరు నేరములు మోపుకుని ఇంకా హృదయాలు చెడగొట్టుకునే రకంగా వ్యవహరిస్తామా అనేదికూడా ఒక చాలెంజిగా ఉందని నేను భావిస్తున్నాను. తెలుగుజాతి ఒక రాష్ట్రం క్రింద ఉండనివ్వండి, అనేక రాష్ట్రాలక్రింద ఉండనివ్వండి—ఏ రాష్ట్రంలో ఉన్న తెలుగువారైనా తెలుగుజాతి గౌరవం పెంచుకునే రకంగా వ్యవహరించాలి అది మన కందరకు మంచిది. వ్యక్తిగతంగా ఉద్దేశించే రకంగా ఉద్రేకాలు రెచ్చగొట్టే రకంగా నేను పోవాలని అభిప్రాయంలేదు. వేరే మిత్రులు ఆ విధంగా ప్రయత్నంచేసినా వారు ఏ కొద్దిగానైనా ఆంధ్రప్రదేశ్ కాపాడుకోవాలనే ఉద్దేశం ఉంటే ఆ ఉద్దేశానికి నష్ట పెట్టుకునే వారు అవుతారని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

సరే 13 సంవత్సరాలలో జరిగినటువంటి అన్యాయాల విషయంలో ఒప్పుకోబడినటువంటి సమస్యలున్నాయి. వాటిని తీర్పు చేసే కొలుకు కొన్ని ప్రయత్నాలు హృదయపూర్వకంగా జరిగినాయి. పరికొన్ని ప్రయత్నాలు లోపాలు ఉంచాలని లోపాలు చేయడం జరిగింది. మరి దురుద్దేశముతో కూడా కొన్ని అన్యాయాలు చేయడం జరిగింది ఒకరికి మేలు జరిగే దానిలో వేరే వారికి అన్యాయాలు జరుగుతుందనే దానిని దృష్టిలో పెట్టుకోనందున కూడా అన్యాయాలు జరిగాయి. న్యాయంగా ఎవరికి మేలు జరగాలనో వారికి నష్టం కలిగించాలనే ఉద్దేశ్యం లేకున్నా ఆ న్యాయం ఫలుగకుండా

ఉండి ఉండి ఉద్దేశ్యపూర్వకంగా వేరే వారికి మేలు చేయాలనే ఉద్దేశ్యముతో చర్యలు జరిగినప్పుడు ఇ విధముగా కూడా లోపం జరిగింది.

శ్రీ ఎ. మాధవరావు :— ఈ విషయాలు ఎప్పుడు గ్రహించారు.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— కొంచెం ఓపిక పట్టండి. నా స్టేట్‌మెంటు చదవ లేదేమో వారు.

శ్రీ ఎ. మాధవరావు :— చూశాను.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— అయితే వారికి హృదయం లేకపోవచ్చు. నాకు యింకా టైము యివ్వండి కూర్చుంటాను. నాయకులను శ్రద్ధవహించకుండా ఉండే వారిని అడుగకుండా నన్ను ప్రశ్నించే ధైర్యం ఎట్లా వచ్చింది.

శ్రీ ఎ మాధవరావు :— వారు మంత్రిగా ఉన్నప్పుడు తెలుసునా తెలియదా ?

Mr. Deputy Speaker What is it that you want to know? I have asked all the Members not to interrupt.

Sri A. Madhava Rao :— I am sorry.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— నేను ఏమి చేశాను, ఏమి తప్పు చేశాను అనే వివరాల సమస్య యిప్పుడు కాదు. వ్యక్తిగతంగా కాదు. మీకు యిష్టం ఉంటే రండి ఒకసారి లచ్చన్నగారు చెప్పినారు. నేను జైలులో ఉన్నప్పుడో యిక్కడో చెప్పినారు. స్పీకరుగారు అన్నారు భోజనానికి యిన్‌వైట్ చేయండి మాట్లాడుకో వచ్చునని ముఖ్యమంత్రిగారు సంతోషంగా ఒప్పుకొన్నారు. నేను మిమ్మలను భోజ నానికి పిలుస్తాను నేను తప్పు చేయనిదీ ఏమి జరిగింది హృదయం విప్పుకొని మాట్లాడు కుందాము. సమయం ఎక్కువగా ఉంది.

శ్రీ సి. వి. కె. రావు :— భోజనం లేకుండా మాట్లాడుకొందాము.

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— వారికీ అలవాటు లేకుండె.

Mr Deputy Speaker:— Can't you tolerate what he is saying?

Sri C V. K Rao :— I agree with him. But he need not spend time on this?

Mr. Deputy Speaker : - Was it asked for?

శ్రీ కె. లక్ష్మణ బాపూజీ :— సి. వి. కె. రావుగారిని పర్సనల్‌గా కోరాను. మాట్లాడతాను రావలసినదని. ఇంతవరకు వారికి దయ రాలేదు; టైము యిచ్చేకొలకు. అందుకోసం భోజనం పైన రమ్మని చెబుతున్నాను. ఆత్మ విశ్వాసం ఉంటే కదా, మమ్మలను ఒప్పించే కొరకు వచ్చి మాట్లాడడానికి. సరే పోనీయండి గాక. అన్యా యాలు జరిగే సమస్య ఏ ఒక వ్యక్తిపైన ఈ సమస్యలేదు. అనేక మనుష్యులపైన ఉంది. అందులో ముఖ్యమంత్రులు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఎక్కువ బాధ్యులుగా ఉంటారు. మిత్రులు మాధవరావు గారికి యితర మిత్రులకు సరాసరిగా

చెప్పదలచుకున్నాను. 1960–61 సంవత్సరాలలో సంజీవయ్యగారి ముఖ్యమంత్రిత్వం కాలంలో అన్యాయాలు ఏమి జరిగాయనే విషయాలు అచ్యుతరెడ్డిగారు చైర్మన్‌గా ఉన్నప్పుడు అన్ని వివరాలు ముందు పెట్టారు. రిపోర్టులు పంపుతూనే ఉన్నారు. వైట్ పేపరు వేసి—నేను ప్రభుత్వంలో అప్పుడు భాగంగా ఉన్నాను, ఒక సభ్యునిగా ఉన్నాను— ప్రభుత్వం కొన్ని విషయాలు ఒప్పుకున్నది. అన్యాయం కాకుండా చేస్తామని హామీలు యివ్వడం జరిగింది. కాని దురదృష్టంవల్ల తరువాత మళ్లా అన్యాయాలు కంటిన్యూ అయినాయనే విషయాన్ని కూడా తమ గమనంలోకి వచ్చింది అనుకుంటాను. 1967 తరువాత ఈ విషయాలు మళ్లా దృష్టికి తీసుకుని రావడం జరిగింది. రీజియనల్ కమిటీ పక్షం నుంచి రిపోర్టు పోతున్నాయి. తెలంగాణావారు కండ్లు మూసుకుని ఉన్నారు అని భావించే వారు అన్యాయం చేస్తున్నారు ప్రభుత్వంలో ఉన్నవారు, లేక కాసుసభలో ఉన్నవారు ఆ విధముగా ఉన్నారనడం న్యాయం కాదు. వారికి చేతనయినంతవరకు ప్రయత్నాలు చేసినారు. నన్ను సెంటరులో ఉన్న లీడర్సు అడిగినారు మంత్రులు ఎక్కువగా ఉన్నారు, అధికారంలో ఎక్కువ ఉన్నారు కదా ఎందుకు అన్యాయాలు జరిగాయని అడిగారు. అదే కారణం అదే సఫిషియెంట్ రీజన్ సెపరేషను కొఱకు; వేరే మార్గం చూపించకపోతే. సఫిషియెంట్ నంబరు మంత్రులు ఉన్నా హయ్యర్ ఆఫీషియల్స్ గవర్నమెంటులో ఉన్నాగాని అన్యాయం అడ్మిటెడ్. అది ఎవరూ తీసిపారేసిది లేదు. రెసిస్ట్ చేయ జాలేది లేదు. పవర్‌ఫుల్ సర్కంస్టెన్సెస్ అన్యాయం కొఱకు ఉన్నాయి అని రుజువు అవుతుంది దానికి ఆర్గ్యుమెంట్ వేరే లేదు. సెల్‌ఫిష్ ఉండవచ్చు, తెలంగాణావారు. మంత్రులు దద్దమ్మలు కావచ్చు. ఉండతగిన రెసిస్టెన్స్ లేకపోవచ్చు. కాని వీటి అన్నిటి ఆల్టిమేట్ రిజల్ట్ ఏమిటి? సాధించడానికి శక్తి సరిపోవడం లేదు. అన్యాయం అడ్మిటెడ్ ఫ్యాక్ట్. దానికిగాను ఏ మార్గం చేయాలి, ఆ మార్గం నాకు తోచినది చెప్పాను: రీజియనల్ కమిటీకి పవర్సు యివ్వండి ఈ క్షేత్రాలలో అన్నాను. ఇక్కడ పేరు చెప్పవలసి ఉంటుంది, ఎందుకంటె పేర్లతో మాట్లాడ దలచుకోలేదు. కాని విధి లేదు ఇక్కడ పేరు చెప్పవలసి ఉంటుంది. ముఖ్యమంత్రితో మొదటిసారి ఈ సమస్య లేవదీశాను. మార్చి నెలలో గౌతు లచ్చన్నగారు భద్రి విశాల్ పిత్తిగారు ఒకవైపు ముఖ్యమంత్రి గారితో మీరు రాజీనామా పెట్టండి, ఆంధ్ర దేశాన్ని రక్షించండి అని పున: పున: అంటున్న కాలంలో ఆంధ్ర మిత్రులు నా దగ్గరకు వచ్చి మీరు చెబుతలేరు, మీ మనస్సులో ఏమి ఉన్నట్టుందో చెప్పడం లేదు అడిగారు ఆ విషయం పార్టీలో పార్టీ నాయకునితో చెబితే మంచిదని వివరించి వారి దృష్టికి తీసుకు వచ్చాను. పరిస్థితి చాలా చెడిపోతోంది ప్రజలలో కావున ఇప్పుడు ఒక స్టేజ్ ఈ విధముగా రీజియనల్ కమిటీ పవర్సు పెంచడం కాని, స్టేట్ విదిన్ ఎ స్టేట్ ఆటోనమీ పేరు ప్రాముఖ్యత కాదు, ఆంధ్ర దేశాన్ని కాపాడుకొనడానికి అది ఒకటే మార్గం అని సూచించాను. ఆ తరువాత నా సంబంధంలో ఏ ప్రయత్నం చేశానో ఏ జాబులు వ్రాశానో ఏ జాబులు ముఖ్య మంత్రిగారికి వ్రాశానో అవి నా జేబులో ఉన్నాయి. అవి లేకపోతే ఆంధ్ర మిత్రులు, తెలంగాణావారు యింక ఎక్కువగా నమ్మేవారు కారు. ఏమయినా తెలంగాణాకే కాదు, రాయలసీమకు కూడా, రాయలసీమకు శ్రీకాకుళం విశాఖపట్టణం

జిల్లాలవంటి వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం కావాలని వరుసగా నా శక్తి కొద్దీ వాదించాను ప్రయత్నం చేశానని చెప్పినా నమ్మకపోయేవారము. వ్రాతపూర్వకంగా సజెషన్సు ఉన్నందువల్ల కసీసం మంచి హృదయం కలవారు నన్ను నిందించలేరు. ఆంధ్ర తెలంగాణా ప్రజలకు రాయలసీమ ప్రజలకు మధ్య ఎమోషనల్ యింటిగ్రేషన్ ఏ విధముగా క్రియేటు చేయవచ్చును. ఏదయినా యింబ్యాలెన్స్ ఉంటే దూరం చేయవచ్చును. ఏదయినా సేఫ్‌గార్డ్స్ యిచ్చే అవకాశం తెలంగాణాకు వలెనే రాయలసీమకు కూడా యిచ్చేది ఉంటే యిప్పించండి అని నేను అన్నాను. దురదృష్ట వశాత్తు ఆ సజెషన్ కూడా ఒప్పుకోవడం జరగలేదు

• ఇమోషనల్ ఇంటిగ్రేషన్ కొరకు తెలంగాణావారు ఆంధ్ర ప్రాంతములోను, రాయలసీమలోను, రాయలసీమవారు, ఆంధ్రప్రాంతమువారుతెలంగాణా ప్రాంతములోను పర్యటన చేసి ప్రజలతో కలసిపోయి సంగతులు అర్థము చేసుకొని, అంతో, ఇంతో ఏన్నిహిత్వము కల్పించుకొని న్యాయము కల్గించేటట్లు వ్యవహరించాలనే కొరికతో ప్రయత్నము చేశాను. నేను ఇన్‌ఫర్మేషను మినిష్టరుగా వున్నప్పుడు ఏదో దురుపయోగము చేశాను అని కొందరు అనుకొన్నారు సమయము వచ్చినప్పుడు చెబుతాను. రాజగోపాలరెడ్డిగారిని, తదితర మిత్రులను పర్సనల్‌గా ముఖ్యమంత్రిగారి వద్దకు పంపించాను. ఏ విధంగా ఇమోషనల్ ఇంటిగ్రేషన్ తీసుకొని రాగచ్చునో దానికిగాను వివిధ ప్రాంతాలలో వున్న ప్రజలను కలసి ఆర్థము చేసుకొనే ప్రయత్నము చేయడానికి కార్యక్రమమును ఏర్పాటు చేసుకొందాము ముఖ్యమంత్రిగారిని ఒప్పించండి నేను అరేంజి చేస్తాను అని, వారు అగ్రీ అయితే కొంత ఖర్చు కూడ వుంటుందని అన్నాను. రాజగోపాలరెడ్డిగారు, మరికొంతమంది ముఖ్యమంత్రిగారి ఛాంబరులో వారిని కలసి రిక్వెస్టు చేశారు. కాని వారు దానిని నిరాకరించారు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిననాటి నుంచి నేటివరకు కూడ వివిధ ప్రాంతాల ప్రజలు కలుసుకొని మాట్లాడుకొనే అవకాశము కల్గినదా ? అని అడుగుతున్నాను. దానికి మనము ఎప్పుడైనా ప్రయత్నము చేశామా ? ఎటువంటి ప్రయత్నము జరగలేదు. ఉద్యమము ప్రారంభము కాకముందు ఎన్నో సార్లు చెప్పాను, పరిస్థితి చెడిపోతున్నది. అని అంటే నేను చూసుకొంటాను లెండి దీని వెనుక ఎవరు వున్నారో నాకు తెలుసులెండి అని ధీమాగా మాట్లాడడము జరిగింది. ఉద్యమము ప్రారంభమైన తరువాత కూడ మార్చి 3 న పార్టీ మీటింగులో కూడ ఆంధ్ర, తెలంగాణా మిత్రులు అందరమూ తెలంగాణా ఏరియాకు వెళ్ళి సంగతి కనుక్కుందాము. నచ్చ చెబుదాము. అదే మోస్తరుగా ఆంధ్ర ప్రాంతానికి కూడ వెళ్ళి వారి సింపతి సంపాదించుదామని నేను ఆఫర్ చేశాను. పార్టిలో వున్న మిత్రులకు తెలుసు. ఆది పేపర్సులో కూడ వచ్చినది. ఆంధ్ర మిత్రులు ఎవ్వరూ ఆడుగు ముందుకు వేసి వెడదామని ఎవ్వరూ రాలేదు. జనవరి 19 నాడు అన్ని పార్టిల లీడర్సును పిలిచి ఒక అగ్రిమెంటుకు వచ్చినారు. నేను కూడ అగ్రీ అయినాను. నవంబరులో జాయింటు మీటింగు పెట్టినప్పుడు గౌతు లచ్చన్నగారు స్పష్టముగా అన్నారు. ఈ సమస్య వున్నట్లయితే ఆంధ్రలో ఎంప్లాయిమెంటు ప్రొవైడ్ చేయండి అన్నారు. అప్పుడు దానికి ముఖ్యమంత్రిగారు వ్యతిరేకముగా లేకుండిరి. ఆల్ పార్టీ మీటింగులో అసెంబ్లీ, కౌన్సిల్‌కు సంబంధించిన 40 మంది సభ్యులు వున్నారు

ఈ సూచనకు అందరూ సుముఖముగా వుండి ఆంధ్రలో ఎంప్లాయిమెంటు ప్రొవైడ్ చేయాలని అన్నారు. ఎవరు వ్యతిరేకించారు ? చీఫ్ సెక్రటరీగారు వ్యతిరేకము చేశారు. రూల్సు పెర్మిట్ చేయవు. అక్కడ వారి సీనియారిటీ పోతుంది అన్నారు. అప్పుడు లచ్చన్నగారు కోపముతో ఇట్లా అన్నారు. అన్యాయము చేయడానికి తెలంగాణాలో రూల్సు పెర్మిట్ చేస్తాయి ఉద్యోగాలు పోతూ వుంచే ఉద్యోగాలు ఆంధ్రలో యివ్వడానికి రూల్సు పెర్మిట్ చేయవు అని అంటారు. ఇదేనా అడ్మినిస్ట్రేషను. మీరు ఏమైనా చేసుకోండి. మాకు అదే సజెషను కావాలని అన్నారు కాని చీఫ్ సెక్రటరీగారు 'నో' అన్న తరువాత, ముఖ్యమంత్రిగారికి కూడ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ల మీద చాల దయ. నేను వారికి ఎన్నోసార్లు చెప్పాను ఇప్పుడు వారి ముందు చెప్పదలచుకొన్నాను. అడ్మినిస్ట్రేషను మీద నమ్మకండి చాల మోసాలు జరుగుతాయి అని చెప్పాను వారు కాదని అనరని నా ఆత్మ విశ్వాసము. కొన్ని లెవెల్సులో పబ్లిక్ రిప్రజెంటేటివ్స్ కల్గించుకోవాలి. పొలిటికల్ సిచ్యుయేషన్ డెవలప్ అవుతున్నప్పుడు ఏలక్టెడ్ రిప్రజెంటేటివ్స్ పాత్ర పాజిటివ్‌గా లేకపోయినది. నెగటివ్‌గా వుండవచ్చును గాక. రీజినల్ కమిటీకి పవర్సు యిచ్చే విషయములో యోగ్యము కాదని ముఖ్యమంత్రిగారు అన్నప్పుడు ఢిల్లీ వెళ్ళి వారికి చెప్పాలని అనుకొన్నాను ఇది నేను రాజీనామా చేయక పూర్వమే. నేను ఢిల్లీ వెళ్ళే ముందే ముఖ్యమంత్రిగారిని కలిసాను. నా స్టేటుమెంటులో చెప్పినట్లు ఇటువంటి పవర్సు రీజినల్ కమిటీకి యిచ్చే బదులు సెపరేషను మంచిది అన్నారు. అంతకు రెండు మాసాలకు పూర్వము మిత్రులు మాట్లాడుతారో లేదో నాకు తెలియదు. జి. సత్యనారాయణరావుగారు, కె యస్. నారాయణగారుఏదో సందర్భములో ముఖ్యమంత్రిగారిని కలసినప్పుడు ప్రజల హృదయాలు రెచ్చిపోతున్నవి. ఉద్రేకాలు వస్తున్నవి. అన్యాయాలు జరుగుతున్నవి అని అన్నప్పుడు, ఏమైనా చేయాలి, లేకపోతే సెపరేషను మూవ్‌మెంటు వచ్చేటట్లు వుందని హింట్ యిచ్చినప్పుడు సెపరేషను అయితే నూరు తలకాయ నొప్పులు దూరమవుతాయని కూడ ముఖ్యమంత్రిగారు అన్నారని వారు మాకు చెప్పినారు వారు చెప్పినదానిలో అబద్దము వుందని నేను అనుకోను ముఖ్యమంత్రిగారికి ఏమిటిదో గాని, సిచ్యుయేషను భయంకరమైనది కాదు మామూలుగా వుంది, దానిని కంట్రోల్ చేసుకొంటున్నాను అనేది సహృదయముతో కావచ్చుకాక ఆ అభిప్రాయము వారికి మొదటినుంచి కల్గినది. పరిస్థితిని అండర్ ఎస్టిమేట్ చేస్తున్నారని అనేకసార్లు చెప్పాను. సెపరేట్ మూవ్‌మెంటు స్టార్టు అయినది. ఈ ఉద్యమానికి ఎన్ని విధాలుగా ప్రాణము పోశారు అంటే ఆ రోజులలో కాకినాడలో యాంటి తెలంగాణా సేఫ్‌గార్డు మూవ్‌మెంటు స్టార్టు అయినది అక్కడ సి. వి. కె రావుగారు తోడ్పడ్డారో, నిప్పులో కొంత నూనె పోసారో నాకు తెలియదు కాని కాకినాడలో స్టార్టు అయినది. ఎట్లా స్టార్టు అయినదో గవర్నమెంటును అడిగితే తెలుస్తుంది.

శ్రీ సి. వి. కె. రావు :—అది ఇంజనీరింగ్ కాలేజీలో జరిగింది, ఇప్పటికీ సంబంధము లేదు. నాకు కూడ తెలియదు.

శ్రీ కొండా లక్ష్మణబాపూజీ:—అక్కడ జరిగిన తరువాత ఖమ్మంలో స్టార్టు జనవరిలో సెపరేషను మూవ్‌మెంటు స్టార్టు అయినది. దీనిని సబ్‌సైడ్ చేయడానికి పొలిటికల్‌గా ఏమైనా ప్రయత్నము చేయడము మంచిది. పోర్సు చేత సప్రెస్ చేయవచ్చు అనుకొంటే పొరపాటు అని చెప్పాను. తెలంగాణాలోని సామాన్య ప్రజలను ఎట్రాక్టు చేసినది. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టినాగాని ప్రజలనుంచి అటువంటి సహకారము రాదు. ఇది అటువంటి కాల్ అని గమనించాలని మనవిచేస్తున్నాను. ప్రత్యేకముగా ఆంధ్ర మిత్రులను కోరుచున్నాను ఇది ఎవరో వ్యక్తులు కొంతమంది రెచ్చగొడితే ప్రజా ఉద్యమముగా దీనికి బలము వచ్చినది అనుకొంటే తప్పు. ఆసెసుమెంటు చేసినవారు అవుతారు తప్ప—వారు ఏమైనా సొల్యూషన్ తీయదలచుకొన్నా పరిస్థితిని అర్థము చేసుకొని సొల్యూషను కొరకు మార్గము తీయండి అని మనవి చేస్తున్నాను. అనేక సెక్షన్సులో అన్యాయము జరుగుతోందని బాధ వున్నది. అది రైటా తప్పా అనే మాట ప్రక్కన పెట్టండి ఆ ఫీలింగ్ జనరల్ పబ్లిక్‌లో వున్నది ఆ ఫీలింగ్ పైర్ మోస్తరుగా కేచ్ చేసినది విద్యార్థులు యిచ్చిన సెపరేషన్ అనే స్లోగన్ ప్రపంచములో ఎక్కడా మాస్ మూవ్‌మెంటుగా మారలేదు. అని ధైర్యముగా చెప్పగలుగుతాను ప్రజా ఉద్యమము పెరుగుతున్నా పొలిటికల్ లెవెల్‌లో డీల్ చేయాలనే ప్రయత్నము ఆంధ్రదేశ రాజకీయ నాయకుల పక్షమునుంచి జరుగలేదు. పరిస్థితి ఒక విధంగా వుంటే దానిని ట్విస్టు చేసి ఇంకొక విధంగా రూపము, ఎక్స్‌ప్రెషనులో యిచ్చే ప్రయత్నము చేసి డీల్ చేయడము జరిగింది, లా అండ్ ఆర్డరుగా ట్రీట్ చేసిన దానిలో జరిగిన అన్యాయాలు జరిగినవి. చాలు అంటారు. ఆంధ్రులపైన అన్యాయాలు జరిగినవి వాటిని ప్రతిసారి మేము ఖండించడము జరిగింది ఆ అన్యాయాలను ఆపేకొరకు మా సర్వ శక్తులు ఖర్చు పెట్టాము. కాని ఈ ఉద్యమములో తెలంగాణావారు ఎందరు చనిపోలేదు? ఎందరు గాయపడలేదు? ఎంత బిజినెస్, ఆస్థి నష్టము కాలేదు? ఇంటిగ్రేషను గురించి తెలంగాణావారే చెప్పాలి, సేఫ్‌గార్డ్సు గురించి తెలంగాణావారే చెప్పాలి, సెపరేషన్ అన్నా తెలంగాణావారే ఆడగాలి ఆంధ్ర మిత్రులకు పట్టింపు లేదా అని తెలంగాణా వారు మమ్ములను అడుగుచున్నారు. కర్నూలులో ఒక సంఘటన జరిగి ఏమైనా కాల్పులు జరిగితే జుడీషియల్ ఎంక్వయిరీ డిమాండు చేస్తారు. కాల్పులవల్ల ఇంత మంది యిక్కడ చనిపోయారే, ఒక్కరి విషయములోకూడ ఒక్క ఆంధ్ర నాయకుడు జుడీషియల్ ఎంక్వయిరీని డిమాండు చేయలేదుకదా అని ప్రజలు మమ్ములను అడిగినప్పుడు మా తలలు మేము వంచుకొంటున్నాము. నేను సెపరేషను అనకపూర్వము చెబుతున్నాను. నేను సెపరేషను అనకుండా రిజిగ్నేషను పెట్టిన తర్వాత—for one and-a-half months I went and tried with Andhra influential members that they should come out and go to the masses t convince them to give up the separation demand provided we can get certain powers to the Regional Committee. కాని రీజినల్ కమిటీకి పవర్స్ ఇచ్చే విషయంలో నేనుకూడా అనుకొన్నాను.ఇక తెలంగాణా హక్కులను రక్షించడం సాధ్యం కాదని, తెలుగుజాతి అంతా కలిసివుండాలని ప్రపంచంలో వున్న తెలుగువారందరిలో ఐక్యత పెంపొందించాలని ప్రయత్నం చేస్తున్న వాడిని నేను. తెలుగువారు ఏ దేశంలో

వున్నా, భారతదేశంలో ఏ మూల వున్నా వారిని గౌరవించాలి వారికి బహుమతులు ఇవ్వాలని ప్రయత్నం చేస్తున్నవాడిని నేను. కాని ఒకే ప్రాంతంలో తెలుగువారికి అన్యాయం జరుగుతున్నప్పుడు, మనుష్యులుగా చూసే పరిస్థితి లేనప్పుడు నా కళ్ళతో చూస్తూ ఊరుకొనడం నా మనస్థత్వం కాదని అనుకొన్నాను. కాల్పులు జరిగినప్పుడు మినిస్టరుగా నేను వుండి జ్యుడిషియల్ ఎంక్వయిరి జరిపించండి అని నేను కోరినప్పుడు ఒక మినిస్టరు కోర్కెకుకూడా గవర్నమెంటులో విలువ లేకపోతే యిక, వేరేవారు కోరిన కోర్కెకు విలువ ఎలా వుంటుంది? నేను ఎలా న్యాయం చేయగలననే సమస్య నా ముందు లేకపోలేదు. ఈలోగా ఇంకా కొన్ని సమస్యలు బయటకు వచ్చాయి పరిస్థితిలు డెవలప్ అయి నాకు తెలియని సంగతులు బయటకు ధైర్యంగా చెప్పలేని సంగతులు కొన్ని ముందుకు తీసుకు వచ్చారు. జనవరి సంగతి తరువాత విజయవాడలో ఎజిటేషన్ ప్రారంభం అయింది. ముఖ్యమంత్రిగారు స్వయంగా పోవలసివచ్చింది. అక్కడ కొన్ని ఎస్యూరెన్సెస్ ఇవ్వడం జరిగింది. అది యాంటి తెలంగాణా సేఫ్‌గార్డ్స్ మూవ్‌మెంట్ ఇమీడియటీ ఆఫ్టర్ 19 జనవరి ఎకార్డు, ఇది ఇంకా తెలంగాణాలో అవిశ్వాసం పెంచింది. ఒకవైపు సెపరేటిస్టును ఎజిటేషన్ విత్‌డ్రా చేసుకోవలసిందని చెబుతుంటే మరోప్రక్క ఎజిటేషన్ ప్రారంభం అయింది, మీరు రియలిస్టిక్‌వ్యూ తీసుకోవలసిందని మనవిచేస్తున్నాను. మేము మోరల్‌గా ఎక్కువ పర్‌స్యూ చేయజాలకపోయాము. ఈలోగా అక్కడక్కడ ఫైరింగ్ జరగడం, స్టూడెంట్సు చనిపోవడం జరిగింది. ఇది స్టూడెంట్సును విత్‌డ్రా చేసుకోవలసిందనే సమస్యలో మేము విఫలులయ్యాము. హాండిలింగులో చాలా లోపం వుంది. తన పవర్‌లో ఓవర్ ఎస్టిమేషన్, తన ఫోర్స్ ఓవర్ ఎస్టిమేషన్ సిట్యుయేషన్‌పై అండర్ ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఎమోషన్ ఎక్స్‌ప్రెషన్‌తో సెపరేషన్ డిమాండు అనడం న్యాయం కాదు. ఓవర్‌గా ఎక్స్‌ప్రెషన్ చేయడంలేదు. సెపరేట్ స్టేటు తెలంగాణాకు కావాలని నేను ఎమోషనల్‌గా ఎక్స్‌ప్రెషన్ చేయలేదు. With all reasons, after trying all other alternatives, I was compelled to suport separate Telangana Demand in the best interests of Telugu people of Telangana area. దీనిలో నాన్ తెలుగు స్పీకింగు పీపుల్ వున్నారు అంటే నాకు చాలా దుఃఖం వచ్చింది. ముఖ్యమంత్రి ఆటువంటివారు తన నోటితో ఈ అసెంబ్లీలో చెప్పడం తెలుగువారిని నాన్ తెలుగు స్పీకింగ్ పీపుల్ విడదీస్తున్నారని చెప్పడం వారికి తగినదికాదు. వారి పాలసి డివైడ్ అండ్ రూల్ అనేది వుండవచ్చుగాక. వారు ఎక్కడవుంటే అక్కడివారికి సహాయం చేస్తారు, ఎక్కడవుంటే అక్కడ వ్యాపారం చేసుకొంటూ వుంటారు. ఇది నాన్ తెలుగు పీపుల్ మూమెంట్ అని ట్రోసివేయడం సరైనదిగాదు, దయచేసి గ్రామాలకు వెళ్ళండి. మీరు వస్తే నేను కూడా మీతో వస్తాను, అన్‌డ్యూ ఇన్సిడెంట్ కాకుండా వుండే పద్ధతికి నేను గ్యారెంటి ఇస్తాను. మీరు రండి కనుక్కోండి. నా కాన్‌స్టిట్యుయన్సి సంబంధించి నా దగ్గర లిస్టు వుంది. అక్కడ వున్న స్టూడెంట్సు అక్కడ వున్న తెలుగుఫామిలి మెంబర్సును హింసించారా? ఎవరు హింసించారని కాళ్ల పైకి వ్రేలాడదీసి రక్తం వచ్చేవరకూ తోలేసినవారు కొట్టడం జరిగింది. కోర్టు చెప్పింది వారిని హాస్పిటల్‌లో జాయిన్ చేయవలసిందని, అయినా

హాస్పిటల్‌కు తీసుకువెళ్ళకుండా మరల పోలీసుస్టేషనుకు తీసుకువెళ్ళి, కొట్టి రెండు రోజులతర్వాత హాస్పిటల్‌లో చేర్చారు. ఇది కోర్టులో రికార్డు వుంది. కోర్టునుండి సర్టిఫికెట్ ఇస్యూచేయడం జరిగింది. ఆసర్టిఫికెట్ కాపీలు నా దగ్గర వున్నాయి. ఇటువంటి ట్రీట్‌మెంట్‌కు ప్రతి హృదయాన్ని చెడగొట్టింది, తెలుగువారందరూ కలిసి వుండటం మంచిదేకాని ఏ విధంగా వుండాలి, ఏ విధంగా వుంటారు? Is it by force, with superiority complex, with the intention of crushing, doing or by winning over their hearts, by doing justice, by removing their apprehensions? ఇక రెండోమార్గంకొరకు ఏమిచేశారు? పాజిటివ్ ప్రపోజల్ ఎంతవరకు పెట్టారని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇందిరాగాంధిగారిదగ్గరకు వెళ్లి ఆమెను సంతోషపెట్టడానికి ఎయిట్ పాయింట్ ప్రోగ్రాంచక్కగా పనిచేస్తున్నది అని ఏదోకొంత చెప్పారు ఇక్కడ ఎయిట్ పాయింట్ ప్రోగ్రాంతో ప్రాబ్లెమ్స్ సాల్వ్ అవుతాయని మీరు అనుకొంటే మీరు అపార్థం చేసుకొన్నవారు అవుతారు. That means you are not sincere and you are not trying to understand the problem in the Telengana and find out a solution. ఏ కారణంవల్ల మద్రాసునుండి వేరుకావాలని ఆంధ్రులుకోరారో అదే కారణాలవల్ల తెలంగాణావారు ఆంధ్రమండి విడిపోవాలని కోరుతున్నారనే విషయంలో సందేహం లేదని మనవిచేస్తున్నాను ఆంధ్రరాష్ట్రాన్ని తెచ్చుకోటానికి పొట్టిశ్రీరాములు ఒక్కరు ప్రాణం ఇచ్చారు, ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకోటానికి 60 మందిని గాయపరచి చంపారు. ఇంకా చంపి ఆంధ్ర ప్రదేశ్‌ను వుంచుకోమంటారా విఫలం అవుతారా? చంపి ఆంధ్ర ప్రదేశ్‌ను నిలపజాలరు. ఎత్తులతో నిలుపలేరు, మోసాలతో నిలుపలేరు డిజానెన్స్‌తో నిలుపలేరు. మాట ఇచ్చి కాపాడుకొంటే అవుతుంది. పదవులను త్యాగం చేస్తే అవుతుంది తెలంగాణాలో senior people వేరా? ఆంధ్రలో senior people లేరా? వారినందరిని ఒక చోట కూర్చోపెట్టి ఆ రెస్పాన్సిబిలిటి తీసుకొని మేము ప్రజలను కన్విన్స్ చేస్తాం అని ప్రజల మధ్యకువెళ్లే స్టేజ్ ఇంతవరకు రాకపోతే ఏమి అనమంటారు? అంతమాత్రం నాయకత్వం మన ఆంధ్రదేశంలో కూలిపోయిందా? తెలుగు మాట్లాడేవారిలో నాయకత్వం లేకపోయిందా? కొందరు నాయకులు ప్రజలలోకి దొచ్చుకువెళ్లి అన్యాయం జరిగినా మేము న్యాయం కలుగచేస్తామనే విశ్వాసం కలుగచేసే వాతావరణంలేకపోయింది ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌ను కాపాడుకొంటామని ఎట్లామాట్లాడుతాము? ఆత్మశుద్ధితోచెబుతున్నాను. విడిపోదాము, స్నేహంగా విడిపోదాము, సంతోషంగా విడిపోదాము, విడిపోయినంత మాత్రాన చెడు వస్తుందనుకోవడం పొరపాటు. మనం విడిపోయినా మిత్రులుగా విడిపోవాలి. బంధువులుగా విడిపోవాలి. అందరము కలసివుందాము, ఒకే రాష్ట్రంలో వుండాలి అనే భావం ఈ ముఖ్యమంత్రిగారే ముఖ్యమంత్రిత్వంలో సాధ్యంకాదని అనుకొంటున్నాను. అది రాష్ట్రపతి పరిపాలనకు ఒక మార్గమని నేను వ్యక్తిగతంగా అనుకొంటున్నాను. అందువల్ల రికన్సిలియేషన్‌కు అవకాశం రావచ్చునేమో. ఆంధ్ర తెలంగాణా వారు ఒక చోట కూర్చుని సరైన మార్గం ఆలోచించే అవకాశం రావచ్చునేమో. అది ముఖ్యమంత్రిగారి ధోరణి ప్రకారం చూస్తే సాధ్యమేట్లు లేదు దీనిని తుపాకీలతో తెక్కతేల్చుకొందాం అనుకొంటే మనం మన బాధ్యతను గుర్తించడంలేదనుకోవలసివస్తుంది. సెషరేషన్ ఈజ్ ఓన్లీ ఏ

సొల్యూషన్. ఆ సెపరేషన్‌కూడా బిట్టర్‌నెస్ కాకుండా కావాలని నేను కోరుతున్నాను సెపరేషన్ కావాలంటే మా ముఖ్యమంత్రి ఎందుకు పోవాలనే భావంకొందరిలో రావచ్చుగాక, హృదయాలు చెడిపోకుండా మనం కాపాడుకోవాలి. ఇప్పుడు లల్‌నెస్ వుంది. పిల్లలు స్కూల్స్‌కు, కాలేజెస్‌కు పోతున్నారు; మూమెంట్ అయిపోయిందని ఎవరైనా అనుకొంటే they will be making themselves fools. ప్రజా హృదయాలలో ఉద్యమం ఇంకా విపరీతంగావుంది. అన్ని పొలిటికల్ పార్టీస్ మెంబర్స్‌లోవుంది. నేను ఛాలెంజ్ టోన్‌లో మాట్లాడుతున్నాను ఎవరికైనా సందేహం వుంటే నాతో గ్రామాలకు రండి, నేను రుజువు చేస్తున్నాను. ప్రతి గ్రామంలోను ప్రత్యేక తెలంగాణా కావాలనే కోర్కె ప్రాకివుంది కాంప్లిసెంట్ వ్యూ తీసుకొని పొలిటికల్ సొల్యూషన్ అవసరం లేదనుకొంటే అది పొరబాటు ఈ శాంతి కాలంలోనే, చక్కటి పద్ధతులలోనే రాష్ట్రపతి రూలింగ్ జరిగిన తరువాత సహృదయాలతో విడిపోదాము, తెలంగాణా రాష్ట్రం, ఆంధ్ర రాష్ట్రం, రాయలసీమ వారు ప్రత్యేక రాష్ట్రం కోరినా దానిలో చెడు లేదు. హిందీ మాట్లాడేవారు అయిదు రాష్ట్రాలలో వుండవచ్చు కాని తెలుగువారు మూడు రాష్ట్రాలుగా వుండటానికి వీలులేదా? ముగ్గురు ముఖ్యమంత్రులు ఢిల్లీ ప్రభుత్వంతో పోట్లాడి ఆయినా ఇంకా ఎక్కువ లాభం పొందవచ్చు సి. వి. కె. రావుగారు ఎమెండ్‌మెంట్ ఇచ్చారు వారు సెపరేషన్‌కుతోడ్పడుతున్నారని అనుకొంటున్నాను. వారి ఎమెండ్‌మెంట్ చదివితే తెలుస్తుంది. డెమోక్రసిలో ఈ ఆంధ్రప్రదేశ్‌ని గోలీలతో గాయాలుచేసి, చంపి కాపాడుకోవాలనుకొంటున్నారా? అక్కడక్కడ కొన్ని ఘటనలు జరిగివుండవచ్చు, వైయొలెన్స్ జరిగి వుండవచ్చు. పొట్టి శ్రీరాములుగారు చనిపోయిన తరువాత ఆంధ్రదేశంలో ఎంత భీభత్సం జరగలేదు? అది మర్చిపోతారా మీరు? అది మంచిదని అంటారా మీరు? అహమదాబాద్‌లో ఒక్కరోజులో 200 మంది చనిపోయారు. ఇక్కడ ఒక్కదినంలో 50 మంది చనిపోతే ఇదో ఉద్యమమా అనవచ్చు. అక్కడ కమ్యూనల్ రైటింగ్స్ ఇక్కడ అలా కాదు ఇది పొలిటికల్, ఒక్క పొట్టి శ్రీరాములుగారు చనిపోతే అక్కడ అంత ఉద్రేకంవచ్చిందే, ఇక్కడ 30 మంది చనిపోతే ఇక్కడివారికి ఉద్రేకం ఇంకెంతరావాలి? కాని ఇంత భీభత్సం, ఇంత మంది కాల్పులలో చనిపోవటం అదే ఆంధ్రలో జరిగివుంటే ఆంధ్రదేశం ఏమయి వుండేదో ఆంచనా వేయవచ్చు చాల సంతోషం, తెలంగాణా ప్రాంతంలోని వారికి, ఆంధ్రులకు మంచి భావాలు వున్నాయి. తెలంగాణావారు ఆంధ్రలోవున్నా, ఆంధ్రలో తెలంగాణావారు వున్నా వ్యక్తిగతంగా నష్టాలు, హీనపరచే పద్ధతులు లేకుండాచూడాలి. ఆ బాధ్యత మనందరి మీదా వున్నది ఈ విషయంలో ఒక మార్గం కనిపెట్టవలసిన బాధ్యత ముఖ్యమంత్రిగారిపై వుంది. ఇట్ ఈజ్ ఫర్ ది లీడర్ ఆఫ్ ది హౌస్ టు ఫైండ్ అవుట్ ఎ సొల్యూషన్. లేకపోతే నేను మళ్లీ మనవిచేస్తున్నాను, ఈ లెజిస్లేచర్ద్వారా మనం వేజాట్ చూపించకపోతే ఈ రాజకీయ సమస్యను స్ట్రీట్స్‌లోనే తీర్చుకోవచ్చునే భావం కల్పించిన వారవుతారు. ఈ డెమోక్రసిలో విశ్వాసం తగ్గించిన వారవుతారని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను. జై తెలంగాణా.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :— అధ్యక్ష, మనం చాలా ముఖ్యమైన మన రాష్ట్రం యొక్క 13, 14 సంవత్సరాల చరిత్రలో కనీవినీ ఎరుగని లోతుపాతులతో కూడిన 4 కోట్ల ప్రజలయొక్క మనోభావాలకు, సెంటిమెంట్స్‌కు సంబంధించిన జటిలమైన, క్లిష్టమైన సమస్యలను ఎదుర్కొంటున్నామనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. ఈ సమస్యను పరిష్కరించడానికి, అసలు ఆలోచించటానికి ప్రయత్నించడం అనేది ఒక పద్ధతిలో కూడినది. శాస్త్రీయమైన పద్ధతి ద్వారా ఒక అన్వేషణ, ఒక పరిశోధన చేసి చిత్తశుద్ధితో సహనంతో ప్రయత్నంచేస్తే ఈ సమస్యను పరిష్కరించి ఆంధ్రజాతి తమ జీవితంలో వచ్చిన మహా గొప్ప గండం నుండి బైటపడిందని చరిత్రలో ఒక స్థానాన్ని సంపాదించుకోవచ్చు. అంతటి బాధ్యతను తప్పుకొని చాలా సరళంగా, సహజమైన అలవాట్లకు గురిఅవుతూ వ్యవహరించే పద్ధతులు, అలవాటు పడిన పద్ధతులను అనుసరించినట్లయితే మన చరిత్రలో క్షంతవ్యం కాని నేరస్థులముగా లెక్క చేయబడతాము. ఆంధ్ర దేశానికి, ఆంధ్ర ప్రజలకు తీరని అపకారం చేసిన వారం అవుతాము. 50 కోట్ల ఆంధ్ర ప్రజల ముందు విధ్యుక్తధర్మం నిర్వహింపజాలని నాయకులముగా, చరిత్రహీనులముగా లెక్కకట్టబడతామని హెచ్చరిక చేయ దలచుకొన్నాను ఆసలు ఈ సమస్య ఏమిటి, తెలంగాణా అంటే ఏమిటి అనే ప్రశ్నలకు బహుముఖ వ్యాఖ్యానాలు భారతదేశంలో జరుగుతున్నాయి. తెలంగాణా అంటే ఏమిటనే విషయాన్ని చెప్పాలంటే వాస్తవంగా చరిత్రలో స్టేట్స్ రిఆర్గనైజేషన్ కమీషన్ వారు వచ్చినప్పుడు పరిశీలన చేశారు. వారు పెద్ద మనుష్యులు, చరిత్రకారులు, చాలా బాధ్యతగా పరిశీలనచేసి ఈ హైదరాబాదు రాష్ట్రంగా తెలంగాణాను 5 సంవత్సరాలు వుంచి తరువాత ఇక్కడ మూడింట రెండు వంతులమంది మెజారిటి ఎలెక్టెడ్ మెంబర్స్ కోరితే ఆంధ్రదేశంలో తెలంగాణాను సంలీనం చేయాలనే సూచన ఇచ్చిన మాట వాస్తవం. సమస్యలు వున్నాయని గమనించారు. హైదరాబాదులో వున్న ప్రత్యేకమైన సంప్రదాయాలు, కొన్ని అలవాట్లు- తెలంగాణాలో అనుభవించిన వెనుకబడిన తనంను దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను పరిష్కరించాలంటే, ఆంధ్రలో తెలంగాణా సంలీనం కావాలంటే సమన్వయం కావాలంటే ఇది పెద్ద బాధ్యత కాబట్టి కొద్ది ఆలస్యం కావాలి అని కాషన్‌గా వారు చెప్పారు. అప్పుడు తెలుగు ప్రజలు తెలంగాణాలో కాని, ఆంధ్రలో కాని అన్ని రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు ఏకోన్ముఖంగా ముందుకు వచ్చి మనం ఎందుకు విడిపోదాము, నైజాంకు వ్యతిరేకంగా పోరాడిన పోరాటంలో ప్రజలంతా కలసి మెలిసి వుంటే బహుముఖంగా అభివృద్ధి చెంది అభేద్యమైన, అజేయమైన ఆంధ్రరాష్ట్రంగా ముందుకు పోదాము, విశాలాంధ్రలో ప్రజారాజ్యం నిర్మాణం చేసుకొని ఆపర్యంతమైన ప్రజాపరిపాలన నడిపిద్దాం అని మా పార్టి కార్యకర్తలు విశాలాంధ్రలో ప్రతిరాజ్యం అని మత్తుమందుగా వ్యాపింప చేశాము. విశాలాంధ్ర వస్తే విశాలాంధ్రలో మన సమస్యలు పరిష్కారం అవుతాయని అది ఒక ఆదర్శంగా, ఒక గమ్యంగా. మన జీవితంలో మనం చేయవలసిన త్యాగాలు ఏవైనా వుంటే, అవి పూర్తి రావలసి వుంటే తప్పనిసరిగా విశాలాంధ్ర సాధిస్తేనే మనకు అదృష్టం వస్తుంది, మన ధ్యేయం సాధించబడుతుంది. మనం గమ్యం సాధించినవారం అవుతాము అను దీక్ష గ్రామ సీమలలో సామాన్య కార్యకర్తలో కూడ కలుగజేసి ప్రోత్సహించాము. మన కృషికి సంతోషించాము, గర్వం

చాము. తెలంగాణా రాష్ట్రం ప్రత్యేకంగా కావాలని కొంతమంది వ్యక్తులు ఏ కారణంతో అన్నప్పటికీ తెలంగాణా రాష్ట్రం, హైదరాబాదు రాష్ట్రం వేరు వేరు, ఎవరికి వారే అని పద్ధతి పనికిరాదు. ముక్కోటి ఆంధ్రులము ఒకటిగానే ఉండాలనే పద్ధతిలో ఈ జనవాక్యాన్ని ముందుకుతీసుకొని పెళ్ళి, ఈ బ్రహ్మాండమైన రథాన్ని ముందుకు నడిపించి ఒక సమైక్యతను నిర్మించుకొని అప్పుడు సమైక్య ఆంధ్రరాష్ట్రాన్ని సాధించుకొన్నామని సంతోషపడినాం గర్వించినాము, గర్విస్తూనేఉన్నాము, గర్వించవలచుకొన్నాము. అందుకొరకు అదిచరిత్రలో జరిగినటువంటి మహాఘటన అది చాలా ఉదాత్తమైనది, చారిత్రాత్మకమైనది, అది చరిత్రలో పొరబాటు కాలేదని మళ్ళీ ఒకసారి సభవారికి మనవి చేస్తున్నాను. అయితే ఆప్పుడు ఆ మహత్తరమైన కార్యక్రమం సాధించినతరువాత అధ్యక్ష, ఇది ఒక సమాజము, సమాజములో మానవులంతా పుంటాము, మానవులలో అనేక వర్గాలకు చెందినవారము ఉన్నాము. ఆ వర్గాలకు అనేక ప్రతినిధులుగా ప్రతిబింబించే అనేక పార్టీల వాళ్ళము ఉన్నాము ప్రజలు తమ సమస్యలతో సతమతమవుతూ ప్రతిరోజూ ఈ పార్టీలలో అడుగుతున్నారు. స్వరాజ్యం వచ్చిన 22 సంవత్సరాలు తరువాత, లేక 60 సంవత్సరాలు స్వరాజ్య పోరాటం తరువాత, అనేక త్యాగాలు చేసి ఈ స్వరాజ్యం సంపాదించిన తరువాత మన ప్రజలు ఈనాడు అడుగుతున్నారు — అయ్యో మనము స్వరాజ్యంకొరకు పోరాడిన పోరాటాలు ఏమైనాయి, ఈనాడుకూడా ఎక్కడ గొంగళి అక్కడనే ఉన్నది, ఎందుకు మా ఆర్థిక సమస్యలు పరిష్కారం కాలేదు, ఎందుకు మాదరిద్ర నారాయణుడు అట్టడుగుననే ఉన్నాడు, ఎందుకు ఈ ప్రజాసమస్యలు పరిష్కారం కావడంలేదు అని ఏవిధంగా మనము ప్రశ్నించుకొంటున్నామో అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటుచేసుకొనిన తరువాత ఈ విశాలాంధ్రలో మనసమస్యలు పరిష్కారం కావాలని కోరేటటువంటి ప్రజలయొక్క సమస్యలు అదేవిధంగా ఉంటూ వచ్చినాయి. ఆ సమస్యలు పరిష్కరించడంలో ఎంతో త్యాగముతో, ధైర్యముతో ఈ ఆంధ్ర-తెలంగాణా ప్రాంతములో ఉన్నటువంటి రైతు కూలీలే కాకుండా, మధ్యతరగతివారే కాకుండా, కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి చాలామంది సమన్వయంతో, సహకారముతో అందరముకలిసి సాధించుకొన్నాం అదేవిధంగా ఈ విశాలాంధ్రలో ప్రజల సమస్యలు పరిష్కరించవలసినటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడానికి సాధ్యం కావడంలేదు. అధికారములో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ విశాలాంధ్ర అయిపోయింది సాధించుకొన్నాము, విశాలాంధ్రలో పరిపాలన సాధించుకొన్నామ్, మనకు ఏలాగూ చరిత్రలో స్థానము వచ్చింది కాబట్టి, నిలబెట్టుకొన్నాము కాబట్టి ముందుకుపోతాము అనే ధోరణిలో విశాలాంధ్ర వచ్చిన తరువాత, కాంగ్రెసుపార్టీ ప్రభుత్వాన్ని చేపట్టినతరువాత తెలంగాణా ప్రాంతము, ఆంధ్ర ప్రాంతము, రెండూ విడిగా ఉన్నప్రాంతా కలుస్తున్నాయని ఇవి రెండూ అయిదు సంవత్సరాలు చిదివిడిగానే ఉంటె బాగుంటుందని, ఒకేసారి కలిసినట్లయితే, ఈ తారతమ్యాలవల్ల కలిసినవారు ఒకరినొకరు అర్థంచేసుకోవడంలో వెనుకపడిపోవడంవలన లేక ఒకసమస్యలు ఇంకొకరు పరిష్కరించుకోవాలక పోవడంవలన తిరిగి వచ్చి ఈ ఆంధ్ర రాష్ట్రానికి ముప్పు వస్తుందేమోననే ప్రమాదాన్ని గుర్తించిన పెద్దమనుష్యులు వారు ఇచ్చిన కొషన్సుకూడా మరచిపోయి మన కంటితో చూస్తున్నటు

వంటి తెలంగాణా ప్రాంతములో అనుదినము వస్తున్నటువంటి సమస్యలయొక్క బాధ్యతలు ఏమిటి, చేయవలసిన కృత్యాలు ఏమిటి అనేది మరచిపోవడంవలన, ఆ తరువాత క్రమంగా సమస్యలు ఉత్పన్నమైనాయి ఎన్ని సమస్యలు ఉత్పన్నమైనాయి అనేది చరిత్రనే రుజువుచేసింది, నేను చెప్పవలసిన అవసరంలేదు 13 సంవత్సరాలవరకు తెలంగాణా ప్రజల సమస్యలు ఒకటితరువాత ఒకటి పేర్కొనిపోయినప్పటికి తెలంగాణా సాధారణ రైతు కూలీల సమస్యలేకాదు, అలాంటి సమస్యలు ఆంధ్రలో కూడా ఉన్నాయి. దాంట్లో ఆంధ్ర-తెలంగాణా తారతమ్యములు ఏమీలేవు. పేద్ర జల, కష్టజీవుల శ్రమ శక్తిని దోపిడీచేసే భూస్వాములు, పెట్టుబడిదారులు ఇంకా బ్రతికే ఉన్నారు, బలిసిపోతున్నారు అనే విషయము వచ్చినంతవరకు ఆంధ్ర-తెలంగాణా శ్రమజీవులమధ్య భేదాభిప్రాయాలు ఏమీలేవు అంతేకాదు, ఆవిషయంలో ఇంకా సామ్యం, ఐక్యత రోజురోజుకు ప్రబలిపోతున్నదని నేను అనుకొంటున్నాను. ఆ ఐక్యత పెరిగిపోతున్నదేతప్ప అందులో చీలికలు ఏమీలేవు అని మనవిచేస్తున్నాను కాని పరిపాలన విషయము వచ్చినప్పుడు అడ్మినిస్ట్రేషన్ మనచేతిలో ఉన్నప్పుడు పాలకవర్గము దానిని గమనించిందా? ఈ సమస్యలు ఏమైనా వచ్చినాయా అని చూచినట్లయితే హైదరాబాదు రాష్ట్రంలో నుంచి ఒక భాగంగా వచ్చి ఆంధ్రప్రాంతముతో కలిసి ఉండడమువలన అవసరమైనటువంటి ప్రత్యేక రక్షణలు, కోరికలు, ప్రత్యేకమైన సౌకర్యాలు తెలంగాణా ప్రాంతానికి ఏవైతే అగ్రిమెంటులో వచ్చినాయో వాటిని పాటించవలసిన అవసరం వచ్చినప్పుడు వాటిని పాటించడంలో 1, 2 కాదు కదా అనేక పద్యాయాలు వైఫల్యం పొందినప్పటికినీ ఈ తెలంగాణా ప్రాంతములో ప్రత్యేక తెలంగాణా వినాదము 13 సంవత్సరాలవరకు రాలేదు. దానికి కారణము ఏమిటి? తెలంగాణా, ఆంధ్రలో చీలికలు ఆక్కరలేదు, విశాలాంధ్రయే శరణ్యము, ఇదే తెలుగు ప్రజల భవిష్యత్తు మార్గమని చాలాలోతుగా ప్రజాసామాన్యము అర్థము చేసుకొన్నారు అనేదానికి అదే ప్రబల నిదర్శనము. అయితే ఈ 13 సంవత్సరాలలో అనేక సందర్భాలలో నేను ఇదివరకే శాసనసభలో మనవి చేసినాను, మా పార్టీ అభిప్రాయము మనవి చేశాము. తెలంగాణా ప్రాంతము ప్రజల యొక్క ప్రత్యేకమైనటువంటి అగ్రిమెంట్స్ ఏవైతే ఉన్నాయో, తెలంగాణా నిధులు, తెలంగాణా రిసిప్ట్స్ ఆదాయము నుంచి ఏమైనా మిగిలి ఉన్నట్లయితే తిరిగి తెలంగాణా ప్రాంతముపైన ఖర్చు చేయాలి. ఇంకా అదనంగా ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము ఏమైనా కేంద్రంనుంచి లేక ఆంధ్ర ప్రాంతమునుంచి సోదర భావముతో నాలుగు రూపాయలు ఎక్కువ ఖర్చుపెట్టాలనే దృక్పథము గనుక అమలుజరిపినట్లయితే, ఈనాడు ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికికూడా, చీలిక సిద్ధాంతవాదులు ఎంత ప్రయత్నం చేసినప్పటికినీ, ఈ తెలుగు రాష్ట్రంలో చీలికలు కాదుకదా, ఈ భిన్న స్వరాలుకూడా వినపడేది కాదు అని మనవిచేస్తున్నాను. కాని జరిగింది ఏమిటి? క్రమక్రమంగా తెలంగాణా ప్రాంతమునుయొక్క నిధులు తెలంగాణాకు రావలసిన సర్ ప్లసేస్ ఖర్చుకాలేదు. తెలంగాణా ప్రాంతానికి చెందిన శాసనసభ్యులు ఈ విషయాన్ని గమనించారా, గమనించలేదా అంటే శాసనసభలో, రీజినల్ కమిటీలో ప్రతి సందర్భంలోకూడా తెలంగాణా విషయంలో కాంగ్రెస్, కమ్యూనిస్టు అనే తారతమ్యం లేకుండానే, ప్రతిపక్షాలు, అధికార పార్టీలు అందరుకూడా సెపరేట్‌గా రిపోర్టు ఇవ్వడం

జరిగింది. కాని, అధ్యక్ష, తమకు తెలుసు, ఎన్ని చేసినప్పటికి, అధికారపార్టీ దానిని గౌరవించినట్లయితే, గమనించినట్లయితే దానివల్ల చేయవలసిన బాధ్యతలు సీరియస్‌గా గుర్తించినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందిగాని, అందరు కలిసి తీర్మానంచేస్తే ఏమైనా అవుతుందా ? చాలా మంచి తీర్మానాలుచేసి, చాలా ఉదాత్తంగా, హుందాగా రీజినల్ కమిటీ సమైక్యంగా నడుస్తుందని చెప్పుకొన్నామేగాని సాధించింది ఏమి అనే దానికి సమాధానము ఎన్నడు చెప్పుకోజాలలేదు నేను క్లుప్తంగా చెప్పాలంటె ఈ 10, 13 సంవత్సరాలలో రీజినల్ కమిటివారు దాదాపు 50, 60 అఫిషియల్ రిపోర్టు పంపించి ఉంటారు. దాంట్లోకూడా డబ్బురాలేదని ఫలానా సందర్భంలో డబ్బు రాలేదని ఫలానా కార్యక్రమం మీద డబ్బు ఖర్చుకాలేదని, ఫలానా ప్రాజెక్టు చేపట్టలేదని ఫలానా ఇరిగేషన్ కార్యక్రమం జరగలేదని, లేకపోతే ఉద్యోగ విషయాలలో అన్యాయం జరిగిందని ఇలాంటివి తప్ప ఇంకెక్కడకూడా ఇంకొక తీర్మానం లేదు. ఈ 50, 60 తీర్మానాలు, రీజినలు కమిటీ, దాని సబ్‌కమిటీలు ఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే, ఎందుకు ఈ రాష్ట్ర మంత్రిపర్షము దానిని గురించి ఆలోచించి, చర్చించి నిర్ణయానికి వచ్చి, ఇది చేసినాము అని అనిపించుకోలేదు. దానికే ఈనాడు ఈ పర్యవసానము వస్తున్నది ఒక తీర్మానము కూడా రాష్ట్ర ప్రభుత్వము అంగీకరించి, గౌరవించి, అప్రీషియేట్ చేసి, ఈ సమస్య పరిష్కారం చేసినామని ఆచరణలో చూపించలేదు. తీర్మానానికి సమాధానముకూడా లేదు. ఎప్పుడూ అడగడం తప్ప రిప్లయి మాత్రంలేదు. ఆచరణ అసలేలేదు అయితే ఈ సందర్భంగా చాలామంది కాంగ్రెస్‌పార్టీ మిత్రులు ఈనాడు తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీగా ఉందామని అన్నవారు లేక తెలంగాణాలో వేరే కాంగ్రెస్‌గానో లేక విడిగా ఉందామని అనుకొని కాంగ్రెసు మంత్రులుగా ఉండి, కాంగ్రెసు పార్టి లీడర్సుగా ఉండి, తెలంగాణా కమిటీ చైర్మన్‌గా ఉండి, తెలంగాణా సబ్ కమిటీస్‌కు అధ్యక్షులుగా ఉండి, మెంబర్సుగా ఉన్న కాంగ్రెస్ పార్టీపట్ల నా విమర్శ నేను వదులుకోదలుచుకోలేదు. ఈ వేళ ఒకే సారి చాలా తీవ్రమైన నిర్ణయాలు చేసుకొని ముందుకు వచ్చేటటువంటి ఈ మహానాయకులు, మిత్రులు, ఎందుకు ఈ 13 సంవత్సరాలలో ప్రతి సందర్భంలో, తమ పార్టీ కదా మంత్రులుగా ఉన్నది, తమ పార్టీకదా ముఖ్యమంత్రిగా ఉన్నది, తమ పార్టీనేకదా పరిపాలనలో అస్థి చేస్తున్నది —అంతేకాదు, తమపార్టీ అవసరాలువస్తే, ఎన్నికలు వస్తే లేక పార్టికి వోట్లు విషయం వస్తే లేక పార్టి ప్రయోజనాలను ప్రజలలో సాధించుకోడానికిగాను అవసరం వస్తే, ప్రభుత్వముయొక్క కట్టుదిట్టాలు, ప్రభుత్వముయొక్క హంగులు, బ్యూరోక్రెసీయొక్క ప్రతిబంధకాలు తప్పించుకొని కార్యక్రమాలు సాధిస్తారే, మరి ఈ తెలంగాణా సమస్యపైన ఐక్యంగా చేసిన తీర్మానాలు, తెలంగాణాకు అడుగడుగునా జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు గురించిన ఈ తీర్మానాలను మీ పార్టిలో ఎప్పుడైనా తెచ్చారా, లెజిస్లేచర్ పార్టిలో కానివ్వండి, కాంగ్రెసు మీటింగులో కానివ్వండి ? ఈ విషయాలు వచ్చాయా అక్కడ, విమర్శించారా ? విమర్శించలేదు ఎందుకు విమర్శించలేదు ? అసలు కాంగ్రెస్ పార్టియొక్క పద్ధతి ఏమిటి. కలిసిఉంటే అనుకూలమైన ప్రయోజనాలు ఉంటూవస్తే, గ్రూపులు గ్రూపులుగా, గుంపులు గుంపులుగా, మురాలు మురాలుగా ఉంటె, మురా ప్రయోజనాలు సాధించుకొంటూ ఉంటె, మురా ప్రయోజనాలు సాధించుకొంటున్నంత కాలము అధికారములో ఉన్నవారు ఈ

పంపకాలు చేసినంత కాలము భజన చేయడమే మీయొక్క పద్ధతికదా. అధికారములో ఉన్నటువంటివారికి భజనచేస్తూ దేశముయొక్క సమస్యలు, ప్రజలయొక్క సమస్యలు, తెలంగాణా ప్రాంతానికి ప్రత్యేకంగా జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు విస్మరించి, కళ్లు మూసుకొని గుడ్డివారైపోయి తెలంగాణా ప్రాంతానికి సంబంధించిన బాధ్యతలు నిర్వహించవలసిన అధికారపార్టికి సంబంధించిన ప్రబుద్ధులుగా ఉంది అడుగడుగున ద్రోహముచేసి, ఇప్పుడు, పాపము పండిన తరువాత, పాపము పేర్కొనిపోయిన తరువాత, అసాధ్యం అయిన తరువాత, పెకలించడానికి వీలులేని పరిస్థితి వచ్చిన తరువాత. ఆమాంతం మాదే పాపములేదని గంతులువేసి బయట నిలుచుండి మేము వీరులమని చెప్పుకొంటున్నారే సిగ్గుచేటు అని మనవిచేస్తున్నాను వ్యక్తిగతదూషణగా దీనిని భావించినట్లయితే, క్షమించండి. చరిత్రలో మీరుచేసిన వీరభట్లు గమనించండి. మీరు ఏ పార్టిలోఉండి, ఏ సిద్ధాంతాలకు, ఏ పద్ధతులకు అలవాటు పడినారో అవి ఏ మ్మూలను మంచివేసినాయి, ద్రోహము చేసినాయి అని, చరిత్రలో మీరు అపచారము చేసినవాళ్ళు అవుతున్నారని ఆత్మవిమర్శ చేసుకొంటారా సంతోషిస్తాను లేకపోతే ఆత్మ వంచన చేసుకొన్నవాళ్ళు అవుతారు. ఇంకా ఏదో మాయలు మాట్లాడి, మసిబూసి మారేడుకాయలు చేసి తెలంగాణా ప్రజలకు మేము అంతా నాయకులమని అనుకొంటే, జ్ఞాపకం ఉంచుకోండి ఈ తెలంగాణా ప్రజలు మంచినిచెడును పరిశీలించి, దుర్మార్గులను చీల్చిచెండాడి ధర్మముకొరకు, సత్యముకొరకు, ప్రజల హక్కుల కొరకు పోరాడే టటువంటి చైతన్యము కలిగినటువంటి ప్రజలని. ఈ 6 మాసాలో, 9 మాసాలో ఈ గందరగోళములో ఉండవచ్చుగాక ఇంకొక 6 మాసాలలో, 9 మాసాలలో మళ్ళి జ్ఞానోదయము కలిగి ప్రజలు నిత్యం వాస్తవాన్ని గమనించే పరిస్థితి వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ మిత్రులపైన విమర్శచేస్తూ కాంగ్రెస్ పార్టీలో గుడ్డిగా కళ్ళుమూసుకొని ఉంది, తమ స్వార్థ ప్రయోజనాలే ప్రధానంగా పెట్టుకొని ప్రజలను మర్చిపోయిన నాయకుల యొక్క కౌట్యక్రమాలవల్లనే యీనాడు యీ గతి పట్టింది. స్వాతంత్రం వచ్చిన 22 సంల తర్వాత యీనాడు యావత్ భారతదేశం అట్టు ఉడికినట్లు ఉడికిపోతోంది. ఇవాళ అలహాబాద్‌లో మతకలహాలు వచ్చాయంటే, గుజరాత్‌లో కలహాలు వచ్చాయంటే అస్సాంలో ఆల్లర్లు ప్రారంభమయినవంటే ఇదంతా యాదృచ్ఛికంగా ఆకస్మాత్తుగా జరిగిందని ఎవరైనా రాజకీయ నాయకులు భావిస్తే పొరపాటు చేసినవారు అవుతారు. ప్రజలలో గొప్ప చలనం వస్తున్నది ఎందుకు మనం అభివృద్ధి కాకూడదు. ఎందుకు మన రాష్ట్రంలో పరిశ్రమలు రాకూడదు. ఎందుకు మనకు నిరుద్యోగ సమస్య పోకూడదు. వేలమంది యువకులు యీనాడు నిరుద్యోగంతో బాధపడుతున్నారు. వారి సమస్య పరిష్కారానికి ఆర్థికాభివృద్ధికొరకు ప్రణాళికలు ఏమిటి —అని అడుగుతున్నారు మన కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు తీసుకొన్న విధానాలవల్ల అయోమయంలో పడిపోయి, గందరగోళంలో పడివోయి దేశాభివృద్ధికి పెద్ద క్షయ రోగం పట్టింది. ఆ క్షయరోగం నుండి దేశం బయటపడాలంటే దేశంయొక్క ఆర్థిక స్వాతంత్ర విధానం అనుసరించాలంటే —దేశంలోని బ్యాంకులు జాతీయం చేయటమే కాకుండా, అనేక సమస్యలు దేశీయ దృష్టితో, రాష్ట్ర దృష్టితో స్వదేశీయ దృష్టితో పరిష్కారం చేసి, విదేశీ సామ్రాజ్యవాదులతో తెగతెంపులు చేసుకొంటే సమస్య

పరిష్కారం అవుతుందికదా దేశంలో ఆ విధంగా వస్తున్నటువంటి యావత్ విప్లవ పెల్లుబ, అభివృద్ధికొరకు ఆకాంక్ష తెలంగాణాలో కూడ లేదనిసరిగా బడులు దేరింది; అన్నది గమనించాలి. అలా తెలంగాణాలో అది బయలుదేరి ముందుకు వచ్చినపుడు విద్యార్థులు కన్నులు తెరిచారు. తెలంగాణాలో యీ 8 మాసాలు రంగంలో దిగి త్యాగాలుచేసి ప్రాణాలు కోల్పోయిన అనేకమంది యువతీయువకులకు, పసిపిల్లలకు నేను మళ్ళీ ఒకసారి జోహార్లు అర్పిస్తున్నాను. వారికి విషయాలు తెలియక పోవచ్చును ఏ నాయకుడు ఏ నినాదం ఇస్తే, ఏ రంగంలో దూకినాడో తెలియక పోవచ్చును. కాని, రంగంలో దూకిన ప్రతి బాలుడు, ప్రతి యువతి ప్రతి యువకుడు ''నేను మాతృదేశంయొక్క భవిష్యత్‌కొరకు, మంచికొరకు, నా కుటుంబం మంచి కొరకు, నా బిడ్డల మంచికొరకు, నా భవిష్యత్‌కొరకు త్యాగం చేస్తున్నాను'' అనే పరిపూర్ణమైన దేశభక్తితో త్యాగం చేసినారు కాబట్టి వారికి నేను ప్రత్యేకించి అభివందనలు తెలుపుతున్నాను. అయితే ఆ త్యాగాలు అనివార్యం అయినవా ? ఆ త్యాగాలను తప్పించటానికి వీలులేకపోయిందా ? ఆ త్యాగాలను లగ్నించటానికి అవకాశం లేకపోయిందా ? ఉన్నది. ఆ త్యాగాలు అవసరం లేకుండానే ఆ 300 మంది బిడ్డలు, యువతీయువకులు ప్రాణాలు అర్పించవలసిన అవసరం లేకుండానే మనం చేయవచ్చును. 60 సంవత్సరాల జాతీయ ఉద్యమం చరిత్ర తెలిసిన మనం 22 సంవత్సరాల స్వాతంత్ర అనుభవం తర్వాత మనం ఇంతటి చిన్నచిన్న విషయాలకొరకు అంతటి గొప్ప త్యాగాలకు ప్రజలను దిగజార్చవలసిన అవసరంలేదు. దానికి కారణం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు. వీరు దిగజారుతున్నారు. ప్రజా స్వామ్యం, ప్రజా ఉద్యమం, ప్రజలయొక్క క్షేమంపట్ల ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణాయొక్క ప్రత్యేక సమస్యలపట్ల దుర్మార్గంతో కూడిన సహించరాని నిర్లక్ష్యానికి ఒడికట్టినారు కాబట్టి యీ పరిణామాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీకి సంబంధించినవారు, యీ ఉద్యమంలో యీనాడు కొంతమంది మునిగినవారు, తేలిన వారు, కొంతమంది అడుగున పట్టినవారు—అందరితో నాకు సంబంధాలు ఉన్నవి మాట్లాడుతూనే ఉన్నాను. తెలంగాణా విద్యార్థులలో, యువకులలో ఎపుడైతే యీ చొరవ వచ్చిందో—అప్పుడు ''అది బాగా ఉంది, దీనిని కాస్త పైకి లేపుదాము; తెలంగాణాకు న్యాయం వస్తుంది'' అనే పేరిట కొంతమంది ప్రోద్బలం, ప్రోత్సాహం చేయటం జరిగింది ఆది తప్పు అని కూడ నేను అనను. కాని అలా ప్రోద్బలం ప్రోత్సాహం చేసేవారికి ప్రజాశక్తిని ముందుకు తీసుకొని పద్ధామనుకొనేవారికి ప్రజా ఉద్యమాల అనుభవాలు కూడ ఉండాలి. ప్రజలతో త్యాగాలు చేసి శక్తి అయినా ఉండాలి. ప్రజాస్వామ్యంకొరకు, ప్రజల సమస్యల పరిష్కారం కొరకు పవిత్రమైన సిద్ధాంతాలకు కట్టుబడేదీ శక్తి ఉండాలి. అది లేని వారు, అవకాశవాదులు స్వార్థమే పరమార్థంగా భావించే ప్రబుద్ధులు ప్రజాశక్తి విచ్ఛలవిడిగా ఉపయోగించుకొంటున్నారు. ప్రజా శక్తికి కట్టలు తెంచారు. ప్రజాశక్తిని ఇష్టంవచ్చినట్లుగా వ్యవహారం చేయటానికి అవకాశం ఇచ్చారు. దానిలో ఎవరు ఉన్నారు? ప్రత్యేక తెలంగాణా వాదులే కాదు; ఆంధ్ర రాష్ట్రి సమగ్రత కోరుతున్న మనేటటువంటి ముఖ్య మంత్రితో మొదలు కొని—మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులంత ఉన్నారు. దానిని రచ్చకీడ్వడంలో రంగం నడిపించటంలో ప్రత్యేక తెలంగాణా

వాదులు చేసిన పొరపాట్లు తర్వాత మనవిచేస్తాను. ఈ రాష్ట్ర సమగ్రత గురించి ప్రధాన బాధ్యత వహించవలసినటువంటి ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆంధ్ర ప్రభుత్వానికి నాయకులు బ్రహ్మానందరెడ్డిగారు మొదలు కొని ఎగతాళారు అందరు కూడ దానిపట్ల అదో వైఖరి చూపించారు. ''ఇది ఒక ప్రజాపోరాటమా; మేమూ చూశాము, పోరాటాలు; మాకు ఉంది శక్తి ఎదుర్కొనటానికి: నాకు ఉంది యుక్తి సాధించటానికి''—అనే సవాళ్లు, ప్రశ్నలు వేయటం జరిగింది. ఇంతటి ప్రవాహంతో, అంతటి అవసరం కొరకు అమాయక ప్రజానీకం, యువకబృందం రంగంలో బయలు దేరి పోరాటంలో త్యాగాలు చేస్తుంటే — దానిపట్ల మన వైఖరి ఏమిటి: ప్రజా స్వామ్యంలో వచ్చినటువంటి యువక రక్తం ఇది దానిని కేమ్ చేసి, పోషించి, బుజగించి, అవసరమైతే త్యాగాలు చేసి (తెలంగాణాకు 4 కోట్లు ఎక్కువా, తక్కువా, అనే లెక్కలు చూసుకొందాము) సమస్యాపరిష్కారం కోసం ప్రయత్నించి, యీ నినాదం చేసేవారి చేతిలో నుంచి ''టు టేక్ ది విండ్ అవుట్ అఫ్ ది సెయిల్స్'' అనే పద్ధతిలో యీ యువకుల యొక్క ప్రవాహాన్ని ప్రక్కకు తీసుకొందాం. మరలి స్తాము: డైవర్ట్ చేస్తాము, మాకు యీ పదవులు ఎందుకు, అధికారం ఏమిటి, మనం వారి ముందు అన్ని విధాల త్యాగాలు చేద్దాం—అనే దృష్టిని చూపించలేదు. ఇది ప్రథమ నేరము. ఈ దృష్టి చూపించి—అవసరమైన లెక్కలు గురించి, సర్ప్లస్ వాటర్స్ గురించి, రీజినల్ ఫార్ములాకి ఇచ్చే పవర్స్ గురించి అంతా కూర్చుని నిర్ణయిస్తే తప్పనిసరిగా యీ తెలంగాణాలో వచ్చిన ప్రజా ఉద్యమం ఒక విధంగా డైవర్ కావటమో, లగ్గిపోవటమో, మరలిపోవటమో, మళ్ళీ ఒక న్యాయమైన మార్గానికి రావటమో జరిగి ఉండేది. ఆ విధంగా జరిగి ఉండే—నాలుగైదుఆరు అవకాశాలు చేతులారా జారవిడుచుకొన్నారని నేను ఆరోపణ చేస్తున్నాను. దీనికి బాధ్యత వహించ వలసిన ప్రభుత్వం అనేకసార్లు వచ్చిన అవకాశాలు జారవిడిచి అవసరమైన త్యాగాలు చేయక, తెలంగాణా సమస్యను నిర్లక్ష్యం చేసిందని మనవిచేస్తున్నాను కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నాయకులు అందరు ఒకటే మోస్తరుగా ఒకే నినాదంతో ఒక పద్ధతిలో ఉన్నారు అని చెప్పటం నా ఉద్దేశ్యం కాదు ఒక పులి అడవిలో ఆకలి మంటతో ఉన్నప్పుడు—దానిని రెచ్చగొట్టటం, గిల్లటం అది రంగంలో దుముకుచూ ముందుకు పోతున్నప్పుడు బ్రహ్మాండంగా పులి దొరికింది. యీ పులిమీద ఎక్కినట్ల యితే నేను మహానాయకుడినిగా ప్రపంచంలో చలామణి అవుతాను; లేక గొప్ప గొప్ప ఆదర్శాలు సాధించగలుగుతాను; నా శత్రువులపైన పగ సాధించగలుగుతాను; అనే కృత్రిమ ఆలోచనలు బుర్రలో పెట్టుకొని ఆ పులిపైన ఎక్కినవారు ఉన్నారు. పులి సాగిపోతున్నది. మొదలే ఆకలితో ఉన్నది అందులో రెచ్చగొట్టబడింది. ఆ పులి పరుపళ్లు తొక్కుతూ పరుగులు వేస్తూ ఎటుపడితే అటు గంతులు వేస్తూపోతుంటే—ఆ పులి మీద నుండి దిగితే ముందే పులి తింటుందని, జూను పట్టుకొని గట్టిగా కూర్చున్నారు పగకుండా ఉండేటట్లు లేదు. పులి గంతులు వేస్తున్నది. ఈ తికమకలో కొంతమంది నాయకులు పడ్డారు. వారిని పులి తినటమో, వారు పులిని వదలిపెట్టి బ్రతకటమో, బ్రతకలేక పోవడమో—అది నా సమస్య కాదు. అది నేను చర్చించ వలసిన అవసరం లేదు కాని యీ పులిని రంగంలో లాగి, దీనిని కంట్రోలులో పెట్టి, యీ పులికి అవసరమైన సమస్యలు పరిష్కారం చేసి, యీ దేశంలో ప్రజ

లందరిలో సమైక్యతను సమగ్రతను ప్రచారం చేసి దేశంయొక్క సౌభాగ్యానికి ఇదే మార్గం అనుకోవలసిన బాధ్యత కలిగినవారు కూడ దానిని విస్మరించడం యీ ప్రభుత్వం చేసిందని చెబుతున్నాను. తెలంగాణాకు రావలసింది 82 కోట్లు. విమర్శలు ఉన్నవి 82 కోట్లు పోయి 92 కోట్లు అయినవి. ఆది 107 అయినవి. 150 అయినవి. ఇప్పటికీ నూటికి 99 మంది మీవాళ్లే కదా. ఇప్పటికీ మీరంతా ఒకప్పే పార్టీవారు కదా. ఈనాడు తెలంగాణాకు రావలసిన డబ్బు ఉన్నది. రెవిన్యూ సర్ప్లస్ డబ్బు ఉన్నది. కుమార్‌లలిత్ చెప్పిన ప్రకారం 32.34 కోట్లు అయితే 13 కోట్లు పేరే సెక్యూరిటీస్ అయితే, ఆంధ్ర ప్రాంతంలో అదనంగా ఖర్చు అయిన దాని బాపతు సగం రావలసింది 29 కోట్లు అయితే—ఇవన్నీ కూడుకొంటే 82 కోట్లు అవుతుంది. ఉద్యోగుల సమస్య గురించి హైపవర్ కమీషన్ వేయాలి. అన్యాయాలు చేసినవారు ప్రతిదీ బ్రహ్మానందరెడ్డిగాని యింకొక మంత్రిగారు గాని కూర్చొని ప్లాన్ వేసి చేసినదికాదు. అసలు అన్యాయం సహజంగానే జరుగుంది. ఈ బురోక్రసిలో. లంచగొండితనంతో, బంధుప్రీతితో అన్నిటిని త్యాగం చేసి స్వార్థం కొరకు పాటుబడే అధికారులు ఉన్నట్లయితే వాళ్లు అన్నీ చేస్తారు. తెలంగాణాకు న్యాయం జరగాలంటే ప్రత్యేకమైన శ్రద్ధతో. ప్రత్యేకమైన పడపోతలు పెట్టి రక్షించేవారు ఉంటేనే ఆగుతుంది లేకపోతే అంతా కలిసిపోయింది. కాబట్టి అటువంటి రక్షణలు అమలు పెట్టనందుకు ఈ నాడు ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయడానికి హై పవర్ కమిటిని ఏర్పాటుచేసి కూలంకషంగా ఒక చిన్న హ్యూన్ దగ్గరనుంచి అన్యాయం జరిగినట్లయితే ధైర్యంగా పరిశీలించి న్యాయమైన స్థానంలో వారిని ఉద్దరించే పద్ధతులు ఉన్నట్లయితే ఉద్యోగులసమస్య పరిష్కారం అవుతుంది. తెలంగాణ సర్ప్లస్ పరిష్కారం అవుతాయి. తెలంగాణ రీజినల్ కమిటికియిచ్చే అధికారాలను గురించి మనవి చేస్తాను. ప్రత్యేక తెలంగాణ అంటున్నారు. నిజంగా తెలంగాణకు రావలసిన బడ్జెట్ ఎంత బడ్జెటు ఖర్చు పెట్టే విధానం ఏమిటి? బడ్జెటు రెవ్యూ చేసే విధానం ఏమిటి? మొదలగునటువంటివి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలో ఆమోదించినట్లయితే తీర్మానంలో ఉన్న అంశాలన్నీ ఖచ్చితంగా అమలు పరచిన అది ఒక విధంగా కంటెంట్‌లో సెపరేట్ తెలంగాణ అర్థం వస్తుంది. తెలంగాణకు రావలసిన న్యాయమైన హక్కులను దక్కించుకోడానికి ప్రత్యేకమైన అడ్మినిస్ట్రేటివ్ గ్యారంటీస్ యిచ్చే యంత్రాంగంగా పనిచేస్తున్నది. అది కావాలి. 12 సంవత్సరాలలో ముగ్గురు ముఖ్య మంత్రులు, 36 మంది మంత్రులు, కాంగ్రెసు పార్టి నాయకులు, తెలంగాణ ఆంధ్ర తారతమ్యాలు, కాంగ్రెస్ పార్టిచేసిన అన్యాయాలు అన్నీ ఒక వ్యక్తిగా, ఒక రిప్రజంటేటివ్‌గా బ్రహ్మానందరెడ్డిగారి మీద పడింది. అది చరిత్రలో కనివిని ఎరుగనటువంటి పద్ధతులలో ప్రచారం జరిగిపోయినప్పుడు ఎందుకు పెర్సెప్టిజి పాయింట్? బ్రహ్మానందరెడ్డిగారు అంత చిన్నవారా? లేక తనకు వ్యతిరేకంగా ఉండే ఎవరినో, చెన్నారెడ్డిగారిని కొండా లక్ష్మణ్ బాపూజిగారిని లేక యింకెవరినో చూచుకొని సమాధానంగా ఆలోచించవలసిన సమయం కాదు. State smanship demands that we see the people of Telangana, not leaders who demand separate Telangana. After all, the people of Telangana are simple people. వాళ్లు ఎవరు? వాళ్ల సంగతి ప్రజలు చూసుకుంటారు. మేము

మా నుకుంటాము. మీరు ప్రజలను చూడండి. ప్రజల సైకాలజీలో మార్పు రావాలంటే మూడు నాలుగు సమస్యలు తీసుకొని నేనుకూడ త్యాగం చేస్తున్నాను. ముఖ్యమంత్రి పదవి వదలుకొంటున్నాను. ఎవరినైనా తెలంగాణా వారిని చేస్తాను లేక యింకెవరినైనా ఓటు కోరినవారిని చేస్తాను అనే పద్ధతిలో మాట కూడ మాట్లాడరె. మాట్లాడడానికి అవకాశం వస్తుందేమోనని మొదలే లీగల్ రిజల్యూషన్స్, కొచ్చేషన్స్ ఆన్నీ పెట్టుకొని కేన్ తయారుచేసుకొని పోవడానికి వీలులేదు అనేపద్ధతులు కనబడటంవల్ల ప్రజలలో యింకా అనుమానాలు, ప్రజలలో యింకా విద్వేషాలు రెచ్చగొట్టి బ్రతుకుదాము అనుకొనేవారికి మంచి అవకాశాలు వాటికి దారి యిచ్చే పద్ధతులు ఉన్నాయి. అబ్జక్టివిటీ లేకుండా, రియలిజం లేకుండా కాన్క్రీహెన్స్ లేకుండా ఏదో యుక్తులతో, ట్రిక్స్‌తో పరిపాలన జరుపుకుందాము అని మీ పార్టీలోపల ఫాక్షన్ నడుపుకుంటారేమోగాని దేశంలో పరిపాలన జరుపలేరని మనవి చేస్తున్నాను. ఇప్పటి అవసరం ఏమిటి: ఈ సమస్యలు పరిష్కారం అవుతూ, చీఫ్ మినిస్టర్‌షిప్‌లో మార్పు రావలసిందే. ఇది రాదు అని నిన్న మొన్న తేలిపోయింది. వారికి జ్ఞానోదయం కలిగినట్లుగా లేదు. అప్పుడు మేము ఏమి చేయవలసివస్తుంది; ఇంక ఈ డెమొక్రాటిక్ పద్ధతిద్వారా వాస్తవాన్ని అర్థం చేసుకొని మార్పు చేసుకుందామనే చైతన్యం నిర్ణయం రానప్పుడు కేంద్రప్రభుత్వంతో మొత్తుకొని, యింక యిక్కడ ఈ కాంగ్రెస్‌పార్టీ నాయకులకు ఈ దేశాన్ని కాపాడే ఉద్దేశ్యం లేదు. తెలంగాణాను ఆంధ్రతో కలుపుకొని, సంలీనం చేసి, సమైక్యత వృద్ధిచేసే ప్రయత్నం లేదుకాబట్టి ఈ రాష్ట్రీ ఐక్యతను కాపాడే ఉద్దేశ్యంతో, ఆంధ్ర తెలంగాణ సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యంతో, ఈ ఐక్యతను యింకా చెడిపోకుండా కాపాడే ఉద్దేశ్యంతో కేంద్రప్రభుత్వం అయినా మధ్యవర్తిగా వచ్చి ప్రెసిడెంటురూల్ పెట్టి గవర్నమెంటును కొన్ని మాసాల వరకు రద్దుచేసి, అసెంబ్లిని సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. అది నా సెకండ్ ఆల్టర్నేటివ్. అది యిది చేయనంటారా; ఈ దేశాన్ని యిదేవిధంగా గాలికి వదలి పెడతాము, నా యుక్తితో, నా ధీశక్తితో నా డబ్బుతో, నా దస్కంతో, నా గూండాలతో అణచిపారేస్తామంటారా ఈ రాష్ట్రీ సమైక్యతను చీలగొట్టిన బాధ్యత, ఈ రాష్ట్రాన్ని రెండు ముక్కలుగానో మూడు ముక్కలుగానో చేసిన పాపానికి, ద్రోహానికి బాధ్యత ఈ ప్రభుత్వంమీద ఉంటుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంమీద ఉంటుందని మరోకసారి చెపుతూ నేను శెలవు తీసుకుంటున్నాను

శ్రీ వి. బి. రాజు (సిద్దిపేట) :— అధ్యక్ష, ఈ సమయంలో మనం ఈ చర్చ చేయడం చాల ఉపయోగకరంగా ఉంటుందని భావించేవాళ్ళలో ఒకడిని. ఈ విషయం మీద శాసనసభలో ఎంత చర్చ జరిగినా అది తక్కువేనని నేను అనుకుంటాను. ప్రజాస్వామ్యంలో చర్చలతోను, వాగ్వివాదాలతోను లేక నొప్పించకుండా ఒప్పించి పదిమంది కలిసి ఒక మార్గాన పోయేటందుకు చేసే ప్రయత్నం, ఎప్పుడుకూడ దానిని ఆహ్వానించవలసిందే. ఒక సమస్య 1969 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ముందరే కాదు, అన్ని రాష్ట్రాలముందు ఉద్భవించింది. ఇంతవరకు దేశం రెండుసార్లు రాష్ట్రాలుగా విభజన జరిగింది. మొట్టమొదట స్వదేశీ సంస్థానాలన్నీ భారతదేశంలో కలిసినప్పుడు వాటినన్నిటిని ఒక దిక్కు తీసుకువచ్చి కొన్ని గ్రూప్స్‌గాచేసి దేశంలో

స్టేట్ ఎ, స్టేట్ బి, స్టేట్ సి, అని ఆల్ఫబిటికల్ ఆర్డరులో పెట్టుకుంటూ వచ్చారు. ఆది 56 వరకు జరిగింది. దానివల్ల ప్రజలలో రాజకీయచైతన్యము, ఆర్థిక ఉన్నతి రాదేమోనని భాషాప్రయుక్తంగా పునర్విభజన చేసినట్లయితే అభివృద్ధి తొందరగా వస్తుంది, ప్రజాస్వామ్యానికి ఒక శక్తి కలుగుతుంది, పటిష్టతకలుగుతుందనే ఉద్దేశ్యంతో చేశాడు. అది చేసి 13 సంవత్సరాలు అయింది. ఈ ఉద్యమంవల్ల కొత్త అనుభవాలు మనముందర వచ్చినాయి. ఇవాళ పురుషోత్తమరావుగారు ప్రవేశపెట్టిన తీర్మానంలో ప్రస్తుత విషయం చర్చిద్దాము. గత చరిత్ర మనకు తెలుసు. అది పునరుద్ఘాటన చేసుకోవడంలో ఏదైన కొన్ని అనుభవాలు జ్ఞాపకం చేసుకోవడమేగాని దానివల్ల ఉపయోగం లేదు. ప్రస్తుత సమస్యను, ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకోవడంలో ఉన్న లాభం దానిలో లేదు. ఈ ఉద్యమంవల్ల డేశంముందుగాని, మన రాష్ట్రం ముందుగాని తెలిసిన విషయాలు ఏమంటే—15 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు తుంచుకున్న చొక్కా 30 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వేసుకోడానికి ప్రయత్నం చేస్తే చిరిగిపోతుంది పెరుగుతున్న వ్యక్తిలో చెపుతున్నాను. అట్లాగే పెరుగుతున్న దేశంలో, అభివృద్ధి చెందుతున్న దేశంలో కొత్త ఉద్దేశ్యాలు, క్రొత్త భావాలు, క్రొత్త ఆకాంక్షలు కలుగుతున్నటువంటి దేశంలో ఏదో వెనకటి సూత్రాలే యిప్పుడు ఉపయోగించి వాటిద్వారానే వీళ్ళని కట్టుబాటుచేసి ఉంచగలుగుతామని అనుకునేటట్లయితే పొరపాటు అవుతుంది. ఇవ్వాళ ఈ సమగ్రతను కాపాడాలని కోరుతున్నవారిలో లేక ఆకాంక్షిస్తున్నవారిలో, రాష్ట్రం విడిపోవాలి భాగాలు కావడమే అనేవారికన్న వీరిమీద బాధ్యత ఎక్కువ ఉన్నది. ఎవరు రాష్ట్రం కాపాడాలని కోరుతున్నారో వారు రాష్ట్రాన్ని విభజించాలి అనేవారిని ఒప్పించి వెంట తీసుకుపోయే బాధ్యత వీరి మీద ఉన్నది. అంతేగాని, రెండు పార్టీలుగా చీలిపోయి ఒకరిపై ఒకరు నిందలు వేసుకోవడంవల్ల వచ్చేదేమీలేదు లక్ష్యసాధన ప్రధానం. వచ్చిన అనుభవం ఏమిటి? కేవలం తెలుగు భాష మాట్లాడేవారంతా ఒకటిగా వుండాలి, ఒకటిగా వుండాలి అని పదిసార్లు అనడంవల్ల ఒకటిగా వుండలేము—యీ వుద్యమం నుంచి వచ్చిన అనుభవం యిది. The linguistic bonds are not sufficiently strong enough to hold the people together. ఎందుకంటే—యీ పదిమూడు సంవత్సరాలలో క్రొత్త విషయాలు వచ్చాయి ఆర్థిక సమానత్వంగాని, సంతృప్తిగాని లేకుండా, లేక రాజకీయ భాగస్వామ్యం లేకుండా కేవలం భాషాభిమానం మీదనే ప్రజలు కలిసివుంటా రనుకోవడం పొరపాటు. ఈ వుద్యమంద్వారా యువకులు మనముందు పెట్టిన విషయాలు ఏమిటంటే—'మా భవిష్యత్తు మేము నిర్ణయించుకుంటాము, మీరెవరు మా భవిష్యత్తు నిర్ణయించడానికి' అంటున్నారు యువకులు, 'మీరు ఈ కాలంవారు కాదు, మీరు పెనుకటితరంవారు' అంటున్నారు వారు. అందువల్ల ఈ యువతరం వారియొక్క భావాలను మనం గుర్తించవలసిన అవసరమున్నది. యువతరం ఇంకా ఏమిటంటున్నది? 'అంతా తెలుగు సోదరులు, కలిసి వుండు అనడం—నా కాళే కడుపుకు అది సమాధానం కాదు' అంటున్నాడు. 'ఎంతవరకూ అయితే నా భవిష్యత్ నిర్మాణంలో నాకు భాగస్వామ్యంలేదో, నా పొలిటికల్ డెస్టినీని నిర్మాణం చేసుకోవడంలో నాకు భాగస్వామ్యం లేదో, అందులో నాకు సంతృప్తి. ఆవకాశంలేదో అంతవరకూ సమైక్యం నాపై ప్రభావం వెయ్యదు' అంటున్నది యువతరం. ఈ వుద్యమంనుంచి

యీ రెండు విషయాలూ స్పష్టమైనవి Economic disparity, political participation లేకపోవడం. ముఖ్యంగా economic disparity వలన —నిరుద్యోగం వలన, ఒక అసంతృప్తి, ఒక కోపం వెల్లువగా వచ్చింది. దానికి యింకా బలం ఇచ్చింది ఏమిటంటే — హానికరంగా 'నాకు ఈ నిర్మాణంలో సక్రమమైన భాగస్వామ్యం లేదు' అనేతనం 'నేను ఎంతసేపటికీ సెకెండ్ ఫిడెల్ వాయించేవాడినే' అనే సత్యం. ఈ భావం యువకుల్లో హెచ్చుగా వచ్చింది. ఈ రెంటినీ మనం గుర్తించ లేకుండా—ఒకరిపై ఒకరం నెపాలు వేసుకోవడం వలనగాని, లేక political adjustments—individual గా గాని, groups గా గాని వ్యవహరించడంవలన— ఆ approach పనికోవడంవలన యీ తరంలో, యీ యుగంలో మనం నిర్వర్తించ వలసిన దాధ్యత నిర్వర్తించినవారం కాము అని మనవిచేస్తున్నాను. ఇందులో— ఒక లబ్జెక్టివిటీ కావాలి—పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పినట్లుగా, లచ్చన్నగారు చెప్పినట్లుగా. కొంత ఆబ్జెక్టివిటీ కావాలి. మన కోపాలూ, మన ద్వేషాలూ, లేక మన అనుమానాలూ మనం వెనక్కు పెట్టాలి. ఈ రాష్ట్రంయొక్క సమగ్రత కోరే వాడిలో నేనూ ఒకడిని. అసలు యీ రాష్ట్రం ఏర్పడడానికి కారకులలో నేనూ ఒకడిని. సమగ్రత పుండాలని కోరుతున్నాం కాబట్టే—'యీ సమగ్రత వద్దు; విడిపోదాం' అనేవారి కాళ్లు పట్టుకుంటున్నాం ఇవాళ కొంతమంది నన్ను విమర్శించ వచ్చు. మీరు సెపరేటిస్టులతో కలిశారు; ఆ గారిలో వెడుతున్నారు, ఆ ప్రవాహంతో వెడుతున్నారు అని నన్ను విమర్శించవచ్చు. అందుకనే నా వుద్దేశాన్ని స్పష్టంగా చెబుతున్నాను —దానికి ప్రాధాన్యత వున్నప్పటికి, లేనప్పటికి. ఎవరయితే అసంతృప్తితో ఈ రాష్ట్రాన్ని విభాగంచేయాలని కోరుతున్నారో, వారిని ఒప్పించాలని నా ఆవేదన. అప్పుడే మనం సాధించగలంగాని, యింకొకటికాదు. రాష్ట్రం వున్నది వున్నట్లుగా వుండాలని మనం చెప్పవలసిన అవసరం ఏమిటి? వారికి ఈ రాష్ట్రం పగిలిపోవాలి, తునకలైపోవాలి, అని ఎందుకని వారు కోరుతున్నారు? యీ మనస్తత్వం ఎందుకని వచ్చింది? రెండు మూడు నెలలుగా ఈ వుద్యమం ఎందుకని సాగుతున్నది? అధ్యక్ష, యివాళ చాలా మహత్తరమైన దినం. మన రాష్ట్ర రాజకీయాలలో యివాళ కొత్త అధ్యాయం ప్రారంభమవుతున్నది. ఏ విద్యార్థులైతే ప్రత్యేక తెలంగాణా కావాలని ఒక ఉద్యమం మొదలు పెట్టారో, వారు యివాళ విద్యాలయాలకు పోతున్నారు వారు ఆ విధంగా ఒక తీర్మానం చేసుకున్నారు, అందుకు మనం వారిని శ్లాఘించాలి. ఈ ఉద్యమాన్ని మొదలుపెట్టి, చివరికి తుక్కుగా చింపిన విస్తరిలా చేయకుండా, మళ్ళా ఆ వుద్యమానికి ఒక నిర్మాణాత్మకమైన స్వరూపం ఇవ్వడానికి జరిపే ప్రయత్నం ఏదయితే జరుగుతున్నదో దానిని మన ప్రజాస్వామ్యంలో ఆహ్వానించవలసినదే. అట్లా గాకుండా ఈ ప్రత్యేక తెలంగాణా కోరేవారిని పడగొట్టాలి, వాళ్ళనోళ్లు మూయించాలి; వారిని నిందలపాలు చెయ్యాలి, వారిని వ్యక్తిగతంగా దూషించాలి. వారిని బలహీనపరచాలి అని ప్రయత్నించడం, అధ్యక్ష, దానివలన ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావు. మన కోపాన్ని, మన అనుమానాలను ద్వేషాలను ప్రక్కకు నెట్టి, ప్రజలయొక్క సమస్యలను పరిష్కరించడం కొరకు, ప్రజలయొక్క

కోరికను నెరవేర్చడం కొరకు మనం ఎంతవరకు అయితే ముందడుగు వెయ్యమో, అంతవరకూ యీ సమస్య పరిష్కారం కాదని మనవి జేస్తున్నాను. ఇవాళ యీ ఉద్యమం ఆగిపోవచ్చు, అధ్యక్ష. యీ ప్రజా ఉద్యమాలలో కొద్దో, గొప్పో, కార్యకర్తగానో, ఎవిధంగానో పాల్గొన్నవాళ్ళ మే 1930 నుంచీ, భాషా ఉద్యమం— తెలుగుకు స్థానం లేకుండా, యీ రాష్ట్రంలో తెలుగు చదువుకొనే యోగ్యత లేకుండా, అవకాశం లేకుండా వున్నప్పుడు, పెద్ద ఆందోళన చేయవలసివచ్చింది. ఆ రోజుల్లో లైబ్రరీ మూవ్‌మెంటు...వీటి అన్నింటిగుండా వచ్చాము ఏ ఉద్యమం అయినప్పటికీ, కొన్ని అవకతవకలు జరుగుతూ వుంటాయి. ఆ అవకతవకలు ముందుపెట్టి, ఉద్యమాన్ని ఖండించడంకూడా మంచిదికాదు. అది మన ప్రజాస్వామ్యంలో చేసేపని కాదు కాబట్టి, నేను యిదే ప్రశ్న మళ్ళీ వేసుకుంటున్నాను; నాతోబాటు, ఈ రాష్ట్రం యొక్క సమగ్రత కాపాడాలి, ఆ బాధ్యత మనమీద వున్నదని తమ శక్తులను అందుకు వినియోగించాలని కోరుకునే పెద్దలందరితో నేను మనవిజేస్తున్నాను. ఈ రెండవ అధ్యాయం ఏదయితే వచ్చిందో, దానిని వుపయోగించుకుందాము, యీ సమయాన్ని వుపయోగించుకుందాము. మొన్నకూడా నేను మనవి చేశాను—మిమ్మల్ని ప్రార్థించిందికూడా యిటువంటి చర్చకు అవకాశం యివ్వమని. ఒకలల్ వచ్చింది, ఉద్యమాలలోని అనుభవాలు ఎట్లా వుంటాయో మీకు తెలుసు. ఇది ఒక స్ట్రెయిట్ లైనుగా, హిమాలయన్ సమ్మిట్‌కు పోయి క్రిందపడదు; ఎప్పుడూ కొరుగ్రేటెడ్ షీట్‌లాగా వుంటుంది. ఎబ్ అండ్ ఫ్లో ఎనిమిది, తొమ్మిది నెలలు ఈ ఉద్యమం జరిగిందంటే —అధ్యక్ష, నాకు చెప్పండి, భారత దేశంలో ఎప్పుడైనా ఎక్కడయినా యింత ఉధృతంగా, యింతకాలం ఏ ఉద్యమమయినా జరిగిరిదెమో నాకు చెప్పండి. ఏ విద్యార్థి ఉద్యమం జరిగిందో చెప్పండి. లేక, 35 రోజులు యిక్కడ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యమం నడిపారంటే ..ఎక్కడ జరిగింది చెప్పండి? ఇదే మీకు సాక్ష్యం. ఇంకొక ఆర్గ్యుమెంటు అక్కరలేదు. ఇంతకాలం యీ ఉద్యమం జరగడమే మీకు ఒక ప్రూఫ్, ప్రజలలో అసంతృప్తి వున్నది. ఏ ఒక్కరో చెబితే యింత ఉద్యమం జరిగితే, నిజంగా వారికి యిప్పుడే, బ్రతికి వుండగానే శిలా విగ్రహం వేయడం అవసరం. అంత గొప్ప నాయకులన్నమాట వారు. వారి మాటమీద యింత ఉద్యమం జరిగిందంటే యిది నమ్మదగినదేనా అని నేను అడుగుతున్నాను. ఇదివరకు చెప్పాను—యింకొక అనుభవం వచ్చింది, యీ ఉద్యమంవలన. ఎన్నికలు జరిగి మూడు సంవత్సరాలు కాకమునుపే ప్రజల్లో అభిప్రాయాలు మారినవి. మనం అనుకున్నాము, మొన్న ఎన్నికలకు పోయినప్పుడు, అయిదు సంవత్సరాల తరువాత చూచుకుందాములే. అయిదు సంవత్సరాల తరువాత వారి అభిప్రాయాలు మారతాయిలే అప్పుడు చూసుకుందాము అనుకున్నాము. కాని, యీ స్పేస్ ఏజ్‌లో రెండు మూడు సంవత్సరాలుకూడా దీర్ఘకాలంగా కనబడుతున్నది. ఈ మూవింగ్ ఏజ్‌లో, క్విక్ మూవింగ్ ఏజ్‌లో రెండు మూడు సంవత్సరాలు దీర్ఘకాలంగా కనబడుతుంది. ప్రజలలో అభిప్రాయాలు మారడంవలన యీ పరిస్థితి వచ్చిందితప్ప, ఎన్నుకోబడిన ప్రతినిధులు ఒక అభిప్రాయాన్ని నిర్మాణంచేసి, ఒక ఉద్యమాన్ని నిర్మించి, యిట్లా చేశాడు అని అనుకోవడానికి వీలులేదని మనవిజేస్తున్నాను. కాబట్టి, ఆ చర్చ మానివేద్దాము. ఎవరు దీనిని తీసుకొచ్చారు? యిది ఎట్లావచ్చిందిగా ఇదంతా ఎనిమిది, తొమ్మిది నెలలు చర్చిం

చాము ఇప్పుడు ఇది ఎట్లా పరిష్కారమవుతుందో ఆలోచించాలి. ఇది మన తరంలో పరిష్కారం అవుతుందా? లేక మన తరువాత తరంలో పరిష్కారం అవుతుందా? మనం దీనిని పోస్టుపోన్ చేయవచ్చు; ప్రజలు అసంతృప్తిని బయటకు రానివ్వకుండా అణగద్రొక్కవచ్చు; ప్రజాభిప్రాయాన్ని పైకి రానివ్వకుండా అణగద్రొక్కవచ్చు పత్రికలను అణగద్రొక్కవచ్చు; మోడరన్ టెక్నిక్సు అనేకం వున్నాయి యీనాడు ప్రజాభిప్రాయాన్ని అణగద్రొక్కడానికి కాని, ప్రజాసీకంలోపల వున్నదానినిమాత్రం అణగద్రొక్కలేము. అది మళ్లీ అవకాశం వచ్చినప్పుడు పైకి వస్తుంది. శరీరంలో పుండులాగా అందువలన మన తరువాత వచ్చే తరానికి యీ ప్రమాదాన్ని యిచ్చిపోదామా? లేక, మనమే దీనిని పరిష్కారం చేద్దామా? నా కోరిక ఏమంటే—దీనిని మనమే పరిష్కారం చేయడం మంచిది. పరిష్కారానికి నాకొక మార్గం కనబడుతున్నది—ఇవాళ సెపరేట్ తెలంగాణా కోరే వారు ఇంక వేరే మార్గంలేక యీ మార్గంలోకి డ్రైవ్ చెయ్యబడినారు. నాడు దేశంలో దీనికి తప్పకుండా పరిష్కార మార్గం వున్నది. ఇవాళ విద్యార్థులు కాలేజీకి పోతాము అన్నారు డిమాన్యూస్‌ను వదిలిపెట్టారు, తక్కిన ఖైదీలు వున్నారు. రీజినల్ కమిటీ యునానిమస్‌గా రికమెండ్ చేసింది. రీజినల్ కమిటీయేకాదు తెలంగాణా పార్లమెంటు సభ్యులు, అసెంబ్లీ సభ్యులు కొంతమంది కూర్చుని—అందరినీ ఆహ్వానించినప్పటికీ, కొంత మంది వచ్చారు, సఫిషియెంట్ నంబర్ ఆఫ్ మెంబర్సు కూచ్చుని, రెండు రోజులు చర్చలు చేసిన తరువాత, వారు కొన్ని సూచనలు యిచ్చారు. ఇప్పుడు మనం పరిష్కారం చేయలేకపోయినప్పటికీ, తుది నిర్ణయం మనం చేయలేక పోయినప్పటికీ, అందుకు కావలసిన వాతావరణాన్ని నిర్మిద్దాం అనుకున్నాం ఆ కనీస ధర్మమైనా మనం చేద్దాం అనుకున్నాం వాతావరణ కలుషితం కాకుండా, పరిష్కారం కొరకు ఒక మార్గాన్ని వేద్దాం అనుకున్నాం. అందుకు అవసరమైన సూచనలు యిచ్చారు. ఈ యాజిటేషన్‌కు సంబంధించిన కేసెస్ విత్‌డ్రా చేయవచ్చు; జైలులో వున్నవారు మన ప్రజలే. తెలంగాణా రీజినల్ కమిటీ పవర్స్‌కు సంబంధించి కాంగ్రెసు కమిటీ నాలుగైదు నెలల క్రిందటనే రికమెండ్ చేసినది. ఆ విషయాన్ని ప్రక్కకు పెట్టి, మానసికంగా ఒక పరివర్తన రావడానికి కొన్ని పనులు చేయక తప్పదు. అది ఇంతవరకు కూడా చెప్పాను. తెలంగాణా ఎలక్టెడ్ రిప్రజెంటేషన్స్ కన్వెన్షను వారు చెప్పారు. లక్ష్మణ్‌గారు చెప్పారు. రాజేశ్వరరావుగారన్నారు. నేను మట్టుకు ఆ విధంగా అనలేదు. ఒక పార్టీకి, రూలింగు పార్టీకి చెందినవాడను—సెపరేట్ స్టాండు తీసుకొని వారు గట్టిగా చెబుతూ వచ్చారు. నేను కూడా సూచనప్రాయంగా చెబుతూ వచ్చాను. ఈ ప్రజాస్వామ్యం కాపాడబడాలంటే ఇది మన టాక్టిక్స్‌వల్ల కాపాడలేము, మన కాన్‌క్రైస్ వల్లనే మనం కాపాడగలుగుతాము. అసలు కాన్‌క్రైస్ చేయడం సులభం. కాని కాన్‌క్రైస్ చేశామనే భావం కలగించడం చాలా కఠినమైన విషయం. It is easy to be honest but it is very difficult to convince others that we are honest. ఎందుకంటే ప్రతి వారూ తమ తమ దృక్పథాలతో చూస్తుంటారు. ఇప్పుడు యీ తరుణం వచ్చింది, ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రత కాపాడడానికి వున్నవారు కాన్‌క్రైస్ చేయాలి. లేనివారు కాన్‌క్రైస్ చేసేది ఏమిటి? ఎవరైనా కోరేది వున్నవారి దగ్గర నుంచే, ఒంటిమీద

చొక్కా వుండి, ఆ చొక్కామీద కోటు వేసుకుంటే ఆవతలివారు చలితో బాధపడుతుంటే ఆ కోటు యివ్వాలని చెబుతున్నాము. అది కూడా చొక్కా వుంచుకొని కోటు యివ్వాలని చెబుతున్నాము. అంతకంటె ఎక్కువ కాదు. అసలు చిన్నచిన్న విషయాలలో ప్రజలు తృప్తి పడతారు ప్రజలు మన మోటివ్స్‌ను సరిగా అర్థం చేసుకుంటే వారికి దీనివల్ల ఎక్కువ లాభం లేకపోయినా, మనతో సహకరిస్తారు ఇటువంటి అవకాశాలు ఎన్నో వున్నాయి. ఎన్నో మనం చరిత్రలో చూశాము. దీనికి యీ సూచనలన్ని వున్నాయి. వీటిని అమలులో పెట్టాలి. కాని ఎవరు అమలులో పెట్టాలి వీటిని? నేను ఎంత అరచినా, లక్ష్మణ్‌గారు ఎంత దీర్ఘంగా చెప్పినా, రాజేశ్వరరావుగారు చెప్పినా, యింకెవరు చెప్పినా కూడా మేమంతా కూడా ఈ సమయంలో సూచనలు చెప్పగలవారమే కాని, ఇటుపొండి, అటుపొండి, యీ మార్గంలో పోతే మంచిది అని చెప్పగలవారమే గాని ఆ బండిని నడిపే మనిషి నిర్ణయం చేసుకోవాలి. కనుక, ఇప్పుడు మనం ఉర్దులో చెప్పినట్లుగా క్రాస్‌రోడ్స్‌కు వచ్చాము, ఈవేళ ఒక ముఖ్యమైన విషయం చెబుతున్నాను. రేపటి నుంచి ఏ మార్గాన పోతామో దానిమీద ఆధారపడి వుంది మన భవిష్యత్తు. మన రాష్ట్రి భవిష్యత్తు కూడాను ఈనాడు రాష్ట్రి సమగ్రత వుండాలని కోరుతున్నవారిని బలపరచకుండా, వారికి శక్తి, బలం కలిగే పద్ధతులు అనుసరించకుండా, వారి మాటలకు విలువ లేకుండా యీవేళ ఏమైనా చర్యలు జరిగినట్లయితే మొన్న లక్ష్మణ్‌గారు అన్నారు సెపరేట్ తెలంగాణా అని, దేవు యింకోకరు అంటారు. (ఇంటరప్షన్) లక్ష్మణ్‌గారు అనడం వి. బి. రాజు అనడం కాదు యిది. ఇవన్నీ పొలిటికల్ ఎక్స్‌ప్రెషన్సు దీని వెనుకవున్న సంతృప్తి కాని, నిరాశగాని ప్రతిబింబిస్తుంది దాని ఆధారం యిది, మన మాట్లాడే వుద్దేశం కూడ అదే. ఈ రథాన్ని నడుపుతున్నవారు నిర్ణయం చేయాలి. మనమంతా బస్సులో కూర్చున్నాము. బస్సు ఏ రోడ్డున పోవాలని నిర్ణయించేది ఆ బస్సు డ్రైవరు. పాసెంజర్సు ఫలానచోటకు, ఫలానచోటకు అని టికెట్స్ తీసుకున్నారు. మన అభిప్రాయాలు మనం చెబుతున్నాము. బస్సులో వారి ఘటకేసర్ పోవాలని, భువనగిరి పోవాలని చెబుతున్నారు. బస్సు డ్రైవరు తీసుకు వెడతాడు. ఈ శాసన సభలో మనం ఎన్ని చెప్పినా నిర్ణయం తీసుకోవలసినది లీడర్ ఆఫ్ ది హవుస్. వీటన్నిటి మీద వారు నిర్ణయం తీసుకోవాలి. మన మాటల ప్రభావం వారిమీద పడుతుందని ఆశతో మేము ఈ సమయం తీసుకుంటున్నాము. ఈ మాట ప్రభావం . .

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ :—పడదు, పడదు.

శ్రీ వి. బి. రాజు :—ఈ మాటల ప్రభావం వారిమీద పడితే దేశానికి చరిత్ర వుంటుంది. ఇతర రాష్ట్రాలలోకూడా ఇప్పుడు ప్రజలలో కోపం వచ్చినప్పుడు 'Go the Telangana way' అంటున్నారు. ఒక సందర్భంలో నక్సల్బరీ అనేది ఎట్లా వచ్చిందో అట్లాగే ఎవరైనా తమ అసంతృప్తి వెలిబుచ్చుకోవాలంటే తెలంగాణామార్గం ఒకటున్నది అనే మాట అనడం వచ్చేసింది. దేశానికి యిబ్బంది కలిగించడంలో మనం కారకులం కారాదు. తెలంగాణా సమస్య పరిష్కారానికి—పరిష్కారం చేసుకున్నే పద్ధతి కూడా వుంది అని మనం చూపించాలి. ఒక్క అంధ్రానే పద్ధతికాదు. నేను

ఇప్పటికే ఎక్కువ సమయం తీసుకున్నాను. ఈ ఆందోళన నుంచి వచ్చిన ఒక అనుభవాన్ని ఇప్పుడు మనం గుర్తించాలి.

శ్రీ వై సూర్యనారాయణ :—వి. బి. రాజుగారు ఎలాంటి సలహా యిచ్చారు, ఏలాంటి సలహావల్ల యీ రాష్ట్రి సమగ్రతకు న్యాయం కలుగుతుందనేది వారు విపులీకరించాలని చిన్న కోరిక.

శ్రీ వి. బి. రాజు :—సమయం లేదు. నేను క్లుప్తంగా చెప్పాను. ఈ మధ్య తెలంగాణా నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు—అందరూ కూర్చుని కొన్ని సూచనలు చేశారు, అవి పత్రికలలో వచ్చాయి, అవి అందరి దగ్గరా వున్నాయి. ఈ ఆందోళన వల్ల వచ్చిన అనుభవం యింకొకటి వున్నది ఇది మధ్య తరగతి నుంచి వచ్చినది. ఇదికూడా మనం గుర్తించవలసిన అవసరం వున్నది. ప్రొఫెషనల్స్ గాని, స్టూడెంట్సుగాని, టీచర్సు గాని, గవర్నమెంటు ఉద్యోగస్తులు గాని—చదువుకున్నవారు, మధ్య తరగతికి చెందిన అప్పర్ మిడిల్ క్లాసులవారు దీనికి నాయకత్వం వహించారు. వీరు మనకు ఒకటి వ్యక్తం చేసి చూపించారు. The middle strata of the society, the middle class people can afford to be militant, can not only organise themselves but they can be militant also- ఇది ఒక కొత్త అనుభవం. ఇక గడియ గడియకూ ఒపినియన్ పోల్ తీసుకోవాలిగాని, ఎలక్షన్సులో ఓట్లు ద్వారా నిర్ణయం జరగాలని కాని చెప్పనక్కరలేదు. ప్రజాస్వామ్యంలో మిడిల్ క్లాస్ యొక్క అభిప్రాయం — మిడిల్ క్లాస్ సొసైటీ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నప్పుడు దానిని ప్రజాభిప్రాయంగా తీసుకోవడం నిర్మాణాత్మకమైన పద్ధతి అని మనవి చేస్తున్నాను చివర ఒక్కమాట చెప్పి ముగిస్తాను. ఇప్పుడు యీ అవకాశం తీసుకొని తగు నిర్ణయం చేయాలి. If the ball is not kicked into the goal, then we will be committing a mistake which will have tremendous implications and consequences, కనుక నేను సవినయంగా మనవి చేస్తున్నాను ఇటువంటి సందర్భంల్లో ఎవరు ఏమి చెప్పినా కూడా దానిని ఒక మంచి ఉద్దేశంతో చెప్పారని ముఖ్యమంత్రిగారు స్వీకరిస్తే—పదిమంది పదిమాటలు చెప్పినప్పటికీ కూడా— వారి నిర్ణయం యీ రాష్ట్రి సమగ్రత కోసం ఉపకరించేదిగా వుంటుందని, వారు అటువంటి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ ఎం. మానిక్ రావు (తాండూరు) :—అధ్యక్ష, ఇప్పటికే గౌరవసభ్యులు మిత్రులు తమ అభిప్రాయాలు చెప్పారు. నా అభిప్రాయమేమంటే—ఈనాడు ఆంధ్ర ప్రదేశ్‌లో తెలుగుభాష మాట్లాడేవారమంతా కలిసివుండాలని అందరికీ అభిప్రాయ మున్నదాంట్లో నాకు కొన్ని సందేహాలున్నాయి. 56 లో జంటిల్‌మన్ అగ్రిమెంటు అయినప్పుడు మేము ఏమి ఆనుకున్నామంటే—డబ్బు గలవాడు, చదువుకున్నవారు, పొలిటికల్ కాంషస్‌నెస్ వున్నవారు. పెద్దవారు— వారితో యీ బాక్‌వర్డ్ రీజియను నుంచి వున్నవారు కలిసివుంటే లాభంవుందని ఆనాడు మేము ఆలోచన చేసుకున్నాము. అది అయిన తరువాత, నేనిప్పుడు డిప్యూటీస్పీకర్‌లోకి పోదలచుకోలేదు. పంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కె. వి. రంగారెడ్డిగారు డెప్యూటీ చీఫ్ మినిష్టరుగా

వున్నారు. ఆ కాలంలో యిప్పుడిక్కడ వున్న గౌరవసభ్యులు చాలమంది వున్నారు మీకు కూడా తెలుసు. డెప్యూటీ చీఫ్ మినిష్టరుగా వారు వుండికూడా పొలిటికల్ ప్రెషర్‌వల్ల తెలంగాణా ప్రజలకు వారు ఏమీ చేయగలిగే పరిస్థితి లేకుండె. కాని, 13 సంవత్సరాల తరువాత యీనాడు విద్యార్థులు యింత పెద్ద సంఖ్యలో వచ్చి ఉద్యమం ప్రారంభించిన తరువాత, ఒక్క స్టూడెంట్స్ గాకుండా ఇండస్ట్రియల్ లేబర్ — మొత్తం తెలంగాణాలోని యావత్తు ప్రజానీకం — ఒక కోటీ ఏభై లక్షల ప్రజలు తమకు అన్యాయాలు జరిగినందువల్ల అయ్యో మనం అన్నదమ్ములవలె వుండి, యీనాడు విడిపోదామని గాంధిగారి సెంటేనరీ జరుగుతున్నప్పుడు వారిచ్చిన ఆదేశానుసరించి ఆందోళన, సత్యాగ్రహం ప్రారంభించడం జరిగింది. గాంధీజీ చెప్పిన సత్యాగ్రహం పద్ధతులలో దీనిని పడిపాము పొలిటికల్ లీడర్స్ దీని వెనుక ఉన్నారని చాలామంది చెబుతూంటారు. అది కాదు, ఎనిమిది నెలల ఉద్యమం అట్లా జరిగింది కాదు కొన్ని విషయాల మీదనే నేను మాట్లాడ దలచినాను. మేము సత్యాగ్రహం ప్రారంభం చేసినాము. మే 1న జరిగింది? భారతదేశంలో ఎవరైనా తనకు అన్యాయం జరిగిందని అనుకున్నప్పుడు ప్రభుత్వానికి చెప్పుకునే హక్కు ఉందని అంగుకే మహాత్మా గాంధీ చెప్పిన మార్గంలో సత్యాగ్రహం చేయాలని మేము అనుకున్నాము మే నెల 1వ తేదీన హైదరాబాదు పట్టణంలో గవర్నరు గారిని కలిసి వారికి తెలంగాణా డిమాండు గురించి ఒక మెమొరాండం ఇవ్వాలని ఆదేశం ప్రజలకు ఇచ్చాము. నేను మిత్రులతో కలిసి ఐ జి.పి ని కమీషనర్ గారిని అడిగాము — శాంతియుతంగా ప్రొసెషన్ తీసుకువెడతాము. గవర్నరుగారి వద్దకుపోయి చెప్పుకుంటామని చెప్పుకున్నాము. పర్మిషను ఇవ్వము అన్నారు. 20, 30 మంది శాసనసభ్యులము హామీ ఇస్తాము. ఆరోజు ప్రొసెషనులో గడబిడ లేకుండా చూస్తామని చెప్పినా వారు ఒప్పుకోలేదు. ఆ రోజున కె. వి. రంగారెడ్డి గారు చార్మినార్ వద్దకపోయి మాట్లాడి బైటకు వచ్చే టప్పటికి హైదరాబాదు సికింద్రాబాదులలో ఏ పరిస్థితి ఉన్నది? లక్షలకొలది ప్రజలు బైటకు గవర్నరుగారి వద్దకు పోయి చెప్పుకునేందుకు. చార్మినారు నుంచి గాంధీభవన్ వరకు 15 సార్లు గోలీలు ఫైర్ చేసారు, ఆ రోజున చార్మినారునుంచి నేను పోలీసు వారి వెంటనే ఉన్నాను, వారితో మనవిచేస్తూ వచ్చాను. శాంతియుతంగా తీసుకు పోతాం అన్నాం. ఐనా అక్కడ ఉండే ఆంధ్ర ఆఫీసర్లు వినలేదు. వారి పేర్లు కూడా చెప్పగలను. నా ఆంధ్ర మిత్రులను చేసుకోవద్దని కోరుతున్నాను గవర్నరు గారి ఇంటి ముందు లక్ష, లక్షన్నర మంది నిలబడి ఉండగా నాయకులము వెళ్ళి మాట్లాడి వస్తున్నాము. ఇంకా బైటకు రాలేదు. అప్పుడే ఫైరింగ్ ప్రారంభించారు. అక్కడ ఉన్న డిప్యూటీ కమీషనరు, లా అండ్ ఆర్డరును అడిగాము — శాసనసభ్యులము ఇక్కడ ఉన్నాము, ఫైరింగ్ ఆపండి అన్నాము. కొంతమంది గవర్నరుగారి విజిటర్సు రూంలో ఉన్నాము. అక్కడినే కొంతమందిని కొట్టారు. ఫైరింగ్ ఐన తరువాత పిల్లలకు గోలీలు తగిలి రోడ్డుమీద పడితే వారిని తీసుకువెళ్లడానికి జీపు తీసుకువెడితే ఒక తెలంగాణావీరుడు ప్రాణం విడుస్తున్నాడు, గ్లాసునీళ్లు పోయాలంటే అక్కడఉన్న సి.ఆర్.పి. ఆఫీసరు పంజాబునుంచి వచ్చినవాడు, సర్దార్జీ [illegible] అన్నాడు. ప్రపంచంలో ఎక్కడైనా బైటనుంచి ఈ విధంగా సి. ఆర్. పి వారిచేత

దుర్మార్గాలు చేయించడం ఉన్నదా ? ఏ విధంగానైనా ఈ ఉద్యమాన్ని ఖతం చేయాలని ప్రయత్నం జరిగిందీ. కొంత మందిని చేతిలో పెట్టుకుని ప్రయత్నం చేస్తారు, కుర్ర వాళ్లను హాస్పటలుకు తీసుకువెడుతుంటే మూడు సార్లు రోడ్డుమీద ఆపారు. మే 1వ తేదీన జరిగిన విషయాలు ఇవి తరువాత పరీక్షలు పెట్టడం గురించి డి. పి ఐ గారు మమ్మల్ని పిలిచారు. పరీక్షలు పెడతామన్నారు. రికార్డుచూస్తే ఆరోజున మేము చెప్పాము. పరిస్థితులు నార్మల్‌గా లేవు, పరీక్షలు పెట్టరాదని చెప్పాము. డి. సి. ఐ, ఎడ్యుకేషనల్ సెక్రిటరీ నిర్ణయం తీసుకున్నారు పరీక్షలు పెట్టరాదని. కాని ఇక్కడ ఉన్న మంత్రులు, ముఖ్యమంత్రిగారు పరీక్షలు జరపాలని నిర్ణయం తీసుకున్నారు. 5 పర్సంటు హాజరు కాకపోయినా ఎ. ఐ. ఆర్‌లో 80 పర్సంటు వచ్చినట్లు ఎడ్యుకేషన్ మినిష్టరుగారు చెప్పుకున్నారు. తరువాత జరిగింది అందరికీ తెలుసును. అప్పట్లో సిటీలో బంద్ ఐనప్పుడు ఆబిడ్ షాపుపద్ద అందరూ షాపులు మూసివేస్తే దుర్గావిలాస్ హోటల్ వద్దకుపోయి ప్రేమకుమార్ అనే విద్యార్థి దుకాణాలు బంద్ చేయమని కోరాడు. అక్కడ చాకుపెట్టి పొడిస్తే అక్కడికక్కడే చచ్చిపోయారు. ఈ ఉద్యమాన్ని ఖతం చేయాలని కొంతమంది నాయకులను టార్గెట్ చేయాలని ప్రయత్నం చేసారు. లక్ష్మణ్ బాపూజీగారు మేము జీపులో సికింద్రాబాదునుంచి వస్తుంటే వెనుక బంజారాకులతో మమ్మల్ని ఛేజ్ చేశారని నేను చెప్పగలను కర్నూలు నుంచి గుంటూరునుంచి బృందావన్ హోటలులో 15 రూములు రిజర్వుచేసి రోజుకు వెయ్యిచేలు ఖర్చుచేసి గూండాలను అక్కడపెట్టి ఈ ఉద్యమాన్ని ఖతం చేయాలని హడావుడి చేసారు. దానివెనుక ముఖ్య నాయకులున్నారు ఇక్కడ వారిలో వారు డివిజన్ ఆఫ్ వర్క్ చేసుకున్నారు. నీవు ఈ పనిచేయి, నీవు ఈ పనిచేయి అనుకున్నారు. ఎక్కువ సంఖ్యలో సంతకాలు తీసుకురావాలని తెలంగాణా మంత్రులకు అప్పగించారు, దీనికి జె. వి. నరసింగరావుగారు చాలా ప్రయత్నం చేసాడు. ఈ రోజున కొత్త మంత్రులు చాలా మందివచ్చారు. ఈ రోజున 800 మంది పోగైతే జె. వి. నరసింగరావుగారికి ఉప ముఖ్య మంత్రి పదవి వచ్చిందని ఈ సభలో చెబుతున్నాను. సంతకాలు సంపాదించినందుకు ఆయనకు ఇంకా ఏ పదవులు ఇస్తారో తెలియదు. తెలంగాణాకు నాయకులమని చెప్పుకుంటున్నవారు తెలంగాణాకు మంచి చేయడంలేదని దోహం చేస్తున్నారని చెబుతున్నాను. ఇంత మంది పోగైతే కోల్పోతే వారిని గురించి నోరుతెరచి చెప్పారా అని అడుగుతున్నాను. నీ ఇంటిముందు చచ్చి పడినా చెప్పే సాహసం ఉందా అని అడుగుతున్నాను ఇదే ఉద్యమం బెంగాలులో కాని మద్రాసులోకాని ఆంధ్రలోకాని ఎట్లా పోట్లాడారు ? వారైతే 100 మంది బ్రిహ్మానందరెడ్డిలనైనా పంపిస్తారు. కాని మాలోపల ఎంతో నిజాయతీ, మంచి చెడ్డాతెలుసుకొనే ఆలోచనాశక్తి, త్యాగశక్తి తెలంగాణా ప్రజలకు ఉందని, ప్రతిదానికి గాంధీజీ పద్ధతిలో పోతున్నామని మనవిచేస్తున్నాను. కాని ఏదయితే ఆలోచన చేయరో చాలమంది అనుకుంటారు, సమస్య ఏముందని. గౌరవ సభ్యులు చాలమంది ఉన్నారు. ఆంధ్ర సభ్యులనుంచి మనవిచేస్తున్నాను అన్నదమ్ములుగా ఉన్నటువంటి మనం ఒక ప్రక్కమీరు రండి, కష్టాలు తెలుసుకోండి. గుజరాతువారు మూవ్‌మెంటు నడుపుతున్నారనడం సిగ్గుచేటు, మూవ్‌మెంటును ఏ విధముగా నష్టం చేయాలని ఆలిండియా రేడియో, గవర్నమెంటు ప్రెస్సు ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్ర

సోదరులకు సవినయంగా మనవి చేసేది ఏమిటంటే తెలుగు ప్రజలు ఆంధ్రులుగాని తెలంగాణావారుగాని కలిసి ఉండాలంటే ఈ రోజు తెలంగాణా ప్రజల సమస్య కాదు. ఈ ఆంధ్ర ప్రజలు ఆలోచన చేయాలి. అన్నదమ్ములు లాగ ఉన్నప్పుడు చిచ్చుమనికి నష్టం వచ్చినప్పుడు బాధపడినప్పుడు తమ్మునికి ఏవిధముగానైనా సహాయం చేయాలి అని ఆలోచించే బాధ్యత అన్నకులేదా? కొన్నిమంది కలిసి గ్రూపుచేసి బ్రహ్మానందరెడ్డి గారు ఈ దేశం మీద యింక రూలు చేస్తాను. ప్రభుత్వం నడిపిస్తాను అంటే సుమారు 84 మంది లెజిస్లేటర్సు తరపున ఒకటే ఈ సభలో మనవి చేస్తున్నాను ఈ సమస్యను ఎవరూ ఆపజాలరు తెలంగాణాకు కలసి ఉండే సమస్యకాదు చాలామంది పెద్దవారు ఉన్నా నేను చిన్నవాడుగా ఉన్నాను ఈ రోజు 20 సంవత్సరాలనుండి లేని జాగృతి తెలంగాణా ప్రజలలో వచ్చింది 1956 నుంచి ఎట్లామమ్ములను డివైడ్ చేసినారో చూడండి. బ్రిటీషురూలులో ఎట్లా ఉన్నారో కొంతమంది నాయకులు ఉన్నారు. ఆంధ్రావాడు పాలటిక్సులో ఉన్నవారు చెప్పారు. సంజీవరెడ్డిగారికాలంలో బ్రహ్మానంద రెడ్డిగారి కాళ్ళలో తెలంగాణావారిలో నాయకులలో చిక్కులుపెట్టి సర్వనాశనం చేసేది ఎట్లా అని చేసినాడు. రాయలసీమగాని సర్కారుగాని ఏ మంత్రిగాని చీఫ్ మినిస్టర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కావాలంటే తెలంగాణా శాసన సభ్యులు లేకపోతే ఏ చీఫ్ మినిస్టరు కాలేరు అని మా ఆంధ్ర సోదరులకే ఎక్కువ తెలుసును తెలంగాణా సభ్యులనుంచి చీఫ్ మినిస్టర్ రాలేదని బాధపడుతున్నాము ఆ రోజు చెన్నారెడ్డి గ్రూపు పెట్టి, రామచంద్రరెడ్డి గ్రూపు అని చిక్కులు పెట్టారు హైదరాబాదులో కూడా గురుమూర్తి గ్రూపు అని ఎర్రం సత్యనారాయణ గ్రూపు అని జె. వి. నరసింగరావు గ్రూపు అని పెట్టుకుని ఒక మేయర్ ఎలక్షన్ కావలసివచ్చినప్పటికి చీఫ్ మినిస్టర్ లిఫాఫా పంపించాలి వారు ఏమి అనుకున్నారు? పొలిటికల్ ట్యాంకర్షన్ అయినది యిష్టంవచ్చినట్లు సాగించవచ్చుననుకున్నారు. వారికి నేను సవాలుగా చెబుతున్నాను. ఈరోజు తెలంగాణావారు లేచి కూర్చున్నారు. మాకాళ్లమీద నిలచి నడవగల శక్తి ఉంది. విడిపోతున్నాము. ఇంకా ఈ రోజున 1967 నుంచి అవలంబించిన టాక్టిక్స్ ఉపయోగించి ముఖ్యమంత్రిగాను ఎక్స్‌పాన్షన్ చేస్తామంటున్నారు. దానితో మాలో చాలమంది మిత్రులు నేను వస్తానా నువ్వు వస్తావా అని లేచి చూస్తున్నారు. ఈరోజు తెలంగాణాప్రజలు అడిగినదానిలో తప్పు ఏముంది అని అరుగుతున్నాను. గౌరవసభ్యులు సి వి. కె రావుగారికి, రాజేశ్వరరావుగారికి మనవి చేస్తున్నాము ప్రజాతంత్రంలో నమ్మకం ఉంటుందన్నారు ప్రజలు, ప్రజలు అంటున్నారు కాబట్టి ఈ ఉద్యమాన్ని ఒప్పుకుంటున్నారా లేదా? కమ్యూనిస్టు నాయకులతో మనవిచేస్తున్నాను. ప్రజలతో సహకారం చేస్తామని పదేపదే చెబుతూ ఉంటారు. ఈ ఉద్యమం తెలంగాణా ప్రజలదికాదా? కాదని రుజువుచేయగలిగితే రిజైన్ చేయడానికి తయారుగా ఉన్నాను. వారికి సెంట్రల్ పార్టి ప్రెషర్ ఉంది. వేరేవేరే చిక్కులున్నాయి ఆ చిక్కులలోకి యిప్పుడు నేమ పోదలచుకోలేదు. ఈ రోజు ఓపెన్‌గా ఛాలెంజ్‌గా చెబుతున్నాను. ఇది ఆగదు అని చెబుతున్నాను. మంచిగా విడిపోతే రెండు సంవత్సరాలలో మీరు మీప్రాంతంనుంచి చేసుకోండి, మేము మాప్రాంతం నుంచి చేసుకుంటాము. ఎంతతొందరగా తెలంగాణా విడిపోతే అంతమంచిది, తొందరగా తెలంగాణా ఏర్పడాలి. ఈలోగా ప్రెసిడెంటు రూల్ పెట్టండి. రిజిగ్నేషన్లు

పెట్టి వాపసు తీసుకుని ఏవిధముగా జరిగినదో, ఢిల్లీనుంచి పెద్దలు లాల్ అండ్ హుటీ లాగ వచ్చి పోయారు ప్రజలు ఏమిఅంటున్నారో ఆలోచించండి. పొలిటికల్ ఛేంజ్ కావాలంటున్నారు. ప్రెసిడెంటురూల్ కావాలంటున్నారు. సెపరేట్ తెలంగాణా కావాలంటున్నారు. కలిసిఉందామనే ఆంధ్ర సోదరులలో మనవిచేస్తున్నాను. మీరు చైమ్ పేట్ట్ చేసుకుంటున్నారు, మా చైమ్ పేస్టు చేస్తున్నారు. మీకావాలంటే 33 మంది మంత్రులను పెట్టుకోండి 40 మంది మంత్రులను పెట్టుకోండి క్యాపిటల్ కర్నూలులో పెట్టుకోండి, గుంటూరులో పెట్టుకోండి అని మీ సమస్య కాని ప్రత్యేక తెలంగాణా తప్పదు అని గుర్తుంచుకోండి. పోలీసు కారవాయి విషయంలో సెక్షన్ 151 అధ్యక్ష. ఈ రోజు 4–5 వేల కేసులు సెక్షన్ 151 క్రింద పెట్టారు. ఎవరినైనా తీసుకునిపోయి పెట్టవచ్చు ఛార్జ్ షీట్ లేదు. రిపోర్టు లేదు. సెక్షన్ 151 ను ఈ మూమెంట్‌మీద ప్రయోగించారు విజాగాపట్నంలో అన్సారీ అనే ఆయన డక్కన్ క్రానికల్ రిప్రజెంటేటివ్‌ను తీసుకునిపోయి పి డి ఆక్టు క్రింద తీసుకు వెళ్ళారు. వెంగళరావుగారికి హోం మినిస్టర్ ఎట్లా వచ్చిందో తెలుసును. 1967లో దిసిడెంటు గ్రూపులో ఉండి బ్రహ్మానందరెడ్డిగారిని ఎంతతిట్టేవారో తెలియనిదికాదు. మంత్రిపదవి వచ్చినతరువాత తెలంగాణా మూమెంటును ఖతంచేస్తానని హామీయిస్తూ స్టేట్‌మెంట్ చేశారు నలుగురి ప్రాణాలు తిన్నాడు ఆ ప్రాణాలు తీసిన పాపం ఆయనను బాధపెడుతున్నది. తెలంగాణాలో కొంతమంది జర్నలిస్టులున్నారు. జె. సూర్యనారాయణ అనేవారు జ్యోతి, డెక్కన్ క్రానికల్, భూమికి రిప్రజెంటేటివ్. ఆయనను సెక్షన్ 151 క్రింద తీసుకునిపోయారు. జిందాతిలస్మాత్ మాదిరి ప్రతిదానికి సెక్షన్ 151 ఉపయోగిస్తున్నారు తుపాకిరామన్నకు, హోం మినిస్టరుకి వార్నింగు యిస్తున్నాను. తెలంగాణా ప్రజలు సహించరు. ప్రజలు మరచిపోరు. తుపాకిరామన్న మంత్రిపదవిలో ఉండి చేసిన పనులను తెలంగాణా ప్రజలు సహించరు, మరచిపోరు అని మనవిచేస్తున్నాను నేను ఎంతో బాధపడుతూ చెబుతున్నాను. ప్రొవోక్ చేస్తే ప్రివెంటివ్ డిటెన్షన్ అరెస్టు చేయడం అంటే వాసుదేవరావుగారూ, వెంగళరావుగారు జె. వి నరసింగరావుగారు ప్రొవోక్ చేసే ఉపన్యాసాలు జిల్లాలో యిస్తున్నారు కాబట్టి వారినికూడా పి. డి ఆక్టు క్రింద తీసుకోవలసి ఉంటుంది. కారణంలేకుండా ఎవరినైనా అరెస్టు చేస్తున్నారు. ది చైమ్ విల్ కం. అందుకని మరొకసారి మనవిచేస్తున్నాను. ఆంధ్రసోదరులనుంచి మనవిచేసేది ఏమిటంటే ఫ్రెండ్స్‌గా విడిపోదాము తొందరగా చేయండి వెంకటేశ్వరస్వామివారి దయవల్ల మీరు బాగుపడండి, వెంకటేశ్వరస్వామి వారి దయవల్ల మేమూ బాగుపడుతాము, తెలంగాణా ఒప్పుకుందాము. జైహింద్. జై తెలంగాణా.

(శ్రీ యస్. రాఘవరెడ్డి :—అధ్యక్ష, తెలంగాణా సమస్య మొత్తము ఆంధ్ర దేశాన్ని గత 9 మాసాలుగా పీడిస్తున్న సమస్యగా వున్నది. దీనికి అనేక కారణాలు చెప్పబడుతున్నవి. కాని 22 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలనలోక్క వికృతపు విద్దయే ఈ తెలంగాణా వాదము అనేది గుర్తించవలసిన అవసరము వున్నది. నేఫ్ పార్టు అవులు జరగలేదు. తెలంగాణాకు అన్యాయము జరిగింది అని చెబుతున్నారు అసలు ఈ కాంగ్రెసు పాలనలో ఏది ఆపులు జరిగింది అని అడుగుతున్నాను ఒక్క

సేఫ్‌గార్డ్స్ ఏర్పరచి ఏ చట్టము ఈ 22 సంవత్సరాల కాంగ్రెసు పాలనలో అమలు జరిగినది చెప్పమనండి. ఫలానా చట్టము అసలు జరిగినది అంటే ఈ సేఫ్‌గార్డ్స్ అమలు జరుపలేదు అని అర్థము చేసుకొనడానికి అవకాశము వుంటుంది. ఏదో ప్రజలను మభ్యపెట్టడానికి చట్టాలను చేయడము తప్ప అమలు జరపడానికి కాదని స్పష్టమైన తరువాత వారు అమలు జరపలేదు. మేము అమలు జరుపుతాము అని అందులో భాగస్వాములైన కొంత మంది పెద్దలు బయలుదేరి చెపితే ఎట్లా అర్థము చేసుకోవాలో చాల కష్టముగా వున్నది తెలంగాణాకు అన్యాయము జరిగింది, దానికి పరిష్కార మార్గము లేదు. కనుక తెలంగాణా వేరు అయితే పరిష్కారము అవుతుంది అంటున్నారు. తెలంగాణా వేరు అయితే పరిష్కారము అవుతుందా అని అడుగుతున్నాను. దాదాపు 66 వేల మంది ఎంప్లాయిమెంటు ఎక్స్‌చేంజిలో వారి పేర్లను నమోదు చేసుకొన్నారు. వీరికి ఉద్యోగము ఎట్లా దొరుకుతుంది అనేది అర్థము కాకుండా వున్నది. ఎట్లా ఈ సమస్యను పరిష్కారము చేస్తారు? తెలంగాణా ఏర్పడితే సర్వతోముఖముగా అభివృద్ధిచేయడానికి మా విధానము యిది అని తెలంగాణా కావాలనేవారు ఏమైనా ప్రకటించారా అంటే ఆలాంటి కార్యక్రమము ఏమీ లేదు. తేరు బియ్యము రూపాయ పావలా ఎందుకు అయినది అంటే ఆంధ్రవారు చేయడము వల్ల జరిగింది. దానికి విడిపోవడమే పరిష్కార మార్గము అంటున్నారు. భూసంస్కరణలు అమలుకావడానికి విడిపోవడమే పరిష్కారమార్గము అంటున్నారు లంచగొండితనము పోవాలి అంటే విడిపోవడమే పరిష్కారమార్గము అంటున్నారు. ప్రతిదానికి ఇదే చిట్కా. విడిపోవడము ఎట్లా పరిష్కారమార్గము అవుతుందో సవివరముగా తెలంగాణా ప్రజలముందు పెడితే అర్థము చేసుకోడానికి అస్కారము వుంటుంది. ఏ విధంగా సర్వతోముఖాభివృద్ధి చేస్తారనేది చెప్పాలి. 254 కోట్ల రూపాయల బడ్జెటు వున్న యీ సందర్భములోనే వెనుకపడిన ప్రాంతము అతీ గతీ లేకుండాపోతూ వుంటే, ఆలనాపాలనా లేకుండా పోతూవుంటే రేపు 90, 100 కోట్ల మొత్తముతో తెలంగాణా సమస్యలు పరిష్కారము అవుతుంది. వెనుకబడినతనము పోతుంది అంటే ఎట్లా విశ్వసించాలో కష్టముగా వున్నది. రాయలసీమలో త్రాగడానికి మంచినీరు కూడ లేదని ఇక్కడ జనము చెప్పడము వింటున్నాము. తెలంగాణా ఏర్పడితే తెలంగాణావారికి ఉద్యోగాలు దొరుకుతాయి అంటున్నారు. ఆంధ్రవారు 20 వేల మంది వున్నారని ప్రజాసమితి మిత్రులు అంటున్నారు. ప్రభుత్వమువారు 5 వేల మంది ఉద్యోగులు అని అంటున్నారు. ప్రభుత్వము యిచ్చిన లెక్కలనే మనము నమ్మాలి నమ్మినా, నమ్మకపోయినా ఆదే గతి తెలంగాణా ఏర్పడితే 20 వేల మందిని వెళ్లగొట్టి 20 వేల మంది తెలంగాణావారికి ఉద్యోగాలు ఇస్తాము అనుకొంటే 9 నెలలుగా జరుగుతున్న ఆందోళన మూలంగా 30, 40 వేల మందికి పని పోయినది. కేవలము హైదరాబాదులోనే బిల్డింగ్ కంస్ట్రక్షను వర్కర్సు దాదాపు 40 వేల మందికి పని పోయినది. ఒక్కచోట పనిచేసేవారు లేరు. స్కిల్డ్ లేబరు 3, 4 వేల మందికి పని లేకుండాపోయినది సాధించినది ఏమోకాని 40 వేల మంది వర్కర్సుకు పని లేకుండా పోయినది. వ్యాపారము స్తంభించడమువల్ల గుమాస్తాలను తీసివేసే పరిస్థితి ఏర్పడుతున్నది. ఆవేశము ఒక్కటే దీనికి పరిష్కార మార్గము అనుకొంటే సమస్యను

పరిష్కరించదు. కాంగ్రెసు ప్రభుత్వాలు అవలంబించిన ఆర్థిక విధానాలవల్ల ఈ నిరుద్యోగ పరిస్థితి వచ్చినది. ప్రాంతీయ అసమానత్వాలు రూపుమాపాలి అంటే ఆర్థిక విధానంలో మార్పులు ప్రధానము. బ్రహ్మానందరెడ్డిగారు మారుతారా ? వి. బి రాజుగారు వస్తారా ? అనేది వారి పార్టీ వ్యవహారము కాబట్టి వారు తేల్చుకోవచ్చును. కాని దానిని గురించి అసెంబ్లీలో చర్చ ఎందుకు, రీజినల్ కమిటీలో చర్చ ఎందుకు ? అది పార్టీ వ్యవహారము. విద్యార్థులకు సంతృప్తి కలగాలి అంటే వారిలో ఎవరినైనా ముఖ్యమంత్రిచేస్తే విద్యార్థులకు సంతృప్తి కలుగుతుంది కాని కాంగ్రెసు సభ్యులలోనే యింకోకరు వస్తే విద్యార్థులకు వచ్చే సంతృప్తి ఏమిటని అడుగుతున్నాను విద్యార్థులకు సంతృప్తి కలగాలంటే చదువుకొన్నవారికి ఉద్యోగాలు కల్పించాలి లేకపోతే నిరుద్యోగ భృతి అయినా యివ్వాలి. అప్పుడు విద్యార్థులు సంతృప్తి ని పొందడము జరుగుతుంది. అంతేకాని ముఖ్యమంత్రి ఎవరినో పెడితే విద్యార్థులు సంతృప్తిపడే సమస్యకాదు. జనములో వచ్చిన అసంతృప్తిని వారు తమకు అనుకూలముగా మలచుకోవాలనే తాపత్రయము కన్పిస్తున్నది. ఎవరో ఆంధ్ర పాలకులు అంటారు ఏమిటి ? మొత్తము కేంద్రము మొ లు పల్లెటూరు లెవెల్ వరకు వున్న కాంగ్రెసు పార్టీ పాలనలో వున్నది యీ అసమానత్వము. తెలంగాణా ఫండ్సును తెలంగాణా నాయకులే కేటాయించారు కదా. 1961 నుంచి 1965 వరకు తెలంగాణా రీజినల్ కమిటీ యిచ్చిన డబ్బును. 10 లక్షల జనాభావున్న కొద్దో, గొప్పో అభివృద్ధివున్న ఖమ్మం జిల్లాకు 70 లక్షలు యిచ్చి, 16 లక్షల జనాభా వుండి, మరీ వెనుకపడిన నల్గొండ జిల్లాకు 50 లక్షలు యివ్వడానికి ఏ సూత్రము అడ్డు రాలేదు ? జిల్లాలకు వెళ్ళి చూస్తే తెలుస్తుంది. హైదరాబాదు జిల్లాలోనే చెన్నారెడ్డిగారు ఎంత ఖర్చు పెట్టారు ? మిగతా జిల్లాలలో ఎంత ఖర్చు చేశారు, ఎంత కేటాయించారు అనేది లెక్కలు తీసి-చూడండి. చైర్మన్‌గారు ఏ ప్రాంతము వారు వుంటారో, పలుకుబడిగలవారు ఏ ప్రాంతమువారు వుంటారో ఆ ప్రాంతము మీదనే ఎక్కువ ఖర్చు పెట్టి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యముగా, మంచి నీటి సౌకర్యము కూడ లేకుండా వదిలిపేసిన ఉదాహరణలు అనేకము వున్నవి. రాష్ట్ర లెవెల్‌లో ఎవరికి పలుకుబడి వుంటే వారు గుంజుకొనిపోవడమే కాకుండా కేంద్ర లెవెల్‌లో కూడ అదే మోస్తరుగా వుంటున్నది. 13 రాష్ట్రాలలో వున్న మొత్తము పరిశ్రమలు 35 శాతము, 6 రాష్ట్రాలలో వున్న పరిశ్రమలు 61 శాతము. 13 రాష్ట్రాలలో వున్న ఉద్యోగవసతి 27.5 శాతము, 6 రాష్ట్రాలలో వున్న ఉద్యోగవసతి 72 95 శాతము. కేంద్రములో పలుకుబడి ఎవరికి వుంటే అటు పోతున్నది. జిల్లాలో, తాలూకాలో ఎవరికి పలుకుబడి వుంటే వారికి పోతున్నవి. విధానము మారకుండా మనుష్యులు మారితే అసమానత్వము ఎట్లా పోతుందనేది వివరించాలని మనవిచేస్తున్నాను. మూల విధానాలు మారవలసి వుంటుంది. వ్యక్తిని వ్యక్తి పీడించే పద్ధతి వున్నది. నిరుద్యోగము అనేది ఒకరికి. 200 ఎకరాలు భూమి వున్న వారికే మెంబర్‌షిప్. ఆయన కొడుకుకే గెజిటెడ్ పోస్టు. ఆబ్కారీ కంట్రాక్టు ఆయనకే. ఆయన తమ్ముడే సమితి ప్రెసిడెంటు. కావలసిన వనరులన్ని ఒక చోట ప్రోగు అవుతున్న తరువాత మిగతావారికి ఉద్యోగ వసతి ఎక్కడనుంచి వస్తుంది ? దీనిని వరిష్కరించకుండా ఎక్కడికో పోయే పరిస్థితి వుంటున్నది తప్ప

ఒక అజిటేషనుద్వారా ఈ సమస్య మనముందున్నది. అజిటేషను మంచిదా, చెడ్డదా అనే విషయం అలా ఉంచి అజిటేషనుద్వారా వెనుకబడ్డ ప్రజల సమస్యలు ముందుకు రావడం అందరమూ దానిపైన ఆలోచించడము ఏ విధంగా యిది పరిష్కరించి తృప్తి పడాలనే అభిప్రాయం అందరకూ కలిగింది. ఈ సమస్యను మనము వేరే విధంగా కూడ చూడాలి. సమస్యలు పరిష్కరించాలన్నప్పుడు ఎవరు ఏ విధంగా మాట్లాడుతున్నది ఎవరిది తప్పు అనేది కాకుండా సమస్యలు ఏమిటి. ప్రజలకు ఏ విధంగా న్యాయం చేయగలము, ఏ విధంగా వారిలో ఉండే నిరుత్సాహము, నిస్పృహ దూరం చేయగలమనేది మనం ఆలోచించాలి. ప్రభుత్వంకూడ అదే ఆలోచిస్తోంది. అయినా తెలంగాణా గురించి ప్రజలలో ఉన్న ఉద్రేకాన్నిబట్టి సమస్యలు పరిష్కారం కావడం లేదు. కాబట్టి తెలంగాణా వస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని చెప్పడం దానికి ఆధారంగా ఫజలాలి కమిషను రిపోర్టు ముందు పెట్టుకుని మాట్లాడడం జరుగుతున్నది. 56 లో ఫజలాలి కమిషను ఉంది అపుడు చూస్తే ఫజలాలి కమిషను రిపోర్టు రాజకీయంగా ప్రక్కకు పెట్టి యీ రోజు తెలంగాణా కావాలని చెప్పేవారు ఆ రోజు వారు ఏమించిన పాత్ర ఏమిటో చూస్తే అర్థమవుతుంది. ఆ రోజు హైదరాబాదు స్టేట్ పవ్తే ఎవరు ముఖ్యమంత్రి కావాలనే పాయింటు మీదనే అపుడుండే పెద్దలు ఉండేవారు. ఇవాళ ప్రత్యేక తెలంగాణా కావాలి, ప్రజలకు అన్యాయం జరిగిందన్న వారు ముఖ్యమంత్రి పోస్టు గురించి అప్పుడు తహతహలాడేవారు. నాకు అది వస్తే యీ ప్రక్కన రాకపోతే ఆ ప్రక్కన అని ఫజలాలి కమిషనును దూరం చేయించింది ఈ రోజు అలజడి చేసే నాయకులు కాదా అని అడుగుతున్నాను. నాకు బాగా తెలుసు, ఆనాడు ఆ పెద్దమనుష్యుల వెంబడి ఉండి పనిచేశాను. ముఖ్యమంత్రి పదవి గురించి ఇది లేకపోయినా అది లేకపోయినాసరే యీ రాత్రి తెలంగాణా అని చెప్పి మరురాత్రి భారత ప్రభుత్వంతో అది వస్తే లాభంలేదు, దేశం నాశనమైపోతుంది, రాజకీయంగా ఐకమత్యముండదు, చేశానికి డేంజరు అని చెప్పిన అప్పటి నాయకులు యీ రోజు నాయకులలో వున్నారు. ప్రజల సెంటిమెంట్సు 56 లో వారి సెంటిమెంట్సును ఎక్స్ ప్లాయిటు చేసి వారి సెంటిమెంట్సును ఆ రోజు ఆడించినవారు ఈ రోజు ఉన్న పెద్ద మనుష్యులే అని చెబుతున్నాను. వారు అప్పుడు కావాలన్నారు. మధ్యలో కాదన్నారు. ఎన్నో సార్లు యీ విధంగా కాదు ఇంత చిన్న బుద్ధితో ఎందుకు మాట్లాడుతారు అని యీ పెద్దమనుషులే మధ్యలో ఏమంది యీ తెలంగాణాకు అన్యాయం జరుగుతుందంటే మీరు చాల చిన్న బుద్ధితో మాట్లాడుతున్నారు ఇది సరైన పద్ధతికాదు. ఇట్లాగ మాట్లాడవద్దని చెప్పిన పెద్దమనుషులే ఈనాడు ప్రత్యేక తెలంగాణ కావాలని కోరడం శోచనీయంగా ఉంది. రెండవది ప్రజలలో ఉన్న ఉద్రేకాన్ని మనం ఏ దారిలో తీసుకుపోతున్నామనేది ముఖ్య విషయం. అసలు మొత్తం దేశాన్ని ముందు పెట్టుకుని ఆలోచిస్తే ప్రతిచోట రాష్ట్రంలో ఏదో విధంగా యువకులలో ఉద్రేకముంది. అది ఏమంటే చదువుకున్నవారిలో టెక్నిషియన్సులో నిరుద్యోగ సమస్య వుంది. దానివలన ప్రతిచోట ఏదో ఒక అలజడి వుంది. దానిని మనం ఫనాదిగా గుర్తించాలి. ఈ రోజు ఆంధ్రులంతా వచ్చి మన ఉద్యోగాలు తీసుకు పోయినారన్నంత మాత్రాన ప్రత్యేక తెలంగాణా వస్తే మన కష్టాలన్ని రూపుమాపు తాయని చెప్పినప్పుడు అమాయక ప్రజలు నమ్ముతారు. వారు ప్రత్యేక తెలంగాణావస్తే

కష్టాలు తొలగిపోయి స్వర్గం వస్తుందని అనుకుంటారు నిజంగా ప్రత్యేక తెలంగాణ వస్తే నిరుద్యోగ సమస్య తొలగిపోతుందా ఆర్థికంగా అభివృద్ధి కలిగి రాష్ట్రం బాగు పడుతుందా ప్రజల కష్టాలు పోతాయా అని ఎవరూ ఈ రోజు చెప్పినట్లుగాని గట్టిగా నేను చేస్తాను, వస్తుంది అనిగాని ఎవరూ మాట్లాడినట్లు నేను మాత్రం వినలేదు. సెపరేట్ తెలంగాణా ఉద్యమం ఏ విధంగా ముందుకు వచ్చింది. ఏ విధంగా పెరిగింది అనేది చూస్తే దానికి చాల పెద్ద కథ వుంది. ప్రత్యేక తెలంగాణా కోరేవారిలో ఇతర కారణాలవలన దానివెనుక ఉన్నవారు కొంతమంది. ఇతర రాజకీయ భయాందోళనల కొంతమంది రాబోయే ఎన్నికలు దృష్టిలో పెట్టుకుని చేసినవారు కొంతమంది మాకు అన్యాయాలు జరిగాయని చేసినవారు కొంతమంది అన్ని తరగతులవారూ వున్నారు. వారంతా ఈ ఉద్యమాన్ని నడిపిస్తున్నారు. ఈ ఉద్యమంలో ఒకటే సిద్ధాంతంపై పని చేస్తున్నామని చెప్పడం సరయింది కాదు. చాలమంది చాల అభిప్రాయాలున్నవారు పనిచేసి ప్రజలను పిల్లలను యీ దారిని పెళ్లండి ఉన్నీ జరుగుతాయి అని చెప్పడం జరుగుతోంది. ముందుకుపోయే ముందు కొంచెం ఆలోచన చేసుకుని సమస్యలు ఆలోచించాలి నేను మంత్రిని కావచ్చు. అయినా నేనుకూడ ఆలోచించాలి. రాష్ట్ర శ్రేయస్సు, ప్రజల శ్రేయస్సు, దేశ శ్రేయస్సు ముందుపెట్టుకుని నడవాలి. ఈరోజు మంత్రిపదవుంటుంది, రేపు లేకపోవచ్చు. కాని దేశము రాష్ట్రము ఎప్పుడూ వుంటుంది. కాబట్టి ప్రజల శ్రేయస్సును దూరంగా పెట్టి ఎవరూ ఆలోచించరాదని మనవిచేస్తున్నాను. కొన్ని సమస్యలు మనముందున్నాయి. వారు చెప్పినట్లు సెపరేట్ తెలంగాణా రావడానికి కారణం మన సమస్యలు పరిష్కారం కాకపోవడం. మనపైన ఇతరులు పెత్తనము చేయడము, మనకుండే హక్కులు రాకపోవడము, ఇవీకాకుండా అన్యాయాలు జరిగాయి అని 2-4 విషయాలు చెప్పడం జరుగుతోంది కాని నేను చెప్పేది యీ నాడు ప్రజలకు కావలసింది వారి ఆర్థిక ఇబ్బందులు తీరి నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడం. అది ఏ విధంగా వస్తుంది, తెలంగాణా ప్రక్కకు పెట్టి ఉపన్యాసాలు వింటే మనముందు 3-4 విషయాలు వస్తాయి. తెలంగాణా కావాలి ఒకటి - గవర్నరు రాజ్ కావాలి రెండు, ముఖ్యమంత్రి పోవాలి మూడు, వారిని వీరిని తిట్టడం నాలుగు తెలంగాణా రావాలి పోవాలి అంటే ప్రజల అభిప్రాయం ఏమిటనేది చూడాలి. ప్రజలు వారి అభిప్రాయాలు తప్పకుండా చెబుతారు. అసలు యీ అజిటేషను వచ్చినప్పుడే కొన్ని విషయాలు జరిగాయి. ముల్కీ రూలు పోవడం, పర్ప్లసెన్‌లో కొంత లేట్ అవడం ప్రజలలో మనకేమీ వచ్చేట్లు లేదనే నిరాశ కలగడం జరిగాయి. నిరాశ తీర్చడానికి ప్రత్యేక తెలంగాణా కాదని మనవి చేస్తున్నాను. మనకి నిరాశ తీర్చడానికి వేరే మార్గంలేదని చెప్పేవారికి ఏకాభిప్రాయం లేదని మనవిచేస్తున్నాను. ఈ రోజు పాల్స్ షోవ్ క్రియేట్ చేస్తున్నారు. మన తెలంగాణా రావడం ప్రక్కకి పెట్టి మొదట మనకి గవర్నరు రాజ్ రావాలని చెప్పడం గవర్నరు రాజ్ రాకపోతే దానికి కాన్‌స్టిట్యూషను ఇతర కారణాలు ఉండబట్టి దానికి మనం బలివ్వడంలేదా బలివ్వడానికి మనం దారి ఇవ్వడంలేదా అని మనవిచేస్తున్నాను. అదేవిధంగా చిన్నచిన్న విషయాలలో, ఇతర రాజకీయ విషయాలలో మనము లేనిపోని ఆశలు కల్పించి ప్రజలను తప్పుదారి తీసుకుపోయి దానితరువాత మళ్ళీ వాళ్ళను మహాంకాళికి గొర్రెను బలిఇచ్చినట్లు ప్రజలను బలి ఇవ్వడం అనేది ఎవరు

చేస్తున్నారు అని నేను అడుగుతున్నాను. దీనికి ఎవరుబాధ్యులు అని అడుగుతున్నాను. బాధ్యులు ప్రభుత్వము లేక మంత్రిపదవులలో కూర్చొనిన వాళ్లు లేక హోంమినిస్టర్ అని ఈ విధంగా మాట్లాడినట్లయితే అది సరియైనపద్ధతికాదు. ఈరోజు ఒకరు మంత్రి పదవిలో ఉండవచ్చు, రేపు ఇంకొకరు ఉండవచ్చు. కాని ఎవరు ఈ ఉద్యమం నడుపుతున్నారు, ఎవరు దీనిని ముందుకు తీసుకొనిపోతున్నారు, ఉద్యమాన్ని నడిపేది ఎవరు, ఎక్కడనుంచి ఉద్యమం మొదలైంది? అసలు ఉస్మానియా యూనివర్సిటీలో యూనియన్ లాఫైర్స్‌లో తగాదావస్తే, ఆ తగాదాను ముందుపెట్టుకొని ఈ ఉద్యమం ఇంతవరకు వచ్చింది. నిజంగా వాళ్ళలో ఒక అభిప్రాయము ఉంది. వాళ్ళయొక్క ఉద్యోగాలు ఇతరవిషయాలు మనస్సులో ఉంది, ఈ ఉద్యమం దానికి తోడ్పడి ముందుకు వచ్చింది. కాని ఒదేపదే పిల్లలు అంటూ ఉండిది—ఈ రాజకీయ నాయకులు వచ్చి మమ్మలను పూర్తిగా నాశనముచేస్తున్నారు, ఈ రాజకీయనాయకులు మాకు అక్కరలేదు, మా ఉద్యమం మేము నడుపుకొంటాము, మాదారిన మేముపోతాము అని. వారు రాజకీయనాయకులపైన లేనిపోని అనుమానాలు అభాండాలు కూడా వేయడం అప్పుడప్పుడు పత్రికలలోకూడా చదువుతున్నాము. మంత్రులుఅంటే ఎవరో ఒజార్లో పోయే మనుష్యులను మంత్రులుగా చేశారని చెప్పారు, కాని ఎవరైతే నాయకులని చెప్పుకొంటూ ఉన్నారో వాళ్ళనుగురించి ఇదే విద్యార్థులు ఏమంటున్నారో అది చూడండి—వీళ్లు వచ్చారు కాబట్టి మా ఉద్యమం పడిపోయింది అని చెప్పడం నేను కాదు వాళ్లు చెప్పేమాటలుకూడా మనము మరచిపోయి ఒకేవిధంగా మాట్లాడితే వాళ్లు మీవైన మావైనా శంకిస్తూనే ఉన్నారు. ఎందుకంటే దీనివెనుక ఒక హిస్టరీ ఉన్నది. ఏవిధంగా ఈ ఉద్యమాన్ని అవసరంఉన్నప్పుడు మనము ఉపయోగించుకొని అవసరం తీరగానే ఉద్యమంలేదు, మూమెంట్ లేదు, ఏమీలేదు, సమస్యలు లేవు అని చెప్పడం పద్ధతి ఏదైతే ఉన్నదో, దాన్నిగురించి వాళ్లు బయట అప్పుడప్పుడు అంటున్నారు. ఈవేళ విద్యార్థులు చేసినత్యాగాలు ఉన్నాయి. ఇవన్నీ ఎవరూ కాదనడంలేదు. నిజంగా వాళ్ళయొక్క న్యాయమైన కోర్కెలను తీర్చవలసియున్నది. కాని ఇంకొకటి ఉన్నది. ముఖ్యంగా ఇప్పుడు మనస్నేహితులు చాలామంది మాట్లాడారు. ఈ సమస్య పరిష్కారం చేయాలని నిజంగా చేయాలి. ప్రభుత్వానికి కూడా దీనిని అణిచివేయాలని ఇష్టంలేదు. ఎవరికీలేదు నాకు తెలిసినంతవరకు, నేను గుర్తించినంతవరకు, నేను చూచినంతవరకు. ఈ ఉద్యమాన్ని తుపాకులద్వారా అణచివేయాలని ప్రభుత్వ ఉద్దేశం అని ఎవరైనా అనేట్లయితే అది తప్పు. అది పొరబాటు, అణచివేసే ఉద్దేశంలేదని మనవిచేస్తున్నాను. కాని అణిచింది ఎవరు? ఇదివరకు ప్రభుత్వంలో ఉంది, మంత్రుల పదవులు చేసినవాడుకడా ఇవన్నీ వచ్చింది. ఈవేళ మేము ఉన్నామా కాదు. ఎవరైతే ఈ వేళ బయటకూర్చొని ప్రజాభిప్రాయం లేక ప్రపంచ అభిప్రాయము చెప్పేవారేకదా అవాడు ఉండినది. వీరు ఆరోజు ఎందుకు ప్రొటెస్టు చేయలేదు; ప్రజలను చంపవద్దు ఈ ఉద్యమాన్ని అణచవద్దు మనము పైరింగు చేయడం అన్యాయంఅని ఎందుకుచెప్పలేదు. ఈవాళ మనము గడ్డెదిగంగానే మనకు సిద్ధాంతాలు జ్ఞాపకం వస్తాయి. మనపని పోంగానే అన్ని సిద్ధాంతాలు ప్రపంచ సిద్ధాంతాలు అన్నీ మనముందు పెట్టుకొని చెప్పడంఅంటే, ఆ చదువు ఇంకొకరుకూడా చెప్పగలుగుతారుగదా అని నేను అంటున్నాను. నిజమే, ప్రజాస్వామ్యంలో ప్రజాభి

ప్రాయాలను భాతరుచేయాలి. అయితే ఎట్లా భాతరుచేయాలి, దేశాన్ని బాగుపరచడానికి, ప్రజలను బాగుపరచడానికి, ప్రాంతమును బాగుపరచడానికి మనము ప్రజాభిప్రాయాన్ని గౌరవించవలెనా లేక ఇంకోవిధంగానా, ఈ వేళ ప్రజాభిప్రాయమేకాదు, ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఈ ప్రజాభిప్రాయమే కాదు, డెమోక్రసీని, ప్రజాస్వామ్యాన్ని కాపాడవలెనని అన్నారు. ఈ విషయంలో ప్రపంచమును మొత్తము మనం దృష్టిలోపెట్టుకొని ఎక్కడెక్కడ ఏమేరాష్ట్రములలో ఏవిధంగా చేశారు అనేది కూడా గమనించవలసియున్నది. ఒక్కొక్కసారి ఏవిధంగా డెమోక్రసీని ప్రక్కకుపెట్టి, వాళ్ళు ఆ దేశాన్ని కాపాడడానికి, ఆ ప్రజలను కాపాడడానికి, వాళ్ళను అభివృద్ధిపరచడానికి, ఇదే మాపద్ధతి అని పోయినవిషయాలు కూడా ఎన్నోఉన్నాయి ఈ మధ్య చూస్తున్నాము చండీగర్‌లో ఏమిజరిగిందో—మొత్తము పంజాబులో వాళ్ళంతా మాకు క్యాపిటల్ కావాలని చెప్పుతున్నారు. మరి హరియానాలో వాళ్లు అంతా మాకు కావాలి క్యాపిటల్ అంటున్నారు. కనుక ఇటువంటి పరిస్థితులలో ఎవరిది ప్రజాభిప్రాయము అని అనుకొని ఎవరి అభిప్రాయాన్ని మనము భాతరుచేయాలి, అనేటటువంటి సమస్య ఈరోజు దేశమునందు ఉన్నది. కనుక దేశాన్ని ముందుపెట్టుకొని పనిచేసేటప్పుడు దేశానికి ఏవిధంగా బలమున్నస్తుందో అదే ప్రజాభిప్రాయముగా తీసుకోవడం మంచిది గాని లేకపోతే, చండీగర్‌లో ప్రజాభిప్రాయము ఈ విధంగా ఉన్నదని వాళ్ళుచెప్పినట్లు చేయడం అది దేశానికి మేలుచేసిన పద్ధతి కాదేమోనని మనవి చేస్తున్నాను. అంతే కాదు, నాగాలాండ్ విషయం వచ్చింది. నూటికి నూరుమంది నాగాలాండ్ కావాలని అడిగారు. స్టేట్ విత్‌ిన్ ది స్టేట్ అని ఏదో ఇచ్చాము. అక్కడ ప్రజాభిప్రాయము ప్రకారం ఎందుకు ఇవ్వలేదని, దేశాన్ని ముందు పెట్టుకొని దేశముయొక్క శ్రేయస్సును ముందు పెట్టుకొని, ఒకటే స్టేట్‌లో ఉండాలి, ఒకటే గవర్నరు ఉండాలని. అక్కడ ఎందుకు ప్రజాభిపాయాన్ని భాతరు చేయలేదు ఆధ్యక్ష, ఆ రోజు డెమోక్రసీ చావడం లేదు. అంతే కాదు, ఇతర దేశాలు చూచుకొంటె, జర్మనీ తీసుకోండి. ఒక దేశాన్ని రెండు భాగాలుగా విభజించారు, ప్రజలు మొత్తుకొంటూ ఉంటె కూడా మేము అంతా ఒకటే అవుతామని. మేము అంతా ఒకే దేశస్తులము, మేము ఒకటిగానే ఉంటామని మొత్తము ప్రజాభిప్రాయము ఆ విధంగా ఉండినది. అటువంటప్పుడు, ఈ డెమోక్రసీ పేరు చెప్పి, ప్రజాస్వామ్యం మేము పెంచుతున్నాము, పెంపొందిస్తున్నాము అని చెప్పేటటువంటి మహా నాయకులు, ప్రపంచ నాయకులంతా కూడా వీరిని విభజించాలి, వీరు రెండుగా ఉంటేనె ప్రపంచానికి మేలు అని చెప్పడం లేదా, మనము చూడడం లేదా; ప్రపంచ శాంతి, మానవ శాంతి, మానవజాతికే మేలు కలగాలంటె వీరు రెండుగా ఉండాలని చెప్పేటటువంటి సిద్ధాంతాలు మీరు వినడం లేదా, అదేవిధంగా కొరియాలో చూడండి, అదేవిధంగా వియట్నాం తీసుకోండి, రెండుగా విభజించారు రాజకీయంగా ప్రజల అభిప్రాయము భాతరు చేయకుండా. మరి అక్కడ ప్రజాస్వామ్యం ఎక్కడ పోతున్నదని అడుగుతున్నాను. అదేవిధంగా జెకోస్లేవేకియాలో ఏమి జరిగిందో చూడండి. ప్రజలంతా ఉద్రేకంగా లేస్తే రష్యన్ టాంకులు పోయి అణచలేదా, అదేవిధంగా హంగరీ తీసుకోండి. ఈ వేళ ప్రజాస్వామ్యం, ప్రజల కోర్కెలు మనము అన్వైక్ చేసి దేనికిపొత్తు కలపాలి, దేశాన్ని మనము ఏ విధంగా కాపాడుకోవాలి, దేశశ్రేయస్సును మనము

ఏ విధంగా కాపాడుకోవాలి అనే సమస్య వచ్చినప్పుడు, మనము దేశాన్ని, దేశ ప్రజలను ముందు పెట్టుకోవాలి. ఇది నేను సిద్ధాంత రూపకంగా మాట్లాడుతున్నాను. అసలు డెమోక్రసి ఎక్కడ? ఈవేళ నేనే కాదు, అధ్యక్ష, మన స్నేహితులంతా తూర్పుని మన పెద్ద నాయకులంతా తూర్పు ఈ సమస్య పరిష్కారం చేయాలి; ప్రజాస్వామ్యాన్ని ఏ విధంగా కాపాడాలి, ఏ విధంగా మనము ప్రజల శ్రేయస్సును గురించి మాట్లాడుకోవలెననే విషయం ఉన్నది. అంతే కాదు, ఇంకొక పాయింటు ఉన్నది

Mr. Deputy. Speaker :—Are you in a position to spare one minute for my friend who is very anxious? .only if you yield.

శ్రీ టి. చిన్నకృష్ణారెడ్డి :—నేను అడుగుతున్నాను, పాకిస్తాన్, ఇండియా విభజన జరిగినప్పుడు, ఈ దక్షిణ కొరియా, తూర్పు కొరియా విషయం ఎక్కడ పోయింది. ఈ తూర్పు జర్మనీ, పశ్చిమ జర్మనీ ఎక్కడ పోయినాయి? ఇప్పుడు ఈ సిద్ధాంతాలు అవలంబించేటప్పుడు పాకిస్తాన్ భారతదేశ విభజన గురించి ఏమైందని నేను అడుగుతున్నాను అప్పుడు ఏమి చేసింది మీ కాంగ్రెస్ గవర్నమెంటు?

శ్రీ జి సంజీవరెడ్డి :—ఇంకొకటి, మా పైన పెద్ద అభాండము ఏమిటంటె, మేము ఏదో 350 మందిని బొట్టను పెట్టుకొన్నాము, కాల్చివేశామని, తినివేశామని, చంపివేశామని, చెప్పుతున్నారు మాకు కూడా చాలా సింపతీ ఉన్నది. నా కొడుకు చావడంలేదు, నా తిడ్డ చావడంలేదు కాని తెలంగాణా ప్రజలు, స్నేహితులు, అన్నదమ్ములు అనుకొనినవాళ్ళు చచ్చారు. నిజమే చెప్పేవాళ్ళ అన్నదమ్ములు ఎవరు చావలేదు. అందరము ప్రజలమే, అందరు ప్రజల దగ్గర ఉన్నవాళ్ళమే. నిజంగా వాళ్ళు చచ్చినందుకు అందరికి దుఃఖము ఉన్నది. వాళ్ళ గురించి ప్రభుత్వము ఏదైనా మేలు చేయగలిగితే తప్పకుండా చేయాలని ప్రయత్నం ఉన్నది. అది కాదు పాయింటు. అసలు ఎవరు తినేది, ఎవరు బాధ్యులు అని అడుగుతున్నాను బాధ్యులు ఈ రోజు చెప్పేవాళ్ళు లేక అనుకొనేవాళ్ళు? అందరము కూడా బాధ్యులమే నరసింగరావు గారితో నేను అగ్రీ అవుతున్నాను. ఈవేళ ఉరిశిక్ష ఇస్తే మా అందరికి ఇవ్వండి ఇక్కడినుంచి అక్కడివరకు; వాళ్ళను చంపినందుకు. మేమే కాదు, దారి చూపించిన వాడు, దారిన నడిచినవాడు, లేక దారి తప్పు అని చెప్పి ఈ రోజు ఫైరింగు చేసిన పోలీసువాడు, అందరము కూడా బాధ్యులమే. కాని ఎవరో ఒకరు ప్రత్యేకంగా బాధ్యులని చెప్పి నేను నిన్నగాక మొన్న వచ్చినవాడిని ఏదో మంత్రి మాట్లాడాడు కాబట్టి ఆయన బాధ్యుడు అని, లేక ఇంకెవరో అని ఈ విధంగా అన్నట్లయితే ఈ విధంగా ఉద్యమం నడవదు, నడవజాలదు అని చెప్పుతున్నాను. గౌరవంగా బ్రతికినన్ని రోజులే బ్రతకాలి. గౌరవంగా బ్రతికినవాడు, మేము చావడానికి కూడా సిద్ధంగా ఉన్నాము. కనుక గౌరవంగా చావాలని అందరికి కోరిక ఉన్నదని మనవి చేస్తున్నాను. తెలంగాణా ప్రజలకు న్యాయం జరగాలని ఒకటే పట్టుదల మా అందరికి ఉన్నది. ఇంకొక చిన్న విషయము ఉన్నది. ఇప్పుడు తెలంగాణా అడిగేవాళ్ళు—అసలు ఈ సమస్యను అర్థం చేసుకోవలెనని ప్రయత్నం చేస్తున్నాను;—ఇప్పుడు వీళ్లు ఒకసారేమో ప్రత్యేక తెలంగాణా అడుగుతున్నారు, రెండవసారేమో ప్రెసిడెంటు

రూలు కావాలంటారు, మూడవసారి ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని. అధ్యక్ష, పోవాలనుకొంటే నేనుగాని ఇంకెవరుగాని ఆపలేరు, ఆగేది కాదు. కాని నేను అడిగేది ఏమిటంటే సమస్య పరిష్కరించుకోవాలి అని. ఈ సమస్య ఏ విధంగా పరిష్కారం కావాలి? ముఖ్యమంత్రిగారు పోతే పరిష్కారం అవుతుందా చెప్పండి ముఖ్య మంత్రిగారు పోతే మేము ప్రత్యేక తెలంగాణా వాదాన్ని వదలుకోటానికి సిద్ధంగా ఉన్నాము—అని చెప్పడి. దానితో ఎవరైనా ఏకీభవించేవారు ఉంటే, మీ వెంటరావటానికి ప్రయత్నిస్తారు. కాని, రెండు పాయింట్స్ ఒకసారే చెప్పటానికి వీలులేదు. ఇవాళ మనం తప్పదారిన పోతూ, మెజారిటీ ఉన్నప్పటికి ముఖ్యమంత్రిగారిని పొమ్మని తెలంగాణావారికి ఇవ్వమని చెబుతున్నాము నేను తెలంగాణా ఎం. ఎల్. ఏ. లకు మనవిచేస్తున్నాను తెలంగాణావారికి తమ తెలివి తేటలతో, రాజకీయ శక్తితో తమ చేతికి ముఖ్య మంత్రి పదవి వస్తే గౌరవంగా ఉంటుందిగాని, తెలంగాణాలో 300 మంది చచ్చిపోయారు కాబట్టి నాకు ముఖ్య మంత్రి పదవి ఇవ్వమంటే—రేపు ఆంధ్రలో 400 మంది చచ్చిపోతే—ఆరు నెలలు కాకముందే, యీ ముఖ్యమంత్రి పదవి అక్కడకు ట్రాన్స్‌ఫర్ కావాలంటే—చీఫ్ మినిస్టర్ పదవి సాధించటానికే మందిని చంపటమో, వారి బలంతో ఇక్కడకు రావటమో, వీరిబలంతో అక్కడకు పోవటమో—ఇది రాజకీయము కాదేమో, అసలు యీ పద్ధతి మనం అమలు పెడితే పెద్ద డేంజర్ ఉంది. అసలు ప్రజలకు రెజిస్టేన్స్ బాడీ మెజారిటీపై నమ్మకం పోతుందేమోనని ఒక భయం ఉంది. రేపు ఏ రాష్ట్రం వచ్చినా, మెజారిటీకి ప్రాకులాడకుండా బయట తగాదా పెట్టుకొంటే దానివల్ల పచ్చే ఉద్రేకంవల్ల మనకు కొంతమందికి పదవి వస్తుందనే ఆశ కలిగితే అది మన కాన్‌స్టిట్యూషన్‌కే డేంజర్ వస్తుందని మనవిచేస్తున్నాను. ఈ ఉద్యమాన్ని అణచవద్దు; వీరందరిని పోలీసువారు జైళ్లలో పెట్టడానికి వీలులేదు అని చెబుతున్నారు. ఈ ఉద్యమాన్ని అణచాలనే అభిప్రాయం ఎవరికీలేదని స్పష్టంగా చెబుతున్నాను. ఈ సమస్యా పరిష్కారానికి నేను కొన్ని మార్గాలు చెబుతున్నాను. మన పెద్దలు రాజు గారు ఏదో కాన్‌ఫరెన్స్ అయినదని చెప్పారు, రాజుగారు చెప్పిన సిద్ధాంతం ఒకటి ఉంది. ఆయన మొదలు చెప్పినదానికి ఇపుడు చెబుతున్నదానికి పోల్చుకొంటే—అవి ఎప్పుడూ కలవవు. వారు ఎపుడు ఏది అనుకూలంగా ఉంటే, అది చెబుతూ ఉంటారు దాంతో మేము మారటానికి వీలులేదు. ఒపీనియన్ పోల్ గురించి చెప్పారు. దేనికి ఒపీనియన్ పోల్ కావాలి? లింగ్విస్టిక్ స్టేటు—ఆంధ్రప్రదేశ్‌ను రెండుగా విభజించాలి అనే పాయింట్‌మీద పబ్లిక్ ఒపీనియన్ తీసుకోవాలి అంటున్నారు లింగ్విస్టిక్ స్టేటు ఒక్క ఆంధ్రప్రదేశ్ యేకాదు. దేశం మొత్తంమీద లింగ్విస్టిక్ స్టేట్స్ ఉన్నవి. మనకు స్వతంత్రం రాకముందు మన దేశాన్ని లింగ్విస్టిక్ స్టేట్స్‌గా చేసుకొందామని కాంగ్రెస్ తీర్మానం చేసి స్వతంత్రం వచ్చాక లింగ్విస్టిక్ స్టేట్స్ ఏర్పాటు చేసింది. ఈ కాలంలో లింగ్విస్టిక్ స్టేట్స్ పనికి రావు అవి శ్రేయస్కరంకాదు అంటే దానిపైన మొత్తం దేశంపైన పబ్లిక్ ఒపీనియన్ పోల్ తీసుకొందాము. మన దేశ ప్రజలందరు యీ లింగ్విస్టిక్ స్టేట్స్ అవసరంలేదు; అవి లాభదాయకం కాదంటే—ఇపుడు ఉన్న లింగ్విస్టిక్ స్టేట్స్‌ను విడగొడితే ఎవరికీ ఆభ్యంతరం ఉండదు. ఎంప్లాయిమెంట్ ఆపర్చ్యునిటీస్ మనం ప్రాపర్‌గా లోకల్‌గా క్రియేట్

చేయాలి. వాంచూ కమిటీ సూచించిన ప్రకారం చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం రీజినల్ కమిటీ పవర్స్ ఇంక్రీజ్ చేస్తే బాగుంటుంది. భార్గవా కమిటీ రిపోర్టు తొందరగా తెప్పించి, వెంటనే అమలు పెడితే బాగుంటుంది. సర్వీస్ మేటర్స్ గురించి—ఆ రెండు కమిటీలవారు తొందరగా కూర్చుని ఒకటి రెండు మాసాల్లో కమిటీలవారు తొందరగా కూర్చుని ఒకటి రెండు మాసాల్లో పరిష్కరించి, తమ డెసిషన్స్ ఇస్తే—ప్రభుత్వం వాటిని వెంటనే ఇంప్లిమెంట్ చేసి ఒక మంచి వాతావరణం సృష్టించాలి, ఈ రాష్ట్రాన్ని దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటే, ఖచ్చితమైన కొన్ని పద్ధతుల ద్వారా మనం పోవాలని మనవిచేస్తూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు :—అధ్యక్ష, సంజీవరెడ్డిగారు మంత్రి కాకముందు ముఖ్యమంత్రిగారు రాజీనామా ఇవ్వాలని స్టేటుమెంట్ ఇచ్చారు. దానిని గురించి వారు ఏమి చెబుతారు?

శ్రీ జి. సంజీవరెడ్డి :—ఆ విధంగా చెప్పినట్లు నాది ఒక్క స్టేట్‌మెంట్ చూపించమనండి నేను ఒప్పుకొంటాను.

శ్రీ కె ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :—సంజీవరెడ్డిగారు క్రిందటి అసెంబ్లీలో ఉపన్యాసం చేశారు అది మన ప్రొసీడింగ్స్‌లో రికార్డులో ఉంది. ఇది కాంట్రాక్ట్ మేరేజ్: కండిషన్స్ ఫుల్‌ఫిల్ కాలేదు కాబట్టి కాంట్రాక్ట్ ఫెయిల్ అవుతుంది—అని వారు మంత్రి కాకముందు చెప్పినారు.

శ్రీ జి. సంజీవరెడ్డి :—ఇదివరకు చెప్పిన ఉపన్యాసంపైన నా పాయింట్స్‌నాకు ఉన్నవి.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—మెంబర్స్ అధికారంలోకి రాకమునుపు ఒక విధంగా మాట్లాడటము, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక విధంగా మాట్లాడటము మంచిదిగా ఉండదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారికి మాట్లాడే స్వేచ్ఛ ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధికారంలోకి రాకమునుపు ఒక స్వేచ్ఛ, అధికారం వచ్చిన తర్వాత ఒక స్వేచ్ఛ ఇవ్వకూడదు.

శ్రీ జి వి. అప్పారావు (డామి) :—అధ్యక్ష, ఇంతింతై ఒకడింతయై—అయినట్లుగా యీ తెలంగాణా ఉద్యమం ఆ తారనాకలో ప్రవేశించి తారాలోకాన్ని అందుకొంది. ఇది రానురాను విశ్వరూపం దాల్చింది. అది చాలా ప్రమాదకర భరితంగా ఒక్కసారి ఆంధ్ర ప్రాంతం అంతా విజృంభించింది. ఇది హృదయ విచారకమైన విషయము. అది తలచుకొంటే చాలా దుఃఖం వస్తుంది. అందులో ముఖ్యంగా ఎవరికి? దేశ స్వతంత్ర సముపార్జన కోసం ప్రాణాలు అర్పించినటువంటి త్యాగాలు చేసినటువంటి రక్తం కార్చినటువంటి వీరులు ఇంకా బ్రతికి ఉన్నారు. వారికి మాత్రం చాలా కష్టంగా ఉంటుంది, బాధగా ఉంటుంది, చిన్నతనంగా ఉంటుంది. ఈ ఉద్యమం దేశంలో విజృంభించి అనేక ప్రాణాలను పొట్టపెట్టుకొంది. అనేక ఆస్తులు దోపిడి చేసింది. అనేక సజీవ దహనాలకు దారితీసింది. విశాలాంధ్ర

ప్రారంభం సందర్భంలో—దేశం పాడిపంటలతో, పైరు పచ్చలతో, పుష్పనికుంజములతో విశాలాంధ్ర నర్థిల్లాలని, వికసించాలని ఎంతగానో ఆశించాము అనేకమంది వక్తలు వేత్తలు దానికోసం తీవ్రమైన కృషిచేసినారు. వారి ఉద్దేశ్యంలో పొరపొటు వీమీలేదు. కలిసిఉంటే బలిసిపోతాం. విడిపోతాం-అని వారు అంటున్నారు. నిజమే అయితే కలిసి ఉండి మనం దేశంలో ఒక ఉత్తేజకరమైన శక్తిని సాధించేదాని కోసం నిర్విరామంగా నిరంతరంగా కృషిచేస్తున్నామని అంటున్నారు. ఒక ప్రక్క యీ రకంగా దేశపు రోగమనానికి కృషి సాగిపోతుంటే ఇంకోవంక ఎక్కడికీ పురోగమనం, నరకమునకా, నాకమునకా— అని ప్రశ్న ఉత్పన్నం అవుతున్నది. నకనకలాడే పొట్టలతో, కుషింకించిన శరీరాలతో జీర్ణించిన వస్త్రాలతో, శిధిలమైన గృహాలతో ఒకప్రక్కన తెలంగాణ ప్రజానీకం ప్రత్యక్షం అవుతుంది. ఇట్లాంటి సందర్భంలో ఈ పురోగమనం నాకమునకా, నరకమునకా అని ఒకప్రశ్న ఉత్పన్నం అయింది. దీనిలో ఈ ఏకంగా మనస్సులకు కొన్ని విబేధాలు ఉత్పన్నం అయినాయి. అవి రాజకీయ శక్తులు అనండి లేదంటే స్వార్థపరమైన వ్యక్తుల తాలూకు భావాలు అనండి. ఏదో రకంగా మొత్తం మీద తగులుకొన్నది, ఇది ఉపయోగపడ్డది. ఈ కార్చిచ్చు ఉపయోగపడ్డ పిమ్మట దీనిని గురించి చేసేది లేక అవకాశం లేక చేతగాక నిస్సహాయ స్థితిలో ప్రభుత్వం 8 మాసాలుగా స్తంభించిపోయింది ఇది నిజంగా దోమల దండుతో గజరాజు పోరులాగా అయిపోయింది. ఈ సందర్భంలో ముఖ్యమంత్రిగారి పాత్ర చాల హృదయవిదారకమైనది. ఆ నాడు మకరి కరి ఈ రెండింటి యుద్ధం ఏ రకంగా జరిగిందో యివ్వాళ ముఖ్యమంత్రిగారి పాత్రకూడ ఆ రకంగా తయారు అయింది. అప్పుడు గజరాజు రావే ఈశ్వరా, కావవే వరదా అని ప్రార్థించాడు. ఈ నాడు ఈ రాజు అమ్మా, రమ్మా ఇందిరమ్మా అని ప్రార్థిస్తున్నాడు. ఈ రకంగా ఈ యుద్ధం సాగిపోతున్నది. ముఖ్యంగా ఒక విషయం మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి మనవి చేయదలచుకొన్నాను ఆయన పరిస్థితిచూస్తే చాల జాలికలుగుతుంది. ఒక ప్రక్కన తెగతెంపులు చేయాలని వారు అంటున్నారు. ఇంకో ప్రక్కన విశాకులు యిచ్చేయమని వీరు అంటున్నారు. మధ్యన వారికెందుకండి ఈ బ్రహ్మముడులు అని నేను అంటున్నాను ఎందుకు ఈ బాధంతా పడుతున్నారో నాకు జాలి కలుగుతున్నది. ఒకే జాతి, ఒకేకట్టు, ఒకే బొట్టు, ఒకేభావం భాషతో ఉన్నవారంతా ఐక్యత సాధించుకోవాలని ఒక ప్రక్కన ఆర్యు చేస్తున్నారు. నిజమే, కాని మనకు అట్లా ఉన్నదా అని సందేహం ఉత్పన్నం అవుతున్నది. మనం మద్రాసునుంచి బైలుదేరి యిక్కడికి వచ్చినాము. మద్రాసునుంచి మనం బయలుదేరి వచ్చినప్పుడు ఎంత హుందాగా వచ్చినాము, ఎంత హుందాగా మనలమ పంపినారు అది తలచుకుంటే చాల సిగ్గు పడాలేమోనని బాధకలుగుతూ యున్నది. సోదరులు వారి తాలూకు ఆస్తిపాస్తులు పంచుకొని ఏ రకంగా వచ్చినారో ఆ రకంగా మనం వచ్చినాము. సులువుగా ఒక్కక్షణంలో బయలుదేరి వచ్చినాము. మా ఊరిలో ఒక లక్షాధికారి ఉన్నాడు. ఆయన చచ్చిపోయిన తరువాత ఆయన పిల్లలు యిద్దరు వాటాలు వేసుకోవాలని తగువులు పడ్డారు. రెండు మేడలు ఉన్నాయి. చెరి ఒకటి పంచుకొన్నారు. తరువాత 50 ఎకరాల భూమి పంచుకొన్నారు. అన్నీ పాపం లక్షణంగా తగువు తెగిపోయింది. రెండు రోళ్లు ఉన్నాయి రోలు పంచుకొన్నారు. రోకలి ఒకటే ఉన్నది. అక్కడ

వచ్చినది లగపు. రోకలి ఎట్లా పంచుకోవాలనేది బాధకలిగింది. పెద్దలందరిని పిలిచారు. రోకలి పంచకం జరిగితీరాలి అన్నారు. చెరోముక్క చేసుకోండి అన్నారు చేరోముక్క చేసుకుంటే పొన్ను ఒకరికి, కొట్టు ఒకరికి వస్తుంది అది లాభం లేదు సరిగా రావాలని అన్నారు, అక్కడనుంచి కోర్టుకు వెళారు. ఆ తరువాత హైకోర్టుకు వెళ్లారు సుప్రీమ్ కోర్టుకు వెళ్లారు. అక్కడికి వెళ్లేటప్పటికి ఉన్న ఆస్తి అంతా కారిపోయింది అక్కడికివెళ్లిన తరువాత రెండు తిన్నగా నిలువుగా పంచుకొందాము అన్నారు. ఎవరికి పనికిరాకుండాపోయింది. విశాలాంధ్ర చివరికి ఈ రకంగా భగ్నం అవబోతున్నందుకు చాల బాధపడవలసివస్తున్నది. ఒక విషయం మాత్రం మనం ఊహించుకోవాలి. ప్రత్యేక తెలంగాణ కావాలి అనే వాదన, అదేమీ అర్ధ రహితం కాదు. అది అనివార్యమైన పరిస్థితి తప్పనిసరి. ఇవ్వాళ కాకపోతే రేపు అయినా తప్పదు. ఎంత వేగం మనం యిది వదలించుకుంటే అంత శ్రేయస్కరం అని మనవి చేస్తున్నాను. అటు ఆంధ్రులకైనా కూడా శ్రేయస్కరం. మనలో ఉన్న సుహృద్భావాన్ని పెంచుకోడానికి కూడ శ్రేయస్కరం. దేపు పొర్చిన మళ్లీ సోదరులుగా కలిసి ఉండడానికి, చాల సౌమ్యంగా ఉంటామని మనవిచేస్తున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారు దిలే చేసేలాగా ఉంటే ఆంధ్రులకు తీరనటువంటి, తరగనటువంటి అపచారం చేసిన వారు అవుతారేమోనని నేను బాధపడుతున్నాను. 12 సంవత్సరాలు అయింది. ఇంత కాలం ఆంధ్ర జిల్లాలకు మీరు చేసిన పని ఏమిటి, ఆ జిల్లాల అభివృద్ధికి మీరు చేసిన పని ఏమిటి ? విశాఖపట్టణంలో పిచ్చాసుపత్రి పెట్టాము గాదా అంటారు ఒకసారి గోపాలరెడ్డిగారు అలాగే అన్నారు ఎవరో ప్రశ్నవేస్తే మీ విశాఖపట్టణంలో పిచ్చి ఆసుపత్రి ఉన్నదిగదా అని చెప్పారు అక్కడ సహజంగా, తప్పనిసరిగా వచ్చి నటువంటి అభివృద్ధి లప్పించి ప్రత్యేకించి ప్రభుత్వం చేసిన అభివృద్ధి విశాఖపట్టణం నుంచి చిత్తూరువరకు ఒకటి చూపగలరా ఈ 12 సంవత్సరాలలో ? ఎక్కడా చూప లేరు. వారికి అయినా తృప్తి ఉన్నదా ? వారికి తృప్తిలేదు పోసి వీరికి తృప్తి ఉన్నదా ? వీరికి తృప్తిలేదు. వారిని సుఖపెట్టండి, ఆంధ్రులను సుఖపడనివ్వండి ఎందుకు ఈ బాధ అంతా అని అడుగుతున్నాను దీనికి యిది ఒక్కటే సొల్యూషన్. మనం మంచిగా విడిపోవడం, స్నేహితులుగా విడిపోవడం చాల ఉత్తమోత్తమేమోనని నేను అనుకుంటున్నాను లేనిపోనిరచ్చకు రాకుండా, యింకా ఈ ఉద్యమం తీవ్రతరం కాకుండా, యింకా మనం ఎక్కువ బాధపడి పోకుండా తక్షణం స్నేహితులుగా సోదరులుగా విడిపోవడమే చాల శ్రేయస్కరమని నేను అనుకుంటున్నాను. ఇవ్వాళ ఏదో ఈ ఒడిదుడుకులు దాటిపోవచ్చు. బ్రహ్మానంచరెడ్డిగారి జాతకం బాగా ఉన్నదని అనుకుంటున్నారు, ఇప్పటికి యిది మూడవపోరాటం. రెండు యుద్ధాలు గెల్చుకువచ్చారు. మూడవయుద్ధం కూడ జయించి పోతారు, ఒకటి, స్టీల్‌ప్లాంట్ ఉద్యమం ఆయన ఎదుర్కొన్నారు. రెండవది, యాన్టి హింది ఉద్యమం ఎదుర్కొన్నారు. మూడవది, తెలంగాణ ఉద్యమం. ఒకప్పుడు జరిగిపోతే జరిగిపోతుంది. మళ్ళీ ఎప్పటికైనా యిది విశ్వరూపం దాల్చక తప్పదు. బ్రహ్మానందరెడ్డిగారు పోయినందువల్ల, మరొకరు పోయినందువల్ల యిది ఆగిపోతుంది అనుకొంటే పొరపాటు. మనస్సు విరిగెనేని

మరి అంటరాదు. అదిగాక వారి తాలూకా తీరుతెన్నులు వేరు. భాష ఒకప్పుడు తెలుగు మాట్లాడవచ్చు. ఇప్పుడు మహారాష్ట్రులు ఆంధ్రులు కలిస్తే ఏరకంగా ఉంటుందో అలాగే ఉంటుంది యిచ్చుమించుగా. వారు మొట్టమొదట నుంచి ముస్లిం పరిపాలనలో ఉన్నాడు. మనం మొట్టమొదట నుంచి ఇంగ్లీషు పరిపాలనలో ఉన్నాము. మన సాంప్రదాయం వేరు. మన ఆచారం వేరు మన తీరుతెన్నులు వేరు మన భాష వేరు మన వ్యవహారం వేరు. మన రాజకీయ చైతన్యం వేరు. ఇక్కడ వీరి తాలూకు సాంప్రదాయం వేరు. వీరి ఆచారం వేరు. వీరు చాల అమాయకంగా కొన్ని వందల సంవత్సరాల నుంచి ఈ రకంగా ఉన్నారు అందుచేత వీరికి ఈ భావాలు అతకడం అంటే కష్టమే చాల కష్టమైన పని. బ్రహ్మానందరెడ్డిగారు కాదు, మరొకరు వచ్చినప్పటికీ కష్టమైన పని (Interruption) బంధుత్వాలు చేసుకోవచ్చు. తప్పు ఏమి లేదు మనం చేసుకుంటున్నాము ఆంధ్రులలోనే కాదు, యితర జాతులలో చేసుకొంటున్నాము దానివల్ల ఏమి పొరపాటు లేదు అలా చాల మంది ఉన్నారు. రాజకీయ ప్రాబల్యం కోసం, రాజకీయ శక్తి కోసం రాజకీయ విజృంభణ కోసం బలవంతంగా ఒత్తిడితీసుకువచ్చి కలిసికట్టుగా ఉంటాము అంటే మాత్రం యిసకకట్టులాగ ఉంటుందిగాని నిజంగా శక్తివంతంగా. పటుతరమైనటువంటి జాతిగా ఏర్పడడం మాత్రం చాల కష్టమైన విషయం. ఇవ్వాళ వారు ముఖ్యమంత్రిగా ఉన్నా మరొకరు వచ్చినా ఈ భావం మాత్రం ఉండకతప్పదు. ఈ సందర్భంలో ఒక విషయం మాత్రం మిగతా స్నేహితులకు మనవి చేస్తున్నాను ఒక రాజకీయ పరిష్కారాన్ని మనం చేసుకోవలసి వచ్చినప్పుడు మన తాలూకు డెమోక్రాటిక్ ప్రిన్సిపుల్స్‌ను మరచిపోవడానికి వీలు లేదు. అది అసాధారణమైన పని. అసహ్యమైన పని. అసభ్యమైన పని. డెమొక్రసిని వదలిపెట్టుకొని వ్యవహరించడం అనేది నాకు బాధ కలిగిస్తున్నది. ప్రత్యేక తెలంగాణ కావాలి అనడం నాకు సంతోషం ఉన్నది. ప్రత్యేక తెలంగాణ విడిపోవడం చాల యిష్టం ఉన్నది. తక్షణమే విడిపోవడం కూడ చాల అవసరమే. కాని ముఖ్యమంత్రిగారు పోవాలి. వారు పోవాలి. వీరు పోవాలి. ప్రెసిడెంట్ రూల్ రావాలి. యిదంతా చాల అల్లకల్లోలం, అన్ డెమోక్రాటిక్ మెథడ్. అదేమి అభిలషించవలసింది కాదు, హర్షించవలసింది కాదు అటుపైపు నుంచి కొంతమంది స్నేహితులు మాట్లాడుతున్నారు. ఎంతవరకు వారిని విశ్వసించడం ? ప్రజలు గాని, మేముగాని, మీరుగాని వారిని ఎంతవరకు విశ్వసించడం ? ప్రత్యేక తెలంగాణా కావాలి అన్నారు. రేపు ఓటింగ్ వస్తే మాకంటే ముందే మీరే చేతులు ఎత్తేస్తారే. మీకు దీనివలన ఏమి ప్రయోజనం ? ముఖ్యమంత్రిగారు మారవలయుననే వుద్దేశమే గనుక మీకు వుంటే, హృదయపూర్వకంగా, త్రికరణశుద్ధిగా, మనస్ఫూర్తిగా మీకు ఆ వుద్దేశమే గనుక వుంటే రండి, మాతో కలవండి, గవర్నమెంటును పడగొట్టండి తరువాత గవర్నమెంటును ఫార్మ్ చేసుకోండి, తెలంగాణాను తీసుకొండి దానికి మీరెందుకు సాహసించరు ? అందర్నీ బాధపెట్టి, ముఖ్యమంత్రిగారిని యింటికి పంపించేసి మామటుకు మేము మూటాముల్లె కట్టుకొని యింటికి వెళ్ళిపోతే మీరు యిక్కడ ఏమి చేద్దామనుకుంటున్నారో నాకు తెలియడం లేదు. అది మార్గం కాదు, అది పరిష్కారం కాదు ; ఈ రకంగా డెమొక్రటిక్ ప్రిన్సిపుల్స్ తప్పి పోయి, నేల విడిచి సాము చెయ్యగూడదు. నేను మనవిజేసేదేమంటే —మనకొక ఆయుధం వుంది;

మంచికొక పరిష్కార మార్గం వుంది, మనకు పూజ్యులు, గురుదేవులు మహాత్మా గాంధీ అందించారు ; శాంతియుతంగా, ధర్మబద్ధంగా, రాజకీయ సిద్ధాంతాలకు అనుకూలంగా మనం ఏ వ్యవహారాన్నయినా పరిష్కారం చేసుకోవడానికి అవకాశం వుంది ఈ సందర్భంలో నేను ఒకటి అడుగుతున్నాను—బ్రహ్మానందరెడ్డిగారు చేశారు ; బ్రహ్మానందరెడ్డిగారు చేశారు అంటున్నారు, ఏ మిటి, యింతకుముందువున్న మంత్రులను, ముఖ్యమంత్రులను ఎందుకు మర్చిపోతున్నారు మీరు ? ఇవివరకు వున్న సంజీవరెడ్డిగారి హైములోను, సంజీవయ్యగారి హైములోను ఎందుకు యిదంతా మరచిపోయారు ? వరుసగా మీకు అన్యాయాలు జరుగుతూనే వున్నాయిగదా. తెలంగాణా అభివృద్ధి కొరకు కృషి నిష్ప్రయోజనమైందిగదా. ఇంత కాలంగా జరుగుతూవున్న దీనికి బాధ్యులు ఎవరు ? ఇందాక మన మిత్రులు చెప్పినట్లుగా కాంగ్రెసు ప్రభుత్వం బాధ్యులు కాంగ్రెసు తాలూకు తీరుతెన్నులు కాంగ్రెసు తాలూకు పాలసీ, కాంగ్రెసు తాలూకు వ్యవహారం, రాజకీయ చాతురతే దీనికంతటికీ కారణమని యీనాడైనా గుర్తించి, మీరు ఎందుకు కాంగ్రెసును వదలిపెట్టరు ? దీనినిబట్టి యింటలో లోపాయికారీగా మీకేదో వున్నదని మేము అనుకోవాలి. అందుచేత, మిమ్ములను బల రచాలో, లేక వేరు చేయాలో మాకు కూడా అర్థం కావడం లేదు ఈ సందర్భంలో మీరు రాజకీయంగా ఒక స్టెప్ తీసుకుని, దానిని కరెక్ట్ మెథడ్‌లో వుపయోగించుకుని తద్వారా మీ రాజకీయ పరిష్కారం కొరకు కృషి చేయడం చాలా ఉచితం, ధర్మం ; న్యాయం, సబబు అని మీకు సునవిజేస్తున్నాను. ఈ మార్గంలో మీరు పయనించడానికి నిశ్చయించుకున్నట్లయితే మీతో చేతులు కలపడానికి మేము సిద్ధంగా వున్నాం. మేము మిమ్ములను ఆహ్వానిస్తున్నాం ; మీరు దయచేసి రండి, మాతో కలియండి మీరూ, మేమూ కలిసి కూస్తీ పడదాం వాటితో. ఇప్పుడు తెలంగాణా సాధించుకోవచ్చు. ఈ ఆఫర్‌ను మీరు పోనిచ్చుకోకండి ; అందుచేత, యీ ప్రత్యేక తెలంగాణా కొరకు మీరు ప్రయత్నం చేసేటప్పుడు, తప్పనిసరిగా మా తాలూకు ఆహ్వానాన్ని, మీరు మన్నించి, మా తాలూకు సహాయాన్ని ఒప్పుకుని మాతో కలియడానికి, యీ ప్రభుత్వం తాలూకు మంచి చెడలను తేల్చుకొనడానికి ముందుకు రమ్మనమని మరొకసారి ఆహ్వానిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Speaker in the Chair)

Mr. Speaker :—I do not know what time you are taking Today we have about 3 hour and tomorrow we will be left with another 1½ hours Every Member is taking 20 minutes or 30 minutes and in that way not even four days will be enough to finish. So, I would request the Members to be brief as far as possible and to the point. Now, your time is 15 minutes.

శ్రీ జి. లచ్చన్న :—తమరు సెలవిచ్చినట్లుగా ప్రతి మెంబరుకు మాటాడడానికి పదిహేను, ఇరవై నిమిషాలకు తక్కువ పట్టడంలేదు. అందువలన మరొక పూట దీనికొరకు పెంచడానికి ఆలోచించవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—ఒక పూటకాదు, రెండు పూటలు మాట్లాడండి, కాని డిమాండ్సుపై డిస్కషన్ మానుకోండి. నాకు అబ్జక్షన్ లేదు. మీరు ఒక టైము ఫిక్స్ చేశారు, దానిప్రకారమే వెళ్ళండి.

శ్రీ కె యస్ నారాయణ :—నాదొక చిన్న సూచన ప్రతిపార్టీ తెలంగాణా విషయం శాసన సభలో వస్తున్నది. ఎప్పుడైనా మనం డిస్కస్ చేస్తే బాగుంటుంది, మూడు రోజులుగాని, నాలుగు రోజులుగాని కావాలన్నా నేను యిస్తాను అని మీరు చెలవిచ్చారు.

మిస్టర్ స్పీకర్ —దయచేసి వినండి. బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో అందరు స్నేహితులూ సంప్రదించి ఒక నిర్ణయం తీసుకున్నారు; ఆ నిర్ణయం ప్రకారంగా పెద్దలందరూ కలసి, మీలో ఎవరెవరు మాట్లాడవలయునో, టైము ఫిక్స్‌చేసి, ఆర్డర్ ఫిక్స్‌చేసి యిచ్చారు. ఆ ఆర్డర్ ప్రకారమే పొమ్మని నేను కోరుతున్నాను

శ్రీ కె యస్ నారాయణ —సమయం సరిపోదు, రేపు సాయంత్రం కూర్చోవడానికికూడా ఏర్పాటు చేయండి; లేకపోతే బడ్జెట్ పాస్‌చేసిన తరువాత ఒక దినం విక్‌స్టాన్డ్ కూర్చునే ఏర్పాటయినా చేయండి.

మిస్టర్ స్పీకర్ .—బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయించిన ప్రకారంగా పొమ్మని కోరుతున్నాను. It is decided in the Business Advisory Committee I cannot help it.

శ్రీ జి శివయ్య :—ఆన్ ఎ పాయింట్ ఆఫ్ ఆర్డర్, సర్. ఇప్పుడే అప్పారావుగారు ఇన్‌వైట్ చేశారు—వారిని ఫ్లోర్ క్రాస్‌చేసి, యిటువచ్చి కూర్చోమని ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు యిటువచ్చి కూర్చున్నారు —వారి సలహా వినే ఆ విధంగా చేశారా ?

మిస్టర్ స్పీకర్ :— లచ్చన్నగారిని యిటుపంపిస్తే సరిపోతుందిగదా.

(నవ్వులు)

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు —అధ్యక్ష, ఇది మన రాష్ట్ర భవిష్యత్తుకు సంబంధించిన సమస్య అలాంటి సందర్భాలలో, గత సంవత్సరాలలో కొన్ని డిమాండ్సు గిలెటిన్ చేసిన సమయాలున్నాయి. తమకు వేరుగా మనవిజేయవలసిన అవసరం లేదు ఈ చర్చలలో అనేక నూతన విషయాలు పుత్పన్నం అవుతున్నాయి. ప్రొద్దున వాతావరణం ఒక విధంగా వున్నది; యీ పూట మరొక ధోరణిలో వున్నది; రేపు ఎట్లా వుంటున్నదో చెప్పలేము. ప్రధానమైన యీ సమస్యకు ఒక పరిష్కారం వెతకడంకోసం .. ...

మిస్టర్ స్పీకర్ .—బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయం ప్రకారం అందరూ కూడా నడచుకుంటే బాగుంటుందని చెబుతున్నాను.

Dr. T. V S. Chalapathi Rao :—I am appealing through you to the Leader of the House to reconsider the decision of the Business Advisory Committee and extend the time.

Mr. Speaker :—I am only telling the House that in view of the problem, i they are prepared to allot one or two days I have no objection. It is for the House to decide.

శ్రీ బి. నరసింహారెడ్డి (కొల్లాపురం) :—ఇంతవరకూ జరిగిన చరిత్రను బట్టి చూస్తే రేపు ఒకటిన్నరవరకు టైము సరిపోదు. అందుచేత, టైము ఎక్స్‌టెండ్ చేయాలి. ఇది ముఖ్యమైన సమస్య సమయం పరిమితం చేయడం బాగుండలేదు. మొదట నిర్ణయించినప్రకారంగా అంటున్నారు మీరు. కాని, పార్టీ లీడర్సు మీటింగు అని బిజినెస్ అడ్వయిజరీ మీటింగు అందులో సబ్‌మెర్జ్ అయి యిది జరిగింది. దాని తప్పుమీది అనడం లేదు. హౌస్‌లోనే వుండవచ్చు; అసలు సమస్య చర్చకు రాకుండానే వుండాలి. వస్తే దానిని సమగ్రంగా చర్చించాలి. సమయాన్ని ఎక్స్‌టెండ్ చేయవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ :—రేపు సాయంత్రం నాలుగు గంటలకు కూర్చుని ....

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—రేపు సాయంత్రం నాకు సాధ్యంకాదు రేపు నాకు ఎంగేజ్‌మెంట్సు వున్నాయి. 29, 30 తేదీలో నాకు అభ్యంతరం లేదు. ఇది ముఖ్యమైన విషయమే, ఎవరూ కాదనరు, గౌరవ సభ్యులందరూ మాట్లాడవలసినదే. రేపు ఉదయం నాలుగు గంటల సమయం వుంటుంది; కావాలంటే 29 న కొన్ని గంటలు దొడుకులాయి, మాట్లాడుకోవచ్చు రేపు సాయంత్రం మాత్రం నాకు సాధ్యం కాదు

మిస్టర్ స్పీకర్ :—రేపు సాయంత్రం మామూలుగా డిమాండు వుంటుంది. ఎల్లుండి ఉదయం దీనిమీద కొంత మంది సభ్యులు మాట్లాడవచ్చును. తరువాత ముఖ్యమంత్రిగారి రిప్లయి, తరువాత వీరు క్లోజ్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె రాజమల్లు (చిన్నూరు) :—అధ్యక్ష, నేను ఏమో మాట్లాడదామనుకున్నాను కాని సంజీవరెడ్డిగారు మాట్లాడిన తరువాత కాస్త డిస్ట్రక్షన్సు జరిగింది. సంజీవరెడ్డిగారు మంత్రి కానప్పుడు వారు మాట్లాడిన భాషణ నేను విన్నాను, మంత్రి అయిన తరువాత చేసిన భాషణకూడా విన్నాను. మంత్రి కానప్పుడు, మంత్రి అయిన తరువాత చేసిన భాషణలో తారతమ్యం, భేదం వుండడం అటుంచి రెండవవైపు వారే అసలు యీ ఉద్యమం ఎందుకు పచ్చింది, ఎవరు దీనికి కారకులు, యీ కారణాలు ఏమిటి, తెలంగాణా ఆడుగుతున్నారా లేక ముఖ్యమంత్రిగారు వెళ్లిపోవాలని అడుగుతున్నారా, లేక ప్రశిడెంటు రూల్ కావాలని అడుగుతున్నారా అని యీ మూడు ప్రశ్నలు వేయడం జరిగింది. నిజంగా దిక్కుమాలిన ప్రజలు, రాజకీయ చైతన్యం లేని ప్రజలు కావడంవల్ల యీ నాయకులు ఎట్లా మాట్లాడితే అట్లా, ఎట్లా యిష్టంవస్తే అట్లా మాట్లాడుతుంటే చలామణీ అయిపోతోంది కాని ప్రపంచంలో ఏ మూల అయినా, ఎక్కడయినా, ఏ దేశంలో అయినా ఇంట ఒకమాట, బయట ఒకమాట, అధికారంలో వున్నప్పుడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒకమాట మాట్లాడితే వారిని చీల్చి చెండాడేవారు, ముక్కలు ముక్కలు చేసేవారు ఇటువంటివారిని. కాని, దురదృష్టం యిట్లా సాగిపోతున్నాయి—పరిస్థితులు. మనం యిష్టంవచ్చినట్లు సాగించుకుంటున్నాము, సాగిపోతోంది. కాని ప్రజలలో కాస్తో, కూస్తో ప్రజలలో ఒక విధమైన చైతన్యం రానేవచ్చింది. ఆ వచ్చిన చైతన్యం యీ నాడు కాకపోయినా రేపైనా సరైన పద్ధతిలో అమలులో వుంటుంది. ఇటువంటి అవకాశవాదులు గాని, అవకతవకగా మాట్లాడే

వారికిగాని, ప్రజల ఓటు తీసుకొని ప్రజల ఆకాంక్షానికి భిన్నంగా వెళ్ళేవారికి బుద్ధిపారాలు చెప్పే రోజులుకూడా రాబోతున్నాయి అపొజిషనువారు ఇవంతా కాంగ్రెసులోని కలహాలు, వారు చేసుకున్న పొరపాట్లే అంటున్నారు. కాని అంతే పెద్ద మొత్తంలో అపొజిషనువారి బాధ్యతకూడా దీనికి వున్నదని మనవిచేస్తున్నాను. పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ ఆనే ఒక్క బాడీకే తెలంగాణా నిధులు తెలంగాణా ప్రజలకు ఖర్చు పెట్టవలసిన డబ్బు ఖర్చు పెట్టబడకుండా లాప్సెస్ జరిగితే—ఆ పబ్లిక్ అక్కౌంట్సు కమిటీకే తెలుస్తుంది కాని యింకే బాడీకి తెలియదు

శ్రీ జి. లచ్చన్న :—ఒక సబ్మిషన్, సర్.. ...

శ్రీ కె. రాజమల్లు :—అందరూ మాట్లాడుతుంటే నేను ఎంతో ఓపికతో విన్నాను. ఎవరినీ నేనేమీ నిందించడంలేదు నన్ను ఫినిష్ చేయనీయండి.

శ్రీ జి లచ్చన్న :—పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ విషయం ఒకటి మనవి చేయాలి. ఆడిట్ అబ్జక్షన్సు చర్చించడం, దానితోనే దానికాలం పూర్తికావడం జరుగుతున్నది ఇంతవరకూ ఇతరత్రా ఏదైనా ఎవరైనా సభ్యులు రిపోర్టు పంపించితే దానిమీద అడిగి, పరిశీలన చేయడానికి అవకాశం వుంటుంది. సాధారణంగా జరిగే పద్ధతి ఇది అని మనవిచేస్తున్నాను

శ్రీ కె. రాజమల్లు :—పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ—ఆ బాడీ ఒక్కదానికే తెలంగాణాకు కేటాయించిన నిధులు ఏ మేరకు ఖర్చు అయినాయి, ఖర్చుకాకపోతే ఎందుకు ఖర్చుకాలేదనేది తెలియడం నిజం. ఆ పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ చైర్మనులుగా మొదటినుంచీ ఆంధ్రప్రాంతం నుంచి వచ్చినవారే—ఏ పార్టీకి చెందిన వారైనా—ఎక్కువగా కమ్యూనిస్టుపార్టివారు వుండడం జరిగింది. పబ్లిక్ అక్కౌంట్సు కమిటీ గురించి మేముచూచే సందర్భాలు వచ్చాయి. ఖర్చుపెట్టడం జరగలేదు, ఎందుకు జరగలేదన్న పాపాన ఎవ్వరూ మాట్లాడడం జరగలేదు. దీనిని గురించి నేను ఎక్కువ ఉపన్యాసం చెప్పదలచుకోలేదు. కాంగ్రెసు పార్టివాటిలోని కలహాలు, వారిదే జిమ్మేదారీ, వారే దీనికి బాధ్యులు, మేము ఎవ్వరమూ కామని చెబుతున్నారు కాబట్టి అపొజిషను వారుకూడా బాధ్యులే. You are also equally responsible for everything. తరువాత, ఆంధ్రప్రదేశ రాష్ట్రం ఏర్పడినప్పటినుంచీకూడా ఆంధ్ర ప్రాంతంనుంచి వచ్చినవారే ఇక్కడ నాయకులుగా వుండడం మనందరికీ తెలుసును. బ్రహ్మానందరెడ్డిగారు మొన్నటి ఎలక్షనుల ముందు, ఆ తరువాత యీ రాష్ట్రానికి మంచి కీర్తి, పేరు సంపాదించారు. ఒకప్పుడు నేను గర్వించడమే కాదు, చాలా సంతోషించిన రోజులుకూడా లేకపోలేదు. ఆయన సంపాదించుకున్న కీర్తి, పేరు ప్రతిష్టలు మొత్తం మనరాష్ట్రానికే అని నేను అనుకునేవాడను అది మొత్తం ప్రజలసొత్తు, కేవలం ఆయనదేకాదు అనుకున్నాను. కాని గడచిన రోజుల్లో మాకు ఏమి చూపించాయంటే ఇది యీ రాష్ట్రానికి సంపాదించి పెట్టిన పేరుప్రతిష్టలే కాని ఇవన్నీ ఆయన స్వయంగానే ఉపయోగించుకోవడం జరిగిందని. ఆయన వ్యక్తిగతంగానే ఉపయోగించుకోవడం జరిగింది. నాకు ఎప్పుడూ, ఎటువంటి అసూయగాని, రాజకీయంగాకాని, వేరే కారణాలవల్లకాని వ్యతిరేకత లేకుండా ముఖ్యంగా అందరికీ

తెలుసు. దురదృష్టవశాత్తు యీనాడు యీ సమస్యమీద మాట్లాడేటప్పుడు ముఖ్యంగా దీనికి వారే ముఖ్యులుగా విమర్శించబడటం చూచి నేను సంతోషించడం లేదు అయితే, తెలంగాణా ప్రజలకు జరిగిన అన్యాయాల గురించి ఎన్నిసార్లు ఎన్నిమాటలు చెప్పారో, ఎన్ని కమిటీలు వేశారో, ఆ కమిటీల ఫలితం, వారు చెప్పినమాటల ఫలితం యీనాటివరకు ఏమీ కాని విషయం మనందరికీ తెలిసిన విషయమే. ఈ పోరాటం ఉభయప్రాంతాలకు సంబంధించిన ప్రజలకు,— తెలంగాణా ప్రజలకు, ఆంధ్ర ప్రజలకు ఎవరికీ ఎమీ సంబంధంలేనిది. మొదటినుంచీ ఆంధ్ర న్యాయకత్వం వుండి. యీ రాష్ట్రాన్ని వారే పరిపాలించారు కాబట్టి ఆ ఆంధ్రనాయకులకు ఒక అవకాశం యివ్వబడింది. ఈ 13 సంవత్సరాలలో ఏ అనుమానాలు, ఏ భయాలూ తెలంగాణా ప్రజలలోవుండెనో వాటిని దూరంచేసి, యీ తెలంగాణా ప్రజలను మనతో కలుపుకొని పోయి యింకా ఎక్కువ సహకారం చేసి, అనుకున్నదానికంటె, వారి డబ్బుకంటె అధనంగా కేంద్రంనుంచిగాని, ఆంధ్ర ప్రాంతంనుంచిగాని డబ్బుతెచ్చి ఖర్చుపెట్టి, మనవారివిగా చేసుకుందామనే అవకాశం వారు సద్వినియోగం చేసుకోలేదు. చేసుకోక పోవడానికి కారణం ఎమైనా కావచ్చును. కాని వారు ఎన్ని ఉపాయాలు చేసారు; ఇంత పెద్ద వ్యక్తిత్వం పెంచుకున్న వ్యక్తి. సమయం వచ్చింది. ప్రజలలో ఒక పిలుపు వచ్చింది. ప్రజలు ఒకకోరిక కోరారు. ఒక పెద్దమార్పు జరిగాలి అన్నారు. ఏదో త్యాగం చేయాలన్నప్పుడు వారు వెనుకకుపోవడం, అనేకరకాలుగా ఉపాయాలు చేయడం చాలా విచారం కలిగిస్తుంది. ఈ రోజులలో అధికారంలో ఉండడానికి ఎన్ని ఉపాయాలైనా తీసుకోవడం కాదు కావలసింది. ప్రజలకు ఎంత త్యాగం చేయగలము అనేది కావాలి, అది జరుగలేదు. అందువల్ల ఒకవైపు ఎప్పటికప్పుడు అనుమానం పెరుగుతూంటే మరొకవైపు తెలంగాణా ప్రజలపై పోలీసులు అత్యాచారం జరుపుతుంటే తెలంగాణా విద్యార్థులు చంపబడుతుంటే తెలంగాణా స్త్రీలపై అత్యాచారాలు జరుగుతుంటే చిన్నపిల్లలను కూడా తుపాకిగుండ్లకు పాలుచేస్తుంటే—ఇటువంటి పరిస్థితులలో మంత్రివర్గ విస్తరణ చేస్తాను అని ఆశపెట్టి అధికారంలోనికి తీసుకోవడం జరిగింది. అది పెద్ద అపచారం ప్రపంచంలో ఏ డెమెక్రాటిక్ దేశంలోనైనా ఎక్కడైనా చిన్న ఇన్‌సిడెంటు జరిగితే ప్రజలనుంచి ఏ మూలనుంచి ఐనా వాయిస్ వస్తే అక్కడ ఉన్న ప్రభుత్వం కాని మంత్రులుగాని రాజీనామా పెట్టి వెళ్ళిపోతారు. కొద్దిరోజుల క్రితం ఇంగ్లండులో మంత్రిగారి కారును తీసుకుని ఎవరో తన స్నేహితుని ఇంటికి వెడుతుంటే కుక్క అడ్డంవచ్చి చచ్చిపోయింది. కుక్క చచ్చిపోయినందుకు మంత్రి రాజీనామా చేసాడు. ఇక్కడ 30 మంది విద్యార్థులు చచ్చిపోయారు. చచ్చిపోతే వీరు మంత్రి పదవులకు గద్దె ఎక్కడానికి తహతహలాడడం చూస్తుంటే ఐ పిటీ దెమ్ ప్రజల వాయిస్ ఏ మాత్రం గౌరవంలేకుండా పోయింది. మీకు ధైర్యం ఉంటే ప్రజాసభలో వారంది గ్రామాలలో చొరబడి మీరుచేసేది పోరపాటు, మేము చేస్తామని చెప్పండి. అట్లా ఏ మాత్రం వెళ్లలేదు. చెప్పలేదు చెబుతారు వెడుతున్నామని. వెనుకముందు రెండు ట్రక్కులు పోలీసులు పెట్టుకుని వెళ్లడంకాదు. ఈ రోజు తెలంగాణాలో మాకు నాయకత్వం వహించే వారున్నారు 10 నెలలుగా మేము అవస్థ పడుతుంటే—వి. బి. రాజుగారు హిందూదేశంలో అన్నాడు. నేనంటాను— ప్రపంచంలో ఎక్కడైనా 10 నెలలుగా విద్యార్థులు విద్యాసంస్థలకు పోకపోవడం

ఎక్కడైనా ఉందా అంటే లేదు ప్రపంచంలో ఎక్కడాలేదు. ఇంత పెద్ద సంఘటన జరిగితే మన మంత్రులు ఈ మాదిరి ప్రవర్తించడం నాకు చాలా విచారం కలిగించింది. రెండు విషయాలు—పార్టీ మీటింగ్‌లో జి సంజీవరెడ్డిగారే చెప్పారు త్యాగంచేయడం విషయమై ఇంకా కొంతమంది మిత్రులు వారికి చెప్పడం జరిగింది. చెప్పినప్పుడు చక్కగానే రిసీవ్ చేసుకున్నారు. వారికి కోపంరాలేదు. నాకు తెలుసు. ఆలోచిస్తానని అన్నారు. తరువాత వారికి అభిప్రాయం మారింది ఆది జరిగిఉంటే పరిస్థితులు ఇంత దారుణంగా తయారై ఇంతమంది ప్రాణాలుపోయి ఇంత నష్టంజరిగి ఇంతగా బిజినెస్‌కు నష్టం జరిగి ఉండేదికాదు ఒకటి వారు త్యాగం చేయలేదు రెండవది. తెలంగాణా నుంచి వచ్చిన వారు లొందరపడి మంత్రిపదవికే చాలా ప్రాముఖ్యత ఉందని ప్రజాభీష్టానికి ఏ మాత్రం గౌరవంలేదని చూపించడం జరిగింది. ఇప్పటికైనా పరిస్థితులు బాగుపడాలంటే ఇదే మార్గం. ఎవరో పదవినుంచి దిగిపోతే ఎవరికో పదవి దొరకుతుందని కాదు. పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఇప్పుడు ఏమిచేస్తే బాగుంటుంది అని ఆలోచించాలి. మనకు కాస్తోకూస్తో త్యాగంచేసే స్థోమతులేదని అనిపించుకోవడం ఆంధ్రదేశంలో చెప్పుకోవలసిన విషయం కాదు. ఆంధ్రప్రదేశ్ రెండు ముక్కలైనప్పటికి ఆ బాధ్యత నేను ఆంధ్ర నాయకత్వం మీదనే వేస్తాను కాని తెలంగాణాప్రజలు మాత్రం బాధ్యులుకారు. నా బోటివారు నూరేళ్ళు తెలంగాణా తప్ప గత్యంతరంలేదని అన్నప్పటికి తెలంగాణా ప్రజలు, వారి ప్రతినిధులు ఐనా చూద్దాం ఒక ఛాన్సు ఇచ్చి అనే భావంకూడా ఉంది. ఇంతమంది పెద్దలు చాలా త్యాగంచేసి కష్టపడి తెలుగు వారందరిని ఒకచోటకు రావాలని చేసిన ప్రయత్నం ఇప్పుడున్న ఆంధ్ర నాయకత్వం అనిపించుకోవడం సరియైనదికాదు. మంచికికాదు. అందుగురించి నాయకత్వంలో మార్పు రావాలి ప్రశిడెంటు రూలు రావాలి. తరువాత రౌండుటేబిలు సమావేశం జరిపి పరిస్థితులు అక్కడ మాట్లాడుకుని ఏదైనా అంకాశం తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి).—అధ్యక్ష, తొమ్మిది నెలలుగా జరుగుతున్న ఉద్యమం గురించి మాట్లాడడానికి ఎదో పది నిముషాలు ఇరవై నిముషాలు ఇస్తే సరిపోదు ప్రతి ఒక్కరు మాట్లాడాలి అనుకుంటున్నారు తొమ్మిది నెలలుగా ఈ ఉద్యమం సాగుతున్నదంటే సాగనిచ్చిన వారెవరు? ఉద్యమం ప్రారంభమైనప్పటినుంచి ముఖ్యమంత్రిగారు కాని మిగతా మంత్రులు గాని ఏమి చేసారని అడుగుతున్నాను. పిల్లలఉద్యమం అంటున్నారు కదా. వారిని పిలిచి నచ్చచెప్పి మీ కోరికలు ఏమిటి అని అడిగారా—అడుగలేదు. కనివిని ఎరుగని ఉద్యమం ప్రారంభమై తొమ్మిది నెలలైనా ఇంకా సాగనిస్తున్నారంటే కారకులు ఎవరు? ఈ తొమ్మిది నెలలలో చచ్చిన వారు 350 మంది. అందులో 18 మంది లారీ చార్జివల్ల చచ్చిన వారున్నారు. 70 వేల మంది ప్రజలు అరెస్టు ఐనారు అందులో 7 వేల మంది స్త్రీలు. పి. డి. అక్టు క్రింద 300 మందిని అరెస్టు చేసారు. అరెస్టు చేసిన వారిలో నాయకులను గట్టిగా పని చేసే వారిని రాజమండ్రి పంపారు అక్కడి లేని అవస్థలు కల్పించారు తెలంగాణా జిల్లాలలో 3,266 సార్లు లారీ చార్జి చేసారు. దెబ్బలు తగిలిన వారు 20 వేలమంది. ట్రీడింగ్ ఇంజరీస్ 11,551 మందికి కలిగాయి. ఇవి పత్రికలలోని రిపోర్టుల ద్వారా

మీకు ఇస్తున్నాను. ఫార్శిక్చర్స్ బుల్లెట్ వౌండ్స్ 1,840 మందికి లగిలాయి. 1,870 సార్లు టియర్ గ్యాస్ వాడారు. తొమ్మిది జిల్లాలలోను దినం సత్యాగ్రహంలో పాల్గొన్న వారు 30-10 మంది. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో కూడా ఐదు సంవత్సరాల ఉద్యమంలో ఇంతగా జరుగలేదు. ఇందులో స్త్రీలు, పిల్లలు, పెద్దవారు అనే భేదం లేకుండా ఉద్యమం సాగించారు. అసలు ఈ తెలంగాణా ఉద్యమం ఎందుకు వచ్చింది, ఎందుకు కావలసి వచ్చింది అని ఒకసారి ఆలోచించుకుంటే మనకు ఈ లపకతవగలు, ఒకరిని ఒకరు అనుకోవడం ఉండదనుకుంటాను. ముఖ్యంగా తెలంగాణాకు అన్యాయం జరిగింది 12 సంవత్సరాల క్రితం 1956 సంవత్సరంలో ఏదయితే పెద్ద మనుష్యుల ఒప్పందం జరిగిందో దాని ప్రకారం ఏదీ కాలేదు. పంచ పాండవుల అరణ్యవాసం మాదిరి 12 సంవత్సరాలు అరణ్యవాసం ఒక సంవత్సరం అజ్ఞాతవాసంలో తెలంగాణావాసి ఉన్నారు. 12 సంవత్సరాలనుంచి కాని సని, అసలు ఏమీ కావలసి ఉన్నది? ఈనాడు 80,000 మంది పిల్లలు అన్ఎంప్లాయిమెంటులో ఉన్నారు దాంలో డాక్టర్సు, ఇంజనీర్సు, టెక్నీషియన్సు, ఎం, ఏలు, ఎం. ఎస్సీలు యింతమంది ఉండగా కూడా వారు ముల్కీస్‌గా ఉండగా కూడా పనులు దొరకకుండా ఎన్నో బాధలకు గురి అయినారు. నిజంగా స్టూడెంట్స్ ఈ మూవ్‌మెంటుని బయటకు తీసుకువచ్చారు. మేము కూడా ప్రతి ప్లైము కేబినెట్ కమిటీలో అన్యాయం జరిగింది. సర్ప్లస్ పెన్సు తెలంగాణాలో ఖర్చుపెట్టడం లేదని తీసుకువస్తే దానిపైన ముఖ్యమంత్రి గారు జనవరి 18-19 తేదీలలో మీటింగు కాల్‌ఫర్ చేసినారు. రెండు రోజులు మీటింగ్ అయినది. మరొక ఒప్పదం పైన అందరూ సంతకాలు కూడా తీసుకున్నారు. అప్పుడు ఏమి వచ్చింది? ఆంధ్రులందరిని పంపించేస్తాము. వారి స్థలంలో తెలంగాణాలో పోస్టులు కలుగ చేస్తామన్నారు. అవకాశం లేదంటే పోస్టులు క్రియేటు జేస్తామన్నారు. ఆ తరువాత చీఫ్ శక్రటరీ ఎం టి. రాజుగారు ఎన్. జి. ఓస్‌తో మీరు హైకోర్టుకు పోండి అక్కడ అన్నీ తెలుస్తవి అని ఆ విధముగా నాటకం ఆడి హైకోర్టుకి పంపించారు. అక్కడ ఏమి వచ్చింది? తెలంగాణాకు వ్యతిరేకంగా ముల్కీలను కొట్టి పారేశారు. మళ్లా చీఫ్ మినిస్టరుగారిని అడిగాం. ఏమి సంగతి అని. సుప్రీం కోర్టుకి పోతాము. అక్కడ పోట్లాడుతాం అన్నారు, అక్కడ నుంచి కూడా అదే వచ్చింది. ఆ విధముగా 18-19 అకార్డు ఏదీ కాకుండా పోయింది ప్రజలకు గతీ మోక్షం లేదని ముల్కీలకు న్యాయం జరగదని బాధ పడుతున్నారు. ముల్కీ కొట్టేసిన తరువాత గతీ మోక్షం ఏమీ లేదని చెబుతున్నాను. నేను ఒకటే అడగదలచుకున్నాను. క్యాబినెట్ డెసిషన్ వచ్చినప్పుడు 12 సంవత్సరాల నుంచి తెలంగాణా మంత్రులు ఎందుకు ఊరుకున్నారు 12 సంవత్సరాల నుంచి ఎందుకు అడగలేదు? ఈనాడు ఎంతోమందిని చంపినారంటే దుర్మార్గమైన కాంగ్రెసు ప్రభుత్వం వారిని చంపినది. ఇంతమందిని కాంగ్రెసు ప్రభుత్వమే పొట్టన పెట్టుకున్నది. క్యాబినెట్‌లో కూర్చుంటే పదవిపైన ఆశతో పదవికోసం ప్రాకులాడుతూ తెలంగాణాకు యింత అన్యాయం జరిగితే ఏమి చేస్తున్నారు? తెలంగాణా డబ్బు తీసుకుని పోయి ఖర్చు పెటితే ఎందుకు అడగలేదు? ఆటువంటప్పుడు తెలంగాణా మినిస్టర్సు ఎందుకు అడగలేదని అడుగుతున్నాను. తెలంగాణా వారికి గట్టిగా అడిగే తాళత్తు లేదు కాబట్టి ఆ అవకాశం తీసుకుని చీఫ్ మినిస్టరు ఎక్స్‌ప్లాయిట్ చేశారు. తెలంగాణా వారి డబ్బు తెలంగాణా

వారికోసం ఎందుకు ఖర్చు పెట్ట లేము ? అందుకే ప్రత్యేక తెలంగాణా మాకు కావాలి. 1956వ సంవత్సరంలో భాషా ప్రయుక్తంగా రాష్ట్ర నిర్మాణం జరిగేటప్పుడు చెప్పిన మాట్లాడే వారందరూ ఒక స్టేటులో ఉండాలన్నప్పుడు అప్పుడు కూడా మేము వ్యతిరేకం అన్నాము. ఫజల్‌ఆలీ కమిషన్ చెప్పిన ప్రకారం మా 9 జిల్లాలు విడిగా ఉంటాము. మాకు వచ్చే ఆదాయం మాకు చాలు వేరుగా ఉంటాము అని అప్పుడు కూడా యాజిటేషన్ జరిగింది. ఆ యాజిటేషన్‌లో నేను కూడా ఉన్నాను. Even today also I am taking the same stand. ఏదయితే 1956వ సంవత్సరంలో అనుకున్నామో అదే ఈనాడు వచ్చింది. మేము ఆంధ్రులం, మీరు తెలంగాణా అని ఈనాడు ఎందుకు రావలసి వచ్చింది ? ఎందుకంటే తెలంగాణాకు అన్యాయం జరిగింది. 300 మంది పైన చనిపోతే ఏమి చేస్తున్నారు ? చీఫ్ మినిస్టరుగా ఉంటూ మమ్మలను రెచ్చగొట్టడానికి ఎక్కువ మినిస్టర్లను తీసుకోవడం చచ్చినవారి శవాలమీదుగా వెళ్ళి మంత్రి పదవులు తీసుకున్నారు. ఇది ప్రభుత్వం చేసిన పద్ధతి. ఆ విధముగా బ్రహ్మానంద రెడ్డిగారు తెలంగాణాకు అన్యాయం చేశారు. ఇంటిగ్రేషనుకు ఎవరైతే ఉన్నారో వారికి మంత్రి పదవులు యిచ్చారు. డిప్యూటీ చీఫ్ మినిస్టరు యివ్వాలని యిప్పుడే తోచినదా ? ఇన్ని రోజులు లేనిది యిప్పుడే అవసరం అయినదా ? జనవరిలో నేను పర్సనల్‌గా చెప్పాను ఒకసారి భద్రివిశాల్ పిత్తిగారిని తీసుకుని వెళ్ళి మీరు ఉద్యమాన్ని పొడిగించ వద్దని యకండి. స్టూడెంట్సును కలిసి వారి కష్టనిష్టూరాలు ఏమి ఉన్నాయో అడగండి, ఒకసారి సెటిల్‌మెంట్ చేయండి. పెరగనీయకండి. పెరిగితే బాగా ఉండదు అంటే వినలేదు. అయన దృష్టిలో తెలంగాణా ప్రజలు ప్రజలుకారా, వారి డిమాండ్సు డిమాండ్సు కావని అనుకున్నారా, డిప్యూటీ చీఫ్ మినిస్టరు గురించి 1955 ఒప్పందంలో ఉండినది. సంజీవరెడ్డిగారి హయాంలో యివ్వలేదేం, సంజీవయ్యగారు వచ్చినప్పుడు శ్రీ కె. వి. రంగారెడ్డిగారికి యిచ్చినారు. బ్రహ్మానందరెడ్డిగారు వచ్చిన తరువాత ఈ మధ్యవరకు యివ్వలేదు ఎంతోమంది ప్రాణాలు పోయిన తరువాత ఎన్నో యిండ్లు కూలిన తరువాత ఎల్లికి పిల్లలు లేకుండా పిల్లలకు తల్లులు లేకుండా పంపిన తరువాత కూడా ప్రాబ్లెమును సాల్వ్ చేయాలని ఏమయినా ఉందా, పోలీసులను తీసుకుపెచ్చినారు మదరాసు పోలీసు, మైసూరు పోలీసు, రాజస్థాన్ పోలీసు, యూ. పి. పోలీసు, కేరళ పోలీసు 75,000 మంది పోలీసు ఉన్నది. ఇదేనా డెమొక్రసీ అని అడుగుతున్నాను. డెమొక్రసీని పోలీసులను పెట్టి అణచగలుగుతారా అని అడుగుతున్నాను. పోలీసువారు పిచ్చికుక్కల మాదిరి కనిపించిన వారందరిని కొడుతున్నారు. సైకిలుమీద వెళుతున్నవారిని కొట్టడానికి వారికి ఎవరు ఆర్డరు యిచ్చారు, వారంత కర్రలను పట్టుకుని కనిపించిన ప్రతివారిని కొడుతున్నారు. ఒకసారి తెలంగాణావారు పోలీసులను రాళ్లతో కొట్టారనుకోండి. దాని గురించి ఫైరింగ్ చేసి చంపేయడమేనా, ఫైరింగ్ చేయడానికి మాజిస్ట్రేటు ఆర్డరు ఉండాలి. ఆ విధముగా అధికారం లేకుండా చేశారు. ఇంజనీరింగ్ కాలేజీలో యిద్దరు పిల్లలను పొట్టపెట్టుకున్నారు. మూడవ యియరులో ఒక కొడుకు తరువాత ఒక కొడుకుని పెట్రోలు పోసి కాల్చిపారేశారు. శరీరం అంతా కాలిపోయింది. కండ్లు పోయినవి. ఆటువంటి సమయంలో చచ్చిపోతున్నప్పుడు కూడా జై తెలంగాణా అనే నినాదం

పెదవులమీద ఉండగా వారు చనిపోయారు. చాలా యిన్సిడెంట్సు ఉన్నాయి. రోడ్డు మీద పిల్లలు రాళ్లుకొడుతున్నారని ఫైరు చేశారు. జామియా ఉస్మానియాలో చంపేవారు. సికింద్రాబాదులో కమ్యూనిస్టులు యింటిగ్రేషన్ మీటింగు పెడితే తెలంగాణా నినాదాలు చేశారని పిల్లలపైన ప్రయోగించడానికి మీ దగ్గర టియర్ గ్యాస్‌లేవా? లారీ చార్జి చేసి డిస్పర్స్ చేయవచ్చుకదా? 250 సంవత్సరాలు పరిపాలించి మనలను బాధలు పెట్టిన బ్రిటిషువాడు కూడా చేయని విధముగా బందూకులు ప్రయోగించారు, ఆ రోజులలో బందూకులుండినవా? యింత పెద్ద ఉద్యమము సాగినదా? ఏమీ లేకుండానే వారిని వెళ్ళగొట్టినాము మన ప్రభుత్వానికి అధికారము ఉన్నదని ఫైర్ ఓపెన్ చేసి మనుష్యులను చంపివేయాలా? రాళ్లుకొడితే టియర్ గ్యాస్ లేకపోయినదా? లారిలు లేకపోయినదా? ఫైర్ ఎయిర్‌లో చేయడానికి అవకాశము లేకపోయినదా? ఫైర్ చేసినప్పుడు గొంతుకు తగిలి బ్రెయిన్ క్రిందవచ్చి పడినది. భయపడి కొట్లు మూసుకొంటే చెక్కలు పగులగొట్టి కాల్పులు జరిపితే తొడలకు, కాళ్ళకు, చాతీలలోను తుపాకీ గుండ్లు తగిలినవి. ఇంత అన్యాయాలు జరుగుతూ ఉంటే బ్రహ్మానందరెడ్డి గారికి చీమకుట్టినట్లుకూడ లేదు. మార్చి సమావేశములో ఓట్ ఆన్ అకౌంట్ తీసుకొన్నప్పుడు బ్రహ్మానందరెడ్డిగారిని రిజైను చేయాలని చెప్పాము. బస్సుల జాతీయము విషయములో సంజీవరెడ్డిగారు రిజైను చేశారు. అదే విధముగా చెన్నారెడ్డిగారిపైన కోర్టువారు చెప్పిన కారణాలదృష్ట్యా వారు రిజైను చేశారు ఇన్ని అన్యాయాలు, అత్యాచారాలు జరుగుతూ వుంటే, ఇంతమంది ప్రాణాలు పోయివుంటే బ్రహ్మానందరెడ్డిగారు ఢిల్లీవెళ్ళి ఏమీలేదు, అంతా బాగానే వున్నది అని చెబుతున్నారు. మాకు బిడ్డలు వున్నారు. వారికి బిడ్డలు లేకపోవచ్చును. మిగిలిన మంత్రులకు బిడ్డలు లేరా? వేరే బిడ్డలు మన బిడ్డలు కారా? ఈ బిడ్డలపైన ఆధారపడి వున్న కుటుంబాలు ఎన్నో వున్నవి. కర్ఫ్యూ పెట్టిన పైము‌లో చిలకలగూడా బస్తీలోని ఒక లేన్‌లో ఒక ముస్లిమ్ పిల్లవానిని ఒక యస్. ఐ పిస్తోలుతో కాల్చి చంపాడు. అసలు లేన్స్‌లో ఏమి వుంది? తెలంగాణా ప్రజలమీద అంత అన్యాయము, అత్యాచారము జరిగింది అంటే ఏమి అని చెప్పాలి? పోలీసులచేత దొంగతనము కూడ చేయించినది ఈ ప్రభుత్వము అని గట్టిగా చెబుతున్నాను. నేను ఒక జాగాలో ఒక పోలీసుదొంగను తీసుకువచ్చి పోలీసు ఆఫీసరుకు అప్పగించాను. ప్రత్యేక తెలంగాణా ఎందుకు కావాలని అంటున్నాము అంటే వీరు ఏ సేఫ్‌గార్డ్సు అమలు జరుపలేరు. వీరి పని కాదు. అన్నదమ్ములుగా విడిపోయి స్నేహముగా వుండడానికి ప్రయత్నము చేయడము మంచిది. దానికిగాను వెంటనే ప్రెసిడెంటు రూలు రావాలి. దానిని ఒప్పుకొనకపోతే సివిల్ వార్‌కి తయారుకావాలని చెబుతున్నాను,

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (అమలాపురం) :—అధ్యక్ష, తెలంగాణా ఉద్యమము అంతా కూడ ప్రప్రథమములో యన్. జి. ఓ లతో, స్టూడెంట్సుతో ప్రారంభమై ఆఖరుకు అది ఫ్రస్ట్రేటెడ్ పొలీటిషియన్స్ చేతులలో పడినది. వారు దీనిని ఒక ఆయుధముగా తీసుకొని వారి ఆశయాలను సాధించుకొనడము కోసము ఎక్కువగా ఉపయోగించుకొనడము జరిగింది. ఏ యన్ జి. ఓ లు అయితే దీనిని మొదట ప్రారంభించారో వారి కోరికలు కొంతవరకు చేకూర్చడము జరిగింది. విద్యార్థులు

అనుకొన్న ఆశయాలు కొంతవరకు సాధించడానికి ఆవశ్యకత వచ్చినప్పటికీ వారి చేతులలోనుంచి ఈ ఉద్యమము నిరాశ పొందిన రాజకీయవాదులు వారి చేతులలోకి తీసుకొనడము జరిగింది ఆ విధంగా తీసుకొని వారు రాష్ట్రీమముయొక్క ఐక్యతను భంగపరచడానికి ఎంత అపచారము చేయకూడదో అంత అపచారముచేసి ఊరుకున్నారు వారు గ్రామాలకు వెళ్ళి ఒక విధమైన, విపరీతమైన ప్రచారము ఆంధ్ర మంత్రులు అయితేనేమి, ఆంధ్ర శాసనసభ్యులు అయితేనేమి వీరంతా తెలంగాణావారికి అత్యాచారము చేశారు. మన నిధులు దోచుకొని వెళ్ళి ఆంధ్రలో వారి జిల్లాలు బాగుచేసుకొనడానికి ఉపయోగించుకొన్నారనే అసత్య ప్రచారము చేస్తే ప్రభుత్వము ఏమీ మాట్లాడకుండా, ఏ విధంగాను కాంట్రడిక్టు చేయకుండా వూరుకొన్నారు కాకి తెల్లగావుందని ప్రచారము చేస్తూ అబద్ధమును పదే పదే చెబుతూ వుంటే ప్రజలు నమ్మే పరిస్థితి వచ్చేటప్పటికి... ..

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :— వారు అట్లా చెప్పడము బాగా వుండదు

శ్రీ కె. ప్రభాకరరావు : —అమ్మా రాజమాతా, మీరు కొంచెము ఓపిక పట్టాలి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—మీరు అట్లా చెప్పడము బాగా వుండదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— మా ఉద్దేశ్యము మేము చెప్పుకొంటాము We are at liberty to express our views You have no business to contradict it.

Smt J. Eswari Bai .—I am not contradicting

Sri K Prabhakara Rao :—The Speaker is there. It is my opinion, I have got the liberty to express my opinion.

Smt J Eswari Bai :—I have got my liberty to say.

Sri K Prabhakara Rao . –You can contradict with the permission of the Speaker, but not yourself.

ఓన్లర్ స్పీకర్ :—మీరు మాట్లాడుతున్నప్పుడు వారు విన్నారు వారు మాట్లాడుతున్నప్పుడు శాంతముగా వినండమ్మా. నిజము కాకపోతే కాదని చెప్పండి.

శ్రీ కె. ప్రభాకరరావు .—మేము నిజము అని నమ్మినది చెప్పుకోడానికి వెనుదీయవలసిన అవసరము లేదు. మేము నమ్మినది చెబుతున్నాము. గౌరవ సభ్యులు చెప్పినప్పుడు మేము విన్నాము. న్యాయాన్యాయాలు విచారణ చేసి సభ నిర్ణయిస్తుంది. ఒక అబద్ధమును నాలుగుసార్లు ప్రచారము చేసినట్లయితే ప్రజలు అదే నిజమని నమ్ముతారు. ఈ డబ్బు అంత తీసుకువెళ్లి కోస్తా జిల్లాలలోను, రాయలసీమ లోను ప్రాజక్టులు కట్టుకొంటున్నారు అని ప్రచారము చేసినప్పుడు యిది నిజముకాదు, సత్యదూరము అని చెప్పడానికి వెనుదీసిన దానివల్ల వచ్చిన అనర్థకము ప్రజలకు ఏదైతే చెపుతూ వచ్చారో దానిని నమ్ముతూ వచ్చారు. అందులో కొన్ని నిజాలు వుండవచ్చును. కొన్ని నిజము వుండకపోవచ్చును. కాని ప్రభుత్వమువారు చేయవలసిన విద్యుక్త ధర్మాన్ని వారు చేయలేదు. ప్రజలు నమ్మేటప్పుడు మంచి

చెడ్డలు ఆలోచించుకోవలసిన అవసరము వున్నది. ప్రచారము చేసిన వారిలో బడా రాజకీయ నాయకులు వున్నారు. వారంతా గతములో పదవులకోసము ఆశించి ఆశించిన పదవులు రానంతమాత్రాన, ఏదో విధంగా ప్రభుత్వమును తొలగించినట్లయితే అవకాశాలు వస్తాయనే ఆశతో ఈ రగడ అంతా చేశారు. కాని ప్రజలు ఒక విషయాన్ని మరచిపోయారని బాధపడుచున్నాను. ఈ రాజకీయ నాయకులయొక్క గత చరిత్ర ఏమిటి? వారు రాజకీయాలలో ప్రవేశించినప్పుడు వారి ఆస్తిపాస్తులు ఏమిటి? ఒకరు చెట్టు క్రింద ప్లీడరు అయితే ఈనాడు లక్షాధికారి. ఒకరు పూట కూడుతో చదువు ప్రారంభిస్తే ఈనాడు కోటీశ్వరులు, ఇంకొక రాజకీయనాయకులు బస్ ఓనర్ను దగ్గర లంచాలుతీసుకొని పనులుచేయించే వ్యక్తులు. అటువంటివారంతా ఓవర్ నైట్ బడా నాయకులు అయి మేము చాంపియన్స్ ఆఫ్ లిబర్టి, చాంపియన్స్ ఆఫ్ తెలంగాణా రైట్స్ అని పచ్చి అన్యాయము ప్రచారము చేసి, ఆంధ్ర ప్రజలమీద లేనిపోని అభాండాలు. ....

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—అధ్యక్ష, బస్సు పెర్మిట్స్ సంపాదించుకొన్నవారు అంటున్నారు.

శ్రీ కె. ప్రభాకరరెడ్డి :—గోవర్ధనరెడ్డిగారూ, పెర్మిట్స్ అనలేదు, ఆంధ్ర ఏరియా నుంచి వచ్చిన బస్ ఆపరేటర్సు దగ్గరనుంచి అని చెప్పానుకాని తెలంగాణాలో బస్సుల్ల పెర్మిట్స్ అని చెప్పలేదు. కొంచెము ఓర్మితోవినాలని కోరుచున్నాను. అటువంటివారు ఓవరు నైట్ బడా నాయకులైపోయి లేనిపోని, కల్లబొల్లి ప్రచారముచేస్తూ ఒకవిధమైన అపచారము ఆంధ్ర ప్రజలకు చేశారని చెప్పకతప్పదు ఈ రాజకీయ నాయకుల నిజ చరిత్ర ఏమి, నిజ స్వరూపము ఏమి, వీరు రాజకీయాలలో ప్రవేశించేటప్పుడు వీరి ఆస్తులు ఏమి, ఈ నాటి ఆస్తులు ఏమి, తెలంగాణా ఏర్పడితే వీరు సామాన్య ప్రజానీకము ఇంటరెస్టును ఎంతవరకు చూస్తారు అనే నిషయాలు తెలంగాణాలోని సామాన్య ప్రజానీకము తెలుసుకోవాలని మనవిచేస్తున్నాను. ప్రత్యేక తెలంగాణా ఏర్పడితే ఏదో కొంతమంది స్వార్థపరులు పంచుకొందాము అని చూడడము తప్ప సామాన్య ప్రజల క్షేమానికి ఎంతమాత్రము ఉపయోగపడదు. స్టేటు ఎకనమీ డెవలప్‌కావడానికి చిన్నతరహా పరిశ్రమలు, పెద్దతరహా పరిశ్రమలు పెట్టవలసిన అవసరము వున్నది. దానికి అనేకరకాలుగా డిబ్బును ప్రోగుచేయవలసిన అవసరము వుంటుంది. ఇతర స్టేట్సులోవుండే ఇండస్ట్రియలిస్టును మన స్టేటుకు ఆహ్వానించాలంటే వారికి నమ్మకం కలుగచేయాలి. అప్పుడే ఇతర రాష్ట్రాలలోని ధనికులు ఇక్కడ పెట్టుబడి పెట్టటానికి అవకాశం వుంటుంది. రాష్ట్రం ఆర్థికంగా డెవలప్ అయితే దేశంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం కావడానికి అవకాశం వుంటుంది. అటువంటి అవకాశం కలుగ చెయ్యాలంటే యూనిటరి స్టేట్‌గా, పెద్ద స్టేట్‌గా వుంటేనే ఎక్కువ పిలు వుంటుంది. చిన్న స్టేట్స్‌గావుంటే మనకువచ్చే ఆదాయం మన ఉద్యోగుల జీతాలకు, ఓవర్ హెడ్ చార్జెస్ మీట్ కావటానికే సరిపోతుంది కాని ఎకనమిక్‌గా డెవలప్‌కావటానికి సరిపోదు, రోడ్లు వేయటానికికాని, ఎలక్ట్రిసిటి అభివృద్ధి చేసుకోటానికికాని, వాటర్ సప్లయి చేయటానికి కాని సరిపోదు. ఈ విషయాలన్నీ సామాన్యునికి ఏమి తెలుస్తాయి?

కామన్ రైతుకు ఏమీ తెలుస్తాయి ? అంధ్రులు మనకొమ్మ లీసుకొన్నారు, తినేస్తున్నారు అని చెప్పడం ఆపితే చిన్న రాష్ట్రాలవల్ల వచ్చే ఆనర్థాలు గ్రహించమని చెప్పే అవకాశాలు ఈ నాయకులెవరూ తీసుకోవడంలేదు. ప్రభుత్వంలోవుండే మంత్రిపద్యులు ఇప్పటికైనా కూడి ఈ నిజానిజాలు ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఎంతైనా వుంది. తెలంగాణా ఉద్యమం పేరుతో అనేకమైన అన్యాయాలు ఆంధ్రులకు జరిగాయి. తెలంగాణా సోదరులకు కూడా జరిగాయి, కాదనడంలేదు. అమాయకులైన స్టూడెంట్స్ ఈ ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయారు. ఆంధ్రులయందు కొందరు తెలంగాణా సోదరులుచేసిన అన్యాయా - రజాకర్ల రోజుల్లోకూడా జరగలేదని అంటున్నారు. ఉభయ పక్షాలలో ద్వేషం పెరిగింది. మనరాజ్యం. మనప్రజలు అభివృద్ధి కావాలంటే మన రాష్ట్రంలో నిరుద్యోగం పోవాలంటే, ఎకనమిక్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కావాలంటే యునిటరీ స్టేట్‌లో తప్ప సాధ్యంకాదు. అవి సాధించటానికి రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేయకుండా విశాలాంధ్రగా ఒకే వుంటేనే వీలౌతుంది. నేను తెలంగాణా సోదరులకు హృదయపూర్వకంగా మనవిచేసేది ఏమిటంటే ఈ అన్ని అభివృద్ధికర పనులు సాధించాలంటే రాష్ట్రాన్ని విభజించవద్దని కేవలం కొందరు స్వార్థపరులైన రాజకీయవేత్తలు పదవులు పంచుకోటానికి రాష్ట్రాన్ని విభజించే ప్రయత్నాలు అరికట్టాలని మనవిచేస్తున్నాను. ప్రతివారికి బ్రహ్మానందరెడ్డిగారు పాపాల భైరవుడుగా కన్పిస్తున్నాడు. ఆయన ఒక్కరూ చేసిన పాపమా ? గత నవంబరు ఒకటివరకు లేనిది తరువాత ఎక్కడ్నుంచి వచ్చింది ? అంతవరకు ఎందుకు బయట పడలేదు ? 68లో కాబినెట్ ఎక్స్‌పాన్షన్ వుందని ఉహాతలూగించి విస్తరాకువేసి ఇదిగో వడ్డిస్తున్నామని చెప్పి ఆకు వెనక్కులాగడం వల్ల వచ్చిన నిస్పృహ దీనికి కారణం అని మనవిచేస్తున్నాను. బ్రహ్మానందరెడ్డిగారి క్యాబినెట్ కారును వి.బి.రాజు గారు కండక్టర్‌గా వుండి తప్పు త్రోవ పట్టించిన మహానుభావుడుగా అయినాడు. ఆయనే ఈ ఉద్యమాన్ని ఎక్కడ ఆపు చేయడానికి వీలుంటుందో అక్కడ ఆపుచేయడానికి వీలులేకుండా చేసి తప్పు త్రోవపట్టించి ఈ నాడు అలా తప్పు త్రోవపట్టించిన ఆ కండక్టరే బ్రహ్మానందరెడ్డిగారు తప్పుకొంటే చాలు, అంతా సవ్యంగా వుంటుంది అని చెబుతున్నారు. ఆయన తప్పుకొంటే ఎలా తగ్గుతుందో చెప్పండి ? ఆయన తప్పుకొంటే సెపరేట్ తెలంగాణా వస్తుందని ఒక బంగారు విస్కుకను చూపించి ఏవో మాటలు చెపితే ఈ సమస్యలన్నీ ఎవరైనా పరిష్కారం చేయగలరా ? ప్రజలకు ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ చూపండి, వారికి నచ్చచెప్పండి. బ్రహ్మానందరెడ్డిగారు ఒక్కరు దిగిపోతే మాత్రాన సమస్యలన్నీ పరిష్కారంకావని ప్రజలకు చెప్పండి ఆది సత్యం. ఏ ప్రభుత్వంలోనైనా, ఏ రాష్ట్రంలోనైనా ఏవో నష్టాలూ, కష్టాలు కలుగుతూవుండవచ్చు. భగవంతుడు ముఖ్యమంత్రిగా వచ్చినా ఒక్కసారి తీర్చలేడు. కె.వి.రంగారెడ్డి గారి వంటి వృద్ధ నాయకులు చెప్పారు. ఏవో అన్యాయాలు జరిగాయని. జరిగితే జరిగి వుండవచ్చు, వాటిని సర్దుబాటు చేసుకోవాలి. అంతేకాని బ్రహ్మానందరెడ్డిగారు పోతే అంతా సవ్యంగా వుంటాయనుకోవడం పొరబాటు. ఇప్పటికైనా ఒక్కస్టేట్‌గా వుంటేనే ఏమైనా అభివృద్ధి కావడానికి అవకాశం వుంటుంది. అలాంటి సదభిప్రాయం భగవంతుడు మీ అందరికీ కలుగచేయాలని పదేపదే ఆ భగవంతుని ప్రార్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను. జై విశాలాంధ్ర

శ్రీ పి. గోవర్ధనరెడ్డి ....అధ్యక్ష, ఈ రోజు ముఖ్యమయిన ప్రత్యేక తెలంగాణా సమస్యపై మనం చర్చిస్తున్నాము. ప్రతిరోజు ఈ తెలంగాణా సమస్యగురించి ఈ సభలో ప్రస్తావన వచ్చినప్పుడు నేను దీనికి రెండుమూడు రోజులు ఎలాట్ చేస్తాను. అప్పుడు మీరు చర్చించవచ్చునని తమరుతెల్పి ఈ అవకాశం కలుగచేసినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ ఎలా ఏర్పడినదో అందరకూ తెలుసు. ఆనాడు భాషా ప్రయుక్త రాష్ట్రాలు కావాలని చెప్పి స్టేట్స్ రిఆర్గనైజేషన్ కమీషన్‌ను వేసి ఆ కమీషన్‌వారు అన్ని విషయాలు సమగ్రంగా విచారించి ఒక రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్టులో వారు ఈ ప్రాంతానికి సంబంధించి ఎకనమిక్ వయబిలిటి విషయంలో అనుమానం వ్యక్తంచేయడం జరిగింది. ఆ నాటి ఫజలాలిగారు తమ రిపోర్టులో 38వ పేజీలో ఇలా అన్నారు. "Andhra and Telangana have common interests and we hope these interests will tend to bring the people closer to each other. If however our hopes for the development of environment and conditions congenial to the unification of the areas do not materialise and if public sentiment in Telangana crystallises itself against the unification of the two States Telangana will have to continue as a Separate State. ఆ రోజు ఫజలాలి దూరాలోచన చేసి ఈ రిపోర్టు ఇవ్వడం జరిగింది. నేడు కాలేజీలలో చదువుకొనే విద్యార్థులు పెద్ద ఉద్యమం లేవదీయడం జరిగింది ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా ప్రజలు వుండటానికి వీలు వుండదు. నైజాం ప్రభుత్వం నుండి ఇప్పుడిప్పుడే మేము విముక్తి సంపాదించుకున్నాము, మేము ఇంకా డెమోక్రసిలో ట్రైనప్ కాలేదు. మా ప్రజలు ఇంకా ఏ రాజకీయ నాయకులను ఎన్నుకోవాలనే విషయాలను తెలుసుకొనేటంత అభివృద్ధి కాలేదు కాబట్టి మాకు ప్రత్యేక తెలంగాణా కావాలని కోరడం జరిగింది. కాని జవహర్‌లాల్ నెహ్రూ, ఇతర పెద్దల పట్టుదలతో విశాలాంధ్ర ఏర్పడటం జరిగింది. విశాలాంధ్ర ఏర్పడిన తరువాత ఈ పదమూడు సంవత్సరాలలో ఇక్కడ జరిగిన అన్యాయాలను అనేకసార్లు చెబుతూ వచ్చాము. గత నవంబరులో ఆంధ్ర ఉద్యోగులు ఇకముందు తెలంగాణా సేఫ్‌గార్డ్స్ ఎక్స్‌టెండ్ చేయరాదు, ఒకవేళ వుంచే మేము వాటిని ఎదుర్కొనాలి అని ఒక ఉద్యమం లేవదీశారు. ఈ ఉద్యమానికి త్రోవ చూపించారు. తరువాత డిసెంబర్, జనవరి నెలల్లో కంభంమెట్టులో కాని, ఇతరత్రా కాని జరిగిన ఉద్యమ కారణంగా ప్రత్యేక తెలంగాణా సాధించినప్పుడే యువకుల భవిష్యత్తు బాగా వుంటుందని విద్యార్థులు ఉద్యమం లేవదీయడం జరిగింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఏ రాజకీయ నాయకుడు కూడ ఈ ఉద్యమాన్ని బలపర్చడానికి ముందుకు రాకపోవడం తమకు బాగా తెలుసు. దానిని ఆంధ్రా దృష్టిలో పెట్టుకుంటే ఏ రాజకీయ శక్తులు, ఏ దుష్ట శక్తులు ప్రజలను తప్పు త్రోవ పట్టించటానికి ఈ ఉద్యమం వెనుక లేవని వేరే చెప్పవలసిన అవసరం లేదు. ఈ ఉద్యమాన్ని ప్రారంభించినప్పుడు నేను ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళడం జరిగింది. ఈ ఉద్యమాన్ని ప్రారంభించిన విద్యార్థులను, ఇతర పెద్దలను పిలచి ఒక రౌండ్ టేబుల్ సమావేశం జరిపి ఈ విషయం చర్చిస్తే బాగుంటుందని చెప్పాను. కాని వారు ఈ ఉద్యమం ఎక్కువ కాలం నిలవదు, డబ్బు ఇచ్చి గుండాలను ప్రోత్సహించి ఈ ఉద్యమాన్ని అణచవచ్చు అనే చులకన భావం వుండి మీటింగును పిలువలేదు.

దీనిని పొలిటికల్‌గా కాకుండా లా అండ్ ఆర్డర్ ప్రాబ్లెమ్‌గా ఎదుర్కోవాలని వారు అనుకొన్నారు. నిజాం కళాశాలలో కాని, యాబిడ్స్‌లో కాని విద్యార్థులపై పోలీసులు చేసిన దౌర్జన్యమే ఇంత దూరం తీసుకు వచ్చింది. అంతేగాక తెలంగాణా ప్రజలను అపమానపరిచే విధంగా ఆంధ్ర ప్రజల తరపున వకాల్తా పుచ్చుకొని ఒక స్టేటుమెంటు ఇచ్చారు పి సి. సి ప్రసిడెంటు కాకాని వెంకటరత్నంగారు. ఆరోజు మేము ముఖ్యమంత్రిగారికి మన నాయకులు తెలంగాణ ప్రజలకు వ్యతిరేకంగా స్టేట్‌మెంటు ఇవ్వడం మంచిది కాదని చెప్పాము. స్టేట్‌మెంట్స్ కౌంటర్ స్టేట్‌మెంట్స్ రావడం కూడ జరిగింది. ఆ ఉద్యమం ఆ విధంగా జరిగింది. ఇంటెగ్రేషను కాపాడాలంటున్నారు ఒకిందుకు మాత్రం నా హృదయం దహించుపోతుండేది. యీ పుక్కు పచ్చలారని విద్యార్థులు అనుమానాలతో ఉద్యమం సాగిస్తే అనుమానాలు తీర్చేబదులు వారిని ఇష్టం వచ్చినట్లు రోడ్డుమీద కుక్కలను కొట్టినట్లుగా కొట్టినారు. దాని ఫలితమే ద్వేషాలు పెరిగి ప్రత్యేక తెలంగాణ వస్తేగాని లాభంలేదు అని యీ ఉద్యమం రూపొందింది ఇంటిగ్రేషను అనేది తెలంగాణ ప్రజలపై ఎంత భారముందో ఆంధ్ర ప్రజలపై కూడ అంత భారమూ ఉంది. ఆరోజు విశాలాంధ్ర ఏర్పడినప్పుడే మేము అనుమానాలు వ్యక్తపరిచినాము. దానిని ఖాతరు చేయకుండా తెలంగాణ నాయకులను చిన్నాభిన్నం చేసి ఒక నాయకునికి వ్యతిరేకంగా ఇంకొక నాయకుని తయారు చేసి తెలంగాణ నాయకులను అసమర్థులుగా చేయడం జరిగింది యీ ఆంధ్రదేశ నాయకులు. దానికి బ్రహ్మానందరెడ్డిగారు కారణమని చెప్పడం లేదు ఆంధ్రనుంచి అయిన ప్రతి ముఖ్యమంత్రి కూడ యీ పద్ధతే అనుసరిస్తూ వస్తున్నారు దానివలన తెలంగాణ ప్రజలకు నాయకత్వం లేక అన్యాయాలు జరిగాయి. Economy of Telangana was completely ruined. తరువాత ఉద్యమానికి రాజకీయ పార్టీకి సంబంధం లేకుండా పోయింది. రాజకీయ పార్టీలు ఒక దిక్కు ఉద్యమంలో ఉన్న విద్యార్థులు ప్రజలు మరొక దిక్కు అయిపోయినారు. రాజకీయ పార్టీలకు కంట్రోలు లేకుండా పోయింది. ఇటువంటి ఉద్యమం చరిత్రలో కనివిని ఎరుగనిది. ప్రపంచంలో ఏ దేశంలో కూడ రాజకీయ పార్టీలకు పెత్తందార్లకు వ్యతిరేకంగా ఉద్యమం చేపడితే చరిత్రలో అపూర్వమయిన విషయమని నేను వేరే చెప్పనవసరం లేదు. యీ ఉద్యమం తీవ్రంగా ఉండి విద్యార్థులు యువకులు కాలేజీలు 9 నెలలుగా మూతబడి ఉన్నందువలన వారు రోడుపైకి వచ్చి లా అండ్ ఆర్డరు వారే తీసుకుని పార్టీలు స్వాహా చేయనివి మేమే సాల్వ్ చేసుకుందామని అజిటేషను చేస్తుంటే వారిని పిట్టల మాదిరి తుపాకులతో కాల్చారుగాని వారి సమస్యలు తీర్చాలనేది యీ రోజు రాజకీయ పార్టీలలో ఉన్నవారికి ఎవరికి కలుగలేదు. భారతదేశంలో నేషనల్ లీడర్ షిప్‌లో బాంక్రప్టసీ వచ్చింది. ఇంత ఉద్యమం జరుగుతున్నా ఆ నెహ్రూగారి లాంటి గొప్ప డెమొక్రాట్ యీ దేశంలో లేకపోవడమే దీనికి కారణం. ఇంత జరుగుతున్నా చీమ కుట్టినట్లయినా వారికి లేకపోవడం శోచనీయం. ఇటువంటి నాయకత్వము కంటె ఏ మిలిటరి ప్రభుత్వం వచ్చినా మేలని భావిస్తున్నాను. మీకు ఫైరింగు ఏ విధంగా జరిగింది తెలుసు. ఎంతోమంది విద్యార్థులను బొట్టపెట్టుకున్నారు. ఎవరో స్వార్థపరులు యీ ప్రజలను తప్పు తోవను పట్టించడానికి యీ ఉద్యమాన్ని పోగిస్తున్నారు, దానికి ప్రజలకు సంబంధం లేదు అని నాయకులు ఇచ్చే స్టేట్‌మెంటులవలన యీ ఉద్యమం

తీవ్రతరమయినది కాని ఎవరో ఇది రేకెత్తిస్తే డబ్బులిచ్చి ఆంధ్రులు కానివారు ఇది లేవదీశారని అంటే సరికాదు. తరువాత పుండుమీద కారం చల్లినట్లుగా ఆంధ్రనుంచి వచ్చిన మిత్రులు సి. వి. కె. రావుగారు మాధవరావుగారు వెంకటరెడ్డిగారు వారు మాట్లాడేదేమంటే తెలంగాణ సర్ప్లసస్ లేదు కాబట్టి ఆంధ్రనుంచి తెలంగాణకు ఇచ్చే డబ్బు అనేది లేదు అని చెప్పి వారు స్టేట్‌మెంటిచ్చారు.

Sri C.V.K. Rao :—I have never said it. You are quoting a totally wrong thing.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి :—మీ ఎమెండుమెంటు ఒకసారి చూసుకోండి, వారు యూనిటికి దోహదం చేస్తున్నారో లేక ప్రత్యేక తెలంగాణ అనే దానికి దోహదం చేస్తున్నారో చూసుకోండి. తరువాత జి. సంజీవరెడ్డిగారు ఒకటి చెప్పారు. యూస్టు జర్మనీ వెస్టు జర్మనీ అంతా కూడా విడిపోలేదా కొరియా మాత్రం వీమయింది నాగాలాండు సెపరేట్ కంట్రి కావాలంటే ఇచ్చారా అన్నారు. వాటికి తెలంగాణ ప్రాబ్లెంకు సంబంధం లేదు. భారతదేశం ప్రజాస్వామ్య దేశం భారతదేశం ప్రజాదేశం కావడానికి మహాత్మాగాంధి ,సర్దార్ పటేల్, రాజేంద్రప్రసాదు వంటి గొప్ప వ్యక్తులు ప్రాణాలు ధారబోసి సంపాదించిన యీ డెమక్రసీలో ఇటువంటి వాదనలకు ప్రసక్తి లేదు. డెమక్రసీలో ప్రజల అభిప్రాయాలు మన్నించే అవసరం ఎంతయినా ఉంది. నాగాలాండుకు తెలంగాణాకు సంబంధం లేదు. నాగాలాండు ప్రత్యేక దేశంగా రూపొందాలని ఉంది కాని తెలంగాణ అట్లా కాదు. తెలంగాణ రక్షణల అమలుకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా కావాలని చెబుతున్నాము. నాగాలాండు మాదిరిగా కాశ్మీరు మాదిరిగా ప్రత్యేక దేశం కావాలని కోరడం లేదు. మా కోరికలలో ఏమీ వితండ వాదం లేదు. ఔరంగజేబు కూడ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా పోయి జుట్టుకు పన్ను వేశాడు. దేవాలయాలు పడగొట్టించి మశీదులు కట్టించినాడు. అక్రమంగా ఇతర రాజ్యాలను ఆక్రమించాడు. అట్లాగే యీ ప్రజాస్వామ్యంలో బ్రహ్మానందరెడ్డిగారు చెస్తే బాగుంటుందా అని అడుగుతున్నాను. తరువాత రివర్ వాటర్ అలాట్‌మెంటు విషయం చూస్తే తెలంగాణకు అన్యాయం జరిగింది. ఎందుకంటె హైద్రాబాదు రాష్ట్రం విభజించినప్పుడు హైద్రాబాదుకు 280 టి. యం. సి. వాటరు ఆరోజు కృష్ణ రివరు పైన అలాటు చేశారు. కాని విశాలాంధ్ర వచ్చిన తరువాత హైద్రాబాదు కంటెంపరరి ప్రాజక్టు సర్వే చేసి మహబూబునగరు జిల్లాలో లిఫ్టు బాంకు కెనాల్ అని అప్పర్ కృష్ణ ప్రాజక్టు అని భీమా ప్రాజక్టు అని చూపించి ఆయకట్టుకు ఆంధ్ర వైపు నుంచి వచ్చిన ఆఫీసరులుగాని నాయకులు గాని వీమీ పట్టుదల చూపించకుండా ఆ వాటరును మైసూరు కెటాయిస్తుంటే చూస్తూ ఊరుకున్నారు. కాంటెంపరరి ప్రాజక్టు గాలికి వదలి పెట్టారు. తరువాత పోచంపాడు ప్రాజక్టు 56–58 లో కె. యల్. రావుగారు ఒక రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రకారం 20 లక్షల ఎకరాలకు వాటర్ ఇవ్వవలసి ఉంటే పోచంపాడు ప్రాజక్టువలన తెలంగాణకు లాభం కలుగుతుంది కాబట్టి యీ ప్రాజక్టు షెల్వ్ చేయాలని ఆంధ్ర నాయకులు కుట్రపన్ని తెలంగాణకు జీవంపోసే పోచంపాడు ప్రాజక్టును సైజు తగ్గించి కరీంనగరుకు వరంగల్ జిల్లాకు వర్తించే విధంగా 5 లక్షల 75 వేల ఎకరాలు సాగు చేయడానికి అవకాశం కల్పించారు. నాగార్జునసాగరు క్రింద రెండు లిఫ్టు ఇరిగేషను పథకాలు ప్రపోజ్

చేశారు. 7 లక్షల 75 వేల ఎకరాలు ప్రపోజు చేశారు. యీ రోజు 6 లక్షల 60 వేల ఎకరాలు మాత్రమే ప్రపోజు చేశారు. ఎందుకంటె కృష్ణ వాటర్ పైన కొట్టాడి వాటర్ సంపాచిస్తే ఆంధ్ర ప్రాంతానికి ఎక్కువ సాగవడానికి అవకాశ ముంటుంది గోదావరిపైన ఎక్కువ నీరు కావాలని ప్రయత్నిస్తే పోచంపాడు నైటు పయిన కొట్టాడవలసి ఉంటుంది. పోచంపాడు నైటు దాటిన తరువాత కృష్ణలో ఇంత నీరు ఉంటుందంటే ఆ వాటరు మనం కాదుకదా మన జనరేషన్ కూడ ఉపయో గించుకునే అవకాశం లేదు. కాబట్టి యీపోచంపాడు నైటుపయిన కొట్టాడవలసిన అవసరం లేదు అని యీ ఆంధ్ర ఇంజనీరులు నోటిఫికేషను పెట్టి 560 టి యం సి. వాటరు ఎవైలబుల్ అని కె. యల్. రావుగారు చెబితే దానిని మన గవర్నమెంటు 300 టి. యం. సి. వాటరు మాత్రమే ఆ ప్రాంతంలో ఉందని చెప్పారు. ఇది చూస్తే యీ ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు రక్షణ లేదు. విడిపోతే తెలంగాణకు రక్షణ ఉంటుంది. కాబట్టి ప్రత్యేక తెలంగాణ ఒకటే మార్గం అని వేరే చెప్పనవసరం లేదు. కాబట్టి మనం అందరమూ కలిసి ప్రత్యేక తెలంగాణ సాధించడానికి ప్రయ త్నించి మనం ఇరుగుపొరుగుగా ఉండి అన్నదమ్ములుగా ఉండడానికి అ ప్పు డు మాత్రమే అవకాశం ఉంటుంది. యీ అవకాశమిచ్చినందులకు తమకు ధన్యవాదా లర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

జై హింద్—జై తెలంగాణ

శ్రీ టి. సత్యనారాయణరావు:—అధ్యక్ష, తెలంగాణా ఉద్యమంరావడానికి కారణం ముఖ్యంగా 1956 నుంచి అధికారములో ఉండే ఈ కాంగ్రేస్ ప్రభుత్వమేనని చెప్పక తప్పదు. అలాంటి ఉద్యమానికి కారణమైన కాంగ్రెసు వాదులు ఇక్కడ మాట్లాడుతు ఉండే ఈ పవిత్ర హృదయాల నుంచి వచ్చిన ఈ ఉద్యమాన్ని సామాన్యంగా కొత్త బిచ్చగాళ్లు, పాత బిచ్చగాళ్లు కొట్లాటలాగా కనిపిస్తూ ఉంటే చాలా హాస్యాస్పదంగా ఉంది. లేదా ముట్టేదారు ఉద్యమం అని అనుకోవడం లేదా తమ యొక్క కుటుంబ కలహం అని అనుకోవడం. అలా చిత్రించుకోవడం చాలా శోచనీయము. మహాత్ముని శత జయంతి జరుపుకొనే ఈ ఏడు కొన్ని వందల ప్రాణాలను బలికొని కాంగ్రేసువాదులమని చెప్పుకొని అధికారాన్ని చలాయించుకొనేవారికి ఆ గాంధిగారి పేరు చెప్పుకొనేదానికైనా కనీసం సిగ్గు అయినా అనిపించడంలేదా ఆ అహింసా సిద్ధాంతాలు చెప్పుకొని, ఇంత హింసతో కూడుకొనినటువంటిది చేసేదానికి మీకేమి సిగ్గయినా అనిపించలేదేమో నాకు అర్థం కావడంలేదు. కలిసి ఉండడమా, విడిపోవడమా అనేది ముఖ్యమైన ప్రశ్న. సామాన్యంగా ప్రతి కుటుంబములోను అలాంటి ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. ఇలా అన్నవాళ్ళంతా పెద్ద పాపాత్ములు, లేదు అట్లా అనినవాళ్లంతా పుణ్యాత్ములు, లేదా పోలీసు దౌర్జన్యం చేయించో లేక జైళ్ళలో పెటించో ఈ ఘోర హత్యా కాండ చేయించడం, సోదరులమని చెప్పుకోవడం ఎంత నబద్ధో నాకు అర్థంకావడంలేదు. ప్రజాస్వామ్యం యొక్క విలువలను పాటించమని పెద్ద గంభీరోపన్యాసాలు మీ కాంగ్రెసు మహానాయకులు. మీరు చేసేటప్పుడు, ఈ ఉద్యమాన్ని ఈ అణచివేతను చూస్తే కనీసం మీరు మళ్ళీ ఎన్నికలలో కాంగ్రెసు పేరు పెట్టుకొని విలబడే హక్కు కూడా ఉందా లేదా కాస్తా ఆలోచించు కొండి. గత

అసెంబ్లీ సమావేశంలో శ్రీ గౌతు లచ్చన్నగారు ముఖ్యమంత్రిగారి పదవిని తెలంగాణా వారికి అప్పజెప్పితే కొంత సమస్య పరిష్కారము అవుతుందని అన్నారు. ఈనాడు కొంత మంది మిత్రులు ఆ విధంగా చెప్పారు. ఆనాడు నేను డెమోక్రాటిక్ ఫ్రంట్ వారి నాయకత్వములో ఉన్నాను. కాని నేను ఆనాడు, ఈనాడు కూడా వ్యక్తిప్రాయ ముతోనే ఉన్నాను. జోలే చిప్ప యొక్క పెద్దరికంతోనే మా తెలంగాణాకు వచ్చేది ఏమీ లేదని నా దృఢ విశ్వాసము. అయితే ఈ సమస్య పరిష్కారముకొరకు, గాంధీ శత జయంతి అనుకోండి లేక ఏన్నేళ్ళ గాంధీగారి పేరు చెప్పుకొని బ్రతుకు తున్నందుకు అనుకోండి, గాంధీ గారి శతయంతి సందర్భంగా నైనా, అహింసా సిద్ధాంతాల మీద మీకు కాస్తా నమ్మకం ఉన్నా, వెంటనే ప్రసిడెంటు పరిపాలన ఏర్పాటు చేసి ప్రజాభిప్రాయాన్ని సేకరించి, ఏలాగైతే ఏలక్షన్సులో ఎవరి సిద్ధాంతాలు వారు ఏ విధంగా అయితే ప్రచారము చేస్తారో అదేవిధంగా ఇప్పుడు ఈ సందర్భంలో మనము విడిపోవడమా లేక కలిసి ఉండడమా అనే సమస్య మీద ప్రజలు ఒకవేళ కలిసి ఉందామంటె కలిసి ఉందాము, దాంట్లో ఏమి లేదు. కాని అవన్నీ విడిచిపెట్టి తపాతులు మాయొక్క అధికారము అని చెప్పి ఈ విధంగా చేయడం చాలా శోచనీయం. కనీసం మీరు ఒక పనైనా చేయండి. మీరు ఈ కాంగ్రెసు పేరు ఇప్పటి నుంచి వదులుకొని ఇంకేదైనా పేరు పెట్టుకోండి. కనీసం గాంధీగారి ఆత్మశాంతి కైనా చేయాలని నేను మీతో మనవిచేస్తున్నాను. జై తెలంగాణా, జై విశాలాంధ్ర అనే ఈ రెండు నినాదాలకు నేను వ్యతిరేకము; వ్యక్తిగతముగా ఎందుకంటె జై భారత్ యొక్క మూలానికే ఇది కలుషితమైంది. అని నాభావము. కనుక ఈ ప్రత్యేక తెలంగాణాను ప్రజలు కోరుతున్నారా లేదా అనేదాన్ని తేల్చుకోవాలంటే, దీనికి ప్రజాభిప్రాయ సేకరణకు అవకాశము సభాధ్యక్షులవారు కలిగించి ఈ శాసనసభ యొక్క విలువను కాపాడుతారని నేను ఆశిస్తూ అందరూ కూడా ఈ జై విశాలాంధ్ర అనే నినాదాన్ని విడిచిపెట్టి జై భారత్, మనము కలిసి ఉన్నా, విడిపోయినా గాని మన యొక్క నినాదము మాత్రము జై హింద్, జై భారత్ అనే నినాదానికి దృఢంగా అందరు సహకరించాలని నేను భావిస్తూ మళ్ళీ కాంగ్రెసు వారితో నేను మనవిచేసేది ఏమిటంటే గాంధీగారి పేరు చెప్పుకొనే మీరు కనీసం ప్రజాస్వామ్య విలువలను, ప్రజాస్వామ్యం యొక్క సూత్రాలను, అహింస, సత్యం అని పక్కాణించే దానిని మీరు ఆ విలువలను కాపాడాలంటే మీరు వెంటనే రాష్ట్రపతిపాలన ఏర్పాటు చేయించి, ప్రజాభిప్రాయ సేకరణ కావించి ఎలా ప్రజాభిప్రాయము వస్తుందో ఆ విధంగా నడుచుకోడానికి సిద్ధంకావలెనని కోరుతూ ఈ సమయము ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

డాక్టర్ టి. వి ఎన్. చలపతిరావు:—అధ్యక్ష, ఈ రోజు మన భావి చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా పరిగణింపబడుతుందని చెప్పడానికి ఏమీ సందేహము లేదు. ఇలాంటి క్లిష్టసమస్య మీద వివిన్న అభిప్రాయాలు ఉండడంలోకూడా ఆశ్చర్యములేదు. అయితేమరి ధోరణిచూస్తే, వాతావరణము చూస్తే బ్రోత్సాహకరంగానే ఉన్నట్లునాకు కనపడుతున్నది. ఆవిలోచూస్తేవంచుకొనిపోతామని ఒకరు, కలిసివుందామని ఒకరు మధ్యరకమువారు ఎవరుకూడా ఉన్నట్లు కనపడడంలేదు. కాని ఈనాటి సంభాషణలో

ముఖ్యంగా రాజమల్లుగారియొక్క ఉపన్యాసాలు పరిశీలిస్తే, కొంత ఆశ నాబోటివాడికి కలుగుతుంది అంటే ఈవేళ ఉదయము లక్ష్మణ్ బాపూజీగారు కూడా చాలా చక్కని ఉపన్యాసము చేశారు అని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యంగా నేను కోరేది ఏమిటంటే మిత్రులను, ఇలాంటి కీలక సమస్యల మీద ఏకాభిప్రాయము ఉండడము, ఒక పార్టీలోగాని, ఒక గ్రూపులోగాని సాధ్యమైన పనికాదు. అనేక పంటికి అనేక అభిప్రాయాలూ ఉండవచ్చు. అభిప్రాయాలు ఉన్నంత మాత్రంచేత వారికి ఏదో మోటివ్స్ ఆపాదించడం మాత్రం ధర్మం కాదని నేను మనవిచేస్తున్నాను ఆలాంటి ధోరణిలో ఈ ఉద్యమం అదినుంచి నడవడం మూలాన కొంత కలుషితము, మిసండర్ స్టేండింగ్ జరగడానికికూడా అవకాశము ఉన్నది. ఏది ఎట్లా ఉన్నప్పటికి, పొద్దున నుంచి జరిగిన ఉపన్యాసాలు ఇదంతా చూచినట్లయితే, ఒక సామెత జ్ఞాపకము వస్తున్నది. అది నాకు చాగా రాదు గాని...కొంత నేర్చుకొన్నాను—అసల్ సిసల్ గయా కంజోర్‌కట్ గయా—అంటే నేరస్తుడేమో తప్పించుకొనిపోయాడు, బలవంతుడు అంటే ఎవరు, అంధ్రులు, మేము ఏమి పాపముచేసి ఇక్కడికి వచ్చామో నాకు అర్థంకావడంలేదు నాబోటివాడు కాసేపు సభ్యుడుగా ఉన్నప్పుడు ఈ సమస్య ఎందుకు వచ్చిందా, కాసేపు సభ్యుడు కాకపోయినా చాలా బాగుండేది అనిస్తుంది. ఎందువల్లనంటే, అధ్యక్ష, మీకు పూర్వము మీ స్థానాన్ని అలంకరించినటువంటి కీ. శే. అయ్యదేవర కాశేశ్వరరావు పంతులుగారు, వారే ఈ విశాలాంధ్ర మహాసభకు అధ్యక్షులు. అనాడుకూడా 'గో బ్యాక్ గోంగూర వచ్చింది' అని గోడల మీద వ్రాసినటువంటి రోజులలో మరి ఆయన ఏమాత్రము నిస్పృహ చెందకుండా ఇక్కడివారిని అక్కడివారిని పోగుచేసుకొని ఈ విశాలాంధ్రకు కావలసిన భోగట్టా సేకరించి ఏవిధంగా విశాలాంధ్ర స్థాపనకు వారు కృషిచేసించికూడా మనకందరికికూడా చరిత్ర ప్రసిద్ధమైనవిషయమే. ఈరోజునుండి జరుగుతున్నటువంటి యీ సామరస్యమైన చర్చకూడ యీ సభకు అధ్యక్షులుగా ఉన్నటువంటి తమయొక్క చతురతయే కాకుండా, బహుశా, కీర్తిశేషులైన కాశేశ్వరరావు పంతులుగారియొక్క—విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులుగాను, యీ సభకు ప్రథమ అధ్యక్షులుగాను ఉన్నటువంటి వారియొక్క—ఛాయ ఆశీర్వచనము యీ వాతావరణంలో ఉన్నదన్నట్లుగా నాకు గోచరం అవుతున్నది. ఒక్కొక్కరు ఒక్కొక్క అభిప్రాయం తెలిపినప్పటికీ, ఏవిధమైన మోటివ్స్ అట్రిబ్యూట్ చేయటం మంచిది కాదని మనవి చేస్తున్నాను. అసల్ సిసల్ గయా కంజోరీ కట్ గయా. అని ఉర్దూ సామెత చెప్పాను. లక్ష్మణ్ బాపూజీగారి ఉపన్యాసం చూస్తే నాకు చాలా ఆశాజనకంగా కనుపించింది. వారు తమ ఉపన్యాసం ఎలా ప్రారంభించారు: "నేను విశాలాంధ్ర వాడిని; తెలుగుజాతి అంతా ఒకచోటనే ఉండాలి ఒకటే బావుటాక్రింద ఒకే పరిపాలనక్రింద ఉండాలి అని కృషిచేసి—దాని స్థాపనలో నేనుకూడ కొంతభాగం పొందినవాడినిగా గర్వపడుతున్నాను" అన్నారు. వారు ఓపెన్ మైండ్‌తో ఉండటంచేతనే, కొన్ని జరిగినటువంటి పరిణామాలయొక్క ప్రభావం వారి మనస్సుమీద పడినందువల్ల తాము మారటం జరిగిందని చెప్పారు. దానివల్ల వారికి ఫ్లెక్సిబుల్ మైండ్ వున్నదని, క్లోజుడ్ మైండ్ లేదని గోచరిస్తున్నది. ఓపెన్ మైండ్‌తో ఉన్నందువల్లనే వారు మనందరం విశాలాంధ్రకు వచ్చాము.

సంజీవయ్యగారి కేబినెట్‌లో ఉన్నప్పుడు వారు నిర్వహించిన పాత్రగురించి చెప్పారు. బ్రహ్మానందరెడ్డిగారి కేబినెట్‌లోకి వచ్చినప్పటినుంచి వారు ఆనాడు సంజీవయ్యగారి కేబినెట్‌లో వదలిపెట్టిన ఆ క్రెడ్‌ను చేకప్‌చేసి తెలంగాణావారియొక్క ఇంటరెస్ట్‌ను సేఫ్‌గార్డ్ చేయటానికి ఏవిధంగా సూచనలు చేసింది చెప్పారు ఆ సూచనలు చేసినప్పటికీ—నిరాశ కలిగినందువల్ల, తాను సెపరేట్ ఉద్యమంలో పాల్గొన వలసిన పరిస్థితి వచ్చిందని వారు చెప్పారు. అందువల్ల నాకు కలిగిన ఆశ ఏమిటంటే— పహ్యాదయమైన వాతావరణం సృష్టించి కొజెంట్‌గా రీజనబుల్‌గా వారికి చెప్పినట్లయితే వారు తిరిగి తమ అభిప్రాయాన్ని మార్చుకొనే అవకాశం ఉన్నదని వారు చేసిన ఉపన్యాసంబట్టి, వారియొక్క చరిత్రనుబట్టి నాకు అర్థం అవుతున్నది. ఆసల్ పిసల్ గయా—కంజోర్ కట్‌గయా—అని వారు అన్నారు. ఆ కంజోర్‌వారు ఎవరు? ఆంధ్ర నాయకుల పక్షంనుండి ఏమీ జరగలేదు; ఆంధ్ర మిత్రులు దీనిని పట్టించుకోలేదని చెప్పారు. ఆంధ్రులు పట్టించుకొలేదనే మాట ఏ మాత్రం నిజంకాదు. ఆంధ్రులు యీ రోజున అన్నివిధాల బాధపడుతున్నారు. ఇంగ్లీష్‌లో శాండ్‌విచ్ అంటారు—అట్లా ఇటు వీరిమధ్య, అటు ఆంధ్ర ప్రజల మధ్య బాధపడుతున్నారు. దురదృష్టమో, అదృష్టమోగాని—విశాలాంధ్ర వచ్చినప్పటినుండి ఇక్కడ నాయకాగ్రణ్యులు అందరు కూడ ఆంధ్రులు అయినారు. సంజీవరెడ్డిగారు, సంజీవయ్యగారు, బ్రహ్మానందరెడ్డిగారు—వీరు ఆంధ్రులే అయినారు వీరు ముగురు యువకతరానికి, మూడవ తరానికి చెందినవారు. చాలా చాకచక్యంగా చాలా పకడ్‌బందీగా కొత్తగా కలిసినటువంటి యీ రాష్ట్రాన్ని కట్టుకువస్తున్నారని మేము ఆశపడ్డాము. కేబినెట్ లెవల్‌లో వీరికి వారికి ఏమి జరిగిందో ఏమోగాని—ఇవుడుకదా, వి. వి. రాజుగారుగాని, కొండాలక్ష్మణ్ బాపూజీగారుగాని బయటపెడుతున్నారు. వీరు ఏమిచేశారో తెలియనందువల్లనేకదా— రాజేశ్వరరావుగారు రాఘవరెడ్డిగారు—ఇది ఫాసిస్ట్ కాంగ్రెస్, యీ కాంగ్రెస్‌వారే దీనికి బాధ్యులు—అని చెప్పి-ట్రబుల్ వాటర్సులోంచి ఏదో చేపమ పడదామని వారు ఆలోచిస్తున్నారు. మీరు ఇందులోకి రండి, మేము అందులోకి వస్తామని ఆప్పారావుగారు అంటున్నారు.

శ్రీ బి. లచ్చన్న :—వారిని మాలోకి రమ్మనికాదండి. ఆపోజిషన్‌లోకి రమ్మని—

డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు :—అందులోనుండి కొందరు ఇందులోకి వస్తున్నారు. ఇందులోనుండి కొందరు అందులోకి వెడతారేమో చెప్పలేము. ఇది స్టేటిక్‌గా ఉండేదికాదు. నీరు పల్లం ఎరుగు, నిజం దేవుడు ఎరుగు అన్నట్లు— ఇటు ఆటూకూడ ప్రవహిస్తూ ఉంటాయి. ఈ సమస్యను బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వం క్రింద ఉన్నటువంటి ప్రభుత్వంగాని, వి. వి. నుబ్బారెడ్డిగారి సభాధ్యక్షత క్రింద ఉన్న యీ సభకాని చర్చించి పరిష్కారం చేయలేదా? చేయలేనటువంటి అసమర్థులము మనము ఇక్కడ ఉన్నామా? దీనిపైన రెండు రోజులు చర్చ అంటున్నారు. దీనిమీద రెండు వారాలు చర్చిస్తే ఏమి? ఇపుడు డిమాండ్సుమీద చర్చిస్తున్నాము. డిమాండ్సుపైన చర్చలు, దానికి మంత్రిగారు చెప్పే సమాధానాలు నేను ఇప్పటికి 8 ఏండ్లనుండి చూస్తున్నాను. 1952 నుండి—40 ఏండ్లనుండి—శ్రీ

పటాల సమస్య ఉన్నది. నేను ఇక్కడకువచ్చి 8 ఏండ్లు అయినది. నేను కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుడుగా ఇందులో చేయగలిగింది ఏమిటి? నేను 8 ఏండ్లనుంచి అక్కడ ఆక్రమణదారులకు పట్టాలు ఇప్పించలేకపోయాను. ఏమిటి ఇక్కడ మేము చేస్తున్నటువంటి పని? డిమాండ్లు చర్చించాలని అంటున్నారు. అసలు రాష్ట్రమే పోయి, దేశమేపోతే యీ డిమాండ్లు మనలను రక్షిస్తాయా? కాబట్టి నా బోటి సామాన్యుడుకూడ దీనిపై మాట్లాడటానికి కావలసినంత టైమ్ ఇవ్వాలని కోరుతున్నాను. అధ్యక్ష, మధ్యలో మీరు బెల్ కొట్టారంటే నా నాడి కాస్త, నా ధోరణి కాస్త పడిపోతుంది ఆ ధోరణి పోయినతర్వాత ఆ పత్రికలవాళ్లు ఇంకోటి ఏవన్నా వేశారంటే — మళ్ళీ నేను ఇంటికి వెళ్ళగానే 5 వేల మంది కొంపమీదకు వస్తారు మా గోడలమీద వ్రాసింది యీరోజువరకు చెరగిపోలేదు. మా ఇంటిమీదపడి, మా పాకీదొడ్డితోసహా సర్చ్ చేశారు. ఆ విధంగా తెలంగాణా ప్రజలే ఎచ్చారు అని అనుకొంటున్నారు. నేను హైదరాబాద్‌నుండి ఇంటికి వెళ్ళిపోగానే నా కుటుంబం అంతా నా ఎం. ఎల్ ఏ. పదవి రాజీనామా ఇవ్వమని నా మీద ఘెరావో చేశారు. ఈ పరిస్థితులు ఎందుకు రావాలి? మనం అన్నదమ్ములమే. కలిసి ఉందామనుకొంటే కలిసి ఉందాము కలిసిఉండలేకపోతే విడిపోదాము అంతేగాని, దానికొసం యీ విషప్రచారం ఎందుకు? యీ దూషణభూషణలు ఎందుకు? ఇంతకు సాధి చేది ఏమిటి? 300 మంది పోయారు అన్నారు. ఇంతా పట్టుకొన్నవారు ఎవరూ చచ్చిపోయి ఉండరు. ఎపుడైనా చచ్చిపోయేది ఆమాయకులైన ప్రజలు వారికి మా సానుభూతి ఎప్పుడో చెప్పాము. లక్ష్మణ్‌బాపూజీగారు నిరాహారదీక్ష పూనినపుడు — నేను వారికి రెండుసార్లు ట్రంక్ కాలిఫోన్ చేసి మీరు నిరాహారదీక్ష విరమించండి, మీ ఆరోగ్యం ఎలా ఉందనికూడ — విచారించాను, మామూలు ఉత్తర ప్రత్యుత్తరాలవ్వారానే కాకుండా. ఆంధ్రులకు ఈ ఉద్యమంపట్ల నిర్లక్ష్యం ఉన్నదా? ఆంధ్రులకు ఎందుకువచ్చిందిరా ఇది — అని తల వంపులు పడుతున్నారా? ఇది ప్రత్యేకంగా ఏదో నలుగురు రాజకీయవాదులయొక్క ఇంటర్నల్ సంఘర్షణఅని విరమించారా? లేదే జనవరి 29వ తారీఖున నేను ఇక్కడ నుండి విమానంలో వెళ్ళాను. అక్కడ వున్నటువంటి పరిస్థితులు వరంగల్ అటువైపు నుండి ప్రజలు వస్తున్నారని చెప్పారు. రైల్వే సూపరింటిండెంటు వారికి తిండి తిప్పలు పెట్టలేమంటే, నేను స్టేషన్‌కు వెడితే (నేను ఎగ్జాజిరేషన్ లేకుండా చెబుతున్నాను) ఆ కాంబినేషనుడు ఎవడో నా నెత్తిమీద ఉన్న టోపీ తీసి ఆ రైలుకట్టమీదే వదేశాడు. అంత కోపోద్రేకులు అయిపోయినారు. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? ఆంధ్రులు దీనినిగురించి ఏమీ పట్టించుకోలేదు; దీని గురించి ఏమీ ఆలోచించలేదు అని చెప్పటం సరైన విషయం కాదని మనవిచేస్తున్నాను. ఢిల్లీలో ఉన్న ఆంధ్రులు ఊరుకొన్నారా? ఆక్కడ ఉన్నటువంటి ఆంధ్ర పార్లమెంట్ సభ్యులు ఆక్కడ స్పీకర్‌గా ఉన్నటువంటి సంజీవరెడ్డిగారిని మార్చి 30వ తేదీన కలిసి "ఆంధ్ర సత్కీర్తి, విశాలాంధ్ర మొదటి ముఖ్యమంత్రిగా మీరు గడించిన కీర్తి, దానితో వచ్చిన విశాలాంధ్రకూడ గారికి కొట్టుకు పోతున్నది; ఈ ఇమేజ్‌ను రక్షించవలసిన బాధ్యత మీ మీద ఉన్నది; మీరు స్పీకర్‌గా ఏ పార్టీకి చెందినవారు అయినప్పటికీ — అదే మీయొక్క ప్రత్యేకమైన క్వాలిఫికేషన్ అసి" చెప్పి వారిమీద బాధ్యత పెట్టారు. విశ్వనాధంగారు, వార్ల వేంకట్టేశ్వరరావుగారు మొదలైన పార్లమెంటు సభ్యులు వారిని కలిసి వారిమీద బాధ్యత పెట్టారు. వారుకూడ

ఇదులో నా భాగం కొంత ఉన్నదని ఒకటి రెండు రోజులు చర్చ జరిపాము పార్లమెంటరీ కమిటీ రావలసింది — అది వేరే విషయము. సంజీవయ్యగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇటువంటిది వస్తే వారు వైట్ పేపర్ వేయటం జరిగింది. అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉండినారు. ఆ వైట్ పేపర్ చాలా రివీలింగ్ డాక్యుమెంట్ అని నేను అనుకొంటున్నాను నెలరోజులనుండి మన శాసనసభ సమావేశాలను చాలా సామరస్యంగా, బాధ్యతగా యుక్తియుక్తంగా తమ ఆరోగ్యం రిస్క్‌కూడ తీసుకొని నడుపుతున్నటువంటి విజ్ఞులు, పూజ్యులు, అనుభవశాలి, ప్రతిభావంతులు అయిన మన సభాపతి సుబ్బారెడ్డిగారు ఉన్నారు. వారు యీ సమస్యను పరిష్కరించలేరా? యీ శాసనసభ్యులు పరిష్కరించలేరా? నేను ముఖ్యమంత్రిగారికి ఒక సూచన చేస్తున్నాను. శాసనసభ్యులతో వెంటనే ఒక హౌస్ కమిటీని వేయండి. పోస్‌ను ఎన్నుకొనేటప్పుడు రోమ్‌లో ఏమి జరుగుతుందంటే — బిషప్స్ అందరికి ఒక పెద్ద పేలస్‌లోనో, ఒక పెద్ద ఆవరణలో పెడ్తారు. అక్కడే వారికి తిండి ఏగేరా సౌకర్యాలన్నీ చూస్తారు. వారు పోప్‌గారిని ఏకగ్రీవంగానో, మెజారిటితోనో ఎన్నుకొన్న తర్వాతనే ఆ చిమ్నిలోంచి పొగవస్తుంది. అంత వరకు వీరిని బయటకు కూడ రానివ్వరు. అలాగే సభాపతిగా ఉన్నటువంటి మీరు యీ సమస్యను పరిష్కారం చేయలేరుటు — మీరు ని సంవత్సరాలుగా సభాపతిగా ఉండి యీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి మీరు గడించిన కీర్తి అంతా ఏమవుతుంది? ఆ ప్రశ్న వేసినందుకు మన్నించండి హౌస్ కమిటీ వేయండి ఆ హౌస్ కమిటీలో ఒకరినొకరు అర్థం చేసుకొనటానికి ప్రయత్నం చేయండి. తెలంగాణా కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఉన్న రాజమల్లుగారు — మన పూర్వులు సూపాదించిన యీ ఐక్యరాష్ట్రాన్ని విడగొట్టకుండా, ఐక్యత సాధించటానికి మూడు సూచనలు చేశారు. ఆ సూచనలు పరిశీలిస్తే తప్ప ఏమి ఉన్నది? అంతలో వారు జుడిచరండమ్ అవుతారా? విభీషణులు అవుతారా? ఈనాడు స్టేట్స్‌మెన్‌షిప్ ఏదిటండీ — ఎటి త్యాగాలు అయినా చేసి యీ విశాలాంధ్రను రక్షించుకోవాలి. మాకు అన్యాయం జరిగిందని గోపర్ధనరెడ్డిగారు అన్నారు, మాకు మీకంటె 3 రేట్లు ఏక్కువ అన్యాయం జరిగిందని నేను చెప్పవచ్చును ఇపుడు చర్చించవలసింది అది కాదు. నిజంగా అన్యాయం జరిగిందా, లేదా అన్నది చూదాము. మనసుందరం కలిసిఉండే, యీ రోజు జరిగిన అన్యాయం లేదు తీర్చుకోటానికి అవకాశం లేక పోలేదు. బ్రహ్మానందరెడ్డిగారు సామాన్యులా? 1-11-56 నుండి ఎడతెగని మంత్రి పదవి అలంకరించే అదృష్టం భారతదేశంలో ఒక్క బ్రహ్మానందరెడ్డిగారికే లభించింది అంటే అతిశయోక్తి కాదు. వారు 12 ఏండ్లు ఏకచక్రాధిపత్యంగా మంత్రిగా ఉంటూ అన్ని పోర్టిపోలియోలు స్వీకరించి, పరిపాలనలో ఎంతో అనుభవం సంపాదించి అందచేసిన చెయ్యి అని కీర్తిగడించి, యీ సభవారి యొక్క మన్ననలు పొందారు. వారు అంటే నాకు చాలా గౌరవం ఉంది అని ఇపుడు రాజమల్లుగారు అన్నారు. వారిపై ఎవరికి గౌరవంలేదు? విశాలాంధ్ర కీర్తి మిన్నుముట్టే హైములో ఒకసారి గభాలుమన్నది. ఆంధ్రులు ఏమి పట్టించుకోలేదని కొండాలక్ష్మణ్‌గారు చెప్పారు. నేను అపే వారికి వ్రాసిన ఉత్తరంలో వ్రాశాను. ఆంధ్రులు పట్టించుకొన్నారు. పట్టించుకోలేదు అనేది కాకుండా ఈ విషయం నాకు తెలిసినంతవరకు

చెప్పారాను. 67 లోనే మనకు ఈ భని ప్రవేశించారు. నాకు తెలిసినంత వరకు 68 జూన్, లగస్టుకంతా వచ్చినది. ఎలా వచ్చినది అంటే—నేను ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటి వర్కర్స్ యూనియన్‌కు అధ్యక్షుడని అనడం జరిగింది ఆ యూనియన్‌కు 15 వేలమంది వర్కర్స్ మెంబర్స్‌గా ఉన్నారు, పిచ్చిమీద బ్రహ్మోస్త్రం మొండి వారి మీద పడ్డది వెంటనే నేను వారి తరపున ఒక ప్రతినిధి వర్గంగా ముఖ్యమంత్రిగారి దగ్గరికి వచ్చాను అయ్యా, కొంప కొంపేటట్లు ఉన్నది, ఈ విధంగా జరుగుతున్నది. అక్కడ టీచర్లను కొట్టారన్నారు. ఇక్కడ వర్కర్స్‌ను కొట్టారు ఈ విధంగా జరిగినట్లయితే దీని ప్రభావం ఏమి అవుతుంది, ఆదిలోనే తీర్చేయండి అని చెప్పాను, ఆ రోజున వి. వి రాజుగారు రెవెన్యూమంత్రి అక్కడ ఉన్నారు ఇప్పుడే నేను బ్రహ్మానందరెడ్డిగారి సత్కర్మని కొగిడాను. ఆయనలో ప్రతిబింబించుకోవడమే అని ఉద్దాటించాను. అందులో నేను చెప్పుకొకు పోయేది ఏమి లేదు. ఇప్పుడు లచ్చన్నగారి దగ్గరకు వెళ్ళి మాట్లాడరంటే ఏదో ప్రమాదం ఉన్నదని నేను భయపడ్డాను. వెనక వాడు చెప్పారు. వాయిదా కదలిస్తున్నారంటే ఏదో ఉన్నదని. వాయిదా కదలిస్తున్నారంటే ఎదో ఉన్నదని కాదు. వారి ప్రక్కన కూర్చున్నారంటే నాకు చాల భయం పుడుతున్నది. ప్రతిపక్ష నాయకులు, సభానాయకులు ఏకం అయితే ఇంక మాటోటి వారి పని ఏమి ఉన్నది? గాలికి ఎగిరిపోతాము. అదే జరిగింది. అందుకే ఈ ప్రమాదం వచ్చినది. అందువల్లనే నేను మనవిచేశాను. మేము ఇక్కడికి వచ్చినది కేవలం ఉపన్యాసాలు స్పీకర్‌గారి, విప్‌గారి దయవల్ల రెండు నిముషాలు ఎక్కువ తీసుకొని ఏదో చెప్పడం, వారు జవాబు చెపితే చెపుతారు లేకపోతే లేదు, ఇంటికి పోవడానికేనా? మా యొక్క కంట్రిబ్యూషన్ కూడా ఎందుకోసం? ప్రజాస్వామ్యంలో ఒక బుల్లి కంటె పది బుల్లులు ఆనేగదా? పది బుల్లులు కలిసినప్పుడు ఏదో మంచిది ఉత్పన్నం అవుతుందనే ఆశతోనే ప్రజాస్వామ్యం కావాలన్నాం—Ours is the biggest democracy in the world, but what is the manner in which this democracy is functioning? I do not mean any disrespect I am very sorry to say it is not functioning in the manner in which it should Had it been functioning there would not have been all this mutual abuse between brothers and brothers and this sorry state of affairs—Democracy is nothing but the autocracy of the chosen few—ఆని పటాభిగారు చెప్పారు. ఈ డిక్టమ్‌ను 1933లో సేల్స్‌టాక్ బిల్లు వచ్చినప్పుడు నేను యింకొరకంగా కోట్ చేశాను. ఆ రోజున ఆది కోట్ చేసి ఈరోజున యిది ఏమిటి అని మీరు ఆశ్చర్యపడవచ్చు. ఆ అనుభవాన్ని బట్టి యిట్లా చెపుతున్నాను. వారి దగ్గరికి మేము ఆగస్టులో డిప్యుటేషన్ వెళ్ళి ప్రళయం ముంచుకొ పోతున్నదని చెపితే ఏదో చూస్తాములెండి, ఫరవాలేదు అన్నారు. అది అక్కడ వెటాము. దండం పెట్టి పోయాము ఇప్పుడు రాజుగారు వచ్చి చాల బాధపడుతూ ఏదో చెప్పారు. లక్ష్మణ్ బాపూగారు ఏదో చెప్పారు. పీరంతా కాబినెట్ మంత్రులుగా ఉన్నప్పుడు ఏమి చేశారో జ్ఞాపకం చేసుకోమని చెపుతున్నాను. నేను నేరారోపణ చేయడం లేదు. తక్కువకి వెడితే గడియారం చూసుకొనేవాడు. అంటే త్వరగా బయటకి వెళ్ళడానికి అని. టూర్‌కు వస్తారు. టూర్ వచ్చినప్పుడు ఆ కలెక్టరుగారు ఆ పోలీసులు, ఆ దిన్నరులు.

ఆ దండలు, ఆ గొడవే గాని మాబోటివాడికి చోటు దొరకదు. ఏ రైలు ఎక్కేటప్పుడైనా చోటు దొరికితే that's all right అంటారు. రైలు దారిని రైలు పోతుంది. కథలు యిట్లాగే ఉంటాయి. ఇలాంటి పరిస్థితులు జరిగినందువల్లనే ఈ విషమ పరిస్థితి వచ్చినదని నేను ఎంతో దుఃఖంతో బాధతో మనవి చేసుకోవలసి వస్తున్నది. రాజేశ్వరరావుగారు సెన్సిమెంటల్ అయిపోతే యింకొకరు ఈ పాపిష్టి కాంగ్రెస్ ప్రభుత్వం వలన ఈ అనర్థకం అంతా వచ్చినని పేళ్లు పోతే బాగా ఉంటుందని అంటున్నారు. ప్రజల దగ్గరకు వెళ్ళి తెచ్చుకోండి కాంగ్రెస్ నాయకులు అనుకొన్నట్టు వంటివారు చేస్తున్నటువంటివి, అగ్ని నుయిమును గురించి దెబ్బ తింటుందని సామెత ఉన్నది. కట్టు బాగా ఎర్రగా కొలిమిలో కాలిస్తే దానికి తగిలేటటువంటి సమ్మెటదెబ్బ ముందర అగ్నిమీద పడి తర్వాత యినుము మీద పడుతుంది; నా బోటివాడి పరిస్థితి ఆలా యున్నది. ఈ రోజున ఆంధ్ర కాసనసభ్యుడు, ఆంధ్రప్రజ, కోస్తా జిల్లాలవారు, మాది అమెరికా మాదిరి బలసిన దేశం అనుకుంటున్నారా? బడుగు దేశం ఆరు జిల్లాలు బలిసిన దేశం కాదు ప్రోప్తిగారిని ఆడగండి జగయ్యపేటలో మంచినీళ్ళ లేవు. అక్కడ గోతులలో నీళ్లు త్రాగితే కీళ్లన్నీ పటుకుపోయాయట ఆదికిలెక్టరు గారికి చెపితే చూస్తాము అన్నారు. ఇప్పటికి రిగ్స్ లేవు. అందుకనే చిన్న రామస్వామిగారికి ప్రశ్న వేసినది. సర్కారు జిల్లాలు అంటే అమెరికా కాదు. ప్రతివాడు అంటాడు. సర్కారు వారు అంటే బలసినవారు వచ్చి మమ్మల్ని తరుతున్నారని. మేము అలాంటి వాళ్ళం కాదు. మేము పెరిగినామని చెప్పుతున్నారు. మా పాలు త్రాగి మీరుకూడ పెరగండని కృష్ణా జిల్లానుంచి పాలు అంతా మీకు ప్రొక్యూర్ చేసి పంపిస్తున్నాము. నిరవధ్యం ఆనడం కూడ న్యాయం కాదేమోనని నా మటుకు నేను అనుకుంటున్నాను. కాబినెట్ సభ్యులంతా ఏక కంఠంతో ఉన్నారు. ఏదో విధంగా సానుభూతిగా పరిష్కారం అవుతుంది. నాలుగు కోట్లు యిటుపోతే, నాలుగు కోట్లు యిటుపోతే అనే ఉద్దేశ్యంతో వదులుకొన్నారు ఏమో అనుకొన్నాను. ఎందుకు నేను యిదంతా మనవి చేస్తున్నానంటే కాంగ్రెసు పార్టీని రాజేశ్వరరావు గారు, రామవరెడ్డి గారు విందించారు. ఈ ఉద్యమం వచ్చిన తరువాత ఒక్కరోజున పిలిచి, తగాదాలుగా ఉన్నాయి. రూ. 40 కోట్లు యిటుపోయినాయి, ఈ ఉద్యోగాలు అటుపోయినాయని మాకు చెప్పి మా పార్టీ వారి యొక్క అభిప్రాయాలు తీసుకొన్న రోజు ఎక్కడైనా ఉన్నదా? అందువల్ల పడేదే పార్లు, నాకు సాహసం లేకపోయినప్పటికి యింకొక రోజు దీని మీద ఎక్కువ పొడిగించడని తమరిని కోరుతున్నాను ఎందుకంటే యిదే మాకు అవకాశం గా కనబడుతున్నది. ఎవరైనా చచ్చిపోతే ఎందకు పీడుస్తామంటే బాధ తీండానికి వచ్చినవాడు ప్రతకడు అందువల్ల ఉన్న విషయాలన్నీ ఒక్కసారి చెప్పుకుంటే దీనిలో ఒక మంచి వాతావరణం వచ్చి మీ నాయకత్వాన ఒక హౌస్ కమిటి ఏర్పడి, ఆ హౌస్ కమిటివారు ఒకరినొకరు అర్థం చేసుకొని, ఆలోచించుకొని ఒక నెలలోనో, రెండు నెలలోనో సమస్య పరిష్కారం చేస్తారనే ఆశతో నేను ఈ విధంగా మాట్లాడాలని అనుకుంటున్నాను. అంతకంటె ఏమిచేదు. 8, 9 మాసాలుగా జరుగుతున్నది. నేను మొదట ఒకటి క్లారిఫై చేశాను. నిర్లక్ష్యం వల్ల అటు పార్టీ సభ్యులగాని, వీరుగాని ఎక్కువగా ఆలోచించుకోకుండా, వారి నలుగురిమధ్య కూర్చొని ఏదో చేయలేపోతామా అనే complacent attitude విలయాన్ని తీసుకువచ్చినదని

నేను అభిప్రాయపడుతున్నాను అందులో నుంచి బైట పడాలంటే హౌస్ కమిటీ అని సజెసు చేశాను. ఇప్పుడు 8 మాసాలుగా బ్రహ్మానందరెడ్డిగారు ఏకుమ్మడ కృషి చేయలేదు ఆల్ పార్టీస్ కాన్ఫరెన్స్ అన్నారు, లలిత్ కుమార్ అన్నారు. తదుపరి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ మీటింగులు వేశారు భార్గవ కమిటీవారు వచ్చారు కాలెండర్ తీసుకుంటే జనవరి నుంచి ఈనెల వరకు ప్రతినెల ఏదో ఒకటి జరుగుతూనే ఉన్నది. కాని ప్రభావం ఏమైనా ఉన్నదా; 300 మంది చనిపోయినారు అన్నాడు అన్నదమ్ములలో వచ్చిన తగాదాకు మూడు వందల మంది ఎందుకు చనిపోయినారు? ప్రభుత్వం చేస్తున్న చర్యలన్నీ ఒక దారిన నడుస్తున్నాయి. ఉద్యమం పాసివ్‌గా యింకోదారిన నడుస్తున్నది. ఈ రెండు కలిపేటలేదు. కలిసేందుకు లోపం ఎక్కడ ఉన్నదో తెలియడం లేదు. The missing link in the chain must be discovered by this House ఆ మిస్సింగ్ లింక్‌ను తీసుకు వచ్చినట్లయితే సమస్య పరిష్కారం కావడానికి అవకాశం ఉన్నది. మార్చిలో యిక్కడ మనం శాసనసభ సమావేశం ముగించుకొని వెళ్తే వారు వారి మనస్సులలో ఉన్నదేమో నాకు తెలియదు. ఐ తెలంగాణ అని పబ్లిక్‌గా అన్న కాంగ్రెస్ శాసనసభ్యులు చాల తక్కువ. ఆసలు ఎవరూ లేరనే చెప్పాలి. ఇప్పుడే మన మిత్రుడు యువకుడు అయిన గోవర్ధన రెడ్డిగారు చెప్పారు. నేను మార్చి నెలలో కూడ ప్రభుత్వాన్ని బలపరిచాను అని అది యథార్థం, తదుపరి ఏప్రిల్ అయినప్పటి నుంచి రోజు రోజుకు మార్పు వచ్చినది. చివరికి కాబినెట్ కొలీగ్స్ అయినటువంటి వి. బి. రాజుగారు, గురుమూర్తిగారు వీరందరు బైటికి వెళిపోవడం జరిగింది. జరిగినప్పుడు కూడ ఈ ఉద్యమం ఏమి లేదు, ఎవరు డిజప్పాయింటెడ్, డిస్‌కంటెంట్, ఫ్రస్ట్రేటెడ్ పాలిటీషియన్స్, వారు వీరు చేశారు అని ఏదో సంతృప్తి పొందుతూ దీనిని పెరగనీయడం స్టేట్స్‌మన్‌షిపా అని నాకు నేను ప్రశ్నించికుంటున్నాను అలా ఆలోచించకున్నట్లయితే యిది మొండి పడుతుంది. వారు 15 మంది, 40 మంది బైటికి వెళినప్పటికిని యిన్ని నెలలు జైలులో ఉన్నప్పటికిని యిన్ని చందలమంది చచ్చిపోయినప్పటికిని నరసరావుపేటకి, గ్రామగ్రామానికి, మన హోమ్ మినిస్టర్ చవాన్ గారు చెప్పినటు వ్యాపించినప్పటికిని, ప్రభుత్వాన్ని పడగొట్టే శక్తి వారికి రాలేదు. పోనీ వీరు తుపాకులతో యింతమంది కాల్చారు ఇండియాలో ఉన్న పోలీసు అంతా హైదరాబాద్‌లోనే ఉన్నారని వీరు ప్రయత్నాలన్నీ చేసినప్పటికి వాని పూర్తిగా క్రష్ చేయలేదు కనుక మెంటి పడ్డది. The situation is dead lock. This is a fit case for compromise డెసిసివ్ బాటిల్స్ ప్రభుత్వం చేయగలిగినా, యాక్టర్స్ చేయగలిగినా I can understand. అది లేదు. ఇప్పుడు రాజీనామా చేస్తాము అంటారు అనుకోకండి. రాజీనామా యివ్వగానే బై ఎలక్షన్స్ అవుతాయి. మొన్న హైదరాబాదు కార్పొరేషన్ మేయర్ ఎలక్షన్ ఏమి అయింది. మేయర్, డిప్యూటి మేయర్ ఏమి అయినారు? నిన్న రాష్ట్రపతి వచ్చినప్పుడు రవీంద్రభారతిలో ఏమి జరిగింది? అలాగా ఆ మేరకు ఒక ఎక్స్‌ట్రీమ్ స్టెప్‌కు పంపించి మిత్రులు రామమూర్తి గారు, లక్ష్మణ్ దాపూజిగారు చేసినటువంటి నాల సామరస్య పూర్వకమైన ఏవస్థా భోరణిలో వారందరు ఉన్నప్పుడు దానిని ఉపయోగించుకోవడం statesmanship and wisdom అవుతుందా లేకపోతే ఏమైనా సరే తీసిని క్రష్ చేస్తాము, no compromise

అనుకోవడం శ్రేయస్కరం అవుతుందా అని పరిశీలించినట్లయితే There are only two courses open to Sri Brahmananda Reddy, without meaning any disrespect.

మనం వీజాతికి చెందినవారం ? ఆత్మార్పణచేసి ఆంధ్రరాష్ట్రాన్ని సంపాదించిన పొట్టి శ్రీరాములు జాతికి చెందినవారం. తెలంగాణావారుకూడా ఆ సంతతివారే కావచ్చే అయిదువందల ఏళ్లుగా వారు యింకొక రాజ్యంలో వున్నారు కాబట్టి, యీ రక్తం వారిలో లేదని అనుకోవడం ఏమాత్రం కూడా న్యాయం కాదు. పొట్టి శ్రీరాములు గారు ఆత్మార్పణచేసి, ఏ విధంగానయితే వారు రాష్ట్రాన్ని తీసుకువచ్చారో—అదే విధంగా యిప్పుడు మన రాజమిత్రులుగారు, మొదలైనవారి నాయకత్వంలో—వారేరాదు, టీజనల్ కమిటీ క్రిందట నెల 21వ తేదీన అన్ని పార్టీలవారూ, మినిస్టర్సుకూడా హాజరై, దేర్ మస్ట్ బి పొలిటికల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ చేంజ్ ఇన్ ది సెటప్.... అని వారు చెప్పినప్పుడు—వారు కొన్ని సూచనలు చేసినప్పుడు తెలంగాణా వారియొక్క ఆకాంక్షయాన్ని మనం మన్నించి. గౌరవించవలసిన అవసరం వున్నప్పుడు అవసరమైతే బ్రిహ్మానందరెడ్డిగారు త్యాగం చేసి,—రెండు నెలలు కాసిన సభను సస్పెండ్ చేసి—అది ఆత్మహత్యాసదృశమే, కాదనను—ఎక్స్ట్రార్డినరీ సిట్యుయేషన్ యిటువంటిది వచ్చినది కాబట్టి, బ్రహ్మానందరెడ్డిగారు తమ పదవిని త్యాగంచేసి. అవసరమైతే మూడు మాసాలవరకు, కూలర్ పీరియడ్‌గా పెట్టుకుని, సందేహాలు, అనుమానాలు ఒకరిపై ఒకరికివున్నవి పోగొట్టుకొనడానికి, యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించిన యీ విషయమై ఇందిరాగాంధిగారి నాయకత్వాన ఒక రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటుచేసుకుని, సామరస్యపూరితంగా పరిష్కారం చేసుకొనడానికి ప్రయత్నించినట్లయితే ఆంధ్రులయొక్క ప్రతిష్ఠ వుంటుంది: అలాగాక, స్టేట్‌మన్‌షిప్ లేకుండా బ్లాక్‌మన్‌షిప్ చూపిస్తే ఏమి అవుతుందో వేరుగా చెప్పవలసిన అవసరం లేదు.

ఇంకా చెప్పవలసిన విషయాలు చాలావున్నాయి. తమ బెల్‌ను ఎప్పుడూ నిరాకరించే అంచాటు నాకు లేదు. అందువలన యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. నరసారెడ్డి (నిర్మల్):—అధ్యక్ష, ఈనాడు స్టూడెంట్సు అంతా కళాశాలకు పోవడం చాలా సంతోషకరమైన విషయం. ఎందుకంటే—స్టూడెంట్సు యొక్క కెరియర్ చెడిపోయిన తరువాత, ఎవరు ఎన్ని త్యాగాలుచేసినా ఆ కైము మళ్లీరాదు. అందువలన, వారు యిటువంటి నిర్ణయం తీసుకున్నందుకు వారికి మీద్వారా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ ఉద్యమంలో అనేకమంది పాల్గొనలుకూడా కోల్పోయినారు. ముందుముందు తమయొక్క ఎంప్లాయ్‌మెంటు పొజిషనే ఏవిధంగా వుంటుందోననే వారిలో కలిగినది. తత్ఫలితంగా వారు రెచ్చిపోవడం జరిగింది. ఈనాడే కాదు, ఒక్కసారి మనం చరిత్రపుటలను విప్పిచూస్తే ఇంతకుముందు యిటువంటి ఆందోళన యిక్కడ ఏవిధంగా వచ్చిందోకూడా మనకు తెలుస్తుంది. నైజాం గవర్నమెంటు వున్నప్పుడు, ఆ తరువాత కూడా యీ ప్రాంతంలో ముఖ్యంగా యితర ప్రాంతాల నుంచి వచ్చినవారే ఉద్యోగా ? ముఖ్యమైన వ్యాపారాలు నిర్వహిస్తూ వుండడంవలన, వారికే అవి పోతూవుండడంవలన ఆ నాటినుంచి యీ ప్రాంతం వారికి అనుమానాలు

లేకపోలేదు. నిజాం ప్రభుత్వ హయాం తరువాత, రామకృష్ణారావుగారి ప్రభుత్వ కాలములోకూడా ఒకసారి పెద్ద ఆందోళన రావడం జరిగింది. అప్పుకూడా అనేక మంది త్యాగాలు చేయడం జరిగింది. ఈ ప్రాంతం ఆర్థికంగా చాలా వెనుకబడి వుండడం, నిరుద్యోగ సమస్య తాండవిస్తూవుండడం మాత్రం వాస్తవం. రామకృష్ణ రావుగారి హయాంలోకూడా వారి కారును సుల్తాన్‌బజార్‌లో కాల్చడం జరిగింది. అప్పుడు ఎంతో ఆందోళన చేయడం జరిగింది. పెద్దలందరికీ యీ విషయం తెలుసు. 1957 లో, యీ ఆర్గనైజేషన్ సందర్భంలో, కమిషన్ వచ్చినప్పుకు, అందరి అభిప్రాయాలూ గైకొనాలనుకున్నప్పుడు — ముఖ్యంగా యీ ప్రాంతం మేమూ వుండాలని తీవ్రంగా అప్పుడుకూడా ఆందోళన జరిపాము పెద్దలు రాష్ట్రం కలిసి వుంటే ఆర్థికంగా పురోగమించడానికి వీలవుతుందని కమిషన్‌ముందు, ప్రజలముందుకు వెళ్లి చెప్పారు. ఉమ్మడిగా వున్నట్లయితే ఆర్థికంగా, రాజకీయంగా, నైతికంగా ఎంతో అభివృద్ధి సాధించడానికి వీలవుతుందనే అభిప్రాయంతో, నెహ్రూగారి సలహా ప్రకారంగా ఒక నిర్ణయం తీసుకుని తెలుగువారంతా ఏకం కావడం జరిగింది. అయితే, అప్పుడుకూడా — కలిసివుండాలా; వేరుగా వుండాలా? అన్నప్పుడుకూడా పొలిటికల్ కన్సిడరేషన్స్ లేకపోలేదు మురాతత్వాలు లేకపోలేదు. అయితే ఉమ్మడిగా వున్నట్లయితే ఆర్థికంగా దాగుడి, వెనుకబడినతనం పోవడానికి అవకాశంవుంటుందనేది ప్రధానంగా ముందుకువచ్చినది. ఆ తరువాత, మరొకసారి 1961లో తెలంగాణా సమస్యలపై, కాసన సభలోను, రీజినల్ కమిటీలోను ఎన్నో చర్చలు జరిగాయి, తెలంగాణా వారిలో ఆందోళనవుంది, మనం యిట్లావుంటే న్యాయం జరగదంతేనే ఆందోళన కూడావచ్చింది. వేరు ఏమైనప్పటికీ, పొలిటికల్, యితర కన్సిడరేషన్స్ క్రింద తెలంగాణా ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధిచేయవలయుననే దృష్టి పడిపోయింది. తెలంగాణా ప్రాంతం అతి ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడివుంది. ఇన్ని ఆందోళనలు యింతకుముందు జరిగిన తరువాతకూడ, ఆ సమస్య అక్కడనే వుండిపోయినది. పొలిటికల్ కన్సిడరేషన్స్ తప్ప, గూర్చిపిజం దృష్టి తప్ప తెలంగాణాను ఆర్థికంగా అభివృద్ధిచేయాలనే దృష్టి లేకపోయింది. ఎకనమిక్ రీజనలిస్టిసెస్, సబ్ ప్లానింగ్.. యితర ముఖ్యమైన విషయాలు నాయకులు పట్టించుకోకుండా వుండడంవలన, యిది కేవలంపొలిటికల్ యిస్యూగా మాత్రమే మిగిలిపోయింది. నేను మొగమాటానికికాని, బ్రహ్మానందరెడ్డిగారిని ఫ్లాటర్ చేయాలనిగాని చెప్పడంలేదు. ఇంతకు ముందు రీజినల్ కమిటీ సబ్ కమిటీ సభ్యుడుగా, ప్లానింగ్ మెంబరుగా వున్నప్పుడు నాకు తెలిసిందేమంటే ఇంతకు ముందున్న ముఖ్యమంత్రులకంటె బ్రహ్మానందరెడ్డిగారు యీ రీజినల్ కమిటీ చెప్పిన విషయాల గురించి, సర్వీసెస్ గురించి కాని ఏమి చేయాలని ఒక లక్ష్యం పెట్టి తీరాలని అన్నారని చెప్పడంలో ఎవరికైనా అభిప్రాయభేదం వుంటే వుండవచ్చు కాని వారు యీ సమస్యలను పరిష్కారం చేయాలనే దీక్షతో తీసుకున్నారు. తెలంగాణలో నిజాం గవర్నమెంటు వున్నప్పుడు ప్రతి గ్రామంలోనూ, తాలూకాలోనూ, ప్రతి జిల్లాలోనూకూడా ఎడ్యుకేషనల్ ఫెసిలిటీస్‌గాని, ఇతర ఫెసిలిటీస్‌గాని ఎట్లా వున్నాయి, యిప్పుడు ఎట్లా మార్పులు వచ్చాయి అని చూస్తే తెలుస్తుంది. నిజాం గవర్నమెంటు హైమోలో లాండు

రెవిన్యూ తప్ప టాక్సులు ఏమీ లేవు. ఇప్పుడు ఉమ్మడి రాష్ట్రం అయిన తరువాత కమర్షియలు టాక్సులు, లాండు టాక్సులు, బిజినెసు, ప్రొఫెషన్సు, కోర్టులలో ప్లీడరులలో—అన్ని రంగాలలో కాంపిటీషను—యాక్యూట్ కాంపిటీషను రావడం, ఉర్దు వెనుకపోయి తెలుగు ఇంగ్లీషు పైకి రావడం, వ్యవసాయాభివృద్ధి, భూములు కొనడం—పెద్ద రాష్ట్రం ఆయిన తరువాత అన్ని రంగాలలో కూడా యాక్యూట్ కాంపిటీషను రావడంవల్ల దాని యింపాక్టువల్ల ఎకనామికల్లీ బ్యాక్‌వర్డు యేరియా అని, నిరుద్యోగ సమస్య అని వచ్చాయి. ఈ ఇకనామిక్ యిస్యూస్‌ను టాకిల్ చేయాలంటే యీ ఇకనామిక్ డిప్రెషను పోవాలంటే కేవలం సెపరేటు స్టేటు అయితేనే యివన్నీ పోతాయా అనే సమస్య కూడా వుంది. సర్వీసెస్‌లోగాని, సర్‌ప్లసెస్‌లోగాని జరిగాయన్న అన్యాయాలు కేవలం మేపడితే తీరతాయా లేకపోతే స్టాప్ గాస్‌నా—సెపరేషను అయినతరువాత కొన్ని ఉద్యోగాలు యిస్తారు వుండే నిరుద్యోగులకు రావడం కాని, పొలిటికల్‌గా గ్రూపుదేతికి పవరు రావడం కాని జరిగితే ఇక్కడ వుండే సమస్యలు తీరుతాయా అని ప్రశ్నిస్తున్నాను. ఇక్కడ నిరుద్యోగుల సంఖ్య 60 వేల వరకు వుంది. ప్రతి తాలూకాలోనూ, జిల్లాలోనూ ఎకానమిక్‌గా అభివృద్ధి కావాలన్నప్పుడు ఇండస్ట్రీస్ వస్తేనే అది సాధ్యమవుతుంది. ఇండియా గవర్నమెంటు నుంచి హైదరాబాదు గవర్నమెంటుకు వచ్చినప్పుడు మధ్యలో ఒక ఇకనామిక్ బ్లాకేడ్ వీర్పడినప్పుడు ఇక్కడ 9 జిల్లాలలోను పెట్రోలు గురించి, ఇతర విషయాల గురించి కష్టం అయినప్పుడు మనకు సపోర్టు లేదనే ఆటంకం వచ్చింది. అటువంటివన్నీ అనుభవించిన తరువాత ఎకనమిక్‌గా అనెంప్లాయిమెంటు, అన్‌రెస్టు ఉపయోగించి ఇదేమాటలు అనుకుంటే పొరపాటవుతుందని మనవిచేస్తున్నాను. కబట్టి యీ రాష్ట్రం ఒకటిగానే వుండాలి. మన సమస్యలతోపాటు ఆల్ ఇండియా ప్రాబ్లెంలో మూడవ ఫేజెట్ ఒటి వుంది. ఇన్‌జస్టీస్ పోవాలనేది ఉంది. సర్వీసెస్‌లో ఇంజనీర్సు గురించి, కో ఆపరేటివ్ డిపార్టుమెంటు గురించి కేంద్ర రాష్ట్ర గవర్నమెంటు యీ నాడు చేయలేకపోతే సెంట్రలు గవర్నమెంటు కూడా దీనికి బాధ్యులని మనవి చేస్తున్నాను. రాష్ట్రపతిపాలనగాని, ఛేంజ్ ఆఫ్ లీడర్‌షిప్‌గాని జరిగితే యీ సమస్యలన్నీ తీరుతాయంటే మనం అందుకు రిజాల్వు చేసుకోవడంలో తప్పు లేదు. కాని, ఇప్పుడు ఆలోచించే మార్గాలలో సర్వీసెస్‌లోగాని, ఎకనామికు డెవలప్‌మెంటులో గాని సమస్యలు తీరిపోతాయనేది అనుమానం. యీ యిస్యూలను సెంట్రలు గవర్నమెంటు, స్టేటు గవర్నమెంటు హియర్ అండ్ నౌ తీరుస్తాము అన్నప్పుడు అనెంప్లాయిమెంటు ప్రాబ్లెం సుప్రీం కోర్టు ములీ రూల్సును కొట్టేయడం దృష్ట్యా ఎంప్లాయిమెంటు ఎట్లా వస్తుంది, ఎకనామిక్‌గా ఎట్లా పైకి వస్తాము అనేది చూడాలి. ఎకనామిక్ డెవలప్‌మెంటు ఎట్లా సాధించగలుగుతామనేదానిని గురించి సెంట్రల్ గవర్నమెంటుతో ఫైట్ యివ్వాలి, కాని ఎకనామిక్ యస్యూను, అనెంప్లాయిమెంటు యిస్యూను డైవర్టు చేసి యిట్లా చెబితే ప్రజానీకానికి మేలు చేసినవారమవుతామంటే అది మాత్రం పొరపాటవుతుందని మనవిచేస్తున్నాను. నా అనుభవం ఒకటి వుంది ఈ మధ్య ప్రభుత్వ ప్రకటననుసరించి జిల్లా కలెక్టరులు, జిల్లాపరిషత్తు చెర్మనులు కొందరు యువకులకు ఉద్యోగాలివ్వాలన్నారు. మార్కులు చూడకుండా, ఇంటర్‌వ్యూస్ తీసుకోకుండా ఎవరిని ఎంతమందిని తీసుకున్నారు అంటే కేవలం ఎకనామిక్ ప్రాబ్లెంగా

కాకుండా యీ జాతివారిని ఎంతమందిని తీసుకున్నారు, ఆ జాతివారిని ఎంతమందిని తీసుకున్నారు అనేదికూడా ఉత్పన్నమైనప్పుడు యీ అసెంప్లాయిమెంటు ప్రాబ్లెం కేవలం మనం ఆలోచించే విధంగా కాదని మనవిచేస్తున్నాను. ఎకనామిక్ డిప్రెషను, అసెంప్లాయిమెంటు ప్రాబ్లెం పోవాలన్నప్పుడు డిటర్‌మిన్డ్ ఎఫర్ట్స్ రాష్ట్ర ప్రభుత్వంతో గాని, సెంట్రలు గవర్నమెంటుతోగాని సర్వీసెస్ గురించిగాని, సర్‌ప్లసెస్ గురించిగాని ఫైట్ చేసి తీసుకోవాలని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ అహ్మద్ హుసేన్ ;—అధ్యక్ష, విశాలాంధ్ర వచ్చేటప్పుడు వద్దు బాబో, నిజాం ప్రభుత్వంలో వుందామంటే మమ్ములను తెచ్చి యిప్పుడు యిట్లా తెలంగాణా అనీ అదనీ, ఇదనీ బాధలు పెట్టి చంపుతున్నారు. అక్కడ పొట్టి శ్రీరాములుగారు ఉపవాసం చేశారు, వారు చనిపోయారు. ఇక్కడ ఒక లీడరుకూడా చచ్చింది లేదు, చేసిందిలేదు. ఒక్కరుకూడా దెబ్బ తినలేదు, ఒక్క గుండుదెబ్బకూడా తినలేదు. అది చెయకపోతే మానేరు, కనీసం అసెంబ్లీ సభ్యత్వాలకైనా రాజీనామాలు చేయలేదు. ఇక్కడ 300 మంది చనిపోయారు అంటారు. నిన్న అహమ్మదాబాదులో ఒక్క రోజులో 300 మంది చచ్చిపోయారు, ఎవరు దిక్కు? ఇట్లా రోజూ కలహాలు వస్తే మేము ఎట్లా బ్రతకాలి, ఎట్లా ముందుకు పోవాలి, ఎట్లా అభివృద్ధి అవుతాము, మా పిల్లలకు చదువులు, ఉద్యోగాలూ ఎట్లా? డాక్టరేటు చేసుకోవాలంటే—రెండు సంవత్సరాలు పోయింది. రేపటి నుంచి పిల్లలంతా స్కూల్సుకు పోతారని ఒక అనౌన్సుమెంటు చేస్తే బాగుందనుకున్నాము. కాని ఇప్పుడే ఒక వార్త వచ్చింది. సికిందరాబాదులో గడ్డిబొమ్మలు తగలబెట్టుతుంటే ఫైరింగ్ అయిందని, దీనిని గురించిన వివరాలు మంత్రిగారికి తెలుస్తాయనుకోండి. పిల్లలు చాలా బాధపడుతున్నారు, చస్తున్నారు. వారిని యీ పాలిటిక్స్‌లోకి ఎందుకు దింపాలి? వారు పసిపిల్లలు. ఏమీ తెలియదు వారికి. పిల్లలను తెలంగాణా, తెలంగాణా అని యీ ఉద్యమంలోకి దింపేశారు. తరువాత, 72 రోజులైన తరువాత నాయకులు వెళ్ళి నేను ప్రసిడెంటును అంటారు. పార్టీ పాలసీ న్యూట్రల్ వుంది కాబట్టి నాకు తెలిసిన చిన్నచిన్న వివరాలు చెబుతున్నాను. వారు 72 రోజులైన తరువాత నాయకత్వం తీసుకున్నారు. పిల్లలు చేసిన పని అయితే పెద్దలు ఎందుకు శోక్యం చేసుకోవాలి? చీమలు పెట్టిన పుట్టలలో పాములు దూరాయని ఒక పద్యం వుంది. పసి పిల్లలు ఎదో అన్యాయం చేశారంటే ఇప్పుడు అన్యాయం జరిగిందని ప్రతివారూ చెబుతున్నారు. ఆంధ్రులు—చిన్నవారి నుంచి బ్రహ్మానందరెడ్డిగారి నుంచి ప్రధాన మంత్రివరకూ అందరూ అన్యాయాలు జరిగాయని ఒప్పుకున్నారు. అందులో వేరే అభిప్రాయం లేదు. వేలుకు వుండు అయితే మనం ఆ వేలునే కోసేస్తామంటే ఎట్లా? మందు వేస్తారు, ఇంజక్షను యిస్తారు, యాంటి సెప్టిక్—పెన్సిలిన్ యిస్తారు—ఇవన్నీ చూడాలికదా. సర్‌ప్లసెస్ అపీ నష్టం వచ్చిందని చెబుతున్నారు. కాని సర్‌ప్లసెస్ కంటె ఎక్కువ నష్టమైంది వుంది. అది మీకు మనవిచేస్తాను రైల్వేలకు 65 లక్షల 45 వేలు నష్టమైనది. టెలిఫోన్ డిపార్టుమెంటుకు 3 లక్షలు నష్టం. పోస్టు టెలిగ్రాఫ్ డిపార్టుమెంటుకు 5 లక్షల నష్టం. మిల్క్ కమిషనర్‌కు 84 వేలు నష్టం. మిగతా గవర్నమెంటు ఆఫీసులకు 8 లక్షల చిల్లర నష్టం.

ఎన్.జి ఓల సమ్మెవల్ల 180 లక్షలు నష్టం లోకల్ బాడీస్‌కు 45 లక్షల నష్టం. కో-ఆపరేటివ్స్‌కు 389 లక్షల నష్టం. ఎలక్ట్రిసిటీకి 17 లక్షల నష్టం. ప్రవేట్ బాడీస్‌కు 22 లక్షల నష్టం. లేబర్‌కు వేజెస్ నష్టం 298 లక్షలు. బిజినెస్‌వారికి 940 వేలు నష్టం. టాక్సీ డ్రైవర్లకు 91 లక్షల నష్టం పరిశ్రమలకు సంబంధించి 1378 లక్షల నష్టం. పిల్లలు బడికిపోకపోవడంవల్ల 150 వేలు నష్టమైనది. పిల్లలు స్కూలుకు పోరు వారికి ఫీజుమాత్రం బ్రహ్మానందరెడ్డిగారు వదిలిపెట్టరు. పూర్తిగా ఫీజు ఇచ్చి వెళ్లాలంటున్నారు 8 నెలలుగా స్కూల్‌కు వెళ్ళకపోయినా రూ 80లు కట్టి స్కూల్‌కు రావాలని లేకపోతే లేదని మాపిల్లవాకి చీటీవ్రాసి పంపాడు. సర్‌ప్లస్ కావాలంటూ మరొకప్రక్క ఇలాంటినష్టం కలుగచేస్తున్నారు మీకు ఏమి కావాలో ఇస్తామయ్యా అంటే మాకేమీవద్దు, సపరేట్ కావాలి అంటున్నారు. మేము మాత్రం ఎందుకు సపరేట్ కాకూడదు? ఎందుకు మేము అడుగకూడదు? రాజ్యాంగంలో 13 భాషలకు రాష్ట్రాలు సపరేట్‌గా ఉన్నాయి సవతితల్లి ప్రేమ మాదిరి ఉరుదూకు మాత్రం లేదు. అదికూడా ఇచ్చివేయండి. తెలంగాణారాష్ట్రం బదులు ఉరుదూ రాష్ట్రం కావాలని కోరండి. మేముకూడా సపోర్టుచేస్తాం. లేదంటారా, కనీసం హైదరాబాదు-సికిందరాబాదు తీసుకువెళ్ళి కేంద్రప్రభుత్వం ఎడ్మినిస్ట్రేషన్ క్రింద పెట్టండి ఎదో అన్యాయం జరిగిందంటే ఎవరుచేసారు? సంజీవరెడ్డిగారు, జి వి నరసింగరావుగారివి తీసుకుని వద్దంటే వాడు ప్రపోజల్ పెట్టారు. విశాలాంధ్ర కావాలంటూ చెప్పేశారు. తరువాత సంజీవయ్యగారు వచ్చారు. చివరకు బ్రహ్మానందరెడ్డిగారు చిక్కుపడ్డారు. తురకంలో సామెతఉంది ఎవరో ఎదోచేస్తే దొరికింది గడ్డి బొమ్మట. ఎవరో తప్పుచేస్తే పట్టింది బ్రహ్మానందరెడ్డిగారిని. నాకు అంతరాత్మ శబ్దం వినిపిస్తున్నది. బ్రహ్మానందరెడ్డిగారు చేసినదిఏమిటి? ఈ సభలో ఒక్కరైనా నిలబడి ఈ కారణాలవల్ల బ్రహ్మానందరెడ్డి తప్పుచేసాడని చెప్పండి, నేను ఒప్పుకుంటాను. నా పార్టి విషయంగా నేను చెప్పడంలేదు. నా అంతరాత్మ విషయంగా నేను చెబుతున్నాను. అంతరాత్మ ఏమి అంటున్నదంటే బ్రహ్మానందరెడ్డి చేసినది ఒకటే పొరపాటు డిక్టేటర్‌షిప్ చేయకుండా ఎవరైనా చెబితే తటాలున వింటాడు. మొదట వి. బి. రాజుగారు ఆయనకు లీగల్ అడ్వయిజర్. ఆయన చెప్పిందే వినేవాడు, ఇప్పుడు విజయభాస్కరరెడ్డిగారు చెప్పింది వింటున్నాడు. అదే ఆయన చేసిన పొరపాటు. గొతులచ్చన్నగారు ఏమైనా చెబితే చేస్తారేమో నాకు తెలియదు ఎవరైనా ఏమైనా చెబితే వింటారు. అది లేకుండాచేస్తే ఇంత ముదిరేది కాదు. పిల్లలు ఎదోచెప్పాడుకదా, వారిని పిలిచి ఎదో సర్దివేస్తే ఎప్పుడో స్కూల్‌కు పోయేవారు. చదువుకుందుకు సౌకర్యాలు కలిగిస్తామంటే అప్పుడే పోయేది. మాకు వదలండి, మేమే చూసుకుంటాము అన్నందువల్ల ఇంతవరకు వచ్చింది. 300 మంది చనిపోయారంటే నిజమే, చనిపోయారు. అయితే కాబోయేది ఏమిటి? ఈ తీర్మానంలో చెప్పడంలేదు. రాజుగారు ప్రభుత్వంలో ఉండగా అప్పుడు ఏమిచెప్పినా మమ్మల్నికి నిజమే. అప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు ఇంటిగ్రేషను కావాలంటే ఇంటిగ్రేషన్ కావాలి. బెటకు వచ్చినతరువాత చాణక్యుని మాదిరి బ్రహ్మానందరెడ్డిని దించేవరకు జుట్టు ముడివేయకుండా తిరుగుతున్నారు. నేను పట్టిన కుందేలుకు మూడేకాళ్ళు అంటున్నారు. తెలంగాణా బదావ్ అంటున్నారు. కొండాలక్ష్మణ్‌గారు బ్రహ్మానంద చిత్రపురి అంటూ

అన్నీ తీసుకువచ్చారు. కాబినెట్‌లో ఉన్నప్పుడు ఏ అన్యాయాలు లేవు. ఇప్పుడు అంటున్నారు—ఎప్పుడో 1967లో అన్యాయాలు గురించి లెటర్ వ్రాసినారట, 1969లో కరస్పాడెన్సు చేసారట. ఈ సంగతులు 13 సంవత్సరాలుగా కాబినెట్‌లో ఉన్నారుకదా, ఎప్పుడైనా చెప్పారా? ధైర్య సాహసాలున్నాయా చెప్పడానికి? బ్రహ్మానందరెడ్డి కాలంలో ఇప్పుడు చెబుతున్నారు చెన్నారెడ్డిగారు ఆర్థికమంత్రిగా ఉండగా పోచంపాడుకు కోట్లుకావాలంటే అడ్డేది ఎవరు? నేను ఇత్తిహాద్ ముసలిమీన్ పార్టిలో ఉండగా ఏమైనా అన్యాయాలు జరిగితే తేడా ఉంటే అప్పుడు చెప్పాలి కాని బైటకు వచ్చినతరువాత పబ్లిక్‌లో ఏమైనాచెబితే చెప్పుతీసుకుని కొడతారు. ఏమైనా చెబితే సీటుమీద ఉన్నప్పుడు చెప్పాలి. అయ్యా, నీవు చేసింది తప్పు అని చెప్పాలి. లేకపోతే రా, బైటకు. విచారించి చూచుకుంటారు. 9 మంది మీరు, 8 మందివారు. ఎందుకు అన్యాయాలు జరగాలి? ఏమిచేసారుమీరు? మా ఛేర్మన్ చొక్కారావుగారు వున్నారు. ఏదో ఒప్పుకుని తీసుకోండి, క్రమేణా డెవలప్ చేయండి, మా నియోజక వర్గంలో కొన్ని గ్రామాలున్నాయి, అక్కడ త్రాగడానికి నీరులేదు, ఎలక్ట్రిసిటీలేదు, దాపులు లేవు, వ్యవసాయానికి కష్టంగా ఉంది, తినడానికి భోజనం దొరకడంలేదు అని చెప్పాను. ఆయన బ్రహ్మానందరెడ్డిగారి వద్దకు వెళుతూంటారు, వస్తుంటారు, భుజంమీద చేయివేసి కూర్చోబెడతారు. దానితో అయిపోయింది. తెలంగాణావాడు అంటున్నారు. లక్ష్మణ్‌బాపూజీగారిని అడుగుతున్నాను. లేబర్ ఇనస్పెక్టర్ జీతం ఎంత ఉంటుందండి—రూ. 180-200 లు ఉంటుంది. అతనికి 6 మంది పిల్లలు. తల్లి, తండ్రి ముసిలివాళ్లు. తను, పెళ్ళాం మొత్తం 11 మంది సంసారం ఎట్లాగో గడుపుకుంటూంటే అతనిని తీసుకువెళ్ళి కడపకు ట్రాన్స్‌ఫర్‌చేస్తే రిప్రజెంట్ చేసాం ఇతడు తెలంగాణావాడు, కడప తీసుకుపోయి వేసారు అని. ఇదేమిటి, హిందూస్తాన్ పాకిస్తాన్ మాటలు చెబుతున్నావు, ఎక్కడకువేసినా చెళ్ళవలసినదే. ఆంధ్ర తెలంగాణా తేడా ఏమిటి అన్నారుకదా ఇప్పుడు ఎందుకు చెబుతున్నారు, సర్, ఆమాటలు? ఆర్డినరీ లేబర్ ఇనస్పెక్టరును తెలంగాణావాడైనా తీసుకువెళ్ళి కడప చూపించారుకదా, ఇప్పుడు ఎందుకు ఇట్లా మాట్లాడుతున్నారు? రీజినియల్ కమిటీలో చెప్పారు నేను మినిస్టరుగా ఉండగా మూడునెలలు వరకు ఫైల్సు రాలేదని. మంత్రిపదవి పోయిన తరువాత చెప్పారు. అందులో ఉండగానే చెబితే మేము పట్టుకునేవారంకదా. మళ్ళీ అందరూ కాంగ్రెసువారేకదా. ఈ కాంగ్రెసేకదా కొంప ముంచింది, అందుకే మేము అప్పోజిషనులో నిలబడాము. బ్రహ్మానందరెడ్డిగారు పోతే మరొక రెడ్డిగారు వస్తారు. ఎవరైనా రెడ్డిగారే వస్తారు. రెడ్డిరాజ్యం అయిపోయింది. నవాబుల రాజ్యం పోయింది. ఎవరో మాట్లాడారు, హిస్టరీ స్టూడెంటట. హిస్టరీ తెలియదు, ఔరంగజేబు ఎదో చేసాడు అన్నారు ఔరంగజేబు ఫర్మానాలు చూసారా అని అడుగుతున్నాను. ఎన్ని మాన్యాలు ఇచ్చారో తెలుస్తుంది. నాందేడు గురుద్వారాకు కాని దేవాలయాలకుగాని ఎన్నిఇచ్చారో తెలుస్తుంది. గోల్కొండకోటలో దేవాలయం ఎందుకుకట్టించారు? అది ముస్లిముల కోటేకదా పార్శాలిటీ, ఫీలింగ్సు ఆప్పుడు లేవు, సర్. ఇప్పుడే తీసుకువస్తున్నారు. ఎవో అన్యాయాలంటున్నారు కాని మాకు జరిగిన అన్యాయాలు గురించి ఒక్కమాటైనా చెప్పారా? మేము ఎందుకు చెప్పాలి వారి అన్యాయాలు? మేమువస్తుంటే, మా ప్రాణాలుపోయి, పిల్లలుచచ్చి, ఆలీకు

అవమానం జరుగుతుంటే ఆ పైలో నిలబడి ఒక్కరైనా ఇది అన్యాయమని చెప్పిన వారున్నారా? మేముకూడా మీతో ఉన్నాం అన్నవారున్నారా? మమ్మల్ని 28 మందిని జైలులో పెట్టారు. మహామహా లీడర్లు మామీద నేరంపెట్టారు. చార్మినార్ వద్ద దేవాలయంవద్ద ఎదో జరిగితే మేము అక్కడ ఉన్నామా? అక్కడ లక్ష్మీదేవాలయం కడితే మాకేమీ అభ్యంతరం? పది కట్టండి. అభ్యంతరంలేదు. మొదట ఆదం అవ్వా ఉన్నారు, తరువాతనేకదా మతాలు వచ్చాయి. మీరు మాకు చేసినది ఏమిటి? ముస్లిములు బ్రహ్మానందరెడ్డికి జై అన్నారట ఆంటే మాకేమీ వస్తుంది — మంత్రి పదవి ఇస్తారా? ఇవ్వరుకదా. మాకు బ్రహ్మానందరెడ్డి గారితో ఏమి సంబంధం? చెన్నారెడ్డిగారితో ఏమి సంబంధం? ఎవరుంటే మాకేమిటి? ఒక సంసారం మాదిరి కలిసి మెలిసి ఉంటే మంచిది. విడిపోయిన తరువాత బాగుండదు. జాయింటు ఫ్యామిలీలో ఉంటే నలుగురు సంపాదించినది కలబోసుకుని కలిసి బ్రతకవచ్చు హైదరాబాదకి వచ్చారు మంచిది. కర్నూలులో ఏముంది — అధ్యక్ష, తమరు క్షమించాలి, అది అధ్యక్షులవారి ప్లేస్ కనుక — అక్కడ ఎమీలేదు. విశాలాంధ్రలో కలిసి ఉందామని యిక్కడకు మీరు రావాలని పెల్కం చేశాము, మా కోరిలు, మా పెద్ద బంగాళాలు ఉపయోగించుకోమన్నాము. ఒకే బాష మాట్లాడేవారు కలిసి మెలసి ఉండలేకపోతే మేము ఎట్లా ఉండాలి? పిల్లల విషయంలో పరీక్షలు బాగా నడుపుతుంది గవర్నమెంటు అనుకున్నాము. కాని కంట్రోలు చేయకపోతే ఎగ్జామినేషన్స్ ఎందుకు పెట్టాలి. పరీక్షలకు వెళ్లే ఆడపిల్లల జడలు కత్తిరించారు. చీరలు లాగేశారు. సోదరి స్త్రీ జాతికి చేయవలసిన మర్యాద యిదా? ఆ విధముగా చేసినవారు తెలంగాణావారు అయితేనేమి, ఎవరైతేనేమి? అది పొరపాటు పని. ఈ రోజు మా బిడ్డలను ఆ విధముగా చేస్తే రేపు వారి బిడ్డలకు ఆ విధముగా జరగవచ్చు. ఎవరికి జరిగినా అది చాలా అన్యాయం. గాంధీ శత జయంతి జరుపుకుంటున్న రోజులలో హింసకు దిగడం శోచనీయం. నక్సలైటు వనులు చేస్తున్నారు. తెలంగాణా అయితే నక్సలైటు వచ్చి కూర్చుంటాడు. స్పీకరు గారి స్థానంలో నక్సలైటు ఉంటాడు. అందుచేత మన ఐకమత్యాన్ని కాపాడుకోవాలి. మీరు ఎక్కడికో పోవాలంటున్నారు. మనం కలిసి మెలసి ఉందాము. అలా కాదంటారా ఉర్దూవారికి హక్కు యివ్వండి. హైదరాబాదు-సికిందరాబాదు మాకు యివ్వండి. బ్రహ్మానందరెడ్డిగారు ఆ ఉపకారం చేసి పొండి. థాంక్ యూ సర్.

శ్రీ ఎ. మాధవరావు : — అధ్యక్ష. ఈరోజు సభావేదికనుంచి కొంతమంది పెద్దలు అన్నదమ్ములలాగ విడిపోతే బాగా ఉంటుందని చెప్పారు. మా పార్టి దృష్టి మాత్రం ఒకటి ఉంది. మాతృమూర్తిని మాతృమూర్తిగా చూడవలె. అది ఏదో పంపకం చేసుకునే ఆస్తిలాగ చూడకూడదు అని మా దృష్టి. ఇది అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియెన్స్‌కోసం ఏదయినా స్మాల్ యూనిట్స్‌గా ఉండే సందర్భంలో ఉండవచ్చు గాని యిది ఏదో పంపకాలు చేసుకునే పద్ధతి మాదిరి హృదయం ఉండకూడదని మా నిర్ధారణ అయిన విషయం. అందువల్లనే చిన్న రాష్ట్రాలు ఉండాలా పనిలేదా అనే విషయం గురించి ఆలిండియా వర్కింగ్ కమిటీ నిర్ణయం తీసుకోడం జరిగింది. "A High Power Commission be appointed to recommend financial and administrative measures for the speedy development of economi-

cally backward regions of the country. The Commision's recommendations should be binding on all" ఇది వారు తీసుకున్నటువంటి సమస్య. తెలంగాణా సమస్య కూడా నేషనల్ యింటరెస్టుతో నేషనల్ సమస్యగా అవుతున్నది. అందువల్ల ఈ దృష్టిలో చిన్న రాష్ట్రం ఉండాలా పనిలేదా అనేటటువంటి విషయం అది ఒక వివాదాంశము. ఇదే విధముగా అన్ని చోట్లా జరుగుతున్నాయి. ప్రొద్దున్న కూడా మాట్లాడుతూ కొంతమంది తెలంగాణా మిత్రులు మేము విడిపోతాము అన్నారు. ఈ సమస్యను తీర్మానం చేయడంకోసం ఆలిండియా బేసిస్‌లో ఆలోచించవలసిన అగత్యం ఉంది. ఆ మాదిరిగా తీసుకోవాలి. తెలంగాణా సమస్య వచ్చినప్పుడు ఎవరు ఎన్ని చెప్పినప్పటికి రాష్ట్రపతి పురుషుడికి మాత్రం భూత తగిలింది అనేది నిర్వివాదాంశము. ఏ సందర్భంలో దెబ్బ తిన్నా రాష్ట్రపతి పురుషుడు ఎంతవరకు పుంజుకోగలుగుతాడు, కలగలేడు అనేది ఆలోచించుకోవలసిన విషయం. అందువల్లనే మా పార్టిలో ఒక నిర్ణయం తీసుకున్నారు రాష్ట్రపతి పురుషుడు యింత దెబ్బతినిన తర్వాత కొంతవరకైనా స్మాల్ డోసెస్ ఆఫ్ స్లీపింగ్ పిల్ యివ్వవలె అనే విషయం ఉన్నది. దాని కొరకు ప్రెసిడెంటు రూలు ఉండవలెఅని నిర్ణయం చేశారు. వారి అభిప్రాయంలో A small spell of Presidents's Rule will give relief for cool thinking. అనే ఉద్దేశ్యంతో ఆలిండియా వర్కింగ్ కమిటీలో తీర్మానం చేశారు వారి దృష్టి కూడా అదే అయితే ఈరోజు తమరు ఆలోచించండి. తెలంగాణా సమస్యను మూడు కోణాలతో మన ముందు ఉంది. మొట్టమొదట కోణంలో ఎవరు ఎన్ని చెప్పినప్పటికి కాంగ్రెసు సంస్థలో ఉన్న మురా రాజకీయాలు ఏర్పడినవి, కొంతవరకు ప్రప్రథమంలో ఆ దృష్టితో వచ్చినవి. దానికి అనుగుణంగా అనుబంధంగా వచ్చిన సమస్య శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు దిగిపోవాలనే విషయం, దానికి అనుగుణంగా ప్రెసిడెంటు రూలు రావాలనే విషయం వచ్చింది. వచ్చిన తరువాత ఏ సందర్భంలో ఎట్లా ఉన్నప్పటికి కూడా రెండవ కోణంలో ఈ రోజు ప్రజలలో పల్స్ ఎట్లా ఉంది, తెలంగాణా సెపరేటు కావాలా పనిలేదా అనేటటువంటి ఒక సమస్య ఉంది మూడవది అన్నింటికంటె విషాధగాధ. ఎట్లా అంటే ఈరోజు సర్వీసు కండిషన్సు గురించి సుప్రీం కోర్టువారు యిచ్చిన తీర్పువల్లగాని ఈరోజు మన దగ్గర ఉన్న వాంచూ రిపోర్టువల్ల ఏర్పడిన సంఘటనలవల్లగాని భార్గవ కమిటి రిపోర్టు, కుమార్ లలిత్ రిపోర్టు విషయం. సేఫ్‌గార్డ్స్ ఎట్లా యిస్తారు, యిచ్చే పరిస్థితి ఉందా అని మూడవ కోణంలో ఆలోచించాలి. ఈరోజు ఈ సమస్యలన్నీ కూడా ది యాటిట్యూడ్ ఆఫ్ ది సెంట్రల్ గవర్నమెంట్ యాజ్ ఎగెన్‌స్టు తెలంగాణా పీపుల్ అనేటటువంటి దానిని నాలుగవ కోణంలో ఆలోచించాలి. ఇది ఆలోచించినప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు అడిగారు నాకు కాంగ్రెసు లెజిస్లేచరు పార్టిలో గొప్ప మెజారిటీ ఉంది కాబట్టి దిగడానికి వీలులేదు అంటారు. కాన్‌స్టిట్యూషనల్లీ హీ మే బి కరెక్ట్ అదే సందర్భంలో ఆవతల ప్రక్కవారు ప్రజలు డిమాండు చేస్తున్నారు కాబట్టి దిగాలని మేము చెబుతున్నాం అంటారు సెపరేటు తెలంగాణా నినాదం ఉంది కాబట్టి దిగవలెనని వారంటారు. ఈ సమస్య చాలా జటిలం అయినది. ఈ సమస్య తీర్మానము చేయడానికి యిరువురు త్యాగం చేస్తే బాగుంటుంది. పరిస్థితి మాత్రం ఈరోజు చాలా విషాదముగా ఉంది. ఎట్లా ఈ సమస్యను తీర్మానం చేయాలి అని మనం కూడా ఆలోచించినట్లయితే

తీర్మానానికి వీలుంది. నాయకత్వంలో మార్పు వచ్చినట్లయితే తెలంగాణాలో పరిస్థితులు మారుతాయా అంటే మారడానికి ఆస్కారం లేదు నాయకత్వం మారక పోతే ఈ రోజువరకు 19 వ తేదీ ఆగ్రిమెంటుగాని లలిత్ రిపోర్టుగాని వాంఛూ రిపోర్టుగాని ఎక్స్‌ఫేక్షన్ ఆఫ్ మినిస్ట్రీగాని ప్రజలంచరి అభిమానం పొందగలరా ? ఆ విషయం కూడా యిబ్బంది లేదు. How to get over this paradoxical situation is the point. ప్రజల దగ్గరకు వెళ్ళినప్పుడు ప్రజలకు సంబంధించినంత వరకు మంత్రుల ఎక్స్‌ఫేక్షన్‌గాని మిగతా విషయాలుగాని అవసరం లేదని అయితే ఈ సమస్యలో మాత్రం మిగతా వారందరు చాలా మాట్లాడారు. నేను నాలుగు విషయాలు తమ ముందు ఉంచదలచుకున్నాను. జరిగినది ఏదో జరిగిపోయినది. 1956 ఆగ్రిమెంటు ప్రకారం, 19 జనవరి ఒప్పందము ప్రకారము యిచ్చిన హామీలను, సవ్యముగా అమలు జరిగేటట్లు చూస్తామని నిర్ధారణ చేసి, ఈ సేఫ్‌గార్డ్సు అమలుకు స్టాట్యుటరీ ప్రొవిజను ఏర్పాటు చేయడము అనేది ఒకటి. Class IV Employees కి సంబంధించినంతవరకు రిక్రూట్‌మెంటు చేసుకొనడానికి కలెక్టర్లకు పవర్సు యిచ్చారు. కాని సర్వీసెస్‌కి సంబంధించి వాంఛూ కమిటీ యిచ్చిన రిపోర్టు వుంది కాబట్టి రిపోర్టుపైన లీగల్ ఎక్స్‌పర్టును పిలిపించి, ఒక రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు పెట్టి, దానిలో ఆలోచించి, ఏమైనా వీలుంటుందా అనేది ఆలోచించడము అవసరము. రీజినల్ కమిటీవారు చేసిన సిఫార్సులను తు. చ. తప్పకుండా పాటించడము అవసరము. సర్‌ప్లసెస్ వున్నవని తెలంగాణా వారు అంటున్నారు. లేవని ఆంధ్రవారు అంటున్నారు. లేనందువల్లనే భార్గవా కమిటీ రిపోర్టు బయటకు రాలేదని కొంతమంది అంటున్నారు. నిజానిజాలు భగవంతునికి తెలియాలి. ఈ సర్‌ప్లసెస్ ఆంధ్ర ప్రాంతములో ఉపయోగించినది, ఉపయోగించలేదని ఘంటా పథముగా చెప్పగలందుకు ఒక టేబ్యులేషను వేసి, ఏ డబ్బు ఎక్కడ ఉపయోగించారు అనేది చూస్తే అందులో కన్పించి వుండేది. రాయలసీమలో క్షామ పరిస్థితులు, నెల్లూరులో క్షామ పరిస్థితులు, శ్రీకాకుళములో క్షామ పరిస్థితులు, ఎక్కడ ఈ డబ్బును ఉపయోగించారు ? ఎక్కడ దుర్వినియోగము జరిగింది. దీనికి కారణము ఎక్కడ వుంది ? అందువల్ల I have also demanded on the previous occasion on the Floor of the House that a tabulation may be made in regard to theactual expenditure incurred in regard to the Surpluses ఇప్పటివరకు దానిని ఆలోచించే పథకములో లేరు. ఈ డబ్బు ఎక్కడ ఖర్చు అయినదో తెలియదు. మాకు యిచ్చిన పేమ్ఫ్లెట్‌లో తెలంగాణాలో చాల ఎక్కువ డబ్బును ఖర్చు పెట్టామని వారు అంటున్నారు. ఖర్చు పెట్టలేదని వీరు అంటున్నారు ఈ సమస్యను ఎట్లా పరిష్కరించాలి అన్నట్లయితే దానికి ఇంతకుముందు కొంతమంది సజెస్టు చేశారు. రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సు పెట్టి ఆలోచించాలని అన్నారు. రెండు వైపులా బిగుసుగా వున్నారు. వారికి సంబంధించినంతవరకు ఏమైనా చెప్పనీ మేము వినదలచుకొనలేదు. అట్లాగే వీరికి సంబంధించినంతవరకు ఎవరైనా చెప్పనీ మేము వినదలచుకొనలేదు అనే ధోరణిలో వున్నారు. ఇది ప్రజాస్వామ్యములో జరిగే దానికి వీలులేదు. అందరు దగ్గరకు వచ్చినప్పుడు, విషయాలను ఆలోచించి పరిష్కారము చెప్పడానికి అవకాశము

వుంటుంది.లేకపోతే ఇక్కడ పెట్టిన రిజల్యూషను ఫలితము ఏమిటి అని అడుగుచున్నాను. Is it only a resolution for the sake of discussion, for debate or only an expression of our feelings? If this is the way, I personally feel that no purpose will be served I submit that there should be a solution. ఎంప్లాయిమెంటుకు సంబంధించి ఆర్టికల్ 371 ఆఫ్ ది కాన్స్టిట్యూషనులో మార్పులు తీసుకొనిరండి. సద్యోఫలితముగా ఏదో విధంగా ఈ రోజుకు తప్పించుకు పోతే సరిపోతుందని స్టేటుగవర్నమెంటువారు అనుకొంటున్నారు, కేంద్ర ప్రభుత్వము ఇదమిద్ధమైన పథకాన్ని ఆలోచించలేకపోయేటప్పటికి పరిస్థితి యిట్లా వుంది. రెండూ కూడ loose ends There is no connecting link Therefore, how and when there will be a connecting link and how the connecting link would be, we cannot say That is why what is required is you must have a connecting link either from the Centre or from the State Now here we are having two things One is the proposition of Separate Telangana and the other extreme proposition is Andhra Pradesh How to link these two things ? That is the point that is required now ముఖ్యమంత్రిగారు గాని, తెలంగాణా కావాలనే వారుగాని-ప్రారంభ నుంచి వింటున్నాను ఒక సొలుష్యన్ చెప్పకుండా వున్నారు ఎంతకాలము యిట్లా జరుపుతారు ? విద్యార్థులు స్కూల్సుకు, కాలేజీలకు పోయారు తీసివేసిన మంత్రులకు పదవులు యిస్తే Andhra Pradesh can be intact Whatever it may be that is what I personally feel. It may not be correct. పిల్లలు స్కూల్సుకు పోయారు. ఎక్కడో కొన్ని సంఘటనలు జరిగినవని అహమ్మద్ హుస్సేన్‌గారు చెప్పాను. ఏమైనా వారిలో కొంత పరివర్తన వస్తున్నట్లు అన్పిస్తున్నది కొంతమంది మిత్రులు మాట్లాడుతూ ఏదో ఒక రూపములో సేఫ్‌గార్డ్సును స్టాట్యుటరీగా యిప్పించండి అని, అవి యిప్పిస్తే చాలు అని. మిగతా విషయాలను గురించి పట్టించుకోమని చెప్పారు. వాటిని గురించి ప్రభుత్వము ఏమి చర్య తీసుకొన్నది ? Now suppose if Telengana wants separation from Andhra, that is a different thing But so long as we want to continue, what are the steps that have been taken ? స్టాట్యుటరీగా వారికి యివ్వవలసిన రక్షణను గురించి ఈ రోజువరకు చూడగలిగామా ? ఆలోచించగలిగామా అంటే అవి లేదు. స్టూడెంట్సు స్కూల్సుకు పోవడము గురించి ఇందాక రాజమల్లుగారు అన్నారు. బహుశా వారిలో నూతనమైన చైతన్యము కలుగుతున్నదేమో అనిపిస్తున్నది. ఆందోళన లాభదాయకంగా లేదేమో అనిపిస్తున్నది. వారిలో పరివర్తన వచ్చినప్పుడు యిక మిగిలినది ఏమిటి ? పొలిటీషియన్సులో వున్న కలకలం పరిష్కారమయితే. The Society may have its revitalisation and rejuvenation and at the same time, there may be a likelihood of once again having our organised society which is now disorganised. For that purpose only I am suggesting to the Chief Minister that all those Ministers who are in position previously may be re-employed, so that there might be political solution and satisfaction for it. I am venturing to make that suggestion because of the fact that the Students have taken a definite step that they want to go to the colleges and I also toured in Telangana and other places and to my knowledge there are number of persons who, if they are educated, naturally are prepared to hear us. At the first

instance when we went there, several persons, as a matter of fact objected for our addressing them. But later on when we could con vi ce them, they are with us, Therefore the '*bhavana*' in them is not in any way effected them seriously Therefore, it is the bounden duty of one and all as a matter of right to see that solidarity of the society be maintained properly Let him be a Minister, let him be an M L.A. or let him be anybody as a matter of fact, if he does not do it naturally he is be aving like a traitor to the society. I beg your pardon for using that language. Therefore, it is up to the Chief Minister and also those persons who are propagating all these things to come together, evolve a plan, set right the Supreme Court decision and also set right the Wanchoo Committee Report and also go into the actual facts and figures.

కుమార్ లలిత్ మిగులు నిధులు 80 కోట్లు అని రిపోర్టు యిస్తే అది తక్కువ అని కొందరు అంటున్నారు ఈ తేడా ఎట్లా వస్తుందనేది ఒక పద్ధతిలో ఆలోచించే విధానము లేకపోతే దెబ్బతినేది ఖాయము. తెలంగాణాలో నష్టము వీర్పడుతున్నది అంటున్నారు. దానిని గురించి గవర్నరుగారి అడ్రెస్‌లో కూడా చెప్పారు. కాని అంధ్రప్రాంతములో గాని, రాయలసీమలోగాని కొత్త ప్రాజెక్టులను తీసుకొన్నారా? ఏమీ లేదే. వారు చెప్పారు. We are gentlemen. We are bound by that. We must implement it. But the whole trouble is that the very persons who have been in it, as a matter of fact, have never applied their brains for it and they never applied their minds on that and they have never taken all this into calculation. That is why it has resulted. దానికి అందరూ కూడా బాధ్యులు. చేయి వేసిన వారు యిక అయినా చేయలు వేయడము మానివేసి, కొట్లాడుకొనడము మానివేసి అందరమూ ఒక విధంగా ఆలోచిస్తే పథకము కుదురుతుందని మనవిచేస్తున్నాను. Our party feels that the responsibility for the failures lies squarely on the Congress leadership at all level—Central, State and Regional. The Telangana Regional Committee was created by the Presidential Order. It was the special responsibility of the Governor to ensure the success of the Committee Above all, it was the duty of the Legislators from Telangana to protect vigilantly the interests of the Telangana. So far as the present agitation is concerned, the Central and State Governments handling of the situation has been characterised by a series of blunders continuing this and over riding concern for party interests nay, the interests of the party factions A proposal to send a Parliamentary Committee was thwarted.

శ్రీ ఎ. పున్నారెడ్డి (ఆలేరు) :—అధ్యక్ష, ఎనిమిది మాసాల క్రితం ఈ తెలంగాణా ఉద్యమాన్ని విద్యార్థులు సదుద్దేశంతో మొదలు పెట్టారు. నిరుద్యోగులు ఎక్కువగా వున్నారు. ఇక్కడ ఉద్యోగాలు దొరకవు అనే భయంతో కొంత బాగు పడదామనే ఉద్దేశంతో వారు ప్రారంభించినా ముఖ్యమంత్రిగారు వి. వి. రాజుగారితో దీనిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుంది. దీని వెనుక ఏవో శక్తులు వున్నాయని చెప్పినా వీరంతా పిల్లలు, వీరితో ఏదీ కాదని రాజుగారు పదేపదే చెబుతూ వచ్చారు. ముఖ్యమంత్రిగారు అన్ని పార్టీల వారిని తెలంగాణాలోని పంచాయితి సమితి ప్రెసిడెంట్లను అందరినీ పిలిచి మాట్లాడినా ఇది మీ గురుకులంలో తగాదాలవల్ల జరుగు

తున్నది అని చెప్పినా ఏమీ భయం లేదని చెప్పి తరువాత అసంతృప్తివర్గం ఇది చేస్తున్నదని అక్కడ చెప్పడం జరిగింది. దీనిలో ప్రజలు వున్నారని కొందరు చెబుతున్నారు. విద్యార్థుల హృదియాలు అసంతృప్తితో నిండి వున్నాయని, దానిని పురస్కరించుకొని కొందరు చేస్తుంటే తమకు నాయకత్వం రాలేదని మంత్రులం కాలేదని వెటకు ఒకటి చెబుతూ లోలోపల ఇంకోటి చేస్తూ వచ్చారు మరి కొందరు నాయకులు. దీని వెనుక ప్రజలు వున్నారంటే వాస్తవంగా ఆ ప్రాంతాలకు వెళ్ళి చూస్తే తెలుస్తుంది. నక్సలైట్స్ ఇవాళ చెప్పింది తప్పు అంటారా ? జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితులు వచ్చిన తరువాత జమిందారుల నిజస్వరూపం బయటపడిన తరువాత వీరులు బంజరాయి దున్నుకొంటుంటే ప్రక్కన వుండి, దబాయించి పోర్ములను తీసుకువచ్చి బేదఖలు చేయించి ఎంతమంది పట్టాలు చేయించే అధికారం తీసుకొన్నారు ? ఇవాళ ప్రత్యేక తెలంగాణా వస్తే కమ్యూనిస్టులు పరిపాలనలోకి వస్తారనేది మరచిపోకండి. దురదృష్ట వశాత్తు ఇవాళ వారిలో వారికి అభిప్రాయభేదాలు రావడంవల్ల మనం గెలిచాము. తెలంగాణా వారికి అన్యాయం జరిగిందని అంటున్నాము. అన్యాయం చేసింది మనం. వున్నది కాంగ్రెసు ప్రభుత్వం. మనలో వున్న అసంతృప్తిని ప్రజల మీద రుద్దితే ఎలా ' మా ప్రాంతంలో జరుగుతున్న అన్యాయాలను గురించి వి. బి రాజుగారికి చెప్పాము. అక్కడ నాయక్ తహసిల్దారు ఎంతో భూమిని పట్టా చేయించుకున్నాడు. రెవెన్యూ మినిస్టరుగారికి దరఖాస్తు పెట్టుకొంటే ప్రశ్న పంపితే మూడు నెలలకు జవాబు వచ్చింది ఏదైనా పని కావాలంటే ఆయనకు పది రూపాయలు ఇస్తేనే అవుతుంది. అటువంటి ఆయన్ను ఏమీ చేయలేని పరిస్థితి వుంది. బ్రహ్మానందరెడ్డిగారు ఇవన్నీ చేశారా అంటే ఇక్కడ తెలంగాణా మంత్రులు లేరా ? నిన్నటివరకు మంత్రి పదవిలో వుండి ఇవాళ పదవి పోగానే అంతా అన్యాయం జరుగుతున్నదని చెబితే ఎలా ? అప్పుడే ఇవన్నీ ఎందుకు చూడలేదు ? పిల్లలు నా దగ్గరకు వచ్చి మీరు రాజీనామా పెట్టాలి అన్నారు. నేను రాజీనామా పెడితే అంతా పరిష్కారం అవుతుందంటే పెడతాను నాకు అభ్యంతరం లేదు అని చెప్పాను. నేను సెపరేట్ తెలంగాణాను విశ్వసించేవాడిని కాను. నైజాం నవాబు క్రింద మేము ఎంతో కాలం అణచబడి వున్నాము. ఇవాళ పదవి పోగానే విడిపోదాం అంటే ఎలా ? ఈనాడు నక్సలైట్స్ కంటె ఎక్కువ చేస్తున్నది మీరు. ఎంత అరాచకం చేసినా, ఇండ్లు తగలపెట్టినా మిమ్మల్ని ఏమీ అనకూడదు, ఇది ప్రజా ఉద్యమమా ? ఎక్కడ వున్నది ప్రజా ఉద్యమము ?

పిల్లల్ని చంపిస్తే ప్రజా ఉద్యమం తీసుకురండి. తెల్లగా మనమే ఉన్నాము మనకే భూములున్నాయి. తీద్దాం పంచుదాం అప్పుడు ప్రజలు నీ వెనుక వస్తారా కమ్యూనిస్టుల వెనుక వస్తారా జరా ఆలోచించండి. కాని తెలంగాణ వస్తే తెలంగాణ ప్రభుత్వమే వస్తే కమ్యూనిస్టు ప్రభుత్వమే వస్తుంది కాని కాంగ్రెసు రావడానికి ఆస్కారం లేదు. ఎందుకంటారా యీ రెండు సంవత్సరాలు తప్పితే మీరు చేసింది లేదు ముందుకూడ చేయలేరు. ఎందుకంటె హామీలు ఇస్తారు, ఇవాళ తెలంగాణ రాగానే విరుద్యోగ సమస్య నిర్మూలించలేరు. ద్వైవకృపవలన పిల్లలు స్కూలుకి పోతున్నారు. పిల్లలకు ప్రమోషను ఇస్తామన్నారు మొన్న భువనగిరిలో చెప్పారు. తెలంగాణ వస్తే రెండు సంవత్సరములు ఎక్స్‌టెండు చేసి ప్రమోటు చేసి ఇతర

క్లాసులకు పంపిస్తామని చెప్పారు. పిల్లలను తప్పుదారి పట్టించారు. మాకు నలుగైదుగురు పిల్లలుంటే ఒక్కొక్కరిని చదివించాలంటే నానా అవస్థ పడుతున్నాము. చదువయిన తరువాత ఉద్యోగం దొరుకుతుందా అంటే అదీలేదు. చదివించే పరిస్థితిలో లేము. మాకు నూరు ఎకరాలు లేవు. వ్యవసాయం చేద్దామంటే మాకు రాదు తెలంగాణాలో నక్సలైట్సు ఒకవైపు తెలంగాణాలో అసంతృప్తి కలిగిన విద్యార్థులు ఒక వైపు ఎంతమందికి బంచరాయి పంచారు బంచరాయి కొడుకుల పేరనో పిల్లల పేరనో పెట్టి తీసుకున్నారు. మనం ఇంత మంది ఉన్నప్పుడే కేంద్రం గుర్తించడంలేదే విడిపోతే ఏమి గుర్తిస్తుంది. ఏమయినా పదవులు దొరుకుతాయి తప్ప ఆంతకంటె ఏమీలేదు. ఇవాళ నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కాకుండా బ్రహ్మానందరెడ్డి పోవాలి నేను చీఫ్ మినిస్టరు అవుతాను అనే ఉద్దేశంతో తయారయింది. పోలీసు యాక్షను అయినాక నేను ఉపన్యాసం ఇస్తుంటే కమలాదేవి. రామచంద్రారెడ్డి రివాల్వరుతో వచ్చి కాంగ్రెసు అంటె చంపే రోజుల్లో గట్టిగా మాట్లాడితే నీది మీవు చెప్పుకో మాది మేము చెప్పుకుంటామని మాట్లాడేవారు. ఇప్పుడు అదిలేదు. తెలంగాణ సమస్య ముందుకు వచ్చింది. చెప్పుకోడానికి అందరకూ అధికారముంది చెప్పుకోనివ్వండి. రేపు తెలంగాణ వచ్చినా రాకపోయినా మీరు అక్కడే మేము ఇక్కడే ఉండేవారమే. మీరు మరచిపోయారా నిన్న పాపం హరిజనులు బంచరాయి దున్నుకుంటె కరీంనగరు జిల్లాలో ముగ్గురు పేదరయితులను చంపారే. ఆ బీదలు ఎక్కడికి పోవాలి. తెలంగాణాలో వోటింగు అంటున్నారు గెలవంటి గెలుస్తామంటున్నారా కమ్యూనిస్టులు ఐక్యతయి చేస్తే ఊరిలో ఉండే ఓట్లు తీసుకునే శక్తిలేదు, ఉండబోదు

శ్రీ యం. భాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్ష, హైద్రాబాదు చరిత్ర గత 50-60 సంవత్సరాలనుంచి చూచినా చాల విచిత్రంగా కనిపిస్తుంది. నిజాం కాలంలో ఆయన తండ్రికాలంలోకూడ అంతకు ముందుచూస్తే ఇక్కడున్న ముఖ్యమంత్రులందరూ సర్ అలి ఇమాంగాని చత్తార్‌గాని సర్ మిర్జా ఇస్మాయిల్‌గాని అంతా బయటవారే. తరువాత శ్రీ కృష్ణప్రసాద్, బి రామకృష్ణారావుగారు తప్ప ఇక్కడవారికి ముఖ్యమంత్రి అయే అవకాశం దొరకలేదు. ఇదేదో ముల్కీ అబిజేషను యీరోజుదికాదు. ఇటువంటి అసంతృప్తి హైద్రాబాదులో 40-50 సంవత్సరాల ముందుకూడ కనిపిస్తుంది. 1962 లో రామకిషన్‌రావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాన్-ముల్కీస్ గో బ్యాక్ అని ఒక మూవ్‌మెంట్ బయలుదేరింది. రామకిషన్‌రావుగారి కారుకూడ కాల్చబడింది. కాని 1956 లో ఆంధ్ర ప్రదేశ్ వచ్చిన తరువాత ఇక్కడ ఆంధ్ర ప్రదేశ్ రాకముందు ప్రజలకు ఒక విధమయిన అనుమానాలు ఉండేవి. ఆంధ్ర ప్రదేశ్ అయితే తెలంగాణాకు న్యాయం కలుగదేమో అని ఉండేది. ఆ అనుమానం ఫజలాలి కమిషను ఆంధ్ర ప్రదేశ్ వస్తే తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని ఆ రిపోర్టు బలపరచింది. ఆంధ్ర ప్రదేశ్ వచ్చినతరువాత 4-5 సంవత్సరాలు న్యాయం జరిగిందా అన్యాయం జరిగిందా ఆ లెక్కలు ఇవ్వబడలేదు. రెండవ పంచవర్ష ప్రణాళిక అయిన తరువాత 1961 లో అచ్యుతరెడ్డిగారు రీజినల్ కమిటి చైర్మన్‌గా ఉండె ప్రభుత్వం ఫైనాన్సు డిపార్టుమెంటునుంచి లెక్కలుతీసి 22 కోట్ల 50 లక్షలు సర్‌ప్లస్ వచ్చినట్లు లెక్కలు చెప్పబడ్డవి. ఒక వైట్ పేపరుకూడ ఇస్యు చేయబడింది దానిపై ప్రభుత్వం లెక్కలుచూచి ఒప్పుకుని తెలంగాణ ఓగులునిధుల్లో ఇవి. ఇవి తెలంగాణాకో

ఖర్చు చేయాలని ప్రభుత్వం ఒప్పుకున్నది మూడవ ప్రణాళికా కాలంలో యీ డబ్బు తెలంగాణకు ఎడిషనల్‌గా ఖర్చు చేస్తామని హామీ ఇవ్వబడింది. ఆ హామీ ప్రకారం మూడవ ప్రణాళిక తరువాత మళ్ళి లెక్కలు చేశారు. తరువాత గవర్నమెంటు ఒక నిర్ణయానికి వచ్చింది 30 కోట్ల 54 లక్షలు రూపాయలు మూడవ ప్రణాళిక కాలంలో తెలంగాణ సర్‌ప్లస్ వచ్చాయని ప్రభుత్వం గవర్నరుగారికి సప్లయిచేసిన ఫిగర్స్ ప్రకారం గవర్నరుగారు చెప్పారు. మూడవ ప్రణాళిక అయిన తరువాత తెలంగాణ ప్రజలకు అనుమానం వచ్చింది. రెండవ ప్రణాళికా కాలంలో 22 కోట్ల 54 లక్షల రూపాయలు ఖర్చు కాకుండా మిగిలిఉండవచ్చు దానిని ప్రభుత్వం సిన్సియరుగా హానెస్టుగా మూడవ ప్రణాళికా కాలంలో తప్పక ఖర్చు పెడుతుందని ప్రజలు అనుకున్నారు. ఒక ప్రణాళికలోకూడ 20 కోట్ల 50 లక్షలు ఖర్చుకాక 15–16 కోట్లు మాత్రం ఖర్చయి ఇవి కాక 30 కోట్ల 54 లక్షలు సర్‌ప్లస్ వెళ్ళినాయని ప్రభుత్వం చెల్లడించింది. రీజినల్ కమిటి ఉండికదా ఆంధ్ర ప్రదేశ్ కలిసినప్పుడే ఆంధ్ర ప్రాంతం 9 కోట్ల లోటునుంచి తెలంగాణ రెండుకోట్ల సర్‌ప్లస్ నుంచి 13 కోట్లు నిజాం సెక్యూరిటీస్ కూడ తెలంగాణ ప్రాంతాలకు సర్‌ప్లస్‌గా ఉండేది. ఇప్పుడు ప్రభాకరరావుగారు, గౌరవసభ్యులు చాలా స్వీపింగ్ రిమార్క్స్ చేసేశారంటే నాలుగుసార్లు చెప్పితే అబద్ధముకూడా నిజమవుతుందని, ప్రభాకరరావు ఇవి లేవులేవు అని నాలుగుసార్లు అనిపించేందుకు ప్రయత్నము చేస్తున్నారు అని. ఈ ఫ్యాక్ట్స్ అండ్ ఫిగర్స్ గవర్నమెంటు ఒప్పుకొన్నవి. అందులో కొంచెము తక్కువగా ఎక్కువగా ఉండవచ్చు రీజినల్ కమిటీనుంచి ఒక నివేదిక సమర్పించడం, దాంట్లో గవర్నమెంటుకు, రీజినల్ కమిటీకి భేదాభిప్రాయము రావడం, సర్‌ప్లసస్ లేవనడం ఆది తెలంగాణా ప్రజలకు చాలా ద్రోహము చేసినమాట అని మనవిచేస్తున్నాను. అయితే ఒక సర్‌ప్లసనే కాకుండా, సర్‌ప్లసస్ విషయంలోకూడా మొదట్లో ఇక్కడ ఎన్.జి.ఓస్ అసోసియేషన్ ఒక పుస్తకము ప్రింట్‌చేసి పబ్లిష్ చేశారు; ఇన్ని వేలమంది నాన్–గెజెటెడ్ ఉద్యోగులు దొంగముల్కీ సర్టిఫికెట్లు తీసుకొని చేరినారని. ప్రభుత్వదృష్టికి ఆ పుస్తకము వచ్చిఉండవచ్చు. ప్రభుత్వము ఇన్ని రోజులనుంచి దాన్ని గురించి ఎన్‌క్వయరీ చేయలేదు, ఏమీ చేయకుండా ఉన్నది అంటే ఒప్పుకొన్నదన్న మాట ఏమీ చేయకపోతే. అంతేకాకుండా, ఈ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వముకూడా ఒకసారి 3 వేలు అని, ఒకసారి 4 వేలు అని, 5 వేలు అని నాన్–గెజెటెడ్ ఉద్యోగస్తులకు, ఇక్కడ తెలంగాణా వాళ్లు కానటువంటివాళ్లకు ఉద్యోగాలు ఇక్కడ దొరికినాయని ఇప్పుడు చెప్పింది. అందుకుగాను గవర్నమెంటు ఒక జి.ఓ. ఇస్యూచేసి వీళ్లందరిని ఆంధ్రకు ట్రాన్స్‌ఫర్ చేస్తామని అన్నారు. నెల పోయింది, రెండు నెలలు పోయింది. డిసెంబరులో అడిగితే అదేమి కాలేదన్నారు. తరువాత ఈ మధ్య ఇంత అల్లరులు జరిగినా, ఆ జి.ఓ. ఇంప్లిమెంట్ కాలేదు. దాన్నగురించి సుప్రీంకోర్టు డిసిషన్ వచ్చిన తరువాత వాంఛూ కమిటీ కానిస్టిట్యూషనల్ గ్యారంటీ ఇచ్చేందుకు వీలులేదని చెప్పినారు. అయితే ఆంధ్రప్రదేశ్ అవతరించివప్పుడు తెలంగాణావారికి అనుమానాలు, నస్పిషన్స్ ఉన్నందువలన అప్పుడేమి చెప్పారంటే ఒక జంట్లమెన్స్ అగ్రిమెంటు చేసి ఈ విధంగా ఈ గ్యారంటీస్ ప్రకారంగా కలిసి ఉండాలన్నారు. ఇప్పుడు సుప్రీంకోర్టు డిసిషన్, వాంఛూ కమిటీ రిపోర్టు తరువాత

ఇటువంటి గ్యారంటీస్ ఎట్లా కలిగిస్తారు అనే ప్రభుత్వాన్ని అడగవలసివస్తుంది. మరి గ్యారంటీస్‌కు కాన్‌స్టిట్యూషనల్‌గా పొజిబిలిటీస్ లేవంటున్నారు. మరి ఆ జంట్లమెన్ అగ్రిమెంటు ఉన్నప్పుడే, ఒక లీగల్ బైండింగు ఉన్నప్పుడే న్యాయం జరగలేదు కాబట్టి, లీగల్ బైండింగు లేనప్పుడు అన్యాయం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ప్రతివారు ఊహిస్తారు. ఆ కండిషన్స్ వల్లనే, ఆ గ్యారంటీస్ వల్లనే ఆంధ్ర ప్రదేశ్ వచ్చి ఉండేది. ఇప్పుడు ఆ కండిషన్సు, గ్యారంటీసు లేనప్పుడు ఆంధ్రప్రదేశ్ కూడా లేదు. కాబట్టి ఏవైతే లీగల్ గ్యారంటీస్ ఇచ్చి ఉండినారో అవి ఇప్పుడు నిలబడడానికి వీలులేదు. సర్వీసస్‌లో గాని, రిక్రూట్‌మెంట్సులో గాని, ప్రమోషన్సుకు గాని ఎటువంటి గ్యారంటీకూడా లేదు. ఇప్పుడు ఏదో గవర్నమెంటు జిల్లా లెవెల్‌లో చేయాలని బాధపడుతున్నది గాని, లీగల్‌గా ఇవన్నీ నిలిచేటట్లుగా లేవు. ఎవరైనా కోర్టుకుపోతే ఈ ప్రపోజల్సుయొక్క గతి అందరికి తెలిసినటువంటిదే. ఇవి నిలువలేవు. సర్‌ప్లసస్ విషయం చూస్తే, 18, 19 తేదిన దాని డిమాండుబట్టి చూస్తే, జంట్లమెన్ సెకండ్ అగ్రిమెంటుబట్టి చూస్తే, ఫిబ్రవరి ఆఖరుకు నిర్ణయమవస్తుందని అనుకొన్నాము. ఈ రీజినల్ కమిటీ ఫిగర్సు ఈ మెంబర్సు తెచ్చినవి కావు. ఈ ఫిగర్సు అన్నీకూడా గవర్నమెంటు డిపార్టుమెంటువాళ్లు, ఫైనాన్సు డిపార్టుమెంటు వాళ్లు సప్లయి చేసినటువంటివి. కొందరేమో 12 సంవత్సరములు నుంచి ఏమి చెప్పలేదు. ఇప్పుడు ఒకేసారి బయటపెడుతున్నారు అంటున్నారు అవి వాస్తవమే కాని ఈ శాసనసభకు ప్రభాకరరావు గారు వచ్చి రెండు సంవత్సరములు అయింది కాబట్టి వారికి తెలియదు. కాని, ఇంతకుముందు బడ్జెటు సెషన్‌లోగాని, రీజినల్ కమిటీలో గాని ఈ విషయాన్ని తెలంగాణా సభ్యులు ప్రభుత్వదృష్టికి తీసుకువచ్చినారు. ఎన్నో రిపోర్టు రీజినల్ కమిటీ సబ్మిట్ చేసింది. కాని వాటిమీద ఎటువంటి నిర్ణయము చేయకుండా గవర్నమెంటు డిలే చేసింది. మరి గవర్నమెంటు కూడా తమ బాధ్యతలను ఏ విధంగా నిర్వహించవలెనో ఆ విధంగా నిర్వహించలేదని చెప్పవలసివస్తుంది. ఇప్పుడు కొంతమంది సభ్యులు చెప్పినది ఏమిటంటే తెలంగాణా వెనుకబడిన ఏరియాగా ఉన్నది దానికి ఎక్కువ అవకాశాలు కలిగించాలని అంటున్నారు. కాని మేము అనేది ఏమిటంటే ఇది బ్యాక్‌వర్డ్ ఏరియా అని కనికరంగా ఇచ్చే సమస్యకాదు. బ్యాక్‌వర్డు ఏరియా నుంచి మీరు డబ్బు తీసుకొని దీనికి చెందవలసినది చెందకుండా చేసేది ఇది అన్యాయమని అంటున్నాము. నిజంగా లెక్కలుచూస్తే, ఆంధ్రలో ఇన్‌కం కంటే ఖర్చు, ఈ రెండవ, మూడవ ప్రణాళికల పీరియడ్‌లో చూస్తే 134 కోట్లు రూపాయలు ఇన్‌కం ఉంటే ఖర్చు అంతకంటె ఎక్కువ అయింది మాకు అభ్యంతరము లేదు, ఎక్కువ ఖర్చు పెట్టవచ్చు, ఆంధ్రలోకూడా బ్యాక్‌వర్డు రీజియన్స్ ఉన్నాయి. కాని తెలంగాణాకు అన్యాయంచేసి ఆంధ్రకు వెడితే మటుకు అది న్యాయము కాదు. ఇక్కడ క్లియర్‌గా రివిన్యూ సర్‌ప్లసస్ ఉన్నాయి. అవన్నీ, ఇంతకుముందు బడ్జెటు జనరల్ డిస్కషన్‌లో చెప్పబడినాయి. వాటిని గురించి ఎన్నో సార్లు చెప్పినా, అదేవిధంగా ప్రభుత్వ ధోరణిఉంటే ఏమీలాభం అయితే ఈ విధంగా అన్యాయం ప్రతిదానిలో కూడా జరిగింది. నేను ఒక్కొక్కదానిని గురించి చెప్పాలంటే బహుళా టైము లేదు. రూరల్ ఎలెక్ట్రిఫికేషన్ ఆఫ్ విలేజస్ తీసుకోండి. రెండవ

పంచవర్ష ప్రణాళిక లో 490, రేషియో 4 : 1 మూడవ పంచవర్ష ప్రణాళికలో 1452 ఆంధ్రలో ఎలెక్ట్రిఫైడ్ అయితే, తెలంగాణాలో 379 గ్రామాలు అయినాయి. రేషియో 5 : 1 అయితే దీనికి అడిషనల్‌గా కొన్ని విలేజస్ తెలంగాణా సర్‌ప్లసస్ నుంచి ఇచ్చినవి ఉన్నాయి. కాని గవర్నమెంటు బడ్జెట్ నుంచి ఖర్చుపెట్టిన ఫిగర్సు ఇవి. ఈ అన్యాయము ఎలెక్ట్రిఫికేషన్ విషయంలోనే కాదు. ఇంటిగ్రేషన్ ఆఫ్ సర్వీసస్‌లో కూడా జరిగినాయి. మరి ఇవన్నికూడా ఎదో ఇబ్బందులవల్ల, ప్రెషర్‌వల్ల అని కాదు. సర్‌ప్లసస్ విషయంలో నేనుచూస్తే ఇప్పుడు ఆంధ్ర ఇన్‌కం ఎంతవరకు అయితే పెరగదో అంతవరకు తెలంగాణాకు జస్టీస్ జరగదు. బ్రహ్మానందరెడ్డిగారు గాని పోయినా, ఇంకెవరు వచ్చినాగాని ఇంకెక్కడనుంచో తెచ్చి పెడతారనే సమస్య కాదు. తెలంగాణాలో ప్రొహిబిషన్ లేనందునలన ఏచ్చే ఎక్సైజ్ ఇన్‌కం, ఇక్కడ ఖర్చుకాకుండా, ఇక్కడ ఉన్నవాళ్ళు తాగి ఆ డబ్బు ఆంధ్రకు ఎందుకు ఇవ్వాలని ? అంతేకాకుండా గ్యారంటీస్, సేఫ్‌గార్డ్సు, ఇవన్నీకూడా చాలామటుకు చూచి, ఏప్రిల్ ఆ సమయములో ఏదైనా జరుగుతుందని మేమంతా ఆశించి ఉంటిమి. కాని దాంట్లో ఏదికూడా జరగకుండా పేరే మార్గములేకుండా గవర్నమెంటు బలిచి. భార్గవా వాళ్లను అపాయింటు చేసుకొంటూ పోయింది. నేను బడ్జెటు స్పీచ్‌లో కూడా చెప్పాను. ఆ విధంగా వారిని అపాయింట్ చేసే అవసరంలేకుండా ఫైనాన్సు డిపార్టుమెంటు ఎక్స్‌పర్టును వాళ్లనుతెచ్చి కూర్చోపెట్టమని ఇప్పుడు రీజినల్ కమిటీకి పవర్సుఇచ్చే సమస్య ఆలోచిస్తున్నారు రీజినల్ కమిటీకి పవర్సు ఇచ్చినా, దీనివల్ల పెంపరరీగా నెటిస్‌ఫేక్షన్ వస్తే రావచ్చుగాని కొందరికి. కాని దానివల్ల సమస్య పరిష్కారము కాదు. తగాదాలు ఎప్పకుండా వస్తాయి. ఏదో మేము పెంపరరీగా సొల్యూషన్ ఇచ్చామనేదానికి పనికివస్తే రావచ్చుగాని ఈ రోజు ఈ ఫాక్ట్సు అండ్ ఫిగర్సు చూస్తే, ప్రభుత్వ వైఖరి చూస్తే, ప్రత్యేక తెలంగాణా ఒప్ప మరొక మార్గములేదని అనక ఎప్పుడు ఈ రీజినల్ కమిటీకి పవర్సు ఇచ్చో లేక ఇంకేదైనా చేసినాకూడా మరల అది ముందుకు ప్రమాదానికి దారి తీస్తుంది. ఒకటే సమస్య, ఈ ఇన్‌జస్టిసస్ గురించి. సుప్రీంకోర్టు జడ్జిమెంటు అయిన తరువాత, వాంచూ కమిటీ రిపోర్టువచ్చిన తరువాత ప్రభుత్వము సర్వీసస్‌లో సేఫ్‌గార్డ్సు ఎట్లా ఇవ్వబోతుంది ? ఇదేదో ఫలానా వారు చేసినారు అనే సమస్యకాదు. ఏదో బాధ్యతను తప్పించుకొనేదానికి చేస్తే చేయవచ్చు. ఇక్కడ సత్యాగ్రహం చేసినారు. మనదేశంలో చాలా రోజులనుండి సత్యాగ్రహం చేయటం అన్నది ఉన్నది. ఆడవారు, ఆడపిల్లలు సత్యాగ్రహం చేస్తే వారిపైన లారీచార్జి చేయటం సామాన్యంగా జరగదు. కాని ఇక్కడ జరిగింది. ఆల్లర్లు జరిగినపుడు ఫైరింగ్ అవుతుంది. ఫైరింగ్ ఏ ప్రభుత్వమైనా చేస్తుంది. కాని ఇక్కడ ఇన్‌డిస్క్రిమినేటింగ్ ఫైరింగ్ జరిగింది. ప్రకాశం అనే ఆయన భార్య ఇసామియాబజారులో ఇంట్లో కూర్చుని టీ త్రాగుతుంటే ఆమెకు గోలి తగిలింది, రెండు ఏండ్ల క్రిస్టియన్ పిల్లవాడు ఫైరింగ్‌లో చనిపోయాడు. ఇండ్లలో కూర్చున్న వాళ్ళు దీనికి సంబంధం లేనివారు ఫైరింగ్‌లో చనిపోవటం జరిగింది. ఇండ్లలో కూర్చున్నవారికి తగిలేటట్లు ఇండిస్క్రిమినేటింగ్‌గా ఫైరింగ్ చేయకూడదు. నదాశివ పేటలో మొట్టమొదట ఫైరింగ్ జరిగింది. మేము ముఖ్యమంత్రిగారికి, ప్రభుత్వానికి మనవిచేసుకొన్నాము. పోలీసు ఆఫీసర్స్, అధికారులు ఏదైనా తప్పు చేసినపుడు

వారిపైన కూడ ఎంక్వయిరీ పెట్టాలిగాని, మీ ఇష్టం వచ్చినట్లు చేయండి అని చెప్పి, అధికారులకు ఆ విధంగా కంప్లీట్‌గా ఫ్రీడమ్ ఇస్తే బాగుండదని మనవిచేస్తున్నాను.

شری ایم - ایم - ہاسم (آصف نگر) - عالیجناب اسپیکر صاحب - بنیادی حیثیت سے جب سے یہ تلنگانہ کا اندولن شروع ہوا ہے- میں اپنے خیال سے بہت عرصہ تک اس بات کا حامی تھا کہ ہم اور آندھرا کے بھائی دونوں مل جلکر رہیں تو ہمارے لئے بہت اچھا ہوگا- اس خیال کا میں اسوقت تک تھا (اور فقط خیال ہی نہیں تھا بلکہ میں پورے طریقہ سے اس خیال کا پرچار کرتا تھا - اور یہ کوشش کرتا تھا) کہ ہمارے سامنے یہ جو بڑے بڑے آبسٹکلس آگئے ہیں وہ ہر طریقہ سے دور ہوجائیں مگر جب سپریم کورٹ نے اپنا فیصلہ کیا تو جو ہماری امیدیں وابستہ تھیں- ہمارا اسٹوڈنٹ ہمارا ین - جی - او- اور ہمارا ہر کوئی اس امید پر لگا ہوا تھا کہ یہ جو سپریم کورٹ کا ججمنٹ ہے اگر وہ جیسا کہ ظاہری طور پر بتایا گیا تھا اسکا رزلٹ فیور (favour) میں آجانا تو یہ جو ناامیدی پیدا ہوگئی ہے وہ تلنگانہ ریجن میں بہت دور تک دور ہوجائیگی - مگر جیسے ہی سپریم کورٹ کا ججمنٹ آیا تو جو رہی سہی توقع تھی وہ بھی ساری کی ساری جاتی رہی - ایک جو سہارا تھا خصوصاً ایسے لوگوں کا جو آگے بڑھکر دونوں کو ملا کر رکھنے کی کوشش میں کچھ جان پاتے تھے وہ بھی باقی نہیں رہی - وہ امید ختم ہوجانے کے بعد کسان ہمارے علاقہ کا - مزدور ہمارے علاقے کا - اسٹوڈنٹ ہمارے علاقہ کا - دفتر میں کام کرنے والا ہمارے علاقہ کا اور ہر آدمی اس سوچ کا ہوگیا کہ آئندہ مستقبل میں ہمارے لئے کچھ نہیں ہے- جب یہ اس علاقہ کے رہنے بسنے والوں کا احساس ہیکہ ہمارےلئے مستقبل میں کوئی چیز نہیں ہے تو پھر ہم سب کیلئے اور کوئی راستہ نظر نہیں آیا کہ کسطرح ان مزدوروں - ان کسانوں - ان یں - جی - اور اور ان اسٹوڈنٹس کے مستقبل کے بارے میں سوچیں جب ہم انکے مستقبل کو درخشاں بنانا چاہتے ہیں انکی پراسپریٹی کے بارے میں سوچتے ہیں- انکے دھنوں میں جو کامپلکس پیدا ہوگیا ہے - بریچ آف ٹرسٹ کی وجہ سے - انکے دل میں جو ایک ڈاوٹ آگیا ہے وہ کسی صورت سے نکال نہیں سکتے - اور جب ہمیں یہ محسوس ہوگیا کہ حقیقت میں یہ سچویشن پریویل ہورہا ہے تو دیانتداری کا تقاضہ یہ ہیکہ (we should rise to the occasion) اور کسی نہ کسی طریقہ سے انکو انکی مرضی کے مطابق راستہ پر اچھے سے اچھے طریقہ سے لے جائیں- بجائے اسکے اگر اے اور بی کے ڈسپوٹ میں انٹر ہو جاؤں کسی کے فرسٹریشن کے بارے میں کسی کے موٹیوز کے بارے میں یا کسی کے موقف کے بارے میں کچھ کہوں تو ویسے ہی میری نیت میں میرے بڑے پن میں اور میری اسٹیٹسمنشپ (statemenship) میں کمزوری آجاتی ہے- اصولاً جب یہ دیکھ رہے ہیں کہ سارے کے سارے لوگ ایک خیال کے ہوگئے ہیں - وہ سپریٹ تلنگانہ چاہتے ہیں اور اسکے سوائے انکے پاس کوئی دوسری بات نہیں ہے تو یہ اسکی بھول ہے یہ اور شکل ہے کہ کسی اور انسٹیٹیوز کی وجہ سے

کسی اور ٹمپٹیشن کی وجہ سے اگر کوئی وہ '' مین اسٹریم '' (main stream) سے ہٹکر کھڑا ہونا چاہتا ہے تو یہ اسکی بھول ہے۔ اسلئے کہ وہ اپنے آپ کے ساتھ مسیر نہیں ہے ۔ وہ کسی اصول کے ساتھ سنسیر نہیں ہے ۔ اور نہ آنے والا زمانہ یہ کہیگا کہ وقت کی بات سچ کہا بلکہ ہر کوئی اوس سے یہ کہیگا کہ وقت کا ہو '' مین اسٹریم '' تھا اسکے خلاف بات کی لہذا '' مین اسٹریم '' اسکو دورہا کر لیجائیگا ۔ اگر ہم حقیقت میں بڑے بڑے دھاتوں کی بات کرتے ہیں ۔ بڑے بڑے کوٹیشن دیتے ہیں (اگر در اصل وہ ویسے ہیے) تو یہ دورے لیڈ کی تاریخ ہمارے سامنے ہے۔ ہم یہ دیکھتے ہیں کہ ہمارے معصوم بچے (چاہے وہ میرا بچہ ہو یا کسی اور کا بچہ ہو) ہمیں بڑبڑاتا ہوا نظر آتا ہے گولی کھا کر ۔ میرا بچہ اسکول کو نہیں جاتا پولیس کی لاٹھی کھا کر دواخانہ میں ایڈمٹ ہوتا ہوا نظر آتا ہے ۔ میرا گھر جلتا ہوا نظر آتا ہے۔ گھر کے دروازے ٹوٹے ہوئے نظر آتے ہیں ۔ عورتیں مار کھاتی ہوئی نظر آتی ہیں یہاں تک کہ اس ایوان کی ممبر محترمہ سمترا بائی بھی اسکا سکار بنتی ہیں ۔ یہ ساری چیزیں دیکھنے کے بعد ۔ یہ سارا پکچر دیکھنے کے بعد اس سننا کے سارے سین ختم ہونے کے بعد اگر کوئی میری رائے پوچھے ۔ میرا اوبین پوچھے کہ اسمیں آپ نے کیا کیا دیکھا تو مجھے میری رائے دینا ضروری ہے کہ میں اسمیں یہ یہ دیکھا ۔ اسمیں خون بہتا ہوا دیکھا ۔ ظلم ہوتا ہوا دیکھا جو تاریخ میں جائیگا ۔ آج ہم جمہوریت کی بات کرتے ہوئے ایسی ایسی چیریں کر رہے ہیں ۔ میں یہ مانتے کیلئے تیار ہوں کہ ان چیروں کا ہمارے ہیڈ آف دی اسٹیٹ کو علم نہو لیکن کسی کو خوش کرنے کیلئے ۔ کسی کو خوس آمدید کہنے کیلئے پدما بھوشن حاصل کرنے کیلئے پولیس کے عہدہ داروں نے (ہر جگہ کے عہدہ داروں نے ہر علاقہ کے عہدہ داروں نے) حد سے زیادہ ظلم کیا ہے۔ کیا آج وہ ظلم دل سے نکل سکتا ہے۔ میں یہ مانونگا کہ سنٹر سے ایک حکم آجاتا ہے یا کسی اور جگہ سے حکم آجاتا ہے تو اس حکم کی مجبوری میں یہ ہوسکتا ہے۔ مگر اس سے ہمارے دل میں کیا بات پیدا ہوگی ۔ اس کسان اور اسٹوڈنٹ کے دل میں کیا بات ہوگی ۔ یونیٹی بائی فورس زیادہ دن تک نہیں رہ سکتی۔ آج میرے کئی دوست کہہ رہے ہیں کہ بھائی تمہارا سپریٹ تلنگانہ آج تو نہیں آتا ۔ ہوسکتا ہے کہ تمہارا سپریٹ تلنگانہ ۷۲-ع میں آئے ۔ میں یہ بات بتانا چاہتا ہوں ادھیکتا کہ ہمارے علاقہ کے بھائیوں کو اسبات کا احساس ہوگیا ہے ۔ اسٹوڈنٹ کو اس بات کا احساس ہوگیا ہے کہ آج نہیں تو کل سپریٹ تلنگانہ آنے والا ہے ۔ تو پھر یہ ہم سوال کر رہے ہیں کہ یہ بھائی بندی رہتے ہوئے ہنسی خوشی سے کیوں نہ الگ ہوں ۔ اگر آج میں آندھرا کے علاقہ میں جاؤں تو باہر اطمینان سے چادر اوڑھ کر سو سکتا ہوں ۔ میری جان کا کوئی اندیشہ نہیں رہتا ۔ اگر آندھرا علاقہ کا کوئی شخص

"ہاں آئے تو وہ اطمینان سے حادر اوڑہ کر ہاں سو سکتا ہے - اسکی جان کا کوئی خطرہ نہیں ہے - ابھی اس لیول تو ہیٹرڈ (Hatred) نہیں آئی ہے - اب جیسے جیسے مغارب پھیلے گی جیسے جیسے فورس اپلائی ہوگا تو یہ چیز بڑھے گی - تو جب سنہ ۱۹۷۲ ع میں علحدہ ہونا ہے تو سنہ ۷۲ ع میں نہرت لیکر علحدہ ہونے کی بجائے آج ہم ہنسی خوشی کیوں نہ علحدہ ہوں - ہمارے ہاں سے یہ پولیس کا ظلم دور ہو جائیگا - یہ سرکاری کرم چاری دفتروں میں جس ڈھنگ سے بس آتے ہیں ہر ایک کے دل میں سک وشبہ ہے - ایک دوسرے کو سسپیشس (suspicious) طریقہ سے دیکھتے ہیں - اگر کوئی دو بات کرتے ہیں اور تیسرا وہاں جاتا ہے تو اسکے ذہن میں یہ چیز پیدا ہوتی ہے ضرور میرے بارے میں بات کر رہے ہیں - میری ایمشنسی کے بارے میں بات کر رہے ہیں — (گھنٹی بجائی گئی) — مجھے بہت کچھ بولنا ہے - میں پہلی مرتبہ بات کر رہا ہوں -

Mr. Speaker :— You finish now. It is now ten minutes, take five minutes more.

Sri M. M. Hashim :—It is very hard for me to finish now itself. You have hardly given me fifteen minutes, Sir

اگر آپ نہیں کہتے ہیں تو میں ختم کرتا ہوں - کل آپکو وقت دینا ہوگا. میں یہ بتانا چاہتا ہوں کہ اگر ہمارے ذہن اتنے سسپیشس ہو گئے ہیں تو چاہے کوئی بڑے سے بڑے آدمی آئے چاہے کوئی بڑے سے بڑا سریکل ہو یہ حالات تبدیل نہیں ہوسکتے - مجھے ایسا کوئی سریکل ہونے کی توقع نظر نہیں آتی - آج ہم یہ دیکھ رہے ہیں کہ کل تک جو ایک دوسرے کے دوست تھے آج ہماری بد قسمتی سے وہ ایک طرف ہو گئے ہیں اور ہم دوسری طرف ہو گئے ہیں - ان ساری چیزوں کا نتیجہ کیا ہے - آپ یہ تو کہہ دے سکتے ہیں کہ کچھ لوگ جو پاور میں آنا چاہتے ہیں - اپنے دلوں میں خواہش رکھتے ہیں انکو پاور اور پوزیشن کی گریڈ ہے وہ یہ سب کچھ کر رہے ہیں - یہ باتیں کوئی اپنے بھاشن میں تو کہہ دے سکتا ہے - مگر حقیقت کیا ہے - ریالیٹی کیا ہے - حقیقت یہ ہے کہ آج کسان کا دل ، مزدور کا دل تلملا رہا ہے - آج ہمارا اسٹوڈنٹ یہ جانتا ہیکہ اگر وہ کوالیفائڈ بھی ہوجائے - اگر اسے ڈگری بھی ملجائے تو اسکے لئے رکاوٹیں ہیں - دقتیں ہیں - وہ سوچتا ہے " میرا فیوچر بالکل ڈارک ہے " اسکو یہ محسوس ہو گیا ہے - تاوقتیکہ اسکے ذہن سے اسکے دماغ سے جو کامپلکس پیدا ہو گیا ہے وہ نہ نکال سکیں ہمارے یہ سارے بھاشن بیکار ہیں - جب اسباب کو بانٹتے ہیں - اسکا ذہن صاف کرنا چاہتے ہیں تو علاج کیا ہے ایک ہی چیز نظر آتی ہے - پیار و محبت -

If I am going to part today, tomorrow, the coming generation can be happy by avoiding all the atrocities which had been committed by this generation and there may be better future for them But now, at this juncture, they have realised that there is no other go except separation If separation is going to take place today, the best thing is to see what we achieve We remain as friends. Very good friends One of our big officers belonging to this House, by chance, spoke to one of the lady legislators here "For God sake, don't purchase any land here". By chance, she asked me:—

کیا ہے ہاشم صاحب میں زمین خریدوں یا نہ خریدوں ۔

"By all means you can purchase and if there is any chance, I also can purchase in that region, because we are going to remain as friends There is nothing of the sort as mentioned by the Officer" In this way the hatred has increased. There was time by which the hatred could have been stopped. But now, it is too late If we try to get the unity by force it is not going to achieve anything. Neither you can win the hearts of any students, labour, kisan, N. G. Os, business people nor any one, who has suffered for these eight months because of all this police julum.

بھرو اوٹ آپ یہ دیکھتے آئے ہیں اور جمہوریت میں یہ ہوتا ہیکہ ہم یہاں قانون بناتے ہیں اور اس قانون کے امپلیمنٹیشن کے لئے سرکار اور پولس انتظام کرتے ہیں ۔ سکریٹریز رہتے ہیں۔ محکمہ جات ہوتے ہیں ۔ جو پولیٹیکل پارٹیز رہتے ہیں انکا یہ کام ہوتا ہے کہ وہ یہاں قانون بنائیں اور اسکے نافذ کرنے والے وہ ہوتے ہیں ۔ لیکن اگر پولیٹیکل پارٹیز اور اڈمنسٹریٹیو سکشن ہینڈ ان گلو (Hand in glove) ہوجائیں ادھکشا نو جمہوریت ختم ہو ہوجاتی ہے ۔ اور پھر وہاں ون مین رول ہو جاتا ہے۔ پرنسپل رول آجاتا ہے ۔ آج ہم یہ دیکھ رہے ہیں کہ یہاں کی پولس سرکار کے ہاتھ میں ہاتھ ملائی ہے ۔ بغیر یہ غور کرے کہ سامنے والے کا عہدہ کیا ہے ۔ سامنے والا کون ہے ۔ اس کو (۱۰۱) میں ڈال دیتے ہیں ۔ اب آپ سوچئے کہ اچوت ریڈی صاحب جیسی شخصیت کو پولس (۱۰۱) میں ڈال دیتی ہے تو اس کا کیا مطلب ہوتا ہے ۔ پولس کو یہ آرڈر ملا تھا کہ تم اپنا حائز کام چھوڑ کر جتنا زیادہ سے زیادہ ظلم کرسکتے ہو ظلم کرو۔ آپ کسی وقت بھی گھروں میں گھستے ہیں ۔ کچھ نہ کچھ الزام لگا کر لوگوں کو پکڑتے ہیں۔ نہ آسانی یہاں آپ کے سامنے ہوم منسٹر یہ کہدیتے ہیں کہ وہ کالج جا کر کالج کلوز کرنے کے لئے کہرہے تھے ۔ پرنسپل کو دھمکی دے رہے تھے ۔ بم پھینکنے کا اندیشہ تھا لہذا ہم ان کو گرفتار کرلئے ۱۰۱ میں — ہر چیز کا ایک قاعدہ قانون ہوتا ہے ۔ ارڈر اور ٹرسپاس کے الگ الگ دفعات ہوتے ہیں ۔ اس لحاظ سے پکڑا جاتا ہے ۔ مگر یہاں فقط ایک ہی نیت رہی ہے کہ کمشنر صاحب کیسے خوش ہوں ۔ آئی جی پی اور اس کے بعد ہوم منسٹر

صاحب کیسے خوش ہوں ۔ جو نئے نئے ہوم منسٹر بنے ہیں تاکہ اپنی کارگزاری اور اپنا کارنامہ بتا کر وہ جو ڈررونگ ہوم منسٹر سے ہیں انکی پیاٹنگ (patting) لیں۔ اور یہ At the cost of poor students at the cost of poor citizens. جب یہ چیزیں ہوں تو میں کہونگا کہ آپ کی سرپرستی میں پورا ہاوز اور گورنمنٹ اس بات کی طرف توجہ دے کہ ہم جمہوریت کی باتیں کرتے ہیں اور عمل ہٹلر شاہی اور نظام شاہی کرے ہیں تو کیا یہ ٹھیک بات ہوگی ۔ آپ خود دیکھ رہے ہیں کہ یہاں بعض چیزیں اس ڈھنگ سے ہوتی ہیں کہ دیکھنے والے یہ سمجھ رہے ہیں کہ یہاں پر ظلم ہورہا ہے ۔ زیادتی ہورہی ہے ۔ ادھیکشا تاریخ اس بات کی گواہ رہے گی ۔ اگر ہم سیریٹ تلنگانہ مانگیں تو کیا یہ زیادتی ہے ۔ میں آپ کا ممنون ہوں کہ آپ نے مجھے موقع دیا ۔ جئے تلنگانہ ۔

The House, then, adjourned till Half-Past-Eight of the clock on Wednesday, the 24th September, 1969.]